జాయిస్ మేయర్

ఉత్తమంగా 20 లక్షలకు పైగా అమ్ముడైన పుస్తక రచయిత

# మనస్సు - ఒక యుద్ధభూమి



## మీ మనస్సులో జరిగే యుద్ధమునందు జయము పొందుట



# మనస్సు–ఒక
# యుద్ధభూమి

# మనస్సు–ఒక యుద్ధభూమి

మీ మనస్సులో జరిగే యుద్ధమునందు జయము పొందుట

## జాయిస్ మేయర్

JOYCE MEYER MINISTRIES®

Nanakramguda, Hyderabad - 500 008

If you purchase this book without a cover you should be aware that this book may have been stolen property and reported as "unsold and destroyed" to the publisher. In such case neither the author nor the publisher has received any payment for this "stripped book."

Unless otherwise indicated, all Scripture quotations are taken from *The Amplified Bible* (AMP). *The Amplified Bible, Old Testament,* copyright ©1965, 1987 by the Zondervan Corporation. *The Amplified New Testament,* copyright © 1954, 1958, 1987 by The Lockman Foundation. Used by permission.

Scripture quotations marked NKJV are taken from *The New King James Version* of the Bible. Copyright © 1979, 1980, 1982 by Thomas Nelson, Inc., Publishers. Used by permission.

Scripture quotations marked NKJV are taken from the *King James Version* of the Bible.

Copyright © 2012 by Joyce Meyer Ministries - Asia

All rights reserved. No part of this publication may be reproduced, distributed, or transmitted in any form or by any means, or stored in a database or retrieval system, without the prior written permission of Joyce Meyer Ministries - Asia.

Joyce Meyer Ministries - Asia
Nanakramguda, Hyderabad - 500 008
Phone: +91-40-2300 6777
Website: www.jmmindia.org

Battlefield of the Mind - *Telugu*
*Winning the Battle in Your Mind*

*Printed at:*
Caxton Offset Pvt. Ltd.
Hyderabad-500 004

# అంకితం

నా పెద్ద కుమారుడైన డేవిడ్‌కు *"మనస్సు–ఒక యుద్ధభూమి"ని* అంకితం చేయాలని ఆశిస్తున్నాను.

నా వ్యక్తిత్వము వలె నీవు కూడా మానసిక పరిధిలో అనేక ఇబ్బందులను కలిగియున్నావని నాకు తెలియును. నీవు క్రమంగా ఎదుగుతూ ఉండటం చూస్తున్నాను మరియు నీ మనస్సు నూతన పరచబడుట ద్వారా నీవు విజయములను అనుభవిస్తున్నావని నాకు తెలియును.

డేవిడ్, నేను నిన్ను ప్రేమిస్తున్నాను మరియు నిన్ను చూసి గర్వపడుతున్నాను; ముందుకు సాగుము!

# విషయసూచిక


మొదటి భాగము: *మనస్సు యొక్క ప్రాముఖ్యత*

| | | |
|---|---|---|
| | *ఉపోద్ఘాతము* | 11 |
| 1 | మనసు ఒక యుద్ధభూమి | 15 |
| 2 | ప్రాణాధారమైన ఆవశ్యకత | 27 |
| 3 | విడిచిపెట్టకు | 33 |
| 4 | క్రమ, క్రమముగా | 39 |
| 5 | అనుకూలముగా ఉండు | 45 |
| 6 | మనస్సును బంధించే ఆత్మలు | 57 |
| 7 | నీవు దేనిని గురించి ఆలోచించుచున్నావో ఆలోచించుకో | 63 |

రెండవ భాగము: *మనస్సు యొక్క స్థితిగతులు*

| | | |
|---|---|---|
| | *ఉపోద్ఘాతము* | 73 |
| 8 | నా మనస్సు సహజంగా ఎప్పుడుంటుంది? | 77 |
| 9 | పరిభ్రమించు, సంభ్రమపడు మనస్సు | 85 |
| 10 | అయోమయమైన మనస్సు | 93 |
| 11 | అనుమానపూరిత మరియు అపనమ్మకమైన మనస్సు | 103 |
| 12 | ఆతృత కలిగిన చింతపడే మనస్సు | 117 |
| 13 | తీర్పు తీర్చు, పరిశీలించు మరియు సందేహించు మనస్సు | 131 |
| 14 | నిశ్చేష్టమైన మనస్సు | 147 |
| 15 | క్రీస్తు మనస్సు | 159 |

మూడవ భాగము: *అరణ్య మనస్తత్వములు*

| | | |
|---|---|---|
| | *ఉపోద్ఘాతము* | 183 |
| 16 | అరణ్య మనస్తత్వము # 1: "నా గతము మరియు వర్తమానము ద్వారా నా భవిష్యత్తు నిర్ణయింపబడినది." | 189 |

17 అరణ్య మనస్తత్వము # 2: "నాకు బాధ్యత తీసుకోవటం ఇష్టం లేదు ఎవరైనా నాకు బదులుగా చేయండి." 197

18 అరణ్య మనస్తత్వము # 3: "దయచేసి సమస్తం సులువుగా చేయండి, అది మరీ కష్టమైనదైతే నేను చేయలేను!" 207

19 అరణ్య మనస్తత్వము # 4: "నేనేమి చేయలేను; నేను కేవలం సణుగుటకు, తప్పులెంచుటకు ఫిర్యాదు చేయుటకు బానిసనైనాను." 215

20 అరణ్య మనస్తత్వము # 5: "నన్ను ఎక్కువ నిరీక్షించేలా చేయవద్దు; నేను అన్నీ వెంటనే పొందుటకు పాత్రుడను." 225

21 అరణ్య మనస్తత్వము # 6: "నా ప్రవర్తన తప్పుగా ఉండవచ్చు, కానీ అది నా తప్పు కాదు!" 235

22 అరణ్య మనస్తత్వము # 7: "నా జీవితం చాలా బాధాకరముగా ఉన్నది; నా జీవితం పాడైనది గనుక నన్ను గూర్చి నేను బాధపడుచున్నాను!" 247

23 అరణ్య మనస్తత్వము # 8: "నేను అర్హుడను కాను గనుక దేవుని ఆశీర్వాదములకు పాత్రుడను కాను." 255

24 అరణ్య మనస్తత్వము # 9: "నాకంటే అందరూ మంచిగా ఉన్నప్పుడు నేనెందుకు అసూయపడి, మత్సరపడకూడదు?" 263

25 అరణ్య మనస్తత్వము # 10: "నేను దీనిని నా మార్గంలో చేస్తాను లేకపోతే అసలు చేయను." 271

గ్రంథసూచిక 277

రచయితను గురించి 279

## మొదటి భాగము

# మనస్సు యొక్క ప్రాముఖ్యత

# ఉపోద్ఘాతము

సామెతలు 23:7 యొక్క నిజమైన అర్థము **"ఒక వ్యక్తి అతని మనస్సులో దేనినైతే తలుస్తాడో అతడు అలాగే ఉంటాడని"** అర్థము తెలియజేయుటకు మన ఆలోచనలయొక్క ప్రాముఖ్యతను ఎలా వ్యక్తపరచగలము?

*మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి (రక్తమాంస సహిత ఆయుధములు) కావు గాని, దేవునియెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి. (మేము చేయగలిగినంత మట్టుకు) మేము వితర్కములను, దేవుని గూర్చిన (నిజ) జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను (మెస్సయ్య, అభిషిక్తుడైన) క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి...*

2 కొరింథీయులకు 10:4,5

నేను దేవుని సేవలోనూ, వాక్య పఠనములోనూ ముందుకు వెళ్ళేకొలదీ, అంత ఎక్కువగా ఆలోచనలూ మరియు మాటల యొక్క ఆవశ్యకతను గ్రహిసత్తా ఉన్నాను. దీనికి సంబంధించిన విషయాలను గురించిన అధ్యయనములో ఒక స్పష్టమైన, క్రమమైన పునాది మీద పరిశుద్ధాత్మ దేవుడు నన్ను నడిపించుటను నేను గ్రహించాను.

మనం ఈ భూమి మీద నివసించినంత కాలము మన ఆలోచనలు, మాటలకు సంబంధించిన విషయాలను గూర్చి అధ్యయనం చేయవలసినవారమై యున్నామన్న విషయము సత్యమని నేను నమ్ముచున్నానని చెప్పియున్నాను. ఏ విషయములో మనకు తెలిసినది ఎంతైనా, ఇంకా నేర్చుకోవలసిన క్రొత్త విషయాలు ఉంటూనే వుంటాయి. అలాగే మనం ముందుగా నేర్చుకున్న విషయాలలోనూ మనం మన బలం పొందుకోవలసి ఉంటుంది.

సామెతలు 23:7 యొక్క అసలైన అర్థం ఏమిటి? ఆంగ్లంలోని ఒక అనువాదంలో "ఒక మనిషి తన హృదయములో ఎలా ఆలోచిస్తాడో, అదే అతను" అని వ్రాయబడి ఉంది. మరొక అనువాదములో ఇలా చెప్తుంది "ఒక మనిషి తను ఎలా ఆలోచిస్తాడో అతను అలానే తయారవుతాడు."

అన్ని క్రియలకు ముందుండి నడిచేది లేక నడిపించేది మన మనస్సే. రోమా 8:5 వచనంలో ఇలా తేటగా ఉన్నది "శరీరానుసారులు అపవిత్రమైన అపేక్షల వశములో ఉండి శరీరాన్ని సంతోషపెట్టే విషయాల మీద మనస్సునుంతురు. కాని ఆత్మానుసారులు

ఆత్మసంబంధమైన అపేక్షల వశములోనుండి (పరిశుద్ధ) ఆత్మను సంతోషపెట్టే విషయాల మీద మనస్సునుంతురు.

మన ఆలోచనల యొక్క ప్రత్యక్ష ఫలితాలే మన క్రియలు. మనము వ్యతిరేక స్వభావము కలిగివుంటే మన జీవితము కూడా వ్యతిరేకంగా ఉంటుంది. ఒకవేళ మనము దేవుని వాక్యానుసారంగా మన మనసును నూతనపరచుకొన్నట్లయితే రోమా 12:2 నందు వాగ్దానము చేయబడిన విధంగా మన జీవితముల కొరకై "ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమును" అనుభవపూర్వకంగా నిరూపించగలము.

నేను ఈ పుస్తకము మూడు ముఖ్య భాగాలుగా విభజించాను. ఇందులోని మొదటి భాగము—ఆలోచన యొక్క ప్రాధాన్యతను గురించి చెప్తుంది. నీవు దేని గురించి ఆలోచిస్తున్నావు అనునది, నీవు ఆలోచించుటకు అవసరము అనునది ఎప్పటికి నీ హృదయములో స్థిరంగా స్థాపించాలని కోరుకుంటున్నాను.

అనేకమంది యొక్క సమస్యలకు కారణం వారి ఆలోచనా విధానంలో వేరుగా వుంటుంది. ఇదే వారి జీవితాలలో అనుభవించే సమస్యలను ఉత్పన్నం చేస్తుంది. సాతాను ప్రతి ఒక్కరికి అపసవ్యపు ఆలోచనలను ఇవ్వజూస్తాడు. కానీ మనం వాడి నుంచి వాటిని స్వీకరించకూడదు. ఏ విధమైన ఆలోచనాసరళి పరిశుద్ధాత్మకు అంగీకారయోగ్యమో, ఏది కాదో మనము నేర్చుకోవాలి.

మనము మన హృదయములో వున్నదానిని దేవుని హృదయములోని దానితో పోల్చుకోవటానికి తగినంత సామర్ధ్యము కలవారమగుటకై దేవుని వాక్యమును తెలిసికొనియుండుట అవసరము అని 2 కొరింథీయులకు 10:4,5 వచనములలో స్పష్టముగా సూచిస్తుంది. దేవుని వాక్యానికంటే మిన్నగా తనకు తానే హెచ్చించుకోవాలని ప్రయత్నించే ప్రతి ఆలోచనను మనము అణగద్రొక్కి క్రీస్తుకు వశము చేయాలి. అలా చేయుటలో మీకు సహాయపడవలెనని నేను ప్రార్థిస్తున్నాను.

ఆశ వదులుకోవద్దు, ఎందుకంటే క్రమక్రమంగా నీలో మార్పు వస్తుంది. మేలుకొరకై నీ మనసును నీవు మార్చుకునే కొలది, నీ జీవితము కూడా మేలు కొరకై మారుతుంది. నీవు ఎప్పుడైతే నీ కొరకైన దేవుని యొక్క మంచి ప్రణాళికను నీ ఆలోచనలలో చూచుట మొదలుపెడతావో, నీవు అందులో నడచుట ప్రారంభిస్తావు.

అధ్యాయము

1

# మనసు ఒక యుద్ధభూమి

అధ్యాయము

# మనసు ఒక యుద్ధభూమి 1

*ఏలయనగా మనము పోరాడునది శరీరులతో (శరీరసంబంధమైన విరోధులతో పోరాడుట) కాదు, కానీ, ప్రధానులతోను, అధికారులతోనూ, (నాయకులైన ఆత్మలు, అనగా) ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాధుల తోను, ఆకాశమండలమందున్న (ప్రకృతి బాహ్యమైన) దురాత్మల సమూహముల తోను పోరాడుచున్నాము.*

ఎఫెసీయులకు 6:12

ఎఫెసీయులకు 6:12 వాక్యభాగం ద్వారా మనం ఒక యుద్ధరంగంలో ఉన్నట్లు మనం చూస్తాం. ఆ వాక్యాన్ని జాగ్రత్తగా చదవటం ద్వారా మన యుద్ధం ఇతర శరీరులతో కాదు గాని అపవాదితోనూ, వాడికి సంబంధించిన ఇతర ఆత్మలతోనూ అని తెలుస్తుంది. మన శత్రువు, సైతాను బాగుగా వేసిన పథకాలు మరియు ఉద్దేశ్యపూర్వకమైన వంచన ద్వారా మనలను యుక్తితోనూ, మోసంతోనూ ఓడించటానికి ప్రయత్నిస్తాడు.

అపవాది ఒక అబద్ధికుడు, యేసు వానిని **"వాడు అబద్ధికుడును, అబద్ధమునకు జనకుడునైయున్నాడు" అంటున్నాడు (యోహాను 8:44)** వాడు నీతోనూ, నాతోనూ అబద్ధమాడుతాడు. వాడు మనకు మన గురించి, ఇతరుల గురించి మరియు పరిస్థితుల గురించి సత్యదూరాలైన విషయాలు చెప్తుంటాడు. ఏదేమైనా వాడు అబద్ధాన్ని అంతా ఒక్కసారే చెప్పడు.

వాడు నేర్పుగా కల్పించిన విధానాలైన చిన్న చిన్న ఆలోచనలు, అనుమానాలు, సందేహాలు, భయాలు, విస్మయాలు, తర్కాలు మరియు వాదాలు అనే ఫిరంగుల ద్వారా మన మనసును ముట్టడి వేయడం మొదలుపెడతాడు. వాడు నెమ్మదిగాను, ముందుజాగ్రత్తతోనూ కదులుతాడు (ఎంతైనా, బాగా వేసిన పథకాలు సమయాన్ని తీసుకుంటాయి). గుర్తుంచుకోండి, వాడు తన అబద్ధాన్ని గురించిన వ్యూహరచన కలిగివుంటాడు వాడు మనల్ని గురించి చాలాకాలంగా అధ్యయనం చేసివుంటాడు.

మనం వేటిని ఇష్టపడతామో, వేటిని ఇష్టపడమో వాడికి తెలుసు. వాడికి మన అభద్రతలు, బలహీనతలు మరియు మన భయాలు తెలుసు. మనల్ని ఎక్కువగా తొందరపరచేవి ఏమిటో వాడికి తెలుసు మనల్ని ఓడించటానికి ఎంత సమయమైనా పెట్టుబడి పెట్టడానికి వాడు ఇష్టపడుతున్నాడు. అపవాది యొక్క బలమైన అంశములలో ఒకటి 'ఓపిక'.

## కోటగోడలను కూల్చుట

**మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి (రక్తమాంస సహిత ఆయుధములు) కావుగాని, దేవునియెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముకలవై యున్నది. (మేం చేయగలిగినంత మట్టుకు) మేము వితర్కములను, దేవునిగూర్చిన (నిజ) జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను (మెస్సయ్య, అభిషిక్తుడైన) క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి...**

**2 కొరింథీయులకు 10:4,5**

పదిలమైన యుద్ధతంత్రములు మరియు కుతంత్రాలతో కూడిన వంచనల ద్వారా సైతాను మన హృదయాలలో 'కోటగోడలను' నిర్మింప ప్రయత్నిస్తాడు. ఒక నిర్ధిష్ట ఆలోచనావిధానం ద్వారా మనం కొన్ని విషయాలలో బంధింపబడినవారంగా (చెరలోనున్నవారముగా) ఉండుటయే 'కోటగోడలు' కలిగియుండుట.

ఈ వాక్యభాగంలో, సైతాను కోటగోడలను పడద్రోయుటకు అవసరమైన యుద్ధోపకరణములను మనము కలిగియున్నామని అపొస్తలుడైన పౌలు చెప్తున్నారు. మనం ఈ ఆయుధములను గురించి మరింతగా తరువాత తెలుసుకుంటాం. కానీ ప్రస్తుతానికి, మనం ఒక యుద్ధరంగంలో పోరాడుచున్నామని చూస్తున్నాము, ఆత్మీయ యుద్ధంలో, ఆ పోరాటం ఏ ప్రదేశంలో ఉన్నది అన్నది మనం స్పష్టంగా 5వ వచనంలో చూస్తున్నాం.

ఈ వచనంను విపులీకరించి వ్రాసిన తర్జుమాలో మనం ఈ ఆయుధముల ద్వారా ప్రతి వాదమును ఖండించవలెనని వ్రాయబడివుంది అపవాది మనతో వాదిస్తాడు. వాడు సిద్ధాంతాలు, కారణాలు చూపిస్తాడు. ఈ కార్యములు మన మనస్సులో జరుగుతాయి.

*మన మనస్సు ఒక యుద్ధరంగం.*

## పరిస్థితి యొక్క సారాంశం

ఇప్పటిదాకా మనం గ్రహించినది:

1. మనం ఒక యుద్ధంలో పోరాడుచున్నాము.
2. మన శత్రువు సైతాను.
3. మన మనస్సు యుద్ధరంగం.
4. మన మనస్సులో కోటగోడలను నిర్మించుటకు అపవాది శ్రద్ధగా పనిచేస్తాడు.
5. వాడు యుద్ధతంత్రంతోనూ, వంచనతోనూ పనిచేస్తాడు (బాగుగా వేసిన పథకాలు ఉద్దేశ్యపూర్వకమైన వంచన ద్వారా)

6. వాడు తొందరపడడు; వాడి పథకం పోరాటానికి అవసరమైన సమయాన్ని ఉపయోగించుకుంటాడు.

ఒక ఉపమానం ద్వారా వాడి పథకాల్ని ఇంకా స్పష్టంగా పరిశీలిద్దాం.

## మేరీ వైపు నుంచి

మేరి మరియు ఆమె భర్త జాన్ వారి వైవాహిక జీవితాన్ని ఆనందించుటలేదు. వారి మధ్య ఎల్లప్పుడూ కలహం ఉంటుంది. వారిద్దరూ కోపంతోనూ, ద్వేషంతోనూ, ప్రతీకారభావంతోను ఉంటారు. తమ కుటుంబంలోని సమస్యల ద్వారా బాధింపబడుతున్న ఇద్దరు బిడ్డలు వారికి ఉన్నారు. వారి స్కూల్ పని మరియు ప్రవర్తనలో పైవాటి ప్రభావము ఉన్నది. వారి బిడ్డలలో ఒకరికి నరాల బలహీనత వలన ఉదర సంబంధ సమస్య ఉన్నది.

మేరి సమస్య ఏమిటంటే—ఆమెకు తన భర్తను ఇంటి యజమానునిగా ఉండనిచ్చుట ఎలాగో తెలియదు. ఆమె నాయకురాలు—నిర్ణయాలన్నీ తానే తీసుకోవాలని, ఆర్థిక సంబంధ విషయాలు తన చేతిలోనే ఉండాలి, పిల్లలను తానే క్రమశిక్షణలో ఉంచాలని ఇష్టపడుతుంది. తనకు 'సొంత' డబ్బు ఉండునట్లుగా తను కూడా పనిచేయాలని కోరుకుంటుంది. ఆమె స్వతంత్రురాలు, అధిక ప్రసంగి, వాదించేది మరియు తరచుగా తప్పులెంచుతూవుంటుంది.

ఈపాటికే మీరు అనుకుంటూ ఉండొచ్చు 'నాకు జవాబు దొరికింది ఆమె యేసు ప్రభువును తెలుసుకోవాలి' అని.

ఆమెకు యేసు ప్రభువు తెలుసు! జాన్‌తో ఆమెకు వివాహమైన మూడు సంవత్సరాల తర్వాత యేసును తన స్వరక్షకునిగా అంగీకరించింది.

"అంటే యేసును రక్షకునిగా స్వీకరించినప్పటి నుండీ మేరిలో మార్పు రాలేదంటారా?"

అవును మార్పు వచ్చింది తన చెడు ప్రవర్తన తనను నిరంతరం తప్పుపడుతున్నట్లు అనిపిస్తున్నా కూడా తాను పరలోకం వెళ్తానని మేరి నమ్ముతుంది. ఇప్పుడు ఆమెకు నిరీక్షణ ఉంది. యేసు తెలియకమునుపు మేరి దౌర్భాగ్యస్థితిలోనూ, నిరీక్షణారహితంగానూ ఉండేది. కానీ ప్రస్తుతం ఆమె కేవలం దౌర్భాగ్యమైన స్థితిలో ఉన్నది.

తన వైఖరి తప్పు అని మేరీకి తెలుసు. తాను మారాలని ఆమె కోరుకుంటుంది. ఆమె ఇద్దరు వ్యక్తుల యొక్క సలహా తీసుకుంది. ప్రతీ ప్రార్థనలోనూ తనకున్న కోపం, తిరుగుబాటుతనం, క్షమారాహిత్యం, ప్రతీకారం మరియు ద్వేషం మీద విజయం ప్రసాదించమని అడుగుతూనే ఉంది. మరి ఎందువలన ఆమె అభివృద్ధి సాధించలేకపోయింది.

దీనికి జవాబు రోమా 12:2లో కనబడుతుంది. మీరు ఈ లోక (యుగ) మర్యాదను (దీనియొక్క బాహ్యసంబంధమైన, అల్పజ్ఞానముతో కూడిన ఆచారములను) అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న (నీ కొరకై దేవుని దృష్టియందు) దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు (దాని యొక్క నూతనమైన ఆలోచనలు, నూతన వైఖరి) మారి (మార్పు చెందినవై) నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.

మేరీ తన మనస్సులో బలమైన కోటగోడలను కలిగివుంది. అవి అక్కడ అనేక సంవత్సరాల నుండి ఉన్నవి. ఆమెకి అవి అక్కడ ఎలా ఏర్పడినవో కూడా తెలియదు. తాను తిరుగుబాటుతనంగా, నాయకత్వాన్ని ఆశిస్తూ, తప్పులెంచుతూ ఉండటం తప్పని ఆమెకు తెలుసు, కానీ తన వ్యక్తిత్వాన్ని మార్చుకోవటానికి ఏమి చెయ్యాలో ఆమెకు తెలియదు. తన క్రియలను నియంత్రించుకొనలేక ఆమె ప్రతీ పరిస్థితిలో తనకు తోచిన విధంగా ప్రతిస్పందిస్తున్నట్లు తెలుస్తుంది.

మేరీ తన ఆలోచనలను నియంత్రించుకొనదు గనుక తన క్రియలను కూడా నియంత్రించుకొనలేకపోతుంది. ఆమె తన ఆలోచనలను ఎందుకు నియంత్రించుకొనలేకపోతుందంటే, సాతాను జీవితంలోని ప్రారంభ దినాలలోనే, ఆమె మనసులో బలమైన కోటగోడలను నిర్మించాడు.

సాతాను చాలా చిన్న వయసులోనే తను చక్కగా వేసుకున్న వ్యూహాలను ప్రవేశింపచేసి, వంచనతో కూడిన కుయుక్తిని నాటుతాడు. మేరీ విషయంలో, ఆమె సమస్య చాలా కాలం క్రితమే (బాల్యంలోనే) ప్రారంభమైనది.

మేరీ బాల్యంలో ఆమె తండ్రి చాలా అధికారం ప్రదర్శించేవాడు. కేవలం తన మనస్సు బాగోనందుకే మేరీని కొట్టేవాడు. ఒకవేళ ఆమె ఒక చిన్న తప్పు చేసిందంటే, అతని కోపం అంతా ఆమె మీద వెళ్లగ్రక్కేవాడు. కొన్ని సంవత్సరాలు, తన తల్లిపై తన తండ్రి యొక్క దుష్ప్రవర్తనను ఆమె నిస్సహాయంగా భరించింది. అతను అన్ని విషయాలలో తన భార్యతోను, కుమార్తెతోనూ చాలా అమర్యాదకరంగా ప్రవర్తించేవాడు. ఏదేమైనా, మేరీ సహోదరుడి తప్పేమి ఉండేది కాదు. అతను మగపిల్లవాడిగా పుట్టడమే ఈ అభిమానికి కారణంలాగా అనిపించేవి.

ఆమెకు పదహారు సంవత్సరాలు వచ్చేసరికి సైతాను ఆమె మెదడును ఈ విధమైన అబద్ధాలతో నింపేశాడు. ఎలాగంటే "మగవాళ్లు తమని తామే గొప్ప వాళ్లనుకుంటారు." మగవాళ్లందరూ ఒకటే, వాళ్లని నువ్వు నమ్మకూడదు. వాళ్లు నిన్ను బాధపెట్టి తద్వారా ప్రయోజనం పొందుతారు. నువ్వు మగవాడివైతే, నీ ఇష్టమైనట్లు జీవించవచ్చు. నీవు కోరినది

చేయగలవు. నీ చుట్టూ ఉన్న వారిని క్రమములో ఉంచగలవు, నాయకత్వం చేయగలవు. మనుష్యుల పట్ల నీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తింపవచ్చు. ఎవరూ (ముఖ్యంగా భార్యలు, కుమార్తెలు) ఈ విషయంలో ఏమీ చేయలేరు.

దీని ఫలితంగా, మేరీ "నేనిక్కడ నుండి బయటపడిన తరువాత ఎవరినీ, ఎప్పటికీ నాపై అధికారం చేయనివ్వను" అని నిశ్చయించుకుంది.

సైతానుడు మేరీ మనసు అనే యుద్ధరంగంలో యుద్ధాన్ని ఎప్పుడో ప్రారంభించాడు. ఇటువంటి ఆలోచనలను ఒక పది సంవత్సరాలు నీ మనసులో పదేపదే కొన్నివందల, వేలసార్లు అనుకుంటూవుండి, పెళ్ళయిన తరువాత భర్తని ప్రేమించి, ఆరాధించి, లోబడే భార్యగా ఉండగలరేమో ఆలోచించండి. ఒక వేళ ఏదైనా అద్భుతం సంభవించి మీరలా ఉండాలనుకున్నా, అలా ఏవిధంగా ఉండగలరో నీకు తెలియదు. ప్రస్తుతం మేరీ ఇటువంటి గందరగోళంలోనే ఉన్నది. ఆమె ఇప్పుడు ఏమి చేయగలదు? ఇటువంటి పరిస్థితిలో మనలో ఎవరమైనా ఏమి చేయగలము?

## వాక్య ఆయుధాలు

**...మీరు నా వాక్యమందు నిలిచినవారైతే (నా బోధలను గ్రహించి వాటి ప్రకారం జీవించినట్లయితే) నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును.**

**యోహాను 8:31-32**

ఇక్కడ యేసు మనం సైతాను చెప్పే అబద్ధాలపై విజయవంతముగా గెలవటం ఎలాగో చెప్తున్నాడు. మనం దేవుని యొక్క సత్యాన్ని గూర్చిన జ్ఞానాన్ని మనలో కలిగియుండాలి. ఆయన వాక్యం ద్వారా మన మనస్సులను నూతనపరచుకోవాలి, తరువాత 2 కొరింథీయులకు 10:4,5లో ఉన్న ఆయుధాలద్వారా ప్రతి దుర్గమును మరియు దేవుని జ్ఞానమునకు వ్యతిరేకంగా హెచ్చించుకునే ప్రతి ఉన్నతమైన గర్వమైన విషయములను కూలగొట్టాలి.

ఈ 'ఆయుధాలు' అనునది ఉపదేశాలు బోధలు, పుస్తకాలు, టేప్‌లు, సమావేశాలు మరియు వ్యక్తిగత బైబిలు అధ్యయనం ద్వారా మనం పొందుకునే వాక్యమైయున్నది. కానీ ఈ వాక్యం పరిశుద్ధాత్మ ప్రేరణ వలన ఇవ్వబడిన ప్రత్యక్షత అగువరకు మనం వాక్యంలో స్థిరంగా (ఎడతెగకుండా) ఉండాలి. ఎడతెగకుండా ఉండుట ప్రధానమైయున్నది. మార్కు 4:24 యేసు...**మీరెట్టి కొలతతో (ఆలోచన మరియు అధ్యయనము ద్వారా) కొలుతురో (నువ్వు వినే సత్యాన్ని) మీకును అట్టి కొలతతోనే (నీతి మరియు జ్ఞానము ద్వారా)**

**కొలువబడును...** నేను మరల చెప్పుచున్నాను మనము వాక్యమనే ఆయుధమును ఉపయోగించుటలో ఎడతెగక ఉండాలి.

మనకు ప్రయోజనకరమైన మరి రెండు ఆత్మీయ ఆయుధాలు స్తుతి మరియు ప్రార్థన. స్తుతి అనునది సైతాను అన్ని యుద్ధవ్యూహాల కంటే త్వరితంగా పీడిస్తుంది. అయితే, అది యథార్థ హృదయంతో చేసే స్తుతియై ఉండాలి. కేవలము పెదవుల నుండి వచ్చినది లేదా ఇది పనిచేస్తుందో లేదో అని చూసే విధమైనదిగా ఉండకూడదు. అంతేకాదు, స్తుతి మరియు ప్రార్థన వాక్యంలో కలిసివున్నది. మనము దేవుని, ఆయన వాక్యమును మరియు మంచితనమును గురించి స్తుతిస్తాము.

ప్రార్థన అంటే దైవాత్మతో మనకు ఉండే సంబంధం: ఇది దేవుని వద్దకు వచ్చి ఆయనను సహాయం అడుగుట లేదా మనలను తొందరపరిచే విషయాల గురించి ఆయనతో మాట్లాడుట.

నీవు ప్రభావవంతమైన ప్రార్థనా జీవితాన్ని కలిగివుండాలని కోరుకుంటే, తండ్రితో మంచి వ్యక్తిగత సంబంధాన్ని పెంపొందించుకోవాలి. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడనీ, ఆయన కృపగలవాడనియు, ఆయన నీకు సహాయము చేస్తాడనియు తెలిసికోవాలి. యేసును తెలుసుకో, ఆయన నీ స్నేహితుడు, ఆయన నీ కొరకు మరణించాడు. పరిశుద్ధాత్ముని తెలుసుకో, ఆయన ఎల్లప్పుడూ నీ సహాయకునిగా నీతో ఉంటున్నాడు. ఆయనను నీకు సహాయం చేయనివ్వు.

నీ ప్రార్థనను దేవుని వాక్యంతో నింపుట నేర్చుకో. మనం దేవునికి దగ్గరవ్వడానికి పునాది దేవుని వాక్యము మరియు మన అవసరతలే.

కాబట్టి, దేవుని వాక్యాన్ని వివిధ రీతులలో ఉపయోగించటమే మన ఆయుధాలు. 2 కొరింథీయులకు వ్రాసిన పత్రికలో పౌలు చెప్పిన విధముగా, మన ఆయుధాలు శారీరకమైనవి (మాంసయుక్తమైనవి) కాదు, అవి ఆత్మీయమైనవి. మనము పోరాడుచున్నది, అధిపతులైన ఆత్మలతో, అవును అపవాదితో కనుక మనకు ఆత్మ సంబంధమైన ఆయుధాలు అవసరమైయున్నవి. యేసు కూడా అరణ్యంలో అపవాదిని ఓడించుటకు ఈ వాక్యమనే ఆయుధమును ఉపయోగించాడు (లూకా 4:1–13) అపవాది తనతో అబద్ధమాడిన ప్రతిసారీ, యేసు 'ఈలాగు వ్రాయబడివున్నది' అంటూ వాక్యాన్ని ఎత్తి చూపుతూ ప్రతిస్పందించాడు.

మేరీ తన ఆయుధాలను ఉపయోగించుట నేర్చుకునే కొలది, తన మనసులో కట్టబడిన కోటగోడలను కూల్చుట మొదలుపెడుతుంది. తనను స్వతంత్రురాలుగా చేసే సత్యమును ఆమె తెలుసుకుంటుంది. అంతేకాకుండా మగవాళ్ళందరూ తన తండ్రిలా ఉండరని ఆమె తెలుసుకుంటుంది. కొంతమంది ఉండవచ్చు, కానీ అందరూ అలా ఉండరు. ఆమె భర్త, జాన్ అటువంటివాడు కాదు, జాన్ మేరీని ఎంతగానో ప్రేమిస్తున్నాడు.

## జాన్ వైపు నుంచి

ఈ కథలోని రెండవ భాగంలో జాన్ ఉన్నాడు. మేరీ తను కలిసి తమ వైవాహిక కుటుంబ జీవితంలో ఎదుర్కొంటున్న ప్రతీ పరిస్థితికీ సమానమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉండేలా జాన్ సమస్యలు కలిగియున్నాడు.

తన కుటుంబమునకు నాయకునిగా తన స్థానాన్ని జాన్ తీసుకోవలసివుంది. తన కుటుంబ యజమానిగా జాన్ ఉండాలని దేవుని ఉద్దేశ్యమైయున్నది. జాన్ కూడా తిరిగి జన్మించి వున్నాడు. మరియు సరియైన కుటుంబజీవితానికి కావలసిన విధానాలు తెలుసుకుని యున్నాడు. తన భార్యకు కుటుంబాన్ని నడుపుటలోనూ, ఆర్థిక విషయాలలోనూ, పిల్లలపై మరియు తనపై అధికారం ఇవ్వకూడదని జాన్‌కు తెలుసు. ఇవన్నీ అతనికి తెలుసు, కానీ ఓడిపోయినట్లుగా భావించి, తనను తాను టి.వి వైపుకు, ఆటలవైపుకు మళ్ళించుకొనుట తప్ప అతనేమీ చేయలేదు.

జాన్ తన బాధ్యతల నుండి దాగుకుంటున్నాడు, ఎందుకంటే అతనికి సమస్యను ముఖాముఖిగా ఎదుర్కొనుట అసహ్యము. అతను "మంచిది, ఒకవేళ నేను ఈ పరిస్థితి ఇలాగే వదిలివేస్తే, అదే సర్దుకుపోతుంది'' అని ఆలోచించి, ఉదాసీన వైఖరిని ఏర్పరచుకున్నాడు. లేదా "నేను దీనిని గురించి ప్రార్థన చేస్తాను" అని తనకు తాను సమాధానము చెప్పుకునేవాడు. నిజమే, ప్రార్థన మంచిదే, కానీ మన బాధ్యతనుండి తప్పించుకోవడానికి ఒక మార్గం కాకూడదు.

దేవుడు జాన్‌కు తన కుటుంబంలో ఇచ్చిన స్థానాన్ని వహించవలెనని నేను ఎందుకు చెప్పానో ఇప్పుడు మీకు స్పష్టంగా చెప్తాను. అతను తన అధికారమును గూర్చి వట్టి మాటలతోనూ, అసందర్భపు మాటలతోనూ ప్రవర్తించాలన్నది నా ఉద్దేశ్యం కాదు, క్రీస్తు సంఘమును ప్రేమించినట్లుగా, ఒక భర్త తన భార్యను ప్రేమించాలని ఎఫెసీయులకు 5:25 బోధిస్తుంది. జాన్ బాధ్యత తీసుకోవలసివుంది. ఈ బాధ్యత నుండి అధికారం వస్తుంది. అతను తన భార్య విషయంలో ధృఢంగా ఉండాలి. ప్రేమించాలి, కానీ ధృఢంగా ఉండాలి. మేరీ బాల్యంలో బాధపరచబడినప్పటికీ, దేవునిలో నమ్మికయుంచుట ద్వారా విడుదల పొందే కొలదీ మగవాళ్ళందరూ తన తండ్రిలా ఉండరన్న ఆత్మవిశ్వాసాన్ని ఆమె పొందాలనుకుంటుందన్న ధైర్యాన్ని అతను మేరీకి ఇవ్వగలగాలి.

జాన్ ఇంకా అనేక విధమైన మానసిక స్థితిని అతను కలిగి ఉన్నాడు. జాన్ మనసులో కూడా ఒక పోరాటం జరుగుతూవుంది. మేరీలాగే జాన్ కూడా బాల్యంలో బాధింపబడ్డాడు. అధికార పూరితంగా ఉండే అతని తల్లి నోటి దురుసుతనం కలిగివుండేది మరియు తరచుగా "జాన్ నీవు నిజంగా అన్ని విషయాలు తలక్రిందులు చేస్తావు, నీవు దేనికి పనికిరావు వంటి మాటలు మాట్లాడేది (పిల్లలందరూ చేసినట్లే)."

జాన్ తన తల్లిని సంతోషపరచాలని చాలా కష్టపడేవాడు. ఎందుకంటే అతను తన తల్లి అంగీకారం కోసం భయపడేవాడు. కానీ ఎంత కష్టపడి ప్రయత్నించేవాడో, అన్ని ఎక్కువ తప్పులు చేస్తుండేవాడు. అతను ఎప్పుడూ ఏ పనిలోనూ చాతుర్యంలేనివానిగా ఉండేవాడు. కనుక అతని తల్లి అతనెంత "మూర్ఖుడో" చెప్తూవుండేది. నిజమే, అతను వస్తువులను క్రింద పడవేసేవాడు, ఎందుకంటే బాగా చేయాలన్న ఆలోచన అతనిని ఉద్రిక్తపరిచేది. కాబట్టి తన ఉద్దేశ్యంలో తను అపజయం పొందేవాడు.

అంతేకాకుండా దురదృష్టకరంగా జాన్ స్నేహం చేయాలనుకున్న కొంతమంది పిల్లల వద్ద నుండి అతను తిరస్కారం పొందాడు. ఇలాంటి పరిస్థితి మనందరికి ఎప్పుడో ఒకసారి జరిగేవుంటుంది. కానీ ఇది జాన్‌ను పాడుచేసింది. ఎందుకంటే అతను ఇంతకుముందే తన తల్లి వలన తిరస్కార భావాన్ని కలిగియున్నాడు కాబట్టి.

మరియు తన హైస్కూల్ ప్రారంభ దశలో జాన్ ఒక అమ్మాయిని నిజంగా ఇష్టపడ్డాడు. అయితే ఆమె వేరొక అబ్బాయికోసం జాన్‌ను తిరస్కరించింది. తన జీవితంలో జరిగిన ఇలాంటి విషయాలన్నింటిని జాన్ తరచి చూసుకోవటడం మొదలుపెట్టగానే, సాతాను అతని పై పనిచేసింది. ఈ విషయాన్నీ జాన్ ఆలోచించుట మొదలుపెట్టేసరికి, సాతాను అతనిపై పనిచేసి, అతని మనసులో సంవత్సరాల తరబడి బలమైన కోటలను కట్టింది.

జాన్ మౌనంగా, సిగ్గుపడుతూ ఉండుట తప్ప ఏమి చేయుటకు ధైర్యంలేని వానిగా తయారయినాడు. కొన్ని సంవత్సరాలుగా అతడు ఈ విధమైన తలంపులు కలిగియున్నాడు. "నీవు ఏమి అనుకుంటున్నావో ఎవరికీ చెప్పవలసిన అవసరము లేదు, ఎటూ వారు వినరు, మనుష్యులు నిన్ను అంగీకరించాలని నీవు కోరుకుంటే, వారు ఎలా కోరుకుంటున్నారో నీవు అలా ఉండాలి."

బహుకొద్ది సమయాలలో తాను ఒక విషయముపై పని జరిగించాలనుకున్నప్పుడు, చివరికి అతను ఓడిపోయినవానిగా ఉండిపోతున్నాడు, కాబట్టి చివరిగా అతను ఎటువంటి విషయమును ఎదుర్కొను ప్రయత్నము చేయకూడదని నిర్ణయించుకొనినాడు.

అతను కారణం ఇలా చెప్పేవాడు "నేను ఎటూ చివరికి ఓడిపోతాను," "కాబట్టి, అసలు దానిని మొదలుపెట్టడం ఎందుకు?"

## జవాబు ఏమిటి?

**ప్రభువు ఆత్మ నామీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను (అభిషిక్తుడు, మెస్సయ్య) చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగినవారిని విడిపించుటకును**

**(బాధితులు, గాయపడినవారు, నలిగినవారు మరియు విపత్తులలో మనస్సు క్రుంగిన వారు)**

**ప్రభువు హితవత్సరము (రక్షణ మరియు దేవుని ఉచిత అనుగ్రహము అమితముగా కలిగివుండు దినము) ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు.**

**లూకా 4:18,19**

జాన్ మరియు మేరీల కలహములతో వారి కుటుంబ జీవితము ఎలా ఉంటుందో ఊహించుకొనుట కష్టమైన విషయమేమీ కాదు. గుర్తుంచుకోండి, ఇందులో చాలా కలహముందని నేను చెప్పియున్నాను. కలహము అనేది ఎల్లప్పుడూ యుద్ధమునకు దారితీయదు. అనేకసార్లు, కలహము కుటుంబములో పైకి కనబడని కోపప్రభావము కలిగివుంటుంది. అది అందరికీ తెలిసినదైనప్పటికినీ, దానిని ఎవరూ పరిష్కరించరు. వారు గృహములోని వాతావరణము భయంకరంగా ఉంటుంది, మరియు సాతానుకు ఇష్టకరంగా ఉంటుంది.

జాన్, మేరీ మరియు వారి పిల్లలకు ఏమి జరుగుతుంది? వారు దీనిని పరిష్కరించ గలరా? వారు క్రైస్తవులు—వారి వివాహము విచ్ఛిన్నమై వారి కుటుంబము నాశనమవటం సిగ్గుకరమైయున్నది. నిజానికి, ఇది వారి ఇష్టమైనప్పటికినీ, యోహాను 8:31,32 వారి నిర్ణయంతో కీలకపాత్ర పోషించగలదు. వారు దేవుని వాక్యమును చదువుతూ ఉన్నట్లయితే, వారు సత్యమును తెలుసుకుంటారు. మరియు సత్యమును ఆనుసరించుట వారిని స్వతంత్రులుగా చేస్తున్నది. కానీ వారిలో ప్రతీ ఒక్కరు దేవుడు వారికి ప్రత్యక్షపరచు వారి గత జీవితమును గూర్చిన సత్యమును ఎదుర్కొనవలసి ఉంటుంది.

సత్యము అనునది ఎల్లప్పుడూ వాక్యము ద్వారా బయలుపరచబడుతుంది. కానీ మనుష్యులు ఎల్లప్పుడూ దీనిని అంగీకరించకపోవుట బాధాకరం. మన తప్పులను ఎదుర్కొని, వాటిని పరిష్కరించుకొనుట అనునది బాధాకరమైన విధానమైయున్నది. సామాన్యముగా చెప్పాలంటే, మనుష్యులు తమ చెడు ప్రవర్తనను న్యాయమైనదిగా కనపరుస్తారు. వారు గతమును అంగీకరించి, వారు వ్యతిరేకముగా పెంచబడిన విషయాలు వారి మిగిలిన జీవితమును ఎలా ప్రభావితము చేసినదో దానిని సమ్మతిస్తారు.

మనము ఎందుకు బాధపడుచున్నాము అను దానిని మన గతము వివరించగలదేమో కానీ బంధకములలో నిలిచివుండునట్లుగా దీనిని మనము ఒక నెపముగా చేసుకొనకూడదు.

బంధితులను విడిపించు మనకు వాగ్ధానము నెరవేర్చుటకు యేసు ఎల్లప్పుడూ సిద్ధముగా ఉన్నాడు అని ప్రతి ఒక్కరూ నెపములు చెప్పుటకు వీలు లేదు. మార్గమంతయూ మనం

ఆయనతో నడచుటకు సిద్ధముగానుండినట్లయితే, ఏ విషయములోనైననూ జయము యొక్క చివరి గీత వరకు ఆయన మనతో నడుస్తాడు.

## తప్పించుకొను మార్గము

**సాధారణముగా మనుష్యులకు (మానవులు నిరోధించలేనంత లేక మానవులు అనుభవించనటువంటిది లేక మానవులు భరించలేనటువంటి ఏ శోధన కానీ, హింస కానీ నీకు రాదు) కలుగు శోధన (పాపం వైపు ఆకర్షించునది కానీ, అది దేనికి దారి తీసేదైనా సరే) తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; (కనికరములోనూ మరియు తన వాక్య విషయములోనూ) మీరు సహింపగలిగినంత కంటె ఎక్కువగా ఆయన (నమ్మదగినవాడై) మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతోకూడా (ఎల్లప్పుడూ) తప్పించుకొను మార్గమును (సరియైన మార్గమును తప్పించుకొను సాధనము) కలుగ జేయును.**

**1 కొరింథీయులకు 10:13**

సాతాను మన పరిస్థితులను ఉపయోగించుకుని మన జీవితములలో బలమైన కోటలను ఎలా నిర్మిస్తాడో—మన మనస్సనే యుద్ధరంగంలో యుద్ధమును ఎలా చేస్తాడో ఈ ఉపమాన రీతిగానున్న ఉదాహరణ ద్వారా మీకు అర్థమైందని ఆశిస్తున్నాను. కానీ, దేవునికి వందనాలు, వాని కోటగోడలను కూల్చగల ఆయుధములను మనము కలిగియున్నాము. దేవుడు మనలను పరిత్యజించలేదు మరియు నిస్సహాయకులుగా విడిచిపెట్టలేదు. మనం సహింపలేనంత శోధనలను మనకు అనుమతించనని 1 కొరింథీయులకు 10:13లో దేవుడు వాగ్దానము చేయుచున్నాడు. కానీ ప్రతి శోధనతో కూడా తప్పించుకొను మార్గమును ఆయన అనుగ్రహించుచున్నాడు.

మనలో ఎవరో ఒకరు మేరీలానో జాన్‌లానో ఉండి ఉండవచ్చు. మనలో అనేకమంది ఏదో ఒక విధంగా ఈ విషయానికి సంబంధం కలిగివుంటారు. వారి సమస్యలు లోపలి సమస్యలు—వారి ఆలోచనలలో వారి లక్షణములలోనివి. వారి అంతః జీవితమునకు ఫలితమే వారి బయటి ప్రవర్తన. మన ఆలోచనలను తను స్వాధీనపరచుకొనగలిగితే మన క్రియలనూ స్వాధీనపరచుకొనగలడని సాతాను ఎరిగియున్నాడు.

విరువబడవలసిన కొన్ని బలమైన కోటగోడలు కొన్నింటిని నీవు నీ జీవితములో కలిగియుండవచ్చును. “దేవుడు నీ పక్షముననున్నాడు” అని చెప్పుట ద్వారా నేను నిన్ను ప్రోత్సాహపరచగోరుచున్నాను. యుద్ధము జరుగుచున్నది, నీ మనసే ఒక యుద్ధరంగం. కానీ మంచివార్త ఏమిటంటే దేవుడు నీ పక్షమున యుద్ధము చేయుచున్నాడు.

అధ్యాయము

2

# ప్రాణాధారమైన ఆవశ్యకత

అధ్యాయము

# ప్రాణాధారమైన ఆవశ్యకత 2

> *నీవు ఏది ఆలోచిస్తావో అదే నీవు.*
> సామెతలు 23:7

పై మనము క్రమమైన ఆలోచనా విధానము కలిగియుండుట ఎంత ప్రాముఖ్యమైనదో ఈ లేఖనము మాత్రమే మనకు తెలుపగలదు. ఆలోచనలు శక్తివంతమైనవి మరియు మనము ఏమి కానున్నామో దానిపై మన ఆలోచనలు ప్రభావం చూపించునప్పుడు, మనము సరియైన ఆలోచనలు కలిగియుండుట ప్రాముఖ్యమై యున్నది.

దేవుని వాక్యముతో నీ ఆలోచనను కలుపుట యొక్క ఖచ్చితమైన ఆవశ్యకతలను గూర్చి నిన్ను ప్రభావితము చేయవలెనని నేను కోరుచున్నాను.

*నీవు వ్యతిరేఖమైన మనస్సును అనుకూల జీవితమును కలిగియుండలేవు.*

## శారీరక మనస్సు మరియు ఆత్మీయ మనస్సు

**శరీరానుసారులు అపవిత్రమైన అపేక్షల వశములోవుండి శరీరాన్ని సంతోషపెట్టే విషయాలపై మనస్సునుంతురు కానీ ఆత్మానుసారులు ఆత్మ సంబంధమైన అపేక్ష వశములో నుండి (పరిశుద్ధ) ఆత్మను సంతోషపెట్టే విషయములపై మనస్సునుంతురు.**
**రోమా 8:5**

ఆంగ్లంలోని ఒక అనువాదము రోమా 8వ అధ్యాయమును ఈ విధంగా బోధిస్తుంది. మనము శరీర విషయములపై "మనస్సు" నుంచితే, శరీరానుసారముగా నడచుకొంటాము, కానీ మనము ఆత్మ విషయములపై "మనస్సు" నుంచితే, ఆత్మానుసారముగా నడుచుకుంటాము.

దీనిని వేరొక విధంగా చెప్పనివ్వండి. మనము శారీరక తలంపులు, అబద్ధతలంపులు, వ్యతిరేక తలంపులు తలంచినట్లయితే, మనము ఆత్మలో నడువలేము.

ఇది ఎలా కనిపిస్తుందంటే మనము ఒక వేళ తిరిగి నూతనపరచబడగలిగితే, విజయవంతమైన క్రైస్తవ జీవితానికి దేవునివలె ఆలోచించుట ప్రాణాధారమైన ఆవశ్యకతయైయున్నది.

కొన్నిసార్లు ఒక విషయముపై శ్రద్ధచూపించుట ఎంత అవసరమో మనము గ్రహించకపోయినప్పుడు దాని విషయమై మనుష్యులు సోమరిగా ఉంటారు. కానీ, ఎప్పుడైతే ఈ విషయాన్ని వదిలేస్తే, సమస్యలు తెచ్చుకుంటామని గ్రహిస్తామో అప్పుడు మనము దాని విషయమై సరియైన శ్రద్ధ వహిస్తాము.

ఉదాహరణకు: నీ బ్యాంకు వారు నిన్ను పిలిచి నీవు నీ అకౌంట్ నుండి 850 రూపాయలు ఎక్కువ తీసుకున్నావని చెప్పినట్లయితే. నీవు వెంటనే సమస్యను పరిశీలిస్తావు. ఒకవేళ నీ పరిశోధనలో నీవు చేసియున్నానని తలంచిన డిపాజిట్ నీవు చేసియుండలేదని కనుగొనియుంటే నీవు ఇకముందు సమస్యలు రాకుండునట్లు నీవు వెంటనే బ్యాంకుకు వెళ్ళి ఆ డబ్బును డిపాజిట్ చేస్తావు.

మనస్సును తిరిగి నూతన పరుచుకొనుటకు ఇదే విధంగా చేయుటకై ఈ విషయమును ఆలోచించవలెనని కోరుతున్నాను. సంవత్సరాల తరబడి ఉన్న తప్పు ఆలోచనలతో నీ జీవితము అస్తవ్యస్తముగా ఉండి ఉండవచ్చు. అలా అయితే, నీ మనస్సు క్రమముగా లేనిదే నీ జీవితము క్రమముగానుండదను సత్యమును గ్రహించుట నీకు ఆవశ్యకమైయున్నది. ఈ విషయమును ఒక ప్రాణాధార ఆవశ్యకతగా నీవు ఆలోచించవచ్చును. నీ మనస్సునందు సాతాను నిర్మించిన కోటగోడలను కూర్చుటలో గంభీరత కలిగివుండు. నీ ఆయుధాలైన వాక్యము స్తుతి మరియు ప్రార్థన ఉపయోగించు.

## ఆత్మ ద్వారా

**శక్తిచేతనైనను బలముచేతనైననుకాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యోహోవా సెలవిచ్చెను.**

**జెకర్యా 4:6**

స్వాతంత్ర్యం పొందుటకు ఉత్తమమైన మార్గాలలో ఒకటి దేవుని సహాయమును ఎక్కువగా అడుగుట మరియు తరచుగా అడుగుట.

నీ ఆయుధములలో ఒకటి ప్రార్థన (అడుగుట). నీవు కేవలం నిర్ణయించుకొనుట ద్వారా నీ పరిస్థితిని అధిగమించలేవు. నీవు నిర్ణయించుకొనవలసినదే, కానీ నీ స్వంత శరీరక ప్రయత్నమును బట్టికాక, ఆత్మయందు నిర్ణయించుకొనవలెను. పరిశుద్ధాత్మ నీ సహాయకుడు—ఆయన సహాయమును వెదకు, ఆయనపై ఆనుకో నీవు ఒంటరిగా దీనిని చేయలేవు.

## ప్రాణాధారమైన ఆవశ్యకత

విశ్వాసికి సరియైన ఆలోచన ప్రాణాధారమైన ఆవశ్యకతయైయున్నది. హృదయ స్పందన ప్రాణాధారమైనట్లుగా లేక రక్తప్రసరణ ప్రాణాధారమైనట్లుగా ప్రాణాధారమైన ఆవశ్యకత అనునది ఒక వ్యక్తికి లేకపోతే అతడు జీవించలేనంత ముఖ్యమైనదైయున్నది. ఇవి లేకుండా జీవము లేదు.

ప్రార్థనలోనూ మరియు వాక్యములోనూ దేవునితో నా వ్యక్తిగత సహవాసమును దృష్టిలో ఉంచుకొని ఈ సత్యముతో కొన్ని సంవత్సరాల క్రితం ప్రభువు నన్ను ప్రభావితం చేసియున్నాడు. ఈ విషయములు ప్రాణాధారమైన ఆవశ్యకతయని ప్రభువు చూపించువరకు ఆ విషయములలో నన్ను నేను క్రమపరచుకొనుటయందు భయంకరమైన సమయమును కలిగియున్నాను. నా భౌతిక జీవితం ఎలా నా ప్రాణాధార సంజ్ఞలపై ఆధారపడి ఉందో, అలాగే నా ఆత్మీయ జీవితము దేవునితో క్రమమైన, శ్రేష్టమైన సమయమును గడుపుటపై ఆధారపడివున్నది. ఆయనతో సహవాసము ప్రాణాధారమని నేను నేర్చుకొనిన తరువాత నేను దానికి ప్రాధాన్యత నిచ్చియున్నాను.

అదే విధముగా, జయకరమైన జీవితము జీవించుటకు సరియైన ఆలోచన ప్రాణాధారమని గ్రహించిన తరువాత, నా ఆలోచనలు జాగ్రత్తగా ఎంచుకొనుటలోనూ, నేను ఏమి ఆలోచించుచున్నానో దాని విషయం ఆలోచించుటలోనూ నేను ఎక్కువ శ్రద్ధ చూపించాను.

## నీవు ఎలా ఆలోచిస్తావో, అదే నీవైయున్నావు

**చెట్టు మంచిదని (ఆరోగ్యకరమైనది మరియు మంచిది) యెంచి దాని పండును మంచిదే (ఆరోగ్యకరమైనది మరియు మంచిది) అని యెంచుడి లేదా చెట్టు చెడ్డదని (జబ్బుది మరియు పాడైనది) యెంచి దాని పండును చెడ్డదే (జబ్బుది మరియు పాడైనది) అని యెంచుడి చెట్టు దాని పండువలన తెలియబడును.**

**మత్తయి 12:33**

ఒక చెట్టు దాని ఫలము వలన తెలియబడుతుందని బైబిలు చెబుతుంది.

మన జీవితాలలో కూడా ఇది సత్యమైయన్నుది. తలంపులు ఫలిస్తాయి. మంచి తలంపులు తలంచు, నీ జీవితం మంచి ఫలములనిస్తుంది. చెడుతలంపులు తలంచు, నీ జీవితం చెడు ఫలములనిస్తుంది.

నిజానికి, ఒక వ్యక్తి లక్షణములను చూసి అతని జీవితములో ఎటువంటి ఆలోచనా విధానము వ్యాపించియున్నదో తెలుసుకొనవచ్చును. సాధువై, దయగలవ్యక్తి చెడు, పగతో

కూడిన తలంపులు కలిగివుండడు. అదే విధముగా, ఒక చెడ్డ వ్యక్తి మంచి, ప్రేమగల ఆలోచనలను కలిగివుండడు.

సామెతలు 23:7 జ్ఞాపకం చేసుకోండి మరియు ఇది మీ జీవితమును ప్రభావితం చేయనివ్వండి. ఎందుకంటే నీవు నీ మనస్సులో ఎలా ఆలోచిస్తావో అదే నీవు.

అధ్యాయము

3

# విడిచిపెట్టకు

అధ్యాయము

# *విడిచిపెట్టకు* 3

> *మనము మేలుచేయుటయందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంటకోతుము.*
>
> గలతీయులకు 6:9

నీ జీవితం యొక్క లేక మనసు యొక్క పరిస్థితి ఎంత చెడుగావున్నా సరే విడిచిపెట్టకు, నీ నుండి సైతాను దొంగిలించిన రాజ్యమును తిరిగి సంపాదించుకో. అవసరమైతే ఆశించిన ఫలితము పొందుటకు స్వంత సామర్థ్యముపై గాక దేవునికృపపై నిరంతరము ఆనుకొనుట ద్వారా, ఒక్కొక్క అంగుళము చొప్పున రాజ్యమును సంపాదించుకొనవచ్చును.

గలతీయులకు 6:9నందు అపోస్తలుడైన పౌలు పనిచేస్తూ ఉండమని మనలను ప్రోత్సాహపరచుచున్నాడు. విడిచిపెట్టువానిగా ఉండవద్దు! పాత “వదిలివేయు” ఆత్మను కలిగివుండవద్దు. ఆయనతో చివరివరకు నడిచే మనుష్యులకోసం దేవుడు చూచుచున్నాడు.

## దాటివెళ్ళు

**నీవు జలములలోబడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును నదులలోబడి వెళ్ళునప్పుడు అవి నీమీద పొర్లిపారవు. నీవు అగ్ని మధ్యను నడచునప్పుడు కాలిపోవు, జ్వాలలు నిన్ను కాల్చవు.**

**యెషయా 43:2**

నీ జీవితములో, ఈ సమయములో నీవు దేనిని ఎదుర్కొంటున్నప్పటికినీ లేదా అనుభవిస్తున్నప్పటికినీ, వదిలిపెట్టకుండా దానిద్వారా వెళ్ళమని నేను నిన్ను ప్రోత్సాహపరచుచున్నాను.

మన కాళ్ళను లేడికాళ్ళుగా (లేడి అను జంతువు పర్వతములను వడిగా ఎక్కగలదు) అభివృద్ధిపరచుకొను మార్గము ఉన్నత స్థలము (సమస్యలు, శ్రమలు మరియు బాధ్యత) మీద నడుచుటకు (భయముతో నిలువబడుటకు కాదు గాని, నడుచుటకు) అని హబక్కూకు 3:19 చెప్పుచున్నది.

కష్టసమయములలో "అలయకయుండునట్లు" మనలను ప్రోత్సాహపరచుటకును మరియు బలమునిచ్చుటకును దేవుడు మనతో ఉండి ఆత్మీయ అభివృద్ధి పొందుటకు మనకు సహాయపడును.

వదిలివేయుటకు సులభము, దాని ద్వారా వెళ్ళుటకు విశ్వాసం అవసరమైయున్నది.

## ఎంపిక నీదే!

**నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీ యెదుటను ఉంచి, భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా పిలుచుచున్నాను... కాబట్టి నీవును నీ సంతానమును బ్రదుకుచు, నీ ప్రాణమునకు మూల్యమైన నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొనునట్లును జీవమును కోరుకొనుడి.**

**ద్వితీయోపదేశకాండము 30:19**

ప్రతి దినం మనకు వేలకు వేల ఆలోచనలు వస్తుంటాయి. శరీరమును కాకుండా, ఆత్మను అనుసరించునట్లు మనసు తిరిగి నూతనపరచబడవలసియున్నది. శరీర సంబంధిత చెడు తలంపులు తలంచుటకు ఎటువంటి ప్రయత్నము చేయనవసరము ఖచ్చితముగా లేదని విషయములో మన శరీర సంబంధ (ఐహిక, శారీరక) మనస్సులకు చాలా అభ్యాసము కలదు.

వేరొక విధముగా, సరియైన ఆలోచనా విధానమును మనము ఉద్దేశ్యపూర్వకముగా ఎంచుకొనవలసియున్నది. దేవుని పోలిన మనస్సు కలిగియుండుటకు చివరిగా మనము నిర్ణయించుకొనిన తరువాత, మనము సరియైన ఆలోచనలను ఎంచుకొనవలెను మరియు నిరంతరముగా సరియైన ఆలోచనలను ఎంచుకొనవలెను.

మానసిక యుద్ధం చాలా కష్టమని, మనము పోరాడలేమనియు ఎప్పుడైతే అనుకొనుటకు ప్రారంభిస్తామో, అప్పుడే మనం ఆ విధమైన ఆలోచనా సరళిని తృంచివేసి, పోరాడగలమను తలంపును ఎంచుకొనుటకు సమర్థత కలిగివుండవలెను. మనము పోరాడగలమను నిర్ణయము తీసుకొనుట మాత్రమే కాదుగానీ మనం మధ్యలో ఆపివేయుకుండుటకు నిర్ణయించుకొనవలసియున్నది. అనుమానాలు మరియు భయాలు అను బాంబుల దాడిలో సరిగా నిలచి "నేను విడిచిపెట్టను! దేవుడు నా పక్షముననున్నాడు, ఆయన నన్ను ప్రేమించుచున్నాడు. మరియు ఆయన నాకు సహాయం చేయుచున్నాడు" అని స్థిరముగా చెప్పగలగాలి.

మన జీవితకాలంలో నువ్వూ, నేను అనేక ఎంపికలు చేసుకొనవలసివున్నది. ద్వితీయోపదేశకాండము 30:19 నందు ప్రభువు తన ప్రజల ముందు మరణమును, జీవమును ఉంచి వారు జీవాన్ని ఎన్నుకొనవలెనని ప్రోద్బలము చేసినాడు. మరియు సామెతలు 18:21నందు **జీవమరణములు నాలుక వశము. దానియందు ప్రీతిపడువాడు దాని ఫలము తిందురు అని మనకు చెప్పబడినది.**

మన ఆలోచనలు మాటలుగా మారతాయి, కాబట్టి ఆలోచనలు ఉద్భవించే జీవితమును ఎన్నుకొనుట చాలా ప్రాముఖ్యమైనది. మనము అలాగు చేసినప్పుడు, సరియైన మాటలు అనుసరిస్తాయి.

## విడిచిపెట్టకు!

పోరాటం అంతులేనిదిగావుండి నీవు ఎప్పటికీ విజయం సాధించలేవని నీవు తలంచినట్లయితే, నీవు దేవునిలా ఆలోచించుటకు ప్రకృతిపరమైన, శారీరకమైన, లోకానుసారమైన మనసును పునః ప్రతిష్ఠాపన చేస్తున్నావని జ్ఞాపకం చేసుకో.

అసాధ్యమా? *కాదు!*

కష్టమా? *అవును!*

కానీ, ఆలోచించు, నీవు నీ జట్టులో దేవుని కలిగియున్నావు. ప్రపంచంలోకెల్లా "ఉత్తమ" కంప్యూటర్ ప్రోగ్రాం చేసేవాడు అని నేను నమ్ముతాను. (ఒక జీవితకాలం అంత చెత్త ప్రోగ్రాం కలిగివున్న కంప్యూటర్‌లా నీ మనసు ఉంది) నీ తలంపులపై నియంత్రణ కలిగి ఉండునట్లుగా నీవు ఆయనను ఆహ్వానించినట్లయితే ఆయన నీపై కూడా పనిచేస్తాడు. ఆయన నీ మనసును తిరిగి ప్రోగ్రామింగ్ చేస్తాడు. ఆయనకు సహకరిస్తూవుండు—మరియు విడిచిపెట్టవద్దు.

ఇది ఖచ్చితంగా సమయాన్ని తీసుకుంటుంది, మరియు ఇది అంత సులభమైనదేమీ కాదు. కానీ నీవు దేవుని వలె ఆలోచించుటకు కోరుకున్నట్లయితే నీవు సరియైన దిశలో ప్రయాణిస్తున్నావు.

## తిరిగి వెళ్లి స్వాధీనం చేసుకో!

**మన దేవుడైన యెహోవా హోరేబులో మనకు ఈలాగు సెలవిచ్చెను—ఈ పర్వతమునొద్ద మీరు నివసించిన కాలము చాలును; మీరు తిరిగి ప్రయాణమై అమోరీయుల మన్నెమునకు, ఆరాబాలోను మన్నెములోను, లోయలోను, దక్షిణదిక్కున**

**సముద్రతీరములోనున్న స్థలములన్నిటికిని, కానాను దేశమునకును, లెబానోనుకును, మహానదియైన యూఫ్రటీసువరకును వెళ్లుడి.**

**ఇదిగో ఆ దేశమును మీకు అప్పగించితిని మీరు వెళ్లి యెహోవా మీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులకును వారి తరువాత వారి సంతానమునకును ఇచ్చెదనని నేను ప్రమాణముచేసిన దేశమును స్వాధీనపరచుకొనుడి.**

**ద్వితీయోపదేశకాండము 1:6-8**

ద్వితీయోపదేశకాండము 1:2లో కానాను (వాగ్దానదేశము) సరిహద్దునకు కేవలము పదకొండు దినముల ప్రయాణమేనని మోషే ఇశ్రాయేలీయులతో చెప్పుచున్నాడు, కానీ వారు అక్కడికి చేరుటకు వారికి నలువది సంవత్సరములు పట్టింది. తరువాత 6వ వచనంలో "మన దేవుడైన యెహోవా "ఆ పర్వతమునొద్ద మీరు నివసించిన కాలము చాలును" అని చెప్పినాడు" అని మోషే చెప్పినాడు.

నీవు అదే పర్వతము మీద అనేక సంవత్సరములు జీవించావా? 11 రోజుల ప్రయాణమునకు బదులు 40 సంవత్సరముల ప్రయాణము చేశావా?

నా జీవితంలో, నేనెక్కడికీ వెళ్ళుటలేదను విషయాన్ని చివరిగా మేలుకొని తెలుసుకొనియున్నాను. నేను విజయములేని క్రైస్తవురాలిగావున్నాను. మేరీ మరియు జాన్‌ల వలె అనేక సంవత్సరాలుగా కట్టబడిన బలమైన మానసిక కోటగోడలను మరియు తప్పుడు మానసిక స్థితులను నేను కలిగియున్నాను. సాతాను నాకు అబద్ధాలు చెప్పినప్పుడు నేను వాటిని నమ్మాను. కాబట్టి, నేను మోసములో బ్రతుకుతూవున్నాను.

నేను అనేక సంవత్సరాలు ఒకే పర్వతంపై ఉండిపోయాను. దేవుని వాక్య సత్యం ద్వారా అయిపోయే ప్రయాణాన్ని పూర్తి చేయుటకు నేను 40 సం॥లు వెచ్చించాను.

ఇశ్రాయేలీయుల వారిని బంధకాలలో ఉంచిన నిర్దిష్ట విధాన తప్పుడు ఆలోచనలైన "అరణ్య మనస్తత్వము"ను కలిగియున్నారు గనుక వారు అరణ్యములో నివసించియున్నారని దేవుడు నాకు చూపించియున్నాడు. ఈ విషయమును మనం రాబోయే అధ్యాయంలో తెలుసుకుందాం, కానీ ప్రస్తుతానికి మనసు నూతనపరచుకొని ఆలోచనలను జాగ్రత్తగా ఎంచుకొనుటకు యోగ్యమైన నిర్ణయం తీసుకొనునట్లుగా నిన్ను ప్రోద్బలము చేయనివ్వండి. విజయము పరిపూర్ణమగువరకు మరియు యధార్ధమైన వారసత్వము స్వాధీనపరచుకొను వరకు విడిచిపెట్టకు మరియు నిరాశపడకుండునట్లు మీ మనస్సును సిద్ధపరచుకోండి.

అధ్యాయము

4

# క్రమ, క్రమముగా

అధ్యాయము
4

# క్రమ, క్రమముగా

---

నీ మనసు నూతనమగుట అనునది క్రమ క్రమముగా జరుగుతుంది, కాబట్టి ఈ విధానము నెమ్మదిగా కనిపించినప్పటికినీ నిరుత్సాహపడవద్దు.

వాగ్ధాన దేశములోనికి ప్రవేశించకముందు, "అడవి మృగములు" వారి మధ్య విస్తరించక ఉండునట్లు వారి యెదుట నుండి వారి శత్రువులను క్రమక్రమముగా తొలగిస్తానని ప్రభువు ఇశ్రాయేలీయులతో చెప్పుచున్నాడు.

*నీ దేవుడైన యెహోవా నీ యెదుట నుండి క్రమక్రమముగా ఈ జనములను తొలగించును. అడవి మృగములు విస్తరించి నీకు బాధకరములుగా నుండవచ్చును గనుక వారిని ఒక్కమారే నీవు నాశనము చేయతగదు, అది నీకు క్షేమకరముకాదు.*

ద్వితీయోపదేశకాండము 7:22

మనము త్వరగా విడుదల పొందినట్లయితే గర్వం అనే "మృగం" మనలను నాశనము చేస్తుందని నేను నమ్ముచున్నాను. ఒక సమయంలో ఒక విషయంలో విడుదల పొందుట అనునది ఉత్తమం. ఆ విధంలో మనం మన స్వేచ్ఛను అభినందిస్తాము. అది నిజముగా దేవుని బహుమానమని మన స్వశక్తితో చేసుకున్నది కాదనియు గ్రహిస్తాము.

## స్వాతంత్ర్యానికి ముందు శ్రమ నడుస్తుంది

**తన (స్వంత) నిత్యమహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు, (సమస్త ఆశీర్వాదములను మరియు అనుగ్రహమును దయచేయువాడు) కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట, తానే మిమ్మును పూర్ణులనుగాచేసి స్థిరపరచి బలపరచును.**

**1 పేతురు 5:10**

మనం ఎందుకు "కొంచెము కాలము" శ్రమపడవలెననునది? యేసు మనలను విమోచించువరకు మనము సమస్యను కలిగియున్నామనునది మనం నిజముగా గ్రహించిన సమయము నుండి మనము ఒక విధమైన శ్రమను అనుభవిస్తాము! కానీ స్వాతంత్ర్యము వచ్చినప్పుడు మనము ఇంకా ఎక్కువగా ఆనందిస్తాము. మనం మన స్వంతంగా ఏదైనా చేయవలెనని ప్రయత్నించినప్పుడు ఓడిపోతాము మరియు మనం ఆయన నిమిత్తము

వేచివుండవలెనని గ్రహిస్తాము, మనము చేయలేని దానిని ఆయన లేచి చేసిచూపినప్పుడు మన హృదయములు కృతజ్ఞతా మరియు స్తుతితో ఉప్పొంగుతాయి.

## శిక్షావిధి లేదు

**కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను.**

**రోమా 8:1,2**

నీకు అవరోధాలు లేక చెడుదినాలు ఎదురైనప్పుడు శిక్షావిధిని పొందకు. కేవలం ప్రోత్సాహాన్ని అందుకుని, అంటిన దుమ్ము దులుపుకొని మరలా ప్రారంభించు, పసిపాప నడక నేర్చుకునేటప్పుడు స్థిరంగా నడచుటను ఆనందించువరకు అనేకమార్లు పడిపోతుంది. ఏదేమైనప్పటికినీ, పసిపాపలలో మెచ్చుకోదగిన సత్యం ఏమిటంటే తాను పడిపోయిన తరువాత కొంతసేపు ఏడ్చినప్పటికినీ, తిరిగి ప్రోత్సాహపరచుకుని నడచుటకు మరలా ప్రయత్నిస్తుంది.

నీ మనసును నూతన పరచుకొనునప్పుడు ఆ విషయంలో సైతాను నిన్ను ఆపివేయవలెనని చాలా కష్టపడి ప్రయత్నిస్తుంది. నీవు చెడ్డ తలంపులను తిరస్కరించి, మంచి వాటిని కోరుకొనుట నేర్చుకొనినప్పుడు తాను నీపై నియంత్రణ కోల్పోతుందని వానికి తెలుసు. నిరుత్సాహం మరియు శిక్షావిధి ద్వారా నిన్ను ఆపివేయవలెనని వాడు ప్రయత్నిస్తాడు.

శిక్షావిధి వచ్చునప్పుడు నీ "వాక్య ఆయుధము" ను ఉపయోగించు, నీవు శరీరమును అనుసరించి నడువక ఆత్మననుసరించి నడుచుచున్నావనుటను రోమా 8:1 ద్వారా సైతానుకు జ్ఞాపకము చేయుము మరియు నీవు జ్ఞాపకము చేసుకొనుము. శరీరముననుసరించి నడచుట నీపై ఆధారపడివున్నది, ఆత్మననుసరించి నడచుట దేవునిపై ఆధారపడివున్నది.

నీవు అపజయం పొందినప్పుడు, నీవు తప్పిపోయావని అర్థంకాదు. దాని అర్థం కేవలం నీవు అన్నీ సరిగ్గా చేయలేవు అనియే. మనందరమూ బలముతో పాటు బలహీనతలను కలిగియున్నాము, సత్యమును అంగీకరించవలసియున్నది. నీ బలహీనతలలో క్రీస్తును బలముగానుండనిమ్ము. నీ బలహీన సమయములో క్రీస్తును నీ బలముగానుండనిమ్ము.

మరల చెప్పుచున్నాను. *శిక్షావిధిని పొందవద్దు.* నీకు సంపూర్ణ విజయం లభిస్తుంది. కానీ అది క్రమక్రముగా వస్తుంది కనుక సమయాన్ని తీసుకుంటుంది.

## నిరుత్సాహపడవద్దు

**నా ప్రాణమా, నీవు ఏల క్రుంగియున్నావు? నాలో నీవేల తొందరపడుచున్నావు? దేవునియందు నిరీక్షణ యుంచుము. ఆయనే నా రక్షణకర్త అనియు నా దేవుడనియు చెప్పుకొనుచు ఇంకను నేను ఆయనను స్తుతించెదను.**

**కీర్తనలు 42:5**

నిరుత్సాహం ఆశను నాశనము చేస్తుంది, కాబట్టి సహజంగా సాతాను ఎల్లప్పుడూ మనలను నిరుత్సాహపరచాలని ప్రయత్నిస్తాడు. మనము ఆశలేనివారముగా విడిచిపెట్టాలని సాతాను కోరుకుంటున్నాడు. మనము నిరుత్సాహపడకూడదనియు, నిస్పృహ చెందకూడదనియు బైబిలు మనకు పదేపదే చెప్తుంది. మనం నిరుత్సాహపడినట్లయితే విజయాన్ని పొందుకొనలేమని దేవుడు ఎరిగియున్నాడు. కాబట్టి మనం ఒక కార్యక్రమం ప్రారంభించినప్పుడు “నిరుత్సాహపడవద్దు” అని చెబుతూ ఎల్లప్పుడూ ప్రోత్సాహించుచున్నాడు. దేవుడు మనం నిరుత్సాహంగా కాక ప్రోత్సాహం కలిగివుండాలని కోరుకుంటున్నాడు.

నిరుత్సాహం లేక శిక్షావిధి నిన్ను అధిగమించాలని చూసినప్పుడు, నీ ఆలోచనా విధానమును పరీక్షించుకో, నీవు ఎటువంటి ఆలోచనలను ఆలోచిస్తున్నావు? అవి క్రింది విధంగా ఉంటున్నాయా?

“నేను దీనిని చేయటంలేదు, ఇది చాలా కష్టం, నేను ఎప్పుడూ ఓడిపోతుంటాను, ఇది ఎప్పుడూ జరిగేదే, ఎప్పటికీ ఏమి మారదు, ఇతర వ్యక్తులు తమ మనస్సులను నూతనపరచుకొనుటలో ఇంత సమస్యను ఖచ్చితంగా ఎదుర్కొనరని నాకు తెలుసు. నేను వదిలిపెట్టుట మంచిది. ప్రయత్నించుటలో నేను అలసిపోయాను. నేను ప్రార్థించాను, కానీ దేవుడు విననట్లు నాకు అనిపిస్తుంది. బహుశా దేవుడు నా ప్రార్థనలకు జవాబివ్వడు ఎందుకంటే నా ప్రవర్తనా తీరువలన ఆయన చాలా నిరుత్సాహపడ్డాడు.”

ఒకవేళ ఈ ఉదాహరణ నీ ఆలోచనలను ప్రతిబింబించినట్లయితే, నీవు నిరుత్సాహపడుటలో లేక శిక్షావిధి క్రిందికి వచ్చుటలో ఆశ్చర్యమేమీలేదు. గుర్తుంచుకోండి, నీవు ఏమి ఆలోచిస్తావో అలాగే అవుతావు. నిరుత్సాహపూరిత ఆలోచనలు ఆలోచిస్తే నీవు నిరుత్సాహపడతావు. శిక్షాపూరిత ఆలోచనలు ఆలోచిస్తే నీవు శిక్షావిధి క్రిందకు వస్తావు. నీ ఆలోచనలను మార్చుకొని విడుదలపొందు.

వ్యతిరేకంగా ఆలోచించుటకు బదులు, ఇలా ఆలోచించు:

సరే, విషయాలు కొంచెం నెమ్మదిగా జరుగుతున్నాయి. కానీ, దేవునికి స్తోత్రం, నేను కొంచెం అభివృద్ధి సాధిస్తున్నాను. నన్ను విడుదలవైపు నడిపించే సరియైన మార్గంలో

ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. నిన్నటి దినం నాకు కష్టమైన రోజుగా ఉంది. నిన్నటి దినమంతా తప్పు ఆలోచనలతో నిండియున్నాను. తండ్రీ, నన్ను క్షమించు, నేను 'కొనసాగించుటకు, కొనసాగించుచూనే యుండుటకు' నాకు సహాయం చేయుము. నేను ఒక తప్పు చేసియున్నాను, కానీ ఆ తప్పును నేను తిరిగి చేయను. ఇది ఒక నూతన దినము. నీవు నన్ను ప్రేమించుచున్నావు, ప్రభువా. ప్రతి ఉదయము నీ కృప నూతనముగానున్నది.

"నేను నిరుత్సాహపడుటకు నిరాకరించుచున్నాను. నేను శిక్షావిధికి నిరాకరించుచున్నాను. తండ్రీ, నీవు నన్ను శిక్షింపవని బైబిలు చెప్పుచున్నది. నా కొరకై మరణించుటకు నీవు యేసును పంపియున్నావు. నేను బాగుంటాను—ఈ దినం ఒక గొప్ప దినంగా ఉంటుంది. సరియైన ఆలోచనలు ఎంచుకొనుటకు ఆ దినం నీవు నాకు సహాయం చేయుము."

ఈ విధమైన ఉత్సాహపూరిత, అనుకూలమైన దేవుని పోలిన ఆలోచనలోని విజయాల్ని ఇప్పటికే మీరు అనుభవిస్తున్నారని నేను భావిస్తున్నాను.

ప్రతీది వెంటనే జరగాలని ఇష్టపడతాము, మనం ఓర్పు అనే ఫలమును అంతరంగంలో కలిగియున్నాము. కానీ అది బాహ్యముగా క్రియ జరిగించుచున్నది. కొన్నిసార్లు మనకు సంపూర్ణ విడుదలనిచ్చుటలో దేవుడు సమయము తీసుకుంటాడు. ఈ ఎదురుచూచుటయను కష్టసమయము. మన విశ్వాసము విస్తరించునట్లు మరియు ఓర్పు తన క్రియ సాగించునట్లుగా దేవుడు ఉపయోగించుకుంటాడు. (యాకోబు 1:4) దేవుని కాలము సంపూర్ణమైనది. ఆయన ఎప్పుడూ ఆలస్యము చేయడు.

ఆలోచించుటకు ఇక్కడ మరొక మంచి తలంపు కలదు. నేను దేవుని నమ్ముతున్నాను. నేను ఎలా అనుకుంటున్నప్పటికినీ లేక పరిస్థితి ఎలా కనిపించుచున్నప్పటికినీ ఆయన నాలో పనిచేయుచున్నాడని నేను నమ్ముతున్నాను. దేవుడు నాలో ఒక మంచి కార్యమును ఆరంభించినాడు మరియు ఆయనే దానిని పరిపూర్ణముగా నెరవేర్చును" (ఫిలిప్పీయులకు 2:13,1:6)

కోటగోడలను కూల్చుటకు నీవు వాక్య ఆయుధమును ప్రభావంతముగా ఉపయోగించగలవు. నీవు కేవలం ఉద్దేశ్యపూర్వకంగా సరియైన ఆలోచనలను ఆలోచించుట మాత్రమే కాదు గానీ, కొంచెం ముందుకు వెళ్ళి వాటిని మాటలాడి ఒప్పుకొనవలెనని నేను ఆశిస్తున్నాను.

దేవుడు నీకు *క్రమక్రమంగా* విడుదల దయచేస్తున్నాడని జ్ఞాపకముంచుకో, కాబట్టి నిరుత్సాహపడకు మరియు నీవు ఒక తప్పు చేసినట్లయితే తృణీకార భావమును కలిగి ఉండకు.

*నీకు నీవు ఓర్పుకలిగివుండు!*

అధ్యాయము

5

# అనుకూలముగా ఉండు

అధ్యాయము 5

# అనుకూలముగా ఉండు

> ...నీవు విశ్వసించినప్రకారము నీకు అవునుగాక.
>
> మత్తయి 8:13

అనుకూలమైన మనసులు, అనుకూల జీవితాలను దయచేస్తాయి. వ్యతిరేక మనసులు, వ్యతిరేక జీవితాలను దయచేస్తాయి. అనుకూల ఆలోచనలు ఎల్లప్పుడూ విశ్వాసము మరియు ఆశతో నిండివుంటాయి. వ్యతిరేక ఆలోచనలు ఎల్లప్పుడూ భయము మరియు అనుమానముతో నిండివుంటాయి.

కొంతమంది జీవితంలో ఎక్కువగా గాయపడివుండుటవలన ఆశించుటకు భయపడుతుంటారు. వారు అనేకమైన నిరుత్సాహములు కలిగియుంటారు. మరొక బాధను తాము ఎదుర్కొనగలమని వారు తలంచలేరు కాబట్టి, తాము నిరుత్సాహం పొందకుండునట్లుగా వారు ఆశింపరు.

ఇలా నిరీక్షణను ప్రక్కనపెట్టుట అనునది బాధపడకుండునట్లు రక్షణవలెనున్నది. నిరుత్సాహం గాయపరుస్తుంది! మరల గాయపరచకుండునట్లు అనేక మంది నిరీక్షించుటకు లేక తమకేదైనా మంచి సంభవిస్తుందని నమ్ముటకు నిరాకరిస్తారు. ఈ విధమైన ప్రవర్తన వ్యతిరేకమైన జీవిత విధానాన్ని కలుగజేస్తుంది. ఆలోచనలు వ్యతిరేకముగా ఉండుటవలన సమస్తము వ్యతిరేకముగా మారుతుంది. జ్ఞాపకముంచుకోండి సామెతలు 23:7: **ఒకడు** (వ్యక్తి) **తన హృదయములో దేనిని ఆలోచిస్తాడో అదే అతడని చెప్పవచ్చు.**

అనేక సంవత్సరముల క్రితం, నేను చాలా వ్యతిరేకంగా ఉండేదానను. నా మనస్సులో నేను అనుకూలమైన రెండు తలంపులు కలిగివుంటే అవి ఒకదానినొకటి ఆటంకపరచుకుంటాయని నేను ఎప్పుడూ చెప్పేదానను. "నీవు ఏ మంచీ జరగవలెనని ఆశింపక పోయినట్లయితే, అది జరుగనప్పుడు నిరుత్సాహపడవు" అనునదియే నా వేదాంతము.

నా జీవితంలో అనేక నిరుత్సాహములు నేను ఎదుర్కొనియున్నాను—అనేకమైన నాశనకరమైన విషయాలు నాకు సంభవించినవి—దానివలన నేను ఏదైనా మంచి జరుగుతుందని నమ్ముటకు భయపడినాను, ప్రతీ విషయంలో భయంకరమైన వ్యతిరేక భావన నాలో ఉండేది. నా ఆలోచనలను వ్యతిరేకముగా ఉండుటవలన నా నోరు అలాగే నా జీవితము వ్యతిరేకముగానే ఉండేది.

నేను నిజముగా దేవుని వాక్యము చదువుటకు మరియు నన్ను తిరిగి బాగుచేయునట్లు దేవుని నమ్ముటకు మొదలు పెట్టినప్పుడు, నేను మొదటిగా నాలో వ్యతిరేకభావన పోవలసి ఉన్నదని గ్రహించినాను.

మత్తయి 8:13లో మన విశ్వాసము చొప్పున మనకు జరుగుతుందని యేసు చెప్పుచున్నాడు. ఆంగ్లమునందలి ఒక అనువాదములో...**నీవు ఏ విధంగా నమ్ముతావో, అదే విధంగా నీకు జరుగుతుంది.** అని వ్రాయబడివున్నది. నేను నమ్మినదంతయు వ్యతిరేకము, కాబట్టి సహజంగా వ్యతిరేకమైన విషయాలు నాకు సంభవించినవి.

దేని గురించైనా ఆలోచించుట ద్వారా దానిని నీవు లేక నేను పొందగలనని దీని అర్థం కాదు. దేవుడు మనలో ప్రతి ఒక్కరిపట్ల ప్రణాళిక కలిగివున్నను మరియు మన ఆలోచనలు మరియు మాటల ద్వారా మనం ఆయనను నియంత్రించలేము. కానీ మన కొరకైన ఆయన ప్రణాళికతోని అంగీకారము చొప్పున మనం ఆలోచించవలసియున్నది మరియు మాట్లాడవలసియున్నది.

నీపట్ల దేవుని ప్రణాళిక ఏమైయున్నదో నీకు ఎటువంటి ఆలోచన ఇప్పుడు లేనట్లయితే, కనీసం ఇప్పుడు ఇలా ఆలోచించు, "మంచిది, దేవుని ప్రణాళిక నాకు తెలియదు కానీ ఆయన నన్ను ప్రేమించుచున్నాడని నాకు తెలుసు. ఆయన ఏమి చేసినను మంచిదే మరియు నేను ఆశీర్వదింపబడతాను."

నీ జీవితమును గురించి అనుకూలముగా ఆలోచించుట ప్రారంభించు.

ఎదురు వచ్చిన ప్రతి పరిస్థితిలో అనుకూలముగా ఉండుటకు అలవాటుచేసుకో. నీ జీవితములో ఎదురయ్యే పరిస్థితి నీకు బాగుగా లేనప్పటికీ దేవుడు తన వాక్యము ద్వారా వాగ్ధానము చేసినట్లుగా అందులో నుండి దేవుడు మంచిని వెలికి తీస్తాడని ఆశించండి.

## సమస్తము మేలుకొరకే సమకూడి జరుగును

**దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడిన వారికి (ఒక ప్రణాళికలో పొందుపరచబడి), మేలుకలుగుటకై (వారి శ్రమలో దేవుడు ఒక భాగస్తుడుగా) సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.**

**రోమా 8:28**

సమస్త విషయములు మంచివని ఈ లేఖనము చెప్పుటలేదు, గానీ *సమస్తము సమకూడి మేలుకొరకే జరుగునని చెప్పుచున్నది.*

నీవు బజారుకు వెళ్ళుటకు ప్రణాళిక వేసుకున్నావనుకుందాం. కారు ఎక్కినావు, అది స్టార్ట్ కాలేదు. ఈ పరిస్థితిని నీవు రెండు విధాలుగా చూడవచ్చు. "నాకు తెలుసు! ఇది ఎప్పుడూ నిష్ఫలము కాదు. నేను ఏదైనా చేద్దామనుకున్న ప్రతిసారి, అంతా గందరగోళం అయిపోతుంది. ఈ బజారు వెళ్ళటం నిష్ప్రయోజనం అవుతుందని నేను ఊహించాను, నా ప్రణాళికలెప్పుడూ అంతే" అని నీవు అనుకోవచ్చును లేదా "మంచిది, నేను బజారుకు వెళ్ళాలనుకున్నాను, కానీ ప్రస్తుతం నేను వెళ్ళలేననుకుంటాను. ఈ కారు బాగయిన తరువాత నేను వెళ్తాను. అదే విధంగా, ప్రణాళికలోని మార్పులు నా మేలుకొరకై జరుగుతున్నవని నేను నమ్ముతున్నాను. ఖచ్చితంగా నేను ఆ దినం ఇంటిలో ఉండుటకు ఏదో కారణం ఉంటుంది, కాబట్టి నా సమయాన్ని అక్కడ సంతోషిస్తాను" అని అనుకొనవచ్చును.

రోమా 12:16నందు అపోస్తలుడైన పౌలు పరిస్థితులకూ మరియు మనుష్యులకు సర్దుకుపోతూ ఉండవలెనని చెప్తున్నాడు. అసలు ఆలోచన ఏమిటంటే మనం విషయములకు ప్రణాళిక వేసే వ్యక్తులుగా మారుటకు నేర్చుకోవాలి కానీ ఆ ప్రణాళిక పనిచేయకపోతే పడిపోయే వ్యక్తిగా ఉండుటకు నేర్చుకోవాలి.

ఈ సిద్ధాంతమును అభ్యసించుటకు నాకు ఈ మధ్యనే మంచి అవకాశం దొరికింది. డేవ్ మరియు నేను ఫ్లోరిడాలోని లేక్ వర్త్‌లో ఉన్నాము. మూడు దినముల నుండి మేము అక్కడ సేవ చేయుచున్నాము, మరియు ఇంటికి వెళ్ళుటకై తిరిగి సామాగ్రి అంతా సర్దుకుంటూ సిద్ధపడుతున్నాం, వెళ్ళే ప్రయాణంలో నాకు సౌకర్యంగా ఉండునట్లు నేను ఎత్తులేని బూట్లు వదులైన దుస్తులు వేసుకోవాలని అనుకున్నాను.

నేను సిద్ధపడటం మొదలు పెట్టాను కానీ నా వదులైన దుస్తులు కనుగొనలేక పోయాను. మేము వాటికొరకై ఆ ప్రదేశమంతా వెదికాము, చివరగా వాటిని అర అడుగున కనుగొన్నాం. అవి తగిలించివున్న స్థలం నుంచి పడిపోయి భయంకరంగా నలిగిపోయాయి. మేము మాతో పాటు చిన్న ఇస్త్రీపెట్టె తీసుకువెళ్ళాము. నేను దానితో ఈ ముడతలు పోగొట్టాలనుకున్నాను. నేను దానిని పెట్టుకుని చూచినప్పుడు అది సరిగా కనిపించలేదు ఇక నాకున్న ఒకే ఒక దారి, ఒక బిగుతుగా ఉన్న బట్టలజత మరియు ఎత్తు చెప్పులు.

ఈ పరిస్థితి వలన నా ఉద్రేకాలు గందరగోళంగా నాకు అనిపించవచ్చు. ఎప్పుడైనా మనం కావాలని అనుకున్నది మనం పొందనప్పుడు, మన ఆలోచనలు లేచి మనలను ఆత్మవంచనకు మరియు వ్యతిరేక భావనకు నడిపించుటకు ప్రయత్నిస్తాయి. ఒక ఎంపిక చేసుకొనవలెనని నేను వెంటనే గ్రహించాను. నేను ఆశించినట్లుగా పరిస్థితులు లేనందువలన నేను కోపపవడవచ్చును, లేదా నేను ఆ పరిస్థితిలో సర్దుకుపోయి ఇంటికి తిరిగివెళ్ళే ప్రయాణంలో సంతోషించవచ్చును.

అనుకూలంగా ఉండే వ్యక్తికి కూడా ప్రతి విషయం ఎల్లప్పుడూ అతను కోరిన విధంగా జరుగకపోవచ్చును. కానీ అనుకూలంగావుండే వ్యక్తి ఏమి జరిగినప్పటికినీ ముందుకు వెళ్ళి తనకు తాను ఆనందించగలడు వ్యతిరేకమైన వ్యక్తి ఎప్పటికీ, ఎందులో ఆనందించలేడు.

వ్యతిరేకమైన వ్యక్తిలో ఏ విధమైన సంతోషము ఉండదు. ప్రతి కార్యక్రమంలోనూ అతను చింతకలిగిన ముసుగును అతను తీసుకుని వస్తాడు. అతనిని గురించి భారమనిపిస్తుంది. అతను ఫిర్యాదులు చెప్పేవాడు, హంతకుడు మరియు తప్పులు కనుగొనేవాడు. ఎన్ని మంచి విషయాలు జరుగుతున్నప్పటికినీ అతను ఎప్పుడూ శక్యమైన సమస్యను ఒక దానిని ఎత్తిచూపుతూవుంటాడు.

నేను నా వ్యతిరేక భావనతో కూడిన రోజులలో ఉన్నప్పుడు, అందంగా అలంకరించిన ఇంటిలోనికి నేను వెళ్ళి ఆ అందమైన పరిసరాలను చూచి అభినందించుటకు బదులుగా, ఒక మూలలో ఊడిపోయిన కాగితాన్ని లేదా కిటికీ దగ్గరి మరకను ఎత్తిచూసేదాన్ని. జీవితంలోని మంచి విషయాలలో సంతోషించునట్లుగా దేవుడు నాకు విడుదల దయచేసినందుకై నేను సంతోషిస్తున్నాను. చెడు విషయాలు కూడా మంచిగా మారగలవని దేవునియందలి నిరీక్షణ మరియు విశ్వాసము ద్వారా నమ్ముటకు నేను విడుదలపొంది యున్నాను.

నీవు వ్యతిరేక స్వభావివైతే, శిక్షావిధిని పొందినట్లు అనుకోకు/శిక్షావిధి వ్యతిరేకమైనది. మీరు వ్యతిరేకముగానున్న మీ సమస్యను గుర్తించి మిమ్మును తిరిగి కట్టునట్లు దేవునిపై విశ్వాసముంచుటకే గాని మీ వ్యతిరేకస్వభావమును బట్టి వ్యతిరేకంగా మారునట్లు నేను ఈ విషయములు మీతో పంచుకొనుటలేదు.

సమస్యలకు సాకులు చెప్పకుండా దానిని ఎదుర్కొనుటలో విడుదలకు తగిన మార్గం ప్రారంభమవుతుంది. నీవు వ్యతిరేక స్వభావివైతే దానికి ఒక కారణముంటుందని నేను ఖచ్చితంగా చెప్పగలను—ఎల్లప్పుడూ కారణముంటుంది. కానీ ఒక క్రైస్తవునిగా, బైబిలు ప్రకారం నీవు ప్రస్తుతం ఒక నూతన వ్యక్తివని గుర్తుంచుకోండి.

## ఒక నూతన దినము!

**కాగా ఎవడైనను క్రీస్తు (మెస్సయ్య)నందున్న యెడల (అంటుకట్టబడి)వాడు నూతన సృష్టి (సమస్తవిధాలుగా నూతన వ్యక్తి). పాతవి (పూర్వ నీతి మరియు ఆత్మీయ స్థితి) గతించెను, ఇదిగో క్రొత్తవాయెను.**

**2 కొరింథీయులకు 5:17**

ఒక "నూతన సృష్టిగా" క్రీస్తునందలి నీ నూతన జీవితాన్ని, నీకు సంభవించిన పాత విషయాలు నీవు ప్రభావితం చేయనివ్వకూడదు. క్రీస్తునందలి నూతన జీవతముతో నీవు నూతన సృష్టివి. దేవుని వాక్యాన్ని అనుసరించి నీవు నూతనమైన మనసును పొందుకొనగలవు. మేలుకరమైన విషయములు నీకు సంభవిస్తాయి.

ఆనందించుము! ఇది ఒక నూతన దినము!

## పరిశుద్ధాత్మ యొక్క పని

**అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను. నేను వెళ్లిపోవుటవలన మీకు ప్రయోజనకరము (మంచిది, యుక్తమైనది, హితకరమైనది); నేను వెళ్లనియెడల ఆదరణకర్త (ఆలోచనకర్త, సహాయకుడు, ఉత్తరవాది, విజ్ఞాపనకర్త, బలమిచ్చువాడు, నిలిచియుండువాడు) మీ యొద్దకు (సన్నిహిత, సహవాసమునకు) రాడు; నేను వెళ్లినయెడల ఆయనను మీ యొద్దకు పంపుదును.**

**ఆయన వచ్చి, పాపమును గూర్చియు నీతిని (హృదయ యధార్థత మరియు దేవునితో సరియైన సంబంధము) గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును.**

**యోహాను 16:7,8**

వ్యతిరేక భావన నుండి విడుదల పొందుటకు కష్టమైన విషయం ఏమిటంటే సత్యాన్ని ఎదుర్కొని మరియు దానితో ఇలాగున చెప్పడం, "నేను ఒక వ్యతిరేక స్వభావిని. నేను మార్పును కోరుకుంటున్నాను. నా అంతట నేను మారలేను, కానీ నేను దేవుని నమ్మినప్పుడు ఆయన నన్ను మారుస్తాడని నేను నమ్ముతున్నాను. ఇది సమయాన్ని తీసుకుంటుందని నాకు తెలుసు మరియు నేను నిరుత్సాహపడాలని అనుకోవటంలేదు. *దేవుడు నాలో ఒక మంచి కార్యాన్ని ఆరంభించాడు, ఆయనే దానిని అంతము వరకు కొనసాగించువాడు"* (ఫిలిప్పీయులకు 1:6).

నీవు వ్యతిరేకముగా ప్రారంభించు ప్రతి సమయములో నిన్ను ఒప్పింపజేయుమని పరిశుద్ధాత్మను అడుగు. అది అతని పనిలో ఒక భాగము. పరిశుద్ధాత్మ మనలను పాపమును గూర్చియు, నీతిని గూర్చియు ఒప్పింపజేయునని యోహాను 16:7 బోధిస్తుంది. ఈ ఒప్పుకోలు వచ్చినప్పుడు, నీకు సహాయం చేయమని దేవుని అడుగు. ఆ పరిస్థితిని నీయంతట నీవు ఎదుర్కొనగలవని తలంచవద్దు. ఆయనపై ఆనుకో.

నేను ఎంత వ్యతిరేక స్వభావినైవున్నప్పటికినీ, నేను ఆయనను నమ్మినట్లయితే, నన్ను ఎంతో అనుకూల స్వభావిగా మార్చుతాడను విషయం దేవుడు నాకు తెలియజేశాడు. నా

మనసును అనుకూల విధానంలోవుంచుటలో నేను ఎంతో కష్టమైన సమయాన్ని కలిగివున్నాను. ప్రస్తుతం, నేను వ్యతిరేక స్వభావాన్ని సమర్థించను. అది ఒక పొగత్రాగే వ్యక్తి వంటిది. అనేకసార్లు పొగ త్రాగడం ఆపివేసిన ఒక వ్యక్తి ఆ తర్వాత సిగరెట్లను సహించలేడు. నేను ఆ విధంగానే ఉన్నాను. నేను అనేక సంవత్సరాలు పొగత్రాగేదానను, కానీ నేను మానివేసిన తరువాత, నేను కనీసం ఆ పొగ వాసన కూడా సహించలేకపోయేదానను.

వ్యతిరేక స్వభావం కలిగివుండుటలో కూడా నేను ఆ విధంగానే ఉన్నాను. నేను చాలా వ్యతిరేక స్వభావిని. ప్రస్తుతం, నేను వ్యతిరేక స్వభావాన్ని ఎంత మాత్రము సహించలేను, అది దాదాపుగా నాకు అసహ్యమైనది. నేను వ్యతిరేకమైన ప్రతిదానిని వదిలించునట్లుగా వ్యతిరేక మనసునుండి విడుదల పొందినప్పటి నుండి నా జీవితంలో అనేక మంచి మార్పులను నేను చూసియున్నాను.

నేను యథార్థమును ఎదుర్కొన్నాను మరియు అదే విధంగా చేయవలెనని నేను మిమ్ములను ప్రోత్సహిస్తున్నాను. నీవు రోగివైనయెడల, "నేను రోగిగా లేను" అని చెప్పకు, ఎందుకంటే అది నిజం కాదు, కానీ "దేవుడు నన్ను స్వస్థపరచుచున్నాడని నేను నమ్ముతున్నాను" అని చెప్పవచ్చును "బహుశా నా పరిస్థితి విషమించి, నేను ఈ ఆస్పత్రిలోనే మరణిస్తానేమో" అని నీవు అనుకొనకూడదు, దానికి బదులుగా, నీవు "ప్రస్తుతం దేవుని స్వస్థతా శక్తి నాలో పనిచేయుచున్నది, నేను స్వస్థపరచబడతానని నేను నమ్ముతున్నాను, అని చెప్పవచ్చు."

సమస్తము సమముగానుండవలెను. అయితే నీ అనుకూల స్వభావమును కొంత వ్యతిరేక స్వభావముతో వేడెక్కించాలని దాని అర్థం కాదు. కానీ నీకు సంభవించేది అనుకూలమైనదైనా, వ్యతిరేకమైనదైనా దానిని "సిద్ధ మనస్సు" తో ఎదుర్కొనగలగాలి అని దీనర్థం.

## సిద్ధ మనస్సు

**వీరు థెస్సలొనీకలో ఉన్నవారికంటె ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి.**

**అపొస్తలుల కార్యములు 17:11**

మనము సిద్ధ మనస్సు కలిగియుండాలని బైబిలు చెప్పుచున్నది. అనగా అది ఏమైనప్పటికినీ, మనకొరకై దేవుని చిత్తమును మనస్పూర్తిగా అంగీకరించగల మనస్సులను కలిగివుండాలని దాని అర్థం.

ఉదాహరణకు, ఇటీవల నాకు తెలిసిన ఒక యువతి విఫలమైన నిశ్చితార్థం వలన బాధను అనుభవించింది. ఆ యువతి మరియొక యువకుడు అప్పుడే పెళ్ళిచేసుకోకూడదని

నిర్ణయించుకొనినప్పటికినీ, తాము కలిసి తిరుగుట కొనసాగించవలెనని ఇష్టపడింది. తనకు కాబోయే భర్తకూడా ఈ విధంగా ఆలోచిస్తాడని అనుకొనినది.

పరిస్థితి అదే విధంగా లేకపోయినప్పటికినీ "సిద్ధ మనస్సు"తో ఉండమని నేను ఆమెకు సలహా ఇచ్చాను. ఆమె "అలా అయితే అది వ్యతిరేకముగా ఉండుట కదా?" అని అడిగింది.

*కాదు, ఇది అలా కాదు!*

వ్యతిరేక స్వభావము అనగా "నా జీవితము అయిపోయింది, ఇక ఎవ్వరూ, ఎప్పటికీ నన్ను ఇష్టపడరు. నేను ఓడిపోయాను. కాబట్టి ఇక ఎప్పటికీ నేను బాధాకరంగానే ఉంటాను" అని ఆలోచించుట.

అనుకూల స్వభావం కలిగివుండటం, అంటే "ఇలా జరిగినందుకు నేను నిజంగా బాధపడుతున్నాను, కానీ నేను దేవునియందు నమ్మికయుంచుచున్నాను. నేను, నా స్నేహితుడు ఇంకనూ కలిసివుంటే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. మా ఇద్దరి మధ్య సంబంధం తిరిగి కట్టబడాలని నేను అడుగుతాను మరియు నమ్ముతాను, కానీ అన్నిటికంటే ఎక్కువగా నేను దేవుని పరిపూర్ణ చిత్తమును కోరుకుంటున్నాను. పరిస్థితులన్ని నేను అనుకున్నట్లు జరుగకపోవచ్చు. కానీ నేను నిలిచియుంటాను, ఎందుకంటే యేసు నా యందు జీవిస్తున్నాడు. ఇది కొంతకాలం కష్టంగానే ఉండవచ్చు, కానీ నేను దేవునియందు నమ్మికయుంచుచున్నాను. అంతమందు సమస్తము మేలుకొరకే జరుగునని నేను నమ్ముతున్నాను" అని చెప్పుట.

ఇది అనుకూల స్వభావము కలిగివుంటూనే సిద్ధ మనస్సుతో, నిజాలను ఎదుర్కొనుట.

*ఇది సమన్వయం.*

## నిరీక్షణ యొక్క శక్తి

**నీ సంతానము (అసంఖ్యాకమై) ఈలాగు ఉండునని చెప్పినదానినిబట్టి తాననేక జనములకు తండ్రి యగునట్లు, నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను. మరియు అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక, రమారమి నూరేండ్ల వయస్సుగలవాడైయుండి. అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్టును, శారా గర్భమును మృతతుల్యమైనట్టును ఆలోచించెను గాని,**

**అవిశ్వాసము వలన దేవుని వాగ్దానమునుగూర్చి సందేహింపక (ప్రశ్నింపక). దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసమువలన బలమునొందెను.**

**రోమా 4:18-21**

క్రీస్తు శరీరములో మా సేవ ప్రతి సంవత్సరం అభివృద్ధి చెందుతుందని నేను, డేవ్ నమ్మియున్నాము. మేము ఎల్లప్పుడూ అనేక మందికి సహాయపడాలని కోరుకున్నాము. కానీ దేవుని ప్రణాళిక వేరుగానున్నది మరియు ఒక వేళ సంవత్సరాంతమునకు మేము ఏ విధమైన అభివృద్ధి సాధించలేనట్లయితే (మేము మొదలు పెట్టినప్పుడు ఉన్నట్లే సమస్తము ఉంటే), మేము ఆ పరిస్థితి మీ ఆనందమును నియంత్రించనివ్వలేదు.

మేము అనేక విషయములను నమ్మియున్నాము, కానీ వాటన్నిటికి పైన, మేము ఒకరిపై విశ్వాసముంచియున్నాము, ఆయనే యేసుక్రీస్తు. ప్రతిసారి ఏమి జరుగనైయుందో మాకు తెలియదు. మాకు కేవలం అది ఎల్లప్పుడూ మా మేలు కొరకే జరుగుతుందని తెలుసు.

నీవు నేను ఎంత ఎక్కువ అనుకూల ధృక్పథంతో ఉండే కొలది, అంతే ఎక్కువ దేవుని మనలో కలిగివుంటాము. దేవుడు ఖచ్చితంగా అనుకూల స్వభావి. కనుకే ఆయనను కలిగివుండుటకు మనము అనుకూల స్వభావము కలిగివుండాలి.

నీవు పరిస్థితులను నిజముగా ఎదిరించివుండవచ్చును. ఒక వేళ నీవు "జాయిస్, నీకు నా పరిస్థితి తెలిస్తే, నేను అనుకూలంగా ఆలోచించాలని కనీసం తలంచవు" అని అనుకోవచ్చు.

మీరు మరల రోమా 4:18-20 చదువవలెనని నేను ప్రోత్సహిస్తున్నాను. అందులో అబ్రహాము తన పరిస్థితిని చూసుకున్న తర్వాత (అతను నిజాలను నిర్లక్ష్యపెట్టలేదు), తన శరీరము మృతతుల్యతను, శారా గర్భము మృతతుల్యమైనట్లు ఆలోచించాడు (క్లుప్తంగా) అని వ్రాయబడివున్నది. మానవపరంగా నిరీక్షణకు ఆధారములేనప్పటికినీ, అతను విశ్వాసము చొప్పున నిరీక్షణ ఉంచాడు.

*ఒక వ్యతిరేక పరిస్థితిలో అబ్రాహాము అనుకూల ధృక్పథంతో ఉన్నాడు!*

నిరీక్షణ అనునది మన ఆత్మకు లంగరు వలె ఉన్నది హెబ్రీయులకు 6:19 చెప్పుచున్నది. శ్రమకాలంలో మనలను స్థిరముగా నిలువబెట్టే శక్తి నిరీక్షించుటకు మానవద్దు. మానినట్లయితే నీవు కష్టమైన జీవితాన్ని పొందుకుంటావు. నిరీక్షణ లేనందువలన నీవు కష్టమైన జీవితం కలిగివున్నట్లయితే, నిరీక్షించుటకు ఆరంభించు. భయపడవద్దు పరిస్థితులు ఎప్పుడూ ఖచ్చితంగా నీవు కోరుకున్న విధంగా ఉంటాయని నేను నీకు వాగ్ధానము చేయలేను. నీవు ఎప్పుడూ నిరుత్సాహపడవని కూడా నీకు వాగ్ధానము చేయలేను. కానీ, నిరుత్సాహ సమయములు వచ్చినప్పటికినీ, నీవు నిరీక్షించగలవు, అనుకూల ధృక్పథంతో ఉండగలవు. దేవుని అద్భుత కార్యముల ప్రదేశంలో నిన్ను నీవు నిలుపుకో.

నీ జీవితంలో అద్భుతమునకై ఎదురుచూడు.

మేలుకొరకై ఎదురుచూడు!

## పొందుటకై ఎదురుచూడు!
## ఎదురుచూడు పొందుకొనుటకై!

**కావున మీయందు దయచూపవలెనని (ఆసక్తితో) యెహోవా (ఎదురుచూచు చున్నాడు, చూచుచున్నాడు, ఆశపడుచున్నాడు) ఆలస్యము చేయుచున్నాడు మిమ్మును కరుణింపవలెనని ఆయన నిలువబడియున్నాడు. యెహోవా న్యాయముతీర్చు దేవుడు ఆయన (ఆయన విజయము ఆయన అనుగ్రహము, ఆయన ప్రేమ, ఆయన శాంతి, ఆయన ఆనందము, ఆయన సాటిలేని వీడిపోని సహవాసము) నిమిత్తము (ఆసక్తితో) కనిపెట్టుకొను వారందరు ధన్యులు. (సంతోషం, అదృష్టము కలవారు, కోరదగినవారు)**

**యెషయా 30:18**

ఈ వాక్యభాగము నాకిష్టమైన వాక్యములలో ఒకటైనది. దీనిని నీవు ధ్యానించుట మొదలుపెట్టినచో, ఇది నీలో గొప్ప నిరీక్షణను తీసుకునివస్తుంది. ఇందులో, దేవుడు తాను ఎవరినైనను కృపచూపవలెనని చూచుచున్నాడు. కానీ అది చేదు స్వభావము లేదా వ్యతిరేక మనసు కలిగినవారికై కాదు. ఖచ్చితంగా అది ఎదురుచూచుచున్న (దేవుని మేలు తనలో జరుగవలెనని ఆసక్తితో ఎదురుచూస్తున్న) వారికొరకైయున్నది.

## చెడు సూచనలు

"చెడు సూచనలు" అంటే ఏమిటి?

నేను దేవుని వాక్యం చదవటం మొదలు పెట్టిన క్రొత్తలో, ఒక ఉదయాన్నే నేను స్నానాల గదిలో నా తల దువ్వుకుంటు ఉన్నాను. అప్పుడు నా చుట్టూ ఉన్న వాతారణం అనిశ్చితముగా ఉన్నట్లు నాకు అనిపించింది. ఏదో చెడు జరుగబోతుంది. అనే ఇబ్బందికర భావన నాకు కలిగింది. నేను ఎక్కువ శాతం సమయం ఇటువంటి అనుభూతి కలిగివున్నట్లు నేను గమనించాను.

"నాకు ఎప్పుడూ కలుగుతున్న ఈ అనుభూతి ఏంటి" అని ప్రభువును అడిగాను.

"చెడు సూచనలు" అని ఆయన జవాబిచ్చాడు.

నాకు దాని అర్థమేమిటో తెలియలేదు. ఆ మాట నేనెప్పుడూ వినలేదు. ఆ తర్వాత త్వరలోనే సామెతలు 15:15ను కనుగొన్నాను. **బాధపడువాని దినములన్నియు శ్రమకరములు (విచారకరమైన తలంపులు మరియు చెడు సూచనలు). సంతోష హృదయానికి నిత్యము (పరిస్థితులతో సంబంధం లేకుండా) విందు కలుగును.**

ఆ సమయములో నా జీవితంలోని ఎక్కువ కాలం చెడు ఆలోచనలతోనూ విపత్తు సూచనలతోనూ శ్రమకరముగా ఉండేది. అవును, నేను చాలా కష్టమైన పరిస్థితులను కలిగి ఉండేదానను, కానీ నాకు అటువంటి పరిస్థితులు లేని దినములలో కూడా నా ఆలోచనల ద్వారా సంతోషకరమైన జీవితము మరియు మంచి రోజులయొక్క ఆనందమును పోగొట్టుకొని శ్రమకరమైన జీవితమునే కలిగియున్నాను.

## చెడుతనము నుండి నీ నాలుకను దూరపరచుము

**జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరువాడు చెడ్డదాని పలుకకుండ తన నాలుకను, కపటపు మాటలు చెప్పకుండ తన పెదవులను కాచుకొనవలెను.**

**1 పేతురు 3:10**

మేలుకరమైన దినములను చూచుట మరియు జీవితమును ఆనందించుట అనునది అనుకూలమైన మనస్సు మరియు నోటితో ముడిపడివుందని ఆ వచనము మనతో తేటగా చెప్పుచున్నది.

నీవు ఎంత వ్యతిరేక ధృక్పథము కలిగియున్నప్పటికి లేక ఆ దారిలో నీవు ఎంత కాలము ప్రయాణించినప్పటికి నేను మారగలిగాను కాబట్టి నీవును మారగలవని నాకు తెలుసు. ఇది సమయాన్ని మరియు పరిశుద్ధాత్మ యొక్క “విస్తారమైన సహాయము”ను తీసుకుంది. కానీ అది విలువగలదిగా ఉన్నది.

అది నీకు కూడా విలువైనదిగా ఉంటుంది.

ఏమి జరిగినప్పటికినీ, ప్రభునిపై నమ్మకముంచు—అనుకూల స్వభావం కలిగివుండు!

అధ్యాయము

6

# మనస్సును బంధించే ఆత్మలు

అధ్యాయము 6

# *మనస్సును బంధించే ఆత్మలు*

> *దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును.*
>
> ఫిలిప్పీయులకు 4:6,7

ఒక్కసారి దేవునితో నా నడకలో ఇదివరకు నేను నమ్మిన కొన్ని విషయములను నమ్ముటలో కష్టమైన సమయమునకు చేరాను. నాలో ఏమి తప్పువుందో నాకు అర్థం కాలేదు. దాని ఫలితంగా నేను అయోమయంలో ఉండిపోయాను. ఈ పరిస్థితి కొనసాగేకొలదీ నేను ఎక్కువ అయోమయంలో పడిపోసాగాను. అపనమ్మకం నాలో శరవేగంగా పెరిగిపోతున్నట్లు కనబడింది. నేను నా పిలుపును ప్రశ్నించుకోవటం మొదలు పెట్టాను. దేవుడు నాకు సేవకొరకై ఇచ్చిన దర్శనమును నేను కోల్పోతున్నానని తలంచాను, నేను దౌర్భాగ్యమైన స్థితితో ఉన్నాను (అవిశ్వాసం ఎప్పుడూ దౌర్భాగ్యాన్నిస్తుంది).

*"మనసును బంధించే ఆత్మలు"* అనే మాట నా ఆత్మనుండి రెండు దినములు వరుసగా రావటం నేను గమనించాను. మొదటి దినం నేను దాని గురించి ఎక్కువగా ఆలోచించలేదు. ఏదేమైనా, రెండవరోజు, నేను విజ్ఞాపన ప్రార్థన సమయం మొదలు పెట్టగానే, నేను మరల "మనసు బంధించే ఆత్మలు" అనే మాట నాలుగవసారి లేక ఐదవసారి విన్నాను.

నేను పరిచర్య చేస్తున్న అనేకమంది విశ్వాసులు తమ మనస్సులలో సమస్యలు కలిగివున్నారని నాకు తెలుసు. "మనసును బంధించే ఆత్మ" అని పిలువబడు ఆత్మకు వ్యతిరేకముగా క్రీస్తు శరీరమును గూర్చి ప్రార్థించమని పరిశుద్ధాత్మ నన్ను నడిపించుచున్నాడని నేను అనుకున్నాను. కాబట్టి నేను ప్రార్థించుట మొదలు పెట్టి మనస్సును బంధించే ఆత్మలను యేసు నామంలో గద్దించాను. కేవలం రెండు నిమిషాలు ప్రార్థించిన తర్వాత, నా మనస్సులోకి అద్భుతమైన విడుదల వచ్చినట్లు నేను కనుగొన్నాను. అది చాలా నాటకీయముగా జరిగింది.

## మనసును బంధించే ఆత్మల నుండి విడుదల

దాదాపుగా దేవుని నుండి నేను పొందుకున్న ప్రతి విడుదల నాకు అభివృద్ధిని ఇచ్చింది.

మరియు నేను దేవుని వాక్యమును నమ్మి దానిని ఒప్పుకొనుట ద్వారా కలిగింది. యోహాను 8:31,32 మరియు కీర్తనలు 107:20 నా సాక్ష్యములు. యోహాను 8:31,32లో **యేసు మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పినాడు. కీర్తన 107:20** నందు **ప్రభువు ఆయన తన వాక్కును పంపి వారిని బాగుచేసెను, ఆయన వారు పడిన గుంటలలో నుండి వారిని విడిపించెను. అని చెప్పుచున్నాడు.**

కానీ ఈ సారి నా మనసులో ఏదో జరిగిందని నేను వెంటనే గ్రహించాను. కొద్ది నిమిషాలలోనే దేనిని నమ్ముటకు నేను పోరాడుచున్నానో దానిని నమ్ముటకు మొదలు పెట్టాను.

నేను మీకొక ఉదాహరణనిస్తాను. మనసును బంధించే దయ్యములను ఎదుర్కొనక మునుపు, దేవుని వాక్య ప్రకారం, మిస్సోరీలోని ఫెన్టోన్‌కు చెందిన, ఎవరికీ తెలియని స్త్రీనైన నేను నా జీవితంలోగానీ లేక నా పరిచర్యలోనూ ఏ విధమైన మార్పుతేలేకపోయే దానిని (గలతీయులకు 3:28) దేవుడు సిద్ధముగా ఉన్నప్పుడు, ఆయన ఎవరు మూయలేని తలుపులను తెరుస్తారు (ప్రకటన 3:8), మరియు ఆయన నాకిచ్చిన స్వేచ్ఛాపూరిత, అనుభవపూరితమైన సందేశాలు నేను ప్రపంచమంతటా ప్రకటిస్తాను.

రేడియో ద్వారా రాష్ట్రమంతటా నేను సువార్తను ప్రకటించే అవకాశాన్ని పొందుకుంటానని (నా వలన కాదు గానీ, నా ద్వారా) నేను నమ్మియున్నాను. లేఖనానుసారంగా జ్ఞానులను సిగ్గుపరచుటకు దేవుడు బలహీనులను మరియు ఎన్నికలేనివారిని ఎంచుకుంటాడని నాకు తెలియదు (1 కొరింథీయులకు 1:27) దేవుడు నన్ను రోగులను స్వస్థపరచుటకై ఉపయోగించుకుంటాడని నేను నమ్మియున్నాను. నా బిడ్డలు పరిచర్యలో వాడుకొనబడతారని నేను నమ్మియున్నాను. నా హృదయంలో దేవుడు ఉంచిన ప్రతి అద్భుతకరమైన విషయాన్ని నేను నమ్మియున్నాను.

ఏదేమైనా, మనసును బంధించే ఆత్మలు నన్ను ఎదుర్కొన్నప్పుడు, వీటిలో దేనిని నేను నమ్ముతున్నట్లు అనిపించలేదు. నేను ఈ విధంగా ఆలోచించేదానను "బహుశా నేను ఇదంతా ఊరికే చేశాను. నేను అలా కావాలనుకున్నాను కాబట్టి దానిని నమ్మాను. కానీ బహుశా అది ఎప్పటికీ జరుగకపోవచ్చు." కానీ ఆత్మలు వదలిన తర్వాత, ఆ విశ్వాసపు సామర్థ్యం వెంటనే తిరిగి వస్తుంది.

## నమ్ముటకు నిశ్చయించుకో

**అటువలె (పరిశుద్ధ) ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు**

**గాని, ఉచ్ఛరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు.**

**రోమా 8:26**

క్రైస్తవులముగా, నమ్ముటకు నిశ్చయించుకొనుటకు నేర్చుకొనవలసియున్నది. మన మనసులు ఎప్పుడూ సమ్మతించుటకు ఇష్టపడని విధంగా కనబడే విషయాలకై విశ్వాసము (ఆత్మ యొక్క ఉత్పాదన)ను దేవుడు తరచుగా మనకు ఇస్తూనేవుంటాడు. ప్రతి విషయము ఎందుకు, ఎలా, ఎప్పుడు జరిగింది అనే విషయాలను అర్థం చేసుకొనుటకు మనసు ఇష్టపడుతుంది. తరచుగా ఆ అర్థం చేసుకునే శక్తి ఇవ్వబడనిచో మనసు తాను అర్థం చేసుకొనలేని దానిని నమ్ముటకు తిరస్కరిస్తుంది.

తరచుగా ఒక విశ్వాసియొక్క హృదయం (అంతరంగ వ్యక్తి) ఒక విషయాన్ని తెలుసుకొనినయెడల, అతని మనసు దానికి వ్యతిరేకముగా పోరాడుట జరుగుతూ ఉంటుంది.

చాలాకాలం క్రితమే వాక్యము చెప్పుచున్నదానిని, మరియు దేవుడు నాకు ఇచ్చిన (వ్యక్తిగతముగా ఆయన నాతో మాట్లాడిన విషయాలు లేక చేసిన వాగ్ధానాలు) రేమా (ప్రత్యక్ష పరచబడిన వాక్యము)ను, అది ఎందుకు, ఎలా, ఎప్పుడు జరుగుతుందో తెలియనప్పటికినీ నమ్ముటకు నిర్ణయించుకున్నాను.

కానీ నేను పోరాడుచున్న ఈ విషయం వైవిధ్యమైనది. ఇది నిర్ణయానికి మించినది. నేను మనసును బంధించి ఆత్మలచే బంధింపబడిన నన్ను నేను నమ్మలేకపోవుచున్నాను.

దేవునికి స్తోత్రం, ఆయన తన పరిశుద్ధాత్మ ద్వారా ఎట్లు ప్రార్థించవలెనో నాకు చూపియున్నాడు, మరియు నేను ప్రార్థించుటకు ప్రారంభించినప్పుడు ఎలా ప్రార్థించవలెనో నాకు తెలియనప్పటికి ఆయన శక్తి వ్యాపించియున్నది.

నీవు దీనివైపు నడిపింపబడినావు గనుక ఈ పుస్తకమును చదువుచున్నావని నేను ఖచ్చితముగా చెప్పగలను. నీవు కూడా ఇదే స్థానంలో సమస్యలు ఎదుర్కొంటూ ఉండవచ్చును. అలా అయితే, యేసు నామములో ప్రార్థించమని నేను నిన్ను ప్రోత్సహిస్తున్నాను. యేసు రక్తమునందలి శక్తి ద్వారా “మనస్సును బంధించే ఆత్మలకు” వ్యతిరేకంగా పోరాడు. నీకు ఈ ప్రదేశంలో కష్టంగా అనిపించిన ప్రతీసారి ఈ విధంగా ప్రార్థించు.

మనం ముందుకు వెళ్ళుటకు ప్రయత్నిస్తున్నప్పుడు సాతాను తన అగ్ని బాణములను మనపైకి విసరకుండా ఉండడు. నీ విశ్వాసపు డాలును ఎత్తి పట్టుకొని, శ్రమలలో జ్ఞానముకై మనము దేవుని అడిగినట్లయితే ఆయన మనకు జ్ఞానమును ఇచ్చి ఏమి చేయవలెనో మనకు తెలియజేయునని యాకోబు 1:2-8ను జ్ఞాపకము చేసుకొనుడి.

నేను ఒక అగ్నిబాణమును ఎదుర్కొనినప్పుడు, నాకు ఒక సమస్య ఉండేది. కానీ దేవుడు ఎలా ప్రార్థించవలెననునది నాకు తెలియజేసినాడు. నేను విడుదల పొందాను.

నీవు కూడా విడుదల పొందగలవు.

అధ్యాయము

7

# నీవు దేనిని గురించి ఆలోచించుచున్నావో ఆలోచించుకో

# *నీవు దేనిని గురించి ఆలోచించుచున్నావో ఆలోచించుకో*

**అధ్యాయము 7**

*నీ ఆజ్ఞలను నేను ధ్యానించెదను. నీ త్రోవలను (నీ ధర్మశాస్త్రము ద్వారా గుర్తింపబడిన జీవిత విధానము) మన్నించెదను.*

కీర్తనలు 119:15

మనము దేనిని గురించి ఆలోచించుటలో మన సమయమును వెచ్చించవలెనో, దేవుని వాక్యము మనకు బోధిస్తుంది.

తాను దేవుని ఆజ్ఞలను గూర్చి ఆలోచించే వాడినని లేదా ధ్యానించేవాడినని కీర్తనాకారుడు చెప్పుచున్నాడు. అతను దేవుని మార్గాలు, ఆయన సూచనలు మరియు ఆయన బోధలను ఆలోచించుటలోనూ మరియు పర్యాలోచన చేయుటలోనూ హెచ్చుటలోనూ హెచ్చు సమయాన్ని గడిపేవాడు అని దీని అర్థం. ఆ విధంగా చేసే వ్యక్తి ఈ విధంగా ఉంటాడని కీర్తనలు 1:3 చెప్తుంది. ...**నీటి కాలువల యోరను నాటబడినదై ఆకువాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును. అతను చేయునదంతయు సఫలమగును.**

దేవుని వాక్యమును గూర్చి ఆలోచించుట చాలా ప్రయోజనకరమైయున్నది. ఒక వ్యక్తి ఎంత ఎక్కువ సమయాన్ని దేవుని వాక్యమును ధ్యానించుటలో గడుపుతాడో, అంత ఎక్కువగా వాక్యమునుండి ఫలమును పొందుతాడు.

## నీవు ఆలోచించు దానిని గూర్చి జాగ్రత్తపడు!

**...మీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి. మీరెట్టి కొలతతో (ఆలోచన మరియు అధ్యాయనము) కొలుతురో (నీవు వినుచున్న సత్యము) మీకును అట్టి కొలతతోనే (నీతి మరియు జ్ఞానము) కొలువబడును, (దానితో పాటు) మరియు ఎక్కువగా మీకియ్యబడును.**

**మార్కు 4:24**

ఎంత గొప్ప వాక్యభాగము! దేవుని వాక్యమును వినుటలోనూ మరియు చదువుటలోనూ ఎంత ఎక్కువ సమయాన్ని మనం వెచ్చిస్తే, అంత ఎక్కువగా దానిని కలిగివుండే శక్తి మరియు సామర్థ్యాన్ని పొందుకుంటామని—మనం చదివినది లేక వినినదానిని గూర్చిన అంత ఎక్కువ ప్రత్యక్షతా జ్ఞానమును పొందుకుంటామని ఈ వాక్యభాగం చెప్తుంది. మనము

దేవుని వాక్యంలో దేనినైతే పెడతామో దానినే తిరిగి పొందుకుంటామని ఈ వాక్యభాగం చెప్తుంది.

మన వాక్యమును ధ్యానించుటకు వెచ్చించిన సమయము అంత నీతి మరియు జ్ఞానమును మనం తిరిగి పొందుకుంటామను విషయమును ప్రత్యేకంగా గమనించండి.

"కింగ్ జేమ్స్ వర్షెన్"లో కొన్ని నిర్ధిష్టమైన వాక్యభాగాలలోని "శక్తి" అను అర్థమిచ్చు డ్యూనామిస్ అను గ్రీకు పదం "నీతిగా" అనువాదం చేయబడినదని వైన్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ బైబిల్ చెప్తుంది. స్ట్రాంగ్స్ న్యూ ఎక్స్‌హాస్టివ్ కంకార్డన్స్ ఆఫ్ ది బైబిల్ ప్రకారం, డ్యూనామిస్‌కు మరియొక అనువాదం "సామర్ధ్యము" అనేక మంది దేవుని వాక్యంలో లోతుగా విస్తరించియుండరు. దాని ఫలితంగా, తాము ఎందుకు విజయవంతమైన క్రైస్తవజీవితాన్ని జీవించలేకపోతున్నామను విషయమై అయోమయంలో ఉంటారు.

సత్యం ఏమిటంటే వారిలో చాలామంది దేవుని వాక్యాన్ని చదువుటకు ఎక్కువగా ప్రయత్నించరు. వారు బయటకు వెళ్లి ఇతరులు దేవుని వాక్యమును ప్రకటించుచుండగా లేక బోధించుచుండగా వింటారు. వారు సందేశాల టేప్‌లు వింటారు లేదా అప్పుడప్పుడు బైబిలు వింటారు, కానీ వాక్యమును ఆలోచించుటకు సమయాన్ని వెచ్చించటంతోపాటు దేవుని వాక్యానికి హెచ్చు భాగాన్ని తమ జీవితాలలో ఇవ్వటానికి నిజంగా ఇష్టపడరు.

శరీరము అనునది సోమరిది. అనేకమంది మనుష్యులు ఏమి చేయకుండానే ఏదో ఒకటి పొందుకోవాలని ఆశిస్తారు. ఏదేమైనప్పటికినీ, పనిచేసే తీరు అదికాదు. మరల నేను దీనిని చెప్తున్నాను: *వాక్యమునకు దేనిని ఇవ్వవలెనని ఒక వ్యక్తి ఇష్టపడుతున్నాడో దానినే ఆ వ్యక్తి పొందుకుంటాడు.*

## వాక్యమును ధ్యానించు

**దుష్టుల ఆలోచనచొప్పున నడువక (వారి సలహాలు, ప్రణాళికలు మరియు ఉద్ధేశ్యాల గురించి), పాపుల మార్గమున(అణుకువ కలిగి, నిశ్చేష్టులుగా) నిలువక, అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక (విశ్రాంతి కొరకై),**

**యెహోవా ధర్మశాస్త్రమునందు (ఆయన విధులు, సూచనలు, బోధనలు) ఆనందించుచు, దివారాత్రము దానిని ధ్యానించువాడు (పర్యాలోచించువాడు మరియు అభ్యసించువాడు) ధన్యుడు (సంతోషము, అదృష్టం, సమృద్ధి మరియు కోరదగినవాడు).**

**కీర్తనలు 1:1,2**

వెబ్‌స్టర్ ప్రకారం *"ధ్యానించు"* అను మాటకు అర్థం 1) ప్రతిబింబించు: పర్యాలోచించు

2) మనస్సులో ప్రణాళికవేసుకొను లేక ఉద్దేశించు...ధ్యానించుటకు ఇష్టపడు. ధ్యానించు అనగా ముఖ్యముగా "శ్రద్ధచూపు"... (ఆచరణలో పెట్టు, అంటే ధ్యానించుట 'పర్యాలోచనచేయు, ఊహించు అనునది ఇప్పుడు ముఖ్యభావం').

**నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము, నా వాక్యములకు నీ చెవియొగ్గుము** అని సామెతలు 4:20 చెప్పుచున్నది. *"ధ్యానించుట"* యొక్క నిర్వచనముతో ఆ సామెతలు 4:20ను మరల మనం చూసినట్లయితే మన తలంపులలో అభ్యసించుట ద్వారా దానిని ధ్యానించుట, మరియు పర్యాలోచించుట ద్వారా మనం దేవుని వాక్యమును అనుసరించగలము. ముఖ్యమైన తలంపు ఏమిటంటే, దేవుని వాక్యం ఏమి చెప్తుందో దానిని మనం చేయాలని ఆశపడినట్లయితే, దాని గురించి ఆలోచించుటలో మనం సమయాన్ని గడుపవలెను.

'సాధన పరిపూర్ణతనిస్తుంది' అను పాత సామెతను జ్ఞాపకం చేసుకొనండి. హెచ్చైన అభ్యాసం లేకుండా దేనిలోనూ నిపుణులమనిపించుకుంటామని మనం అనుకొనము, కాబట్టి నిపుణత కలిగిన క్రైస్తవత్వము కొంత వైవిధ్యముగా ఉండాలని మనం ఎందుకు అనుకుంటున్నాం?

## ధ్యానించుట సఫలతనిస్తుంది

**ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటిప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రములు దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.**

**యెహోషువ 1:8**

నీ పనులన్నింటిలోనూ నీవు సాఫల్యతను మరియు సమృద్ధిని పొందాలని అనుకున్నట్లయితే, దివారాత్రములు నీవు దేవుని వాక్యాన్ని ధ్యానించాలని బైబిలు చెప్తుంది.

దేవుని వాక్యమును ఆలోచించుటలో నీవు ఎంత సమయము గడుపుతావు? నీ జీవితంలోని ఏ ప్రదేశంలోనైనా నీవు సమస్యలు కలిగివున్నట్లయితే, ఒక నిజాయితీ కలిగిన సమాధానం ఆ సమస్య ఎందుకు అన్నదానికి జవాబిస్తుంది.

నా జీవితంలో చాలా వరకు, నేను ఏమి ఆలోచిస్తున్నాను అను విషయం నేను ఆలోచించలేదు. నా తలలోకి ఏమి వచ్చిపడితే దానిని ఆలోచించేదానను. సాతాను ఆలోచనలను నాలోనికి పంపిస్తున్నాడను విషయమై నాకే ప్రత్యక్షత లేదు. చాలా వరకు నా తలంపులలో ఉన్నవి సాతాను నాకు చెప్తున్న అబద్ధాలు లేక కేవలం అర్థంలేని

ఆలోచనలు ఆలోచించుటకు నా సమయాన్ని వెచ్చించుటకు అర్హతలేని ఆలోచనలు. సాతాను నా ఆలోచనలను నియంత్రించుచున్నాడు గనుక నా జీవితాన్ని నియంత్రించు చున్నాడు.

## నీవు ఏమి ఆలోచించుచున్నావో ఆలోచించుకో

**వారితో కలిసి మనమందరమును శరీరముయొక్కయు మనస్సుయొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను (మన చెడు మరియు పాడైన స్వభావము ద్వారా ప్రభుత్వము చేయబడుతున్న ప్రవర్తన) అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి.**

**ఎఫెసీయులకు 2:3**

మనము మన శరీరము యొక్క కోరికలను నెరవేర్చుకొనకూడదనియు, మనం శరీరానుసారనముగా ప్రవర్తించకూడదనియు పౌలు ఇక్కడ మనలను హెచ్చరించుచున్నాడు.

నేను క్రైస్తవురాలనైనప్పటికినీ నేను నా ఆలోచనలను నియంత్రించుకొనుట నేర్చుకొనలేదు గనుక నేను సమస్యను కలిగియున్నాను. నా మనసును అధికముగా పనిలోనుంచుతున్న విషయాలను గూర్చి నేను ఆలోచించాను కానీ అనుకూలమైన మార్గంలో సఫలం కాలేకపోయాను.

*నేను నా ఆలోచనాసరళిని మార్చుకొనవలసియున్నది!*

దేవుడు నాకు బోధించుట మొదులు పెట్టిన తర్వాత మనసు యొక్క రణరంగం అనేది నా జీవితంలో ఒక గొప్ప మలుపు అయింది. “నీవు ఏమి ఆలోచించుచున్నావో ఆలోచించుకో” అని ఆయన చెప్పాడు. అలా చేయుట మొదలుపెట్టిన తర్వాత, నా జీవితంలో నేను సమస్యను ఎందుకు ఎదుర్కొంటున్నానో చూచుటకు ఎక్కువ సమయం పట్టలేదు.

*నా మనస్సు ఒక గందరగోళముగానున్నది!*

నేను అన్నీ తప్పుడు ఆలోచనలు ఆలోచించుచున్నాను.

నేను అనేక సంవత్సరాలుగా మందిరానికి వెళ్ళేదానను, కానీ నేను వినిన దానిని ఎప్పుడూ నిజంగా ఆలోచించలేదు. చెప్పాలంటే, ఒక చెవితో విని, రెండవ చెవితో వదిలివేసేదానను. ప్రతిరోజూ బైబిలు నుండి కొన్ని వాక్యభాగాలు చదివేదానను కానీ నేను ఏమి చదువుతున్నానో ఎప్పుడూ ఆలోచించేదానను కాదు. నేను వాక్యమును అనుసరించుట లేదు. నేనేమి వింటున్నానో దానిని నేను ఆలోచించలేదు మరియు అభ్యసించనూ లేదు. కాబట్టి, నీతిగాని జ్ఞానముగాని నాకు మరలి రాలేదు.

## దేవుని క్రియలను ధ్యానించు

**దేవా, మేము నీ ఆలయమునందు నీ కృపను ధ్యానించితిమి.**

**కీర్తనలు 48:9**

దేవుని అద్భుతకరమైన పనులన్నిటినీ—దేవుని బలమైన పనులు ధ్యానించుటను గూర్చి కీర్తనాకారుడైన దావీదు తరచుగా మాట్లాడాడు. దేవుని నామమును గూర్చి, దేవుని కృపను గూర్చి మరియు అనేక ఇతర విషయాలను గూర్చి ధ్యానించానని అతను చెప్తున్నాడు.

అతను నిరాశాపూరితంగా ఉన్నప్పుడు, అతను కీర్తనలు 143:4,5లో **కావున నా ఆత్మ నాలో క్రుంగియున్నది, నాలో నా హృదయము విస్మయమొందెను. (నిశ్చేష్టతనొందెను) పూర్వదినములు జ్ఞాపకము చెసుకొనుచున్నాను నీ క్రియలన్నియు ధ్యానించుచున్నాను, నేను నీ చేతుల పని యోచించుచున్నాను అని వ్రాసియున్నాడు.**

దావీదు తన నిరుత్సాహమైన మరియు నిరాశాపూరితమైన భావనలకు ప్రతిస్పందనగా వాటిని గురించి ఆలోచిస్తూ కూర్చునేవాడు కాదని ఈ వాక్యభాగం చెప్తుంది. దానికి బదులుగా, గత కాలములోని మంచి సమయాలను జ్ఞాపకము చేసుకొనుట. దేవుని చేతులలోని ఆయన పనులను పర్యాలోచన చేయుటకు ఎంచుకొనుట ద్వారా ఆ సమస్యలకు వ్యతిరేకంగా నిలిచాడు వేరే విధంగా చెప్పాలంటే, అతను ఏదైనా ఒక మంచిదాని గురించి ఆలోచించాడు, అది అతను నిరుత్సాహపూరిత స్థాయిని అధిగమించడానికి సహాయపడింది.

*నీ విజయంలో నీ మనస్సు ఒక ప్రాముఖ్య పాత్ర వహిస్తుందన్న విషయాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దు.*

దేవుని వాక్యం ద్వారా పని చేస్తున్న పరిశుద్ధాత్మ శక్తియే మన జీవితాలలోనికి విజయాన్ని తీసుకుని వస్తుందని నీకు తెలుసు, కానీ మన ద్వారా చేయబడవలసిన పెద్ద పని ఏమిటంటే మనం మన ఆలోచనలను దేవుని ఆలోచనలు మరియు వాక్యముతో సరిచూసుకోవాలి. ఒక వేళ మనం దీనిని ఎంచుకొనుటకు తృణీకరించినప్పటికినీ లేక ఇది ప్రాముఖ్యమైనది కాదని ఆలోచించినప్పటికినీ మనం ఎప్పటికీ విజయాన్ని అనుభవించలేము.

## మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి

**మీరు ఈ లోక (ఈ యుగ) మర్యాదను (దాని బాహ్యమైన, అసహజమైన ఆచారాలు) అనుసరింపక, (దేవుని దృష్టిలో) ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి (నూతన**

**ఆలోచనలు మరియు నూతన మాదిరిలతో) నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.**

**రోమా 12:2**

ఈ వాక్యభాగంలో అపొస్తలుడైన పౌలు ఈ విధంగా చెప్పుచున్నాడు. మన జీవితాలలో దేవుని యొక్క మంచి మరియు సంపూర్ణ చిత్తము నెరవేర్చబడుట చూడవలెనంటే—మన మనస్సు మారి నూతనమవ్వవలెను. ఏ విషయంలో మారి, నూతనము అవవలెను? దేవుని మార్గంలో ఆలోచించుటకు నూతనమవ్వవలెను. ఈవిధంగా నూతనముగా ఆలోచించుటలో మనము ఎలా ఉండవలెనని దేవుడు ఇష్టపడుతున్నాడో అలా రూపాంతరము చెందుతాము. తన మరణము మరియు పునరుత్థానము ద్వారా ఈ రూపాంతరమును యేసు సాధ్యపరిచాడు. మనస్సును నూతనపరచుకునే విధానం ద్వారా మన జీవితాలలో ఇది సత్యమవుతుంది.

ఎటువంటి అయోమయం లేకుండుటకై, సరియైన ఆలోచనకు రక్షణతో సంబంధం లేదని నన్ను చెప్పనివ్వండి. రక్షణయనునది కేవలం యేసు రక్తం, సిలువపై ఆయన మరణము, మరియు పునరుత్థానముపై ఆధారపడివున్నది. అనేక మంది, తాము నిజముగా యేసుని రక్షకునిగా అంగీకరించినందుకై పరలోకంలో ఉంటారు. కానీ వీరిలో చాలామంది ఆయన వాక్యము ద్వారా నూతన పరచబడిన మనస్సును కలిగి ఉండరు కాబట్టి తమ జీవితములలోని దేవుని మంచి ప్రణాళికను అనుభవించియుండరు లేక విజయబాటలో నడచియుండరు.

అనేక సంవత్సరాలు నేను వారిలో ఒకరిగా ఉండేదానను. నేను తిరిగి జన్మించాను. నేను పరలోకమునకు వెళ్లబోవుచున్నాను. నేను మందిరానికి వెళ్లి మత సంబంధ ఆచారాలన్నీ పాటించేదానను, కానీ నా జీవితంలో నిజముగా విజయం లేని దాననుగా ఉన్నాను. కారణం ఏమిటంటే నేను తప్పుడు ఆలోచనలు ఆలోచిస్తున్నాను.

## ఈ విషయాలను ఆలోచించు

**మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏమి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి (మనస్సును ఉంచుకొనుడి).**

**ఫిలిప్పీయులకు 4:8**

ఏవిధమైన విషయాలను మనం ఆలోచించవలెనో వాటిని గూర్చి అనేక విపులమైన సూచనలను బైబిలు ఇస్తుంది. మనం మంచి విషయములను గూర్చి అనగా మనలను

పడద్రోయు విషయములను కాక మనలను కట్టు విషయములను గూర్చి ఆలోచించవలెనని ఈ వివిధవాక్యభాగముల ద్వారా సూచించబడియున్నాము.

మన ఆలోచనలు తప్పకుండా మన ఉద్దేశ్యములు మరియు ఉద్రేకములపై ప్రభావం చూపిస్తాయి. ప్రభువు మనకు చెప్పు ప్రతీది మన స్వప్రయోజనము కొరకైయున్నది. మనకు సంతోషాన్ని ఏమి ఇస్తుందో, మనలను ఏమి శ్రమ పెడుతుందో ఆయనకు తెలుసు. ఒక వ్యక్తి తప్పుడు ఆలోచనలతో నిండియున్నప్పుడు అతను శ్రమలతో నిండియుంటాడు మరియు నా స్వానుభవం ద్వారా నేను నేర్చుకున్నదేమిటంటే, ఎవరైనా శ్రమలతో నిండియున్నప్పుడు అతను శ్రమతో నిండియుంటాడు మరియు నా స్వానుభవం ద్వారా నేను నేర్చుకున్నదేమిటంటే, ఎవరైనా శ్రమలతో నిండియున్నప్పుడు, సామాన్యంగా అతను ఇతరులను కూడా శ్రమపెడతాడు.

నీవు రోజువారి కార్యక్రమాలను కొంత పరిశోధించి, “నేను ఏమి ఆలోచిస్తున్నాను?” అని నీ ఆలోచనా విధానమును పరీక్షించుకొనుటలో కొంత సమయాన్ని గడుపవలసివస్తున్నది.

నీవు ఏమి ఆలోచిస్తున్నావు అనునది ఆలోచించుట చాలా విలువగలదైయున్నది. ఎందుకంటే సాధారణంగా సాతాను వారి శ్రమలకు లేక సమస్యలకు కారణమైన అసత్యపు ఆలోచనలు ఆలోచించునట్లుగా వారిని పురికొల్పుచున్నాడు. వారి చుట్టూ (పరిస్థితులు) జరుగుచున్న దానిని బట్టి తాము సంతోషముగాలేమని వారు తలంచవలెనని వాడు కోరుచున్నాడు, కానీ వారి లోపల (ఆలోచనలు) జరుగుతున్నదానిని బట్టియే వారికి నిజంగా శ్రమకలుగుచున్నది.

చాలా సంవత్సరాలు నేను ఇతరులు చేయుచున్న దానిని బట్టి లేక చేయనిదానిని బట్టి నేను సంతోషంగా లేనని నమ్మియున్నాను. నా శ్రమలలో నా భర్తను లేక నా పిల్లలను నిందించేదానను. వారు కొంచెం వేరుగావుంటే, ఒక వేళ వారు నా అవసరతలను ఇంకొంచెం బాగా పట్టించుకుంటే, ఒకవేళ ఇంట్లో వారు మరింత సహాయం చేయగలిగితే నేను సంతోషంగా ఉండగలనని అనుకొనేదానను. అది ఒక విషయం, తరువాత అనేక సంవత్సరములు ఇంకొక విషయం, చివరిగా నేను సత్యాన్ని ఎదుర్కొన్నాను, సరియైన అభిప్రాయాన్ని కలిగియుండుటకు నేను ఎంచుకున్నట్లయితే వీటిలో ఏ విషయం కూడా నన్ను బాధపెట్టదని నేను తెలుసుకున్నాను. నన్ను బాధపెడుతున్నది నా ఆలోచనలే.

చివరిగా నన్ను దీనిని చెప్పనివ్వండి: *నీవు ఏమి ఆలోచిస్తున్నావో ఆలోచించుకో.* నీవు నీ సమస్యలలో కొన్నింటిని కనుగొనుము మరియు వాటినుండి త్వరగా విడుదలపొందే మార్గములో ఉండుము.

## రెండవ భాగము

# మనస్సు యొక్క స్థితిగతులు

# ఉపోద్ఘాతము

> *...మనమైతే క్రీస్తు (మెస్సయ్య) మనస్సు (ఆలోచనలు మరియు ఉద్దేశ్యములు) కలిగినవారము.*
>
> 1 కొరింథీయులకు 2:16

నీ మనస్సు ఏ స్థితియందు ఉన్నది?

నీ మనస్సు స్థితిగతులు మారునను సంగతి నీవు గ్రహించావా? ఒక సమయంలో నీవు నెమ్మదిగా ప్రశాంతంగా ఉండవచ్చు మరియు మరియొక సమయంలో చింతతోనూ, ఉద్రేక పూరితంగా ఉండవచ్చు, తరువాత అదే విషయంలో నీ మనస్సు అయోమయ స్థితిలో ఉన్నట్లు కనుగొనవచ్చును.

ఇతరులవలెనే, నా జీవితంలోనూ ఇటువంటి అనుభవాలు కలిగిన సమయములు కలవు. ఏ అనుమానం లేకుండా నేను దేవుని నమ్మిన సమయములు కలవు, తరువాత అపనమ్మకం మరియు అవిశ్వాసం నన్ను దయలేకుండా వెంటాడిన సమయములు కలవు.

మనసు అనే వైవిధ్యమైన పరిస్థితులలో ఉన్నట్లు కనబడుటవలన, నా మనసు ఎప్పుడు సహజంగా ఉంటుంది? అని నేను అశ్చర్యపోయేదాన్ని. అసలు సహజంగా ఉండుట ఎలా ఉంటుందో నేను తెలుసుకోవాలని ఆశపడేదానిని, దానివలన అసహజమైన ఆలోచనా విధానాలు నా మనసులోకి రాగానే నేను వాటిని ఎదుర్కొనగలను.

ఉదాహరణకు, విమర్శించు, తీర్పుతీర్చు మరియు అనుమానించు మనసు ఒక విశ్వాసికి అసహజమైన మనసువలె అనిపించవచ్చును. ఏదేమైనప్పటికినీ, నా జీవితంలో ఎక్కువభాగం, నా మనసు సహజంగా లేనప్పటికినీ, అది నాకు సహజంగానే అనిపించింది. నా ఆలోచనలు సరిగా లేకుండి, నా జీవితంలో అనేక సమస్యలకు కారణం అవుతున్నప్పటికీ, నా ఆలోచనలలో తప్పు ఉన్నదని నేను తెలుసుకొనలేకపోయాను.

నా ఆలోచనా సరళిని నేనేమైనా చేయగలనన్న విషయం నాకు తెలియదు. అనేక సంవత్సరాలుగా, నేను ఒక విశ్వాసిని, కానీ ఒక విశ్వాసియొక్క సరియైన మానసిక స్థితి లేక నా ఆలోచనా సరళిని గూర్చిన ఎటువంటి బోధను నేను కలిగియుండలేదు.

మన మనసులు నూతనజన్మ అనుభవముతో తిరిగి జన్మించియుండలేదు అవి నూతనపరచబడవలసియున్నది. (రోమా 12:2) నేను అనేకమారులు చెప్పినట్లు, మనస్సు

నూతనపరచబడుట అనునది సమయాన్ని కోరుకుంటుంది. నీవు ఈ పుస్తకంలోని తరువాత భాగమును చదువునప్పుడు, నీ మానసిక స్థితి ఎక్కువ సమయం క్రీస్తును రక్షకునిగా కోరుకునే అసహజ స్థితిలోనే ఉన్నదని నీవు కనుగొన్నప్పటికీ, నీ మనసు పాడుచేసుకొనవద్దు. సమస్య అనునది తిరిగి బాగుపడుటకు మొదటి మెట్టు అని గుర్తించు.

నా విషయంలో, అనేక సంవత్సరాల క్రితం దేవునితో నా సంబంధాన్ని గూర్చి గంభీరంగా ఆలోచించుటకు మొదలుపెట్టాను, మరియు అదే సమయంలో నా యొక్క అనేకమైన సమస్యల యొక్క వేర్లు నా తప్పుడు ఆలోచనా విధానంలో ఉన్నవని ఆయన నాకు తెలియజేసినాడు. నా మనసు గందరగోళంలో ఉన్నది. అది ఉండవలసిన స్థితిలో ఎప్పటికైనా ఉంటుందా అని నేను అనుమానించేదానను. ఒక వేళ అది ఆ స్థితిలో ఉంటే దానిని ఎప్పటికీ పోగొట్టుకొనదు.

నేను తప్పుడు ఆలోచనలకు ఎంతగా బానిసనైపోయానో నేను తెలుసుకొనుట ఆరంభించినప్పుడు నేను ఉప్పొంగిపోయాను. నేను తప్పుడు ఆలోచనలను వెళ్లగొట్టుటకు ప్రయత్నిస్తాను అవి మరల తిరిగి వస్తాయి. కానీ, క్రమక్రమంగా, విడుదల మరియు స్వతంత్రత కూడా వచ్చాయి.

నీ మనసుమారి నూతనమగుటకు వ్యతిరేకంగా సాతాను కలహపూరితంగా పోరాడుతాడు నీవు అధిక పరిమాణంలో జయం పొందునట్లుగా బలంగా ప్రార్థించుటకు మరియు పఠించుటకు కొనసాగించుట ప్రాణాధారమైయున్నది.

నీ మనసు ఎప్పుడు సహజంగా ఉంటుంది? అది ప్రదేశమంతా కలియతిరుగుతుందా, లేక నీవు చేయుచున్నదానిపై కేంద్రీకరించుటకు నీవు సమర్థత కలిగియున్నావా? నీవు జీవితంలో వెళ్తున్న దిశ విషయంలో నీవు అయోమయంగానూ, గందరగోళంలోనూ ఉన్నావా, లేక ప్రశాంతంగానూ మరియు అన్ని కారణాలతో నిశ్చయంగా ఉన్నావా? నీ మనస్సు అనుమానంతో మరియు అపనమ్మకంతోనూ నిండివుందా, నీవు చింతతోనూ, వేదనలోనూ, భయంతోనూ ఉన్నావా? లేక నీ చింత యావత్తూ దేవునిపై మోపుట, ఆయన బిడ్డగా భాగ్యం అనుకుంటున్నావా? (పేతురు 5:7)

మనము క్రీస్తు మనస్సు కలిగినవారమని దేవుని వాక్యం బోధించుచున్నది. దైవ కుమారునిగానే కాదు మనుష్యకుమారునిగా ఆయన భూమిపై నివసించిన కాలంలో ఆయన మనస్సు ఎలాగున ఉండి ఉంటుందని అనుకుంటున్నారు?

*మనస్సు యొక్క రణరంగంలోని* మరియొక భాగమును ప్రార్థనాపూర్వకంగా చదవండి. విజయంలో నడవాలనుకున్న యేసు శిష్యుడైన ఒక వ్యక్తి కొరకైన సహజ మరియు అసహజ మనస్సులను గూర్చి తెలుసుకొనునట్లుగా ఈ భాగం మీ కన్నులను తెరువజేస్తుందని నేను నమ్ముతున్నాను.

అధ్యాయము

8

# నా మనస్సు సహజంగా ఎప్పుడుంటుంది?

అధ్యాయము

# నా మనస్సు సహజంగా ఎప్పుడుంటుంది? 8

నీవు, నేను మన ''మనోనేత్రములు'' వెలిగింపబడుట ద్వారా జ్ఞానమును పొందుకొనవలెనని పౌలు ప్రార్థించుటను గమనించండి. నేను అభ్యసించిన అనేక విషయాలపై ఆధారపడి "మనో నేత్రములను" నేను మనుస్సుగా వర్ణిస్తాను.

క్రైస్తవులముగా, మన మనస్సు ఏ స్థితిలో నుండవలెను? వేరొక మాటలో, ఒక విశ్వాసి మనసుయొక్క సహజ స్థితి ఏమైయున్నది? ఈ ప్రశ్నకు జవాబిచ్చుటలో, మనస్సు మరియు ఆత్మ యొక్క వివిధక్రియలను మనం చూడవలసియున్నది.

దేవుని వాక్యానుసారంగా, మనస్సు మరియు ఆత్మ కలసి పనిచేస్తాయి దీనినే నేను "ఆత్మకు తోడ్పడు మనస్సు" సిద్ధాంతము అని అంటాను.

దీనిని ఇంకా అర్థంచేసుకొనుటకు, ఒక విశ్వాసి జీవితంలో ఇది ఎలా పని చేస్తుందో చూద్దాం.

*మరియు మీ మనోనేత్రములు వెలిగింపబడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెనని,*

*మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమా స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మునుగూర్చి విజ్ఞాపన చేయుచున్నాను.*

ఎఫెసీయులకు 1:17-18

## మనసు-ఆత్మ సిద్ధాంతము

**ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును (అర్థం చేసుకొనును)? అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికి తెలియవు (గ్రహింపు)?**

**1 కొరింథీయులకు 2:11**

ఒక వ్యక్తి క్రీస్తును తన స్వరక్షకునిగా అంగీకరించినపుడు, పరిశుద్ధాత్మ వచ్చి అతనిలో నివసించును. పరిశుద్ధాత్మకు దేవుని మనసు తెలియునని బైబిలు బోధిస్తుంది. ఒక వ్యక్తిలోని

అతని ఆత్మ మాత్రమే అతని ఆలోచనలను ఎలాగు తెలిసికొనగలదో ఆలాగే పరిశుద్ధాత్ముడు మాత్రమే దేవుని మనసును తెలిసికొనగలడు.

పరిశుద్ధాత్మ మనలో నివసించుట వలనను మరియు ఆయనకు దేవుని మనసు తెలియుట వలనను ఆయన యొక్క ఉద్దేశ్యము దేవుని జ్ఞానమును మరియు ప్రత్యక్షతను మనకు తెలియుజేయుటయైయున్నది, జ్ఞానము మరియు ప్రత్యక్షత మన ఆత్మకు తెలియజేయబడినపుడు, మన ఆత్మ మరియు మనోనేత్రములు అనబడిన మనసు వెలిగింపబడతాయి. ఆత్మీయంగా మనకు పరిచర్య చేయబడుటను అనుభవపూర్వకంగా తెలిసికొనునట్లుగా పరిశుద్ధాత్మ దీనిని చేయును.

## సహజమా లేక అసహజమా?

విశ్వాసులముగా మనం ఆత్మీయంగా ఉంటాము. అదేవిధంగా సామాన్యంగానూ ఉంటాము. సామాన్యమైనది ఎల్లప్పుడు ఆత్మీయమైనదానిని అర్థం చేసికొనలేదు. కాబట్టి మన ఆత్మలో ఏమి జరుగుతున్నది అను విషయంలో మన మనస్సులు వెలిగింపబడియుండుట ప్రాణాధారమైన అవశ్యకతయైయున్నది. మనకు ఈ వెలుగు తేవలెనని పరిశుద్ధాత్ముని కోరికయైయున్నది. కానీ మనస్సు హెచ్చైన పనిలో ఉండుటవలన ఆత్మ తనకు ఏమి ప్రత్యక్ష పరచవలెనని ప్రయత్నించుచున్నదో తెలుసుకొనలేము. హెచ్చైన పనిలో ఉన్న మనస్సు అసహజమైనదైయున్నది మనస్సు విశ్రాంతిగా ఉన్నప్పుడు అతి సహజంగా ఉంటుంది—శూన్యంగా కాదు గానీ విశ్రాంతిగా.

మనస్సు తర్కములతోనూ, చింతతోనూ, మరియు భయముతోనూ నిండియుండకూడదు. అది మౌనముగాను, నెమ్మదిగాను మరియు స్థిమితముగాను ఉండవలెను. ఈ పుస్తకములోని రెండవ భాగములోనికి వెళ్లేకొలది మనస్సు యొక్క అనేక అసహజ స్థితులను నీవు గమనిస్తావు. మరియు అవి నీ మనసులో తరచుగా జరిగేవేనని నీవు గుర్తిస్తావు.

ఈ అధ్యాయంలో వివరింపబడిన ‘‘సహజ’’ స్థితిలో నీ మనసునుంచుట ఆవశ్యకమైయున్నది. దీనిని మన మనస్సుయొక్క సామాన్య స్థితితో పోల్చినట్లయితే మనకు పరిశుద్ధాత్మ ప్రత్యక్షత ఎందుకు ఉన్నది మరియు మనం జ్ఞానము మరియు ప్రత్యక్షత తక్కువగా కలిగివున్నట్లు ఎందుకు అనుకుంటున్నామో మనం చూడగలం.

జ్ఞాపకముంచుకొనండి, విశ్వాసియొక్క మనస్సును వెలిగించుటకు పరిశుద్ధాత్మ ప్రయత్నిస్తాడు. దేవుని నుండి మనుష్యాత్మకు పరిశుద్ధాత్ముడు సమాచారములను అందచేయును, ఒకవేళ ఆ వ్యక్తి యొక్క మనస్సు అతని ఆత్మకు తోడ్పడుచున్నట్లయితే అతను దైవ జ్ఞానమందును, ప్రత్యక్షతయందును నడువగలడు. కానీ అతని మనస్సు హెచ్చైన పనిలో ఉన్నట్లయితే దేవుడు అతనికి ప్రత్యక్షపరచదలచినది అతని ఆత్మద్వారా తప్పిపోతుంది.

## నిమ్మళముగా మాటలాడు స్వరము

**అందుకాయన—నీవు పోయి పర్వతముమీద యెహోవా సముఖమందు నిలచి యుండుమని సెలవిచ్చెను. అంతట యెహోవా ఆ వైపున సంచరింపగా బలమైన పెనుగాలి లేచెను, యోహోవా భయమునకు పర్వతములు బద్దలాయెను; శిలలు ఛిన్నాభిన్నములాయెను గాని యెహోవా ఆ గాలి దెబ్బ యందు ప్రత్యక్షము కాలేదు. గాలి పోయిన తరువాత భూకంపము కలిగెను గాని ఆ భూకంపమునందు యెహోవా ప్రత్యక్షము కాలేదు.**

**ఆ భూకంపమైన తరువాత మెరుపు పుట్టెను గాని ఆ మెరుపునందు యెహోవా ప్రత్యక్షము కాలేదు, మెరుపు ఆగిపోగా మిక్కిలి నిమ్మళముగా మాటలాడు ఒక స్వరము వినబడెను.**

**1 రాజులు 19:11,12**

అనేక సంవత్సరాలు నేను ప్రత్యక్షతకై, నాలో నివసించుచున్న తన ఆత్మద్వారా ప్రత్యక్షత దయచేయుమని దేవుని అడుగుచూ ప్రార్థించాను. నా విన్నపము వాక్యానుసారమైనదని నాకు తెలియును. నేను అడిగినప్పుడు, పొందుకుంటానని నేను ఖచ్చితంగా నమ్మియున్నాను అయినప్పటికిని ఎక్కువ సమయం నేను “ఆత్మీయ బుద్ధి మాంద్యం” కలిగివున్నట్లు అనుకునేదానను, తరువాత పరిశుద్ధాత్మ నాకు ప్రత్యక్షపరచదలిచిన దానిని నా మనస్సు పొందుకొనలేకపోతుందని గ్రహించాను ఎందుకంటే నా మనసు హెచ్చైన పని కలిగివున్నది గనుక తనకు అందించబడుతున్న సమాచారమును కోల్పోతుంది.

ఇద్దరు వ్యక్తులు ఒక గదిలో ఉన్నట్లు ఊహించుకోండి. ఒకడు మరియొకనికి ఒక రహస్యాన్ని చెప్పాలని ప్రయత్నిస్తున్నాడు. ఒక వేళ ఆ గది అల్లరితో నిండివున్నట్లయితే ఆ సమాచారం అందించబడినప్పటికీ కేవలం ఆ అల్లరి కారణంగా రహస్య సమాచారం కొరకు ఎదురుచూస్తున్న వ్యక్తి దానిని పొందుకోలేడు. అతను ఎక్కువ శ్రద్ధ చూపించనిదే కనీసం తనతోనే మాట్లాడుచున్నారను విషయం కూడా అతను గ్రహించలేడు.

మన మనసుకు దేవుని ఆత్మకు మధ్య సంభాషణ ఇలాగేవుంటుంది. పరిశుద్ధాత్ముని మార్గము సున్నితమైనది, అనేకసార్లు ఆ వాక్యభాగంలో ప్రవక్తతో మాట్లాడినట్లు ఆయన మనతో మాట్లాడుతాడు—నిమ్మళముగా మాటలాడు స్వరము కాబట్టి వినుటకు అనుకూలమైన స్థితిలో మనలను మనం ఉంచుకొనుట ఆవశ్యకమైయున్నది.

## ఆత్మ మరియు మనస్సు

**కాబట్టి ఆత్మతో (నాలో ఉన్న పరిశుద్ధాత్మ ద్వారా) ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును (జ్ఞానముగా)**

**1 కొరింథీయులకు 14:15**

బహుశా, ఈ “ఆత్మకు తోడ్పడు మనస్సు” సిద్ధాంతమును అర్థం చేసుకొనవలెనంటే ఉన్న మంచి మార్గం ప్రార్థన గూర్చి ఆలోచించుటయే. ఈ వచనంలో తాను ఆత్మతోను మరియు మనస్సుతోను ప్రార్థన చేస్తానని అపొస్తలుడైన పౌలు చెప్పుచున్నాడు.

నేను కూడా అదే విధంగా చేస్తాను కాబట్టి పౌలు మాట్లాడుచున్నది నేను అర్థం చేసుకొనగలను. తరచుగా నేను ఆత్మలో (తెలియని భాషయందు) ప్రార్థిస్తాను. ఆ విధంగా కొంతసేపు ప్రార్థించిన తరువాత, ఇంగ్లీషులో (నాకు తెలిసిన భాష) ప్రార్థించుటకు నా మనసులోనికి ఏదో ఒక విషయం వస్తుంది. ఈ విధంగా ఆత్మకు తోడ్పడు మనసును నేను నమ్మియున్నాను. నేను అర్థం చేసుకొనగల ఒక మార్గంలో దేవునియొక్క జ్ఞానము మరియు తెలివిని పొందుటకు అవి కలిసిపనిచేస్తాయి.

ఇది తిరోగమనంలో కూడా పనిచేస్తుంది. నేను ప్రార్థించాలనుకున్నప్పుడు ప్రార్థించుటకై నేను దేవునికి అనువుగా ఉండేలా చూసుకుంటాను. అప్పుడు నా ఆత్మలో ప్రత్యేకమైన కదలిక లేకపోయినట్లయితే నా మనస్సుతో ప్రార్థించుటకు మొదలు పెడతాను. నాకు తెలిసిన విషయాలు లేక పరిస్థితులను గూర్చి ప్రార్థిస్తాను. కొన్నిసార్లు ఇది నిజంగా ఏ ప్రయోజనం లేనట్లు అనిపిస్తుంది. నా ఆత్మనుండి ఏ విధమైన సహాయం రాకుండా ఉంటుంది. నేను పోరాడుతున్నట్లనిపిస్తుంది, కనుక నాకు ఇంతకుముందే తెలిసిన మరొక దాని కొరకై నేను వెళ్తాను.

పరిశుద్ధాత్ముడు ఏదో ఒక విషయంలో నన్ను తన హద్దులో ఉంచుకొను వరకు నేను ఇలాగే కొనసాగుతాను. ఆయన అలా చేయునప్పుడు ఆయన నన్ను వేరే విషయంకొరకు ఆ విధంగా ప్రార్థన చేయమని కోరుతున్నాడని తెలుస్తుంది. కాని నేను ప్రయత్నిస్తున్న దాని కొరకు కాదు. అది నేను ప్రార్థించాలని ఆ విధంగా నా మనస్సు, ఆత్మ కలిసి పనిచేస్తున్నాయి, దేవుని చిత్తమును నెరవేర్చుటలో ఒకదానికొకటి తోడ్పడుతున్నాయి.

## భాషలు మరియు అర్థం చెప్పుట

**(తెలియని) భాషతో మాటలాడువాడు, అర్థము చెప్పు శక్తికలుగుటకై ప్రార్థన చేయవలెను. నేను (తెలియని) భాషతో ప్రార్థన చేసినయెడల నా ఆత్మ (నా యందలి**

**పరిశుద్ధాత్మని ద్వారా) ప్రార్థన చేయునుగాని నా మనస్సు ఫలవంతముగా (ఫలింపరు మరియు ఎవరికీ సహాయకరంగా నుండదు) ఉండదు.**

**1 కొరింథీయులకు 14:13,14**

మనస్సు మరియు ఆత్మ కలిసి పనిచేయుటలోని మరియొక ఉదాహరణ భాషలు మాట్లాడు మరియు అర్థము చెప్పువరము.

వేరు భాషలలో మాట్లాడునప్పుడు, నేను ఏమి చెప్పుచున్నానో దాని అర్థాన్ని నాకు గానీ లేక ఇంకెవరికైనా గానీ దేవుడు దయచేయువరకు నా మనస్సు ఫలవంతముగా ఉండదు. తరువాత అది ఫలవంతమవుతుంది.

ఈ వరములనునవి భాషలు మరియు అనువాదం కాదను విషయమును దయచేసి మనస్సులో ఉంచుకొనండి. అనువాదము అనునది పదమునకు పదము సందేశము చెప్పుట. అర్థం చెప్పుట అనునది ఒక వ్యక్తి చెప్పునది మరియొకరు అర్థమయ్యేరీతిలో చెప్పుట కానీ అర్థం చెప్పుచున్న వ్యక్తి యొక్క స్వంత ధోరణిలో తన వ్యక్తిత్వముతోనే చెప్పుట.

మీకు ఒక ఉదాహరణ ఇవ్వనివ్వండి: సిస్టర్ స్మిత్ సంఘంలో నిల్చుని తెలియని ఒక భాషలో సందేశం ఇస్తున్నారనుకుందాం. అది ఆవిడ ఆత్మనుండి వస్తుంది, ఆవిడ చెప్తున్నదేమిటో ఆవిడకు గానీ, వేరెవ్వరికీ గానీ తెలియదు. దేవుడు ఆ సందేశం యొక్క అర్థాన్ని నాకు ఇచ్చినట్లయితే, కానీ సామాన్యమైన రీతిలో, నేను విశ్వాసంతో ముందుకు అడుగువేసి, పలుకబడినదానికి అర్థం చెప్తున్నప్పుడు, అందరికీ అర్థమయ్యేరీతిలో ఆ సందేశాన్ని చెప్తాను. కానీ అది నా స్వంత వైఖరితో విలక్షణమైన భావాలతో అందించబడుతుంది.

ఆత్మలో ప్రార్థించుట (తెలియని భాషలో) మరియు అర్థం చెప్పుట (ఆ తెలియని భాషకు) అనునది "ఆత్మకు తోడ్పడు మనస్సు" సిద్ధాంతమును అర్థం చేసుకొనుటకు అద్భుతమైన మార్గము. ఆత్మ కొంత మాట్లాడుతుంటే, మనసుకు దాని అర్థం తెలియజేయబడుతుంది.

ఇప్పుడు దీనిని ఆలోచించండి: సిస్టర్ స్మిత్ తెలియని భాషలో మాట్లాడుతున్నట్లయితే, దేవుడు అర్థం చెప్పుటను ఎవరికైనా ఇవ్వవలెనని చూస్తున్నప్పుడు. నా మనస్సు దానిని అందుకొనలేనంత పనిలో ఉన్నట్లయితే ఆయన నాకు ఇచ్చుటకు ప్రయత్నించినప్పటికినీ, నేను దానిని పొందుకొనలేను.

ప్రభువులో నేను ఇంకనూ ఎదుగుచుండి, ఆత్మీయ వరములను గూర్చి నేర్చుకుంటున్నప్పుడు, దాదాపు ప్రత్యేకముగా భాషలలో ప్రార్థించేదానను. కొంతకాలం తర్వాత నా ప్రార్థనా జీవితం నాకు విసుగనిపించింది. దీనిని గూర్చి నేను ప్రభువుతో మాట్లాడినప్పుడు, నేను ఏమి ప్రార్థన చేస్తున్నానో దానిని నేను అర్థం చేసుకొనకపోవుట

వలన నాకు విసుగనిపించిందని ఆయన నాకు తెలియజేశాడు. నేను ఆత్మలో ప్రార్థించునప్పుడు నేను ఏమి ప్రార్థిస్తున్నానో ఎల్లప్పుడు నాకు అర్థం తెలియనవసరం లేదని నేను గ్రహించినప్పటికిని ఇటువంటి ప్రార్థన శృతి తప్పుతుందని మరియు ఎప్పటికీ ఫలవంతముగానుండదని నేను నేర్చుకునియున్నాను.

## ప్రశాంతమైన, జాగరూకత కలిగిన మనస్సు

**ఎవనిమనస్సు (దాని అపేక్ష మరియు ప్రవర్తన) నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు.**

**యెషయా 26:3**

ఈ ఉదాహరణ ద్వారా నీ అత్మ మరియు నీ మనస్సు కలిసి పనిచేస్తాయని మీరు చూచియున్నారని నేను ఆశిస్తున్నాను. *కాబట్టి నీ మనసు సహజమైన స్థితిలో ఉంచుకొనుట అనునది ప్రాముఖ్యమైనదైయున్నది.* లేనిచో, అది నీ ఆత్మకు తోడ్పడలేదు.

సాతాను, ఈ సత్యం తెలుసుకొని, నీ మనసుపై దాడిచేస్తాడు. నీ మనస్సు అనే యుద్ధరంగంలో పోరాటం జరుపుతున్నాడు. నీ మనసును అన్ని విధాలైన తప్పుడు ఆలోచనలతో నింపుటద్వారా, ఎక్కువ పని నీ మనసుకు పెట్టాలని ఆశిస్తున్నాడు, అందువలన నీ మనస్సు ఖాళీలేనిదై పరిశుద్ధాత్ముడు నీ ఆత్మలో పనిచేయుటకు అనువుగానుండదు.

మనస్సు ప్రశాంతంగా ఉండవలెను. ప్రవక్తయైన యెషయా చెప్పుచున్నట్లుగానీ మనస్సు సరియైన విషయములపై ఉన్నట్లయితే, అది విశ్రాంతిగానున్నట్లే.

మనస్సు జాగరూకత కలిగియుండవలెను. అది ఎప్పటికీ మోయకూడదనుకొనిన బరువులు మోస్తున్నప్పుడు మనసునకు జాగరూకత కలిగివుండుట అసాధ్యము.

దీనిని మరల ఆలోచించండి, ఎంత సమయం నీ మనసు సహజంగా ఉంటుంది?

అధ్యాయము

9

# పరిభ్రమించు, సంభ్రమపడు మనస్సు

అధ్యాయము

# పరిభ్రమించు, సంభ్రమపడు మనస్సు 9

*కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని....*

1 పేతురు 1:13

ఇంతకు ముందు అధ్యాయంలో హెచ్చైన పని కలిగివున్న మనస్సు అసహజమైనదని తెలుసుకొనియున్నాను. మనస్సు యొక్క మరియొక అసహజమైన స్థితి ఏమిటంటే పరిభ్రమించుట. ఏకాగ్రత చూపుటకు సామర్థ్యము లేకపోవుట సాతాను మనసుపై దాడి చేయుటను సూచిస్తుంది.

అనేకమంది తమ ఆలోచనాసరళి క్రమశిక్షణలో ఉంచు సిద్ధాంతములను పాటించక పోవుట వలన తమ మనసులను పరిభ్రమించుటకు వదిలివేయుటలో ఎన్నో సంవత్సరములు గడుపుతారు.

తరచుగా ఆలోచించుటలో ఏకాగ్రత చూపలేని వ్యక్తులు మానసిక లోపము కలిగిన వారైయుంటారు. ఏదేమైనా, మనస్సు ఏకాగ్రత చూపలేకపోవుటకుగల కారణము అనేక సంవత్సరములు మనస్సు ఏమి చేయదలుచుకుంటే అది చేయునట్లుగా, ఎక్కడికి వెళ్లదలచుకుంటే అక్కడికి వెళ్ళునట్లుగా దానిని వదిలివేయుటయే. ఏకాగ్రత చూపలేకపోవుట విటమిన్ లోపము యొక్క సూచనయై కూడా ఉన్నది, బి–విటమిన్‌లు ఏకాగ్రతను అధికంగా చేస్తాయి. కాబట్టి, ఒకవేళ నీవు ఏకాగ్రత చూపించలేక పోతున్నట్లయితే నీవు సరియైన పౌష్టికాహారం తీసుకుంటున్నావా! అని నిన్ను నీవు ప్రశ్నించుకో.

అత్యంత ఆయాసం కూడా ఏకాగ్రతపై ప్రభావం చూపిస్తుంది. నేను బాగా అలసిపోయినప్పుడు సాతాను నా మనసుపై దాడి చేయుటకు ప్రయత్నించుట కనుగొన్నాను. ఎందుకంటే ఆ సమయాలలో వానిని ఎదిరించుట చాలా కష్టమని వానికి తెలుసు. మనం మానసికంగా బలహీనులము కనుక సాతానుకు ఏ విధమైన సమస్యను తెచ్చే ప్రయత్నం చేయలేమని నీవు నేను ఆలోచించవలెనని వాడు కోరుకుంటున్నాడు. వాడు చెప్పిన అబద్ధాలన్నీ మనం ఆశగా స్వీకరించాలని వాడు కోరుకుంటున్నాడు.

మా కుమార్తెలలో ఒకామె తన చిన్నతనంలో ఏకాగ్రత చూపలేకపోయేది. చదువుట ఆమెకు చాలా కష్టమయ్యేది, ఎందుకంటే ఏకాగ్రత మరియు గ్రహణశక్తి మారుతూ ఉండేది. చాలామంది పిల్లలు మరియు పెద్దవారు కూడా తామేమి చదువుతున్నామో

గ్రహించరు. వారి కళ్లు ఆ పుటలోని అక్షరాలను పరిశోధిస్తాయి, కానీ వారి మనసులు నిజముగా తాము చదువుచున్న దానిని గ్రహింపవు.

తరచుగా ఏకాగ్రత లోపము అనునది గ్రహణశక్తి లోపమునకు కారణమవుతుంది. అది నాకు తెలుసు, నామట్టుకు నేను, బైబిలులో లేక ఏదైనా ఒక పుస్తకంలోని ఒక అధ్యాయం చదివినప్పుడు, హఠాత్తుగా నేనేమి చదివానో అది నాకు తెలియదను సంగతిని గ్రహిస్తాను. నేను వెనక్కి వెళ్ళి దానిని మరలా చదువుతాను, అప్పుడు అది నాకు క్రొత్తగా అనిపిస్తుంది. ఎందుకంటే నా కన్ను ఆ పదాలను పరిశోధిస్తున్నప్పటికీ నా మనస్సు మరెక్కడో పరిభ్రమిస్తూ ఉన్నదన్నమాట. నేనేమి చేస్తున్నానో దానిపై ఏకాగ్రత ఉండలేదు. కాబట్టి నేనేమి చదువుతున్నానో దానిని గ్రహించుటలో విఫలమైనాను.

తరచుగా గ్రహణశక్తి లోపమునకు గల కారణము పరిభ్రమించు మనసువలననైన ఏకాగ్రత లోపమైయున్నది.

## పరిభ్రమించు మనసు

**...నీ ప్రవర్తన (నీవు ఏమి చేయుచున్నావో దానిపై మనస్సునుంచుము) జాగ్రత్తగా చూచుకొనుము...**

ప్రసంగి **5:1**

“ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము” అనుమాటకు “సమన్వయం తప్పవద్దు లేక త్రోవ తప్పవద్దు” అను అర్థముందని నేను నమ్ముతున్నాను. ఈ భాగం యొక్క వివరణ ఒకడు తాను ఏమి చేయుచున్నానను దానిపై మనస్సుంచి, త్రోవ తప్పిపోకుండుటను సూచిస్తుంది.

నేను పరిభ్రమించు మనస్సును కలిగియుండి దానిని క్రమశిక్షణలో అభ్యాసము చేయించవలసియున్నది. ఇది సులభమైనది కాదు. మరియు కొన్నిసార్లు నేను పూర్వపు స్థితికి మరల వచ్చెడిదానను. ఏదైనా కార్యక్రమం పూర్తి చేయవలసి వచ్చినప్పుడు నేను హఠాత్తుగా నేను చేస్తున్న పనితో పూర్తిగా సంబంధం లేని విషయాలలో నా మనస్సు పరిభ్రమిస్తుందని గ్రహించెడిదానను. నేను ఇంకను పరిపూర్ణ ఏకాగ్రత చూపేస్థితికి రాలేదు. కానీ కనీసం నా మనసును ఇష్టమైన చోటికి ఇష్టమైనట్లుగా పరిభ్రమించనివ్వకూడదనుట ఎంత ముఖ్యమైన విషయమో అర్థం చేసుకున్నాను.

వెబ్‌స్టర్ నిఘంటువు ఈ పరిభ్రమించుటను ఈ విధంగా వివరిస్తుంది. 1) గమ్యం లేకుండా కదులుట (సంచారము), 2) దిశలేని విధంగా పోవుట లేక నిర్దేశము లేకపోవుట (కదనుత్రొక్కుట) 3) అక్రమమైన విధానం లేక పనిలో సాగిపోవుట. వంకరటింకరగా పోవుట.

నీవు నా వలె ఉండినట్లయితే, నీవు ఒక సంఘారాధన యందు కూర్చుని ఆ సందేశము వింటూవుండి, నీ మనస్సు పరిభ్రమించు సమయానికి నీవు నిజముగా చెప్పబడుచున్న వాక్యం ద్వారా లాభం పొందుతూ ఆనందించుచున్నట్లయితే, తర్వాత నీకు “మెలకువ” కలిగి ఏమి చెప్పబడుతున్నదో అది నీకు జ్ఞాపకం లేదని గ్రహిస్తావు. నీ శరీరం మందిరములో ఉన్నప్పటికినీ నీ మనస్సు బజారులోని కొట్లలో తిరుగుతూనో లేక ఇంట్లోని వంటగదిలో వంటచేస్తూనో ఉంటుంది.

గుర్తుంచుకోండి, ఆత్మీయ యుద్ధంలో మనస్సే రణరంగం. అక్కడే శత్రువు తన దాడి జరిగిస్తాడు. ఒక వ్యక్తి మందిరమునకు వెళ్ళినప్పటికినీ, చెప్పబడుతున్న దానిపై అతను మనస్సుంచకపోతే, అక్కడ ఉండుట ద్వారా అతనేమీ ప్రయోజనం పొందడని వానికి తెలుసు. ఒక వ్యక్తి తానేం చేయుచున్నాడో దానిపై మనస్సుంచుటకు క్రమశిక్షణ పాటించనట్లయితే అతను ఒక కార్యక్రమం పూర్తి చేయుటకు తనను తాను క్రమశిక్షణలో ఉంచుకొనలేడని సాతానుకు తెలియును.

ఈ మనస్సు పరిభ్రమించే పరిస్థితి సంభాషణ జరుగుచున్నప్పుడు కూడా సంభవిస్తుంది. నా భర్త డేవ్ నాతో మాట్లాడుతున్నప్పుడు నేను కొంతసేపు వింటాను, హఠాత్తుగా నా భర్త చెప్తున్న విషయంలో ఒక విషయం నేను వినలేదని గ్రహిస్తాను. ఎందుకు? నా మనసు వేరొక విషయంలో పరిభ్రమించుటకు నేను వదిలివేశాను. నా శరీరం అక్కడ వినుచున్నట్లు కనిపిస్తూవుంది. అయినప్పటికినీ నా మనసు ఏమి వినలేదు.

అనేక సంవత్సరాలు, ఈ విధముగా జరిగినప్పుడు, డేవ్ ఏమి చెప్పాడో దానిని నేను విన్నట్లు నటించేదానను, ప్రస్తుతం నేను అలా చేయటం ఆపివేశాను మరియు “మరల మీరు చెప్పిన దానిని చెప్పగలరు. మీరు చెప్పినది నేను వినలేదు, నా మనస్సు ఎక్కడో తిరుగుతుంది” అని చెప్పటం మొదలుపెట్టాను.

ఈ విధంగా, నేను ఆ సమస్యను ఎదుర్కొంటున్నట్లు అనుకున్నాను. విషయాలను ఎదుర్కొనుట ద్వారా మాత్రమే వాటిని విజయాలవైపు నడిపించగలము!

సాతాను ఈ పరిభ్రమించు మనసుతో నాపై దాడిచేయాలని చూచినప్పుడు బహుశా నేను వినవలసినది చెప్పబడుతుందని నేను నిర్ణయించుకున్నాను.

అనేక సంఘాలు ఇస్తున్న క్యాసెట్లు తీసుకొనుట ద్వారా సాతానును ఎదిరించవచ్చును. సంఘంలోని ఆరాధనలో చెప్పబడినది వినుటలో నీ మనస్సు క్రమశిక్షణలోనుంచుట నీవు ఇంకను నేర్చుకొనియుండనట్లయితే, ఆ దినపు సందేశపు టేప్‌ను ప్రతివారము కొని దానిని అర్థము చేసుకొను వరకు వినుము.

*నీవు వదలివేయుటకు ఇష్టపడకపోవుటను చూసి సాతాను నిరాశపడతాడు.*

గుర్తుంచుకోండి, నీలో ఏదో ఒక లోపం ఉన్నది—నీకు మానసికలోపం ఉన్నదని నీవు తలంచవలెనని సాతాను కోరుకుంటున్నాడు. కానీ, నిజం నీవు నీ మనస్సును క్రమశిక్షణలో ఉంచుటుకు ప్రారంభించవలసివున్నది. దానిని ఊరంతా తిరిగి దానికి ఇష్టమైనవన్నీ చేయనివ్వకండి. నీ "ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుటకు" నీవు ఏమి చేయుచున్నావో దానిపై మనస్సునుంచుటకు ప్రారంభించు. నీకు కొంత అభ్యాసం అవసరమైయున్నది. పాత అలవాట్లు మానివేసి, క్రొత్తవి అలవరచుకొనుట ఎల్లప్పుడూ సమయాన్ని తీసుకుంటుంది. కాని చివరిలో విలువగలిగినదిగా ఉంటుంది.

## సంభ్రమపడు మనస్సు

**ఎవడైనను ఈ కొండను చూచి—నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.**

**మార్కు 11:23,24**

ఒక విషయం లేక మరొక విషయం ఎదుర్కొన్నప్పటికీ, నేను తరచుగా "నాకు ఆశ్చర్యంగా ఉంది", అనుమాట చెప్పటం గమనించాను. ఉదాహరణకు:

"రేపు వాతావరణం ఎలా ఉంటుందోనని నాకు భయంగా ఉంది"

"పార్టీకి నేను ఏమి వేసుకోవాలోనని నాకు భయంగా ఉంది"

"డాని (నా కుమారుడు) తన రిపోర్టులో ఏ విధమైన శ్రేణి తెచ్చుకుంటాడో అని నాకు భయంగా ఉంది."

"సభలకు ఎంతమంది జనం వస్తారోనని నాకు భయంగా ఉంది"

*భయము* అనే మాటను నిఘంటువు నిర్ధిష్టంగా నామవాచకంలో "సందిగ్ధ పరిస్థితి లేక సంశయాపరిస్థితి" అనియు "క్రియారూపకంగా" ఆతృతతోనూ లేక అనుమానంతోనూ నిండియుండుట" అని వివరిస్తుంది.

నేను ఏదైనా అనుకూలమైన పనిచేయటం కంటే ప్రతీ విషయం ఊహించుకుని భయపడుతున్నానని తెలుసుకున్నాను. డానీ ఏ విధమైన శ్రేణి తెచ్చుకుంటాడోనని భయపడటం

కంటే, అతను మంచి శ్రేణి తెచ్చుకుంటాడని నమ్మవలసియున్నది. ఏ విధమైన దుస్తులు వేసుకొనవలెనని ఆశ్చర్యపోవుటకంటే, నేను వేసుకోవలసిన దుస్తులను నిర్ణయించుకోగలను. వాతావరణం గూర్చి, సభలకు హాజరయ్యే జనం గూర్చి ఆలోచించటం కంటే నేను ఆ విషయాన్ని ప్రభువు వైపునకు తిప్పి ఏమి జరుగుతుందో అని కాకుండా ఆయన సమస్తము మేలుకే జరిగిస్తాడని ఆయనయందు నమ్మికయుంచవలెను.

*భయము* ఒక మనిషిని నిర్ణయం తీసుకోలేని స్థితిలోనికి చేరుస్తుంది. మరియు ఆ నిర్ణయం తీసుకొనలేని స్థితి అయోమయానికి దారి తీస్తుంది. ఆశ్చర్యపోవుట నిర్ణయం తీసుకొనలేని స్థితి మరియు అయోమయం అనునవి ఒక వ్యక్తి తన ప్రార్థనకు లేదా అవసరతకు విశ్వాసం ద్వారా దేవుని నుండి పొందుకొనుటకు అడ్డుపడతాయి.

మార్కు 11:23,24 నందు యేసు “మీరు ప్రార్థించునప్పుడు ఏమి అడిగినను, అవి పొందుతామా లేదా అని భయపడండి” అని చెప్పలేదని గుర్తించండి. కానీ “ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్నవాటినెల్లను పొందియున్నామని నమ్ముడి”, అని చెప్పియున్నాడు!

క్రైస్తవులముగా, *విశ్వాసులముగా* మనం అనుమానించక—నమ్మవలసియున్నది!

అధ్యాయము

10

# అయోమయమైన మనస్సు

అధ్యాయము
10

# అయోమయమైన మనస్సు

*మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు. అయితే అతడు ఏమాత్రమును సందేహింపక (వెనుకబాటు, అనుమానం) విశ్వాసముతో అడుగవలెను; సందేహించువాడు గాలిచేత రేపబడి యెగిరిపడు సముద్రతరంగమును పోలియుండును.*

*అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన సమస్త మార్గములయందు (ఆలోచన, అనుభూతి, నిర్ణయం) అస్థిరుడు గనుక ప్రభువువలన తనకేమైనను దొరుకునని తలంచుకొనరాదు.*

యాకోబు 1:5–8

ఆశ్చర్యపోవుట మరియు అయోమయం అనే బంధువులని మనం కనుగొన్నాము. ఆలోచనలో స్థిరత్వం కలిగివుండకుండా, ఆశ్చర్యపోవుట అనునది అనుమానానికి మరియు అయోమయానికి దారితీస్తుంది.

ఆశ్చర్యపోవుటకు, అనుమానమును మరియు అయోమయమును అధిగమించి దేవుని వద్దనుండి మన అవసరతలను పొందుకొనుట ఎలాగో అర్థం చేసుకొనుటలో ఈ యాకోబు 1:5–8 అద్భుతంగా పనిచేస్తుంది. నాకైతే, దేనిని నిర్ణయించుకొనకుండా, ముందుకీ వెనక్కీ వెళ్తుంటే విస్మయం, అనుమానం మరియు అయోమయం అతన్ని ద్విమనస్కుడ్ని చేస్తాయి. అతడు అన్ని విషయముల గూర్చి అనిశ్చింతగా ఉంటాడు.

నా జీవితంలో ఎక్కువ భాగం సాతాను నా మీద యుద్ధం ప్రకటించాడని, నా మనస్సే యుద్ధరంగమని గ్రహించక ఇలాగే గడిపాను. ప్రతి విషయం ఎందుకు ఎలా జరుగుతుందో అర్థంకాక అయోమయంలో ఉండిపోయాను.

## తర్కం అయోమయానికి దారి తీస్తుంది

**...అల్పవిశ్వాసులారా...మీలో మీరెందుకు ఆలోచించుకొనుచున్నారు?**

**మత్తయి 16:8**

ఇప్పటివరకు మనం ఆశ్చర్యపడటాన్ని గురించి మాట్లాడుకున్నాం, సందేహాన్ని గురించి తరువాత అధ్యాయంలో చెప్పుకుందాం. ఇప్పుడు అయోమయాన్ని గురించి కొంత వివరించి చెప్పాలని ఆశపడుతున్నాను.

దేవుని ప్రజలలో అనేకమంది చాలా అయోమయంగా ఉంటున్నారు. ఎందుకు? మనం చూసినట్లుగా ఒక కారణం భయము. మరొక కారణము వెదకుట. కారణము అను మాటకు నిఘంటువు పాక్షికంగా ఇచ్చే అర్థమేదనగా "దాచబడిన వాస్తవము లేక జరిగిన సంఘటనకు అర్ధమును అందించే ఉద్దేశ్యము" మరియు క్రియారూపములో దీనిని "కారణమును గురించి వివరించుట: సరిగ్గా ఆలోచించుట."

దీనిని సులభ మార్గంలో చెప్పాలంటే, ఒక విషయం వెనుక ఉన్న "ఎందుకు" అన్న విషయాన్ని వివరించడానికి ఒక వ్యక్తి ప్రయత్నించినప్పుడు తర్కం వస్తుంది. తర్కం అనేది ఒక పరిస్థితిచుట్టూ మనస్సు పరిభ్రమించేలా చేస్తుంది. ఒక వివరణను గానీ, ఒక బోధనాంశాన్ని గాని అది హేతుబద్ధంగా ఉందో లేదో తెలుసుకోవడానికి దాన్ని కూలంకషంగా చూసి అది సరైనదిగా ఉందో లేదో చూస్తాం.

ఈ తర్కం ద్వారానే సాతాను తరచుగా మననుంచి దేవుని చిత్తాన్ని దొంగిలిస్తుంటాడు. ప్రభువు ఒక నిర్దిష్టమైన విషయానికి దారిచూపుతుంటాడు, ఒకవేళ అది అర్ధంకాకపోయినట్లయితే అది హేతుబద్ధంగా కనిపించనట్లయితే, దానిని సమ్మతించుటకు ఇష్టపడము. ఒక వ్యక్తిని దేవుడు నడిపించే మార్గం ఎల్లప్పుడూ హేతుబద్ధమైన అర్థాన్ని మనస్సునకు మార్పును, అతని ఆత్మ దానికి సమ్మతించినప్పటికినీ అతని మనస్సు దానిని వ్యతిరేకించవచ్చు. ముఖ్యంగా ఇది సాధారణమైనది లేక అప్రసన్నమైనది లేక ఇది త్యాగాన్ని కోరేదైవున్నట్లయితే మనసులో తర్కించవద్దు.

## కేవలం ఆత్మలో లోబడు

**ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి, అవి ఆత్మానుభవముచేతనే వివేచింపదగును గనుక అతను వాటిని గ్రహింపజాలడు**

**1 కొరింథీయులకు 2:14**

మనసులో తర్కానికి, ఆత్మలో విధేయతకు అర్థాన్ని చెప్పుటకు సహాయపడే ఒక అనుభవపూర్వకమైన వ్యక్తిగత ఉదాహరణ ఇవ్వదలచుకున్నాను.

మా ఊరిలో నేను జరిపించుచున్న ఒక వారపు సభలకు వెళ్ళుటకు నేను ఒక ఉదయం సిద్ధపడుతున్నప్పుడు. మీ పరిభ్రమలో ఎంతో సహాయం చేస్తూ నమ్మకంగా ఉండిన ఒక స్త్రీని గురించి ఆలోచించడం మొదలుపెట్టాను. ఆమెను ఏదో ఒక విధంగా ఆశీర్వదించాలన్న కోరిక నాలో కలిగింది.

"తండ్రీ, రూత్ ఆన్ అనేక సంవత్సరాలుగా మాకు ఆశీర్వాదకరంగా ఉన్నది, ఆమెను ఆశీర్వదించుటకు నేనేమి చేయగలను" అని ప్రార్థించాను.

వెంటనే, నాకళ్ళు అలమరాలోని ఒక ఎరుపు రంగు డ్రస్ మీదకు వెళ్ళాయి, నా హృదయంలో దేవుడు ఆ డ్రస్ ఆమెకు ఇవ్వమని చెప్తున్నాడని గ్రహించాను. దానిని నేను మూడు నెలల క్రితమే కొన్నప్పటికినీ, నేను దానిని ఎప్పుడూ వేసుకొనలేదు. నిజం చెప్పాలంటే, మూడు నెలల క్రితం కొన్న ప్లాస్టిక్ కవర్‌లోనే ఆ డ్రస్ ఇంకా ఉంది. నాకు నిజంగా నచ్చింది, కానీ దానిని వేసుకోవాలని అనుకున్న ప్రతీసారీ ఏదో ఒక కారణం వలన అది ప్రక్కన పెట్టాల్సి వచ్చింది.

నా కళ్ళు ఆ ఎరుపు రంగు డ్రస్‌పై పడ్డాయి, రూత్ ఆన్‌కు ఆ డ్రస్ ఇవ్వాలని నేను తెలుసుకున్నానని గుర్తుంచుకోండి. ఏదేమైనా నేను దానిని వెంటనే వదిలివేయదలుచుకోలేదు. కాబట్టి వెంటనే మనసులో తర్కించటం, దేవునితో దేవా ఈ డ్రస్ ఎప్పుడూ వేసుకోలేదని, చాలా క్రొత్తదని బాగా విలువైనదని మరియు ఆ ఎరుపు రంగు డ్రస్‌కు సరిపోయే చెవి కమ్మలు కూడా నేను కొన్నానని చెప్పటం మొదలుపెట్టాను.

నేను నా మనసును ఆ పరిస్థితిపై ఉంచకుండా నా ఆత్మలో దేవునికి సున్నితంగానుండుట కొనసాగించినట్లయితే, అంతా సవ్యంగా జరిగియుండేది, కానీ మానవులంగా మనం దేవుడు చెప్పినదానిని చేయాలని ఇష్టపడకపోయినట్లయితే, తర్కించి మనల్ని మనం మోసపుచ్చుకునే సామర్థ్యం కలిగియున్నాము. రెండు నిమిషాలలో నేను అంతా మర్చిపోయి నా పనికి వెళ్ళిపోయాను అసలు విషయం ఏమిటంటే ఆ డ్రస్ నాకిష్టమైనది, క్రొత్తది గనుక నేను ఆ డ్రస్ ఇవ్వదల్చుకోలేదు. నాకిష్టమైన వస్తువును నా వద్దనుండి సాతాను తీసివేయదలిచాడే కానీ అది దేవుని చిత్తమైయుండదని నా మనస్సు నిశ్చయించుకుంది.

కొన్ని వారముల తర్వాత నేను అదే ప్రదేశంలో మరియొక సభ నిమిత్తమై సిద్ధపడుచున్నప్పుడు మరల రూత్ ఆన్ పేరు నా మనసులోనికి వచ్చినది. నేను ఆమెకోసం ప్రార్థన చేయటం మొదలుపెట్టాను. నేను "తండ్రీ" ఆమెను దీవించుటకు నేనేమి చేయగలను అని ప్రార్థించుట, వెంటనే నేను ఎరుపు రంగు డ్రస్ చూచుట గుర్తుచేసుకున్నాను. నా శరీరంలో ఒక క్రుంగుబాటు భావన వచ్చింది. (అది నేను వెంటనే మర్చిపోవుట).

ఈసారి నేను బయటకు జారిపోలేదు. పైగా దేవుడు నాకు చూపించుచున్న దానిని నేను ఎదుర్కోవాలి లేదా "ప్రభువా నీవేమి చూపించుచున్నావో నాకు తెలుసు, కానీ నేను అలా చెయ్యదలచుకోవడంలేదు" అని చెప్పవలసివుంది. దేవునికి తెలిసి అవిధేయత చూపలేనంతగా నేను ఆయనను ప్రేమిస్తున్నాను. కాబట్టి, నేను ఆ ఎరుపు రంగు డ్రస్ గురించి ఆయనతో మాట్లాడడం మొదలుపెట్టాను.

కొన్ని నిమిషాలలో నేను ఏమి గ్రహించానంటే, క్రితంసారి దేవుని చిత్తానికి వేరుగా నేను తర్కించాను, మరియు ఇలా తర్కించటానికి ఒకే ఒక నిమిషం పట్టింది. ఈ డ్రస్ క్రొత్తది కనుక నేను దేవుడు చెప్పేది వినలేదని నేను తలంచాను. కానీ ప్రస్తుతం నేను బైబిలు కేవలం పాతవాటిని మాత్రమే ఇవ్వమనడంలేదని గ్రహించాను. ఆ డ్రస్ క్రొత్తది గనుక దాన్ని ఇవ్వడం నాకు ఒక రకంగా త్యాగమే అవుతుంది. కానీ అది రూత్ ఆన్‌కు ఎంతో ఆశీర్వాదకరంగా ఉంటుంది.

నేను నా హృదయాన్ని దేవుని వైపు తెరచినప్పుడు, ఆ డ్రస్‌ను నేను రూత్ ఆన్‌తో ప్రారంభించటానికే కొనియున్నానని దేవుడు తెలియజేసినాడు, నేను దానిని ఎప్పుడూ వేసుకొనక పోవటానికి కారణం కూడా అదే. ఆమెను ఆశీర్వదించుటకు దేవుడు తన ప్రతినిధిగా నన్ను ఉపయోగించుకున్నాడు. కానీ ఆ డ్రస్ గురించి నేను నా స్వంత ఆలోచనలు కలిగియున్నాను. ఆ ఆలోచనలు వదలిపెట్టేవరకూ, నేను ఆత్మచే నడిపింపబడలేకపోయాను.

ఈ ప్రత్యేకమైన సంఘటన నాకు చాలా నేర్పించింది. మన స్వంత ఆలోచనలద్వారా మనమెంత సులభంగా నడిపింపబడి, దేవుని చిత్తం నుండి వేరుగానుంచుటకు తర్కానికి ఎలా అనుమతిస్తామో గ్రహించినప్పుడు, ఈ తర్కము విషయమై భయముతో కూడిన భక్తి నాలో రేపబడింది.

1 కొరింథీయులకు 2:14 జ్ఞాపకం చేసుకొనండి, ప్రకృతి సంబంధి అయిన మనుష్యుడు ఆత్మ విషయములను అర్థం చేసుకొనలేడు. నాలోని ప్రకృతి సంబంధ మనస్సు (నా ప్రకృతి సంబంధి అయిన మనుష్యుడు) నేనెన్నడూ, ధరించని క్రొత్త డ్రస్ ఇచ్చివేయుటకు అర్థం చేసుకోలేదు. కానీ నా ఆత్మ (సంబంధి అయిన మనిషి) దానిని బాగుగా అర్థం చేసుకొనెను.

ఈ విషయంలో మీరు మరింతగా అర్థం చేసుకొనుటకు మరియు ఇంతకు మునుపుకంటే ఎక్కువగా దేవుని చిత్తమందు నడచుటకు ఈ ఉదాహరణ మీకు సహాయపడిందనుకుంటాను.

(నేను రూత్ ఆన్‌కి ఆ ఎరుపు రంగు డ్రస్ ఇచ్చానా? లేదా? అని అనుకుంటున్నారా? అవును. ఇచ్చాను, ఇప్పుడు ఆమె మా ఆఫీస్‌లోనే పనిచేస్తుంది. మరియు ఇప్పటికీ తరచుగా ఆ ఎరుపు రంగు డ్రస్ వేసుకుని వస్తుంటుంది.)

## వాక్య ప్రకారము ప్రవర్తించువారునైయుండుడి!

**మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, (సత్యానికి వ్యతిరేకంగా తర్కించుచూ, మోసములోనికి వెళ్ళకుండా) వాక్యప్రకారము ప్రవర్తించువారునై యుండుడి (సందేశమునకు విధేయతచూపండి).**

**యాకోబు 1:22**

మనం వాక్యం చెప్పునది గ్రహించి దానిప్రకారం చేయుటకు తిరస్కరించినట్లయితే, తర్కము అనునది ఏదో ఒక విధంగా ప్రవేశించే సత్యము కాని దానియందు నమ్మికయుంచుటకు మనలను నడిపిస్తుంది, వాక్యం చెప్పే ప్రతిదానిని (మానసికంగా) అర్థం చేసుకొనుటకు అధిక సమయాన్ని గడపలేము. మనం ఆత్మలో సాక్ష్యమివ్వగలిగితే మనం ముందుకు సాగి, దాన్ని చేయగలము.

నేను ఇష్టపడినా, లేక ఇష్టపడకపోయినా, ఇది మంచి ఆలోచన అనిపించినా, అనిపించకపోయినా నేను ఆయనకు లోబడవలెనని దేవుడు కోరుకుంటున్నాడని నేను గ్రహించాను.

దేవుడు తన వాక్యం ద్వారా లేక మన అంతరంగ పురుషుని ద్వారా మాట్లాడినప్పుడు మనం తర్కించకూడదు, వాదము పెట్టుకొనకూడదు లేక ఆయన చెప్పినదానిని హేతుబద్ధంగా ఆలోచించకూడదు.

*దేవుడు మాట్లాడినప్పుడు, మనము కదిలేవారిగా ఉండవలెనే గాని —కారణములు వెదికే వారిగా ఉండకూడదు.*

## మానవ కారణాన్ని కాదు, దేవుని నమ్మండి

**నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక, నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము**

**సామెతలు 3:5**

వేరొక మాటలో, తర్కముపై ఆధారపడవద్దు. తర్కము అనునది మోసమునకు తలుపులు తెరుస్తుంది మరియు మరింత అయోమయాన్ని తెస్తుంది.

ఒక సారి నేను దేవుని అనేక మంది ప్రజలు ఎందుకు అయోమయంలో ఉంటారని అడిగాను. అందుకు ఆయన "ప్రతిదానికి లెక్కించటం ఆపమని వారితో చెప్పు. అప్పుడు వారు అయోమయంలో ఉండరు" అని చెప్పాడు. ఇది అక్షరాలా సత్యమని నేను కనుగొన్నాను. తర్కము మరియు అయోమయం కలిసివుంటాయి.

నీవు లేక నేను ఒక విషయాన్ని మన హృదయాలలో పర్యాలోచించి, దానిని ప్రభువు ముందుంచి ఆ విషయమై మనకు అవగాహన ఇచ్చుటకు వేచియుండగలము, కానీ మనం అయోమయమును కనుగొన్న నిమిషం మనం చాలా దూరం వెళ్ళిపోతాము.

అనేక విధాలుగా ఈ హేతువాదం ప్రమాదకరమైనది, కానీ వాటిలో ఒకటి ఇది: మనము కారణాలు తీసి అది మనకు అర్థమయ్యేలా చేసుకోగలం. కానీ తర్కం ద్వారా మనకు సరియైనదిగా కనిపించినది ఇంకనూ సరియైనది కాకపోవచ్చును.

మానవ మనస్సు తర్కాన్ని మరియు క్రమాన్ని మరియు కారణాన్ని ఇష్టపడుతుంది. అది దేనినైతే అర్థం చేసుకుంటుందో దానితో వ్యవహరించడానికి ఇష్టపడుతుంది. కాబట్టి “ఇది ఖచ్చితంగా దీనికి తగిన మార్గమైయుంటుంది. ఎందుకంటే ఇది ఇక్కడ చక్కగా సరిపోతుంది” అని ఆలోచిస్తూ మన మనసులోని అరలలో ప్రతి విషయాన్ని చక్కగా, చిన్న చిన్న భాగాల్లో పదిలపరిచే తత్వం మనకుంది. మన మనుసులను సౌకర్యంగా ఉండే విషయాలను మనం కనుగొన్నప్పటికినీ, అవి పూర్తిగా తప్పువాటిగా ఉన్నాయి.

రోమా 9:1లో అపొస్తలుడైన పౌలు క్రీస్తునందు నిజమే చెప్పుచున్నాను, **అబద్ధమాడుటలేదు. పరిశుద్ధాత్మయందు నా మనస్సాక్షి నాతో కూడా సాక్ష్యమిచ్చుచున్నది** అని చెప్పుచున్నాడు. తన తర్కంవలన కాదు గానీ తన ఆత్మలో సాక్ష్యమిచ్చుచున్నందువలన తాను సరియైనదే చేస్తున్నానని పౌలు తెలుసుకున్నారు.

మనం చూచినట్లుగా, కొన్ని సమయాలలో, మనసు ఆత్మకు తోడ్పడుతుంది. మనసు మరియు ఆత్మ కలసి పనిచేస్తాయి. కానీ ఆత్మ అనునది ఘనమైన అవయవమును మరియు ఎల్లప్పుడూ మనసుకన్నా గౌరవింపబడవలసినదై ఉన్నది.

మన ఆత్మలో మనకు ఒక విషయం తప్పని తెలిసినట్లయితే, తర్కం మనలను ఆ పని చేయనిచ్చునట్లుగా మనం దానిని అనుమతించకూడదు. ఒక వేళ ఒక విషయం సరియైనదని తెలిసినట్లయితే, తర్కం మనలను ఆ పని చేయకుండా చేయునట్లు మనం దానిని అనుమతించకూడదు.

దేవుడు అనేక విషయాలలో మనకు అవగహనను ఇస్తాడు, కానీ దేవునితో నడచుటకు మరియు ఆయన చిత్తమునకు లోబడుటకు మనం ప్రతి విషయం అర్థం చేసుకొనవలసిన అవసరం లేదు. మన విశ్వాసమును విస్తరింపజేయుటకు మన జీవితాలలో పెద్ద ప్రశ్నార్థకాలను సాధనాలుగా దేవుడు ఉపయోగించుకునే సమయాలు కూడా ఉంటాయి. జవాబులేని ప్రశ్నలు శారీరక జీవితాన్ని సిలువ వేస్తాయి. కేవలం దేవుని నమ్ముతూ తర్కాన్ని వదిలివేయటం మానవులకు కష్టమైయున్నది, కానీ ఒక సారి ఈ పద్ధతి నెరవేరిన తరువాత, మనసు పూర్తిగా విశ్రాంతిలోకి ప్రవేశిస్తుంది.

తర్కము అనునది మనసును ఆక్రమించి “తీరికలేని పనులు” కలిగినదిగా ఉంచుతుంది, దానివలన వివేచన మరియు ప్రత్యక్షతా జ్ఞానము నియంత్రించబడుతుంది. మనోవిజ్ఞానానికి, ప్రత్యక్షతా జ్ఞానమునకు చాలా వ్యత్యాసము కలదు.

నాకు మీ గురించి తెలియదు కానీ, నా మట్టుకైతే నేను నమ్ముతున్నది సరియైనది నా ఆత్మలో నేను తెలుసుకొనునట్లుగా విషయములను నాకు బయల్పరచమని దేవుని అడుగుతాను. నేను విసిగిపోయి అయోమయంలో పడేవరకు పరిస్థితిని లెక్కించుచూ, తర్కిస్తూ నా మనసును

ఆ విషయం చుట్టూ త్రిప్పుతూ ఉండవలెనని నేను కోరుకోను. నా స్వంత మనుష్య దృష్టిని మరియు అవగాహనను బట్టి కాక దేవునియందు నమ్మికయుంచుట ద్వారా వచ్చు మానసిక శాంతి మరియు హృదయశాంతిని నేను అనుభవించాలని కోరుకుంటున్నాను.

మనకు తెలియని దానిని తెలుసుకొనియున్న వ్యక్తిని గురించి తెలుకొనుటలో సంతృప్తిపై పడే స్థానమునకు నీవు మరియు నేను ఎదుగవలెను.

## క్రీస్తును తప్ప మరిదేనిని ఎరుగకుండునట్లు నిశ్చయించుకొనుట

**సహోదరులారా, నేను మీ యొద్దకు వచ్చినప్పుడు వాక్చాతుర్యముతోగాని, జ్ఞానాతిశయముతో గాని దేవుని మర్మమును (మానవుల రక్షణ కొరకు క్రీస్తు ద్వారా ఆయన చేసియున్న దాని నిమిత్తమై) మీకు ప్రకటించుచు వచ్చినవాడను కాను. నేను, యేసుక్రీస్తును అనగా, సిలువవేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరి దేనిని (దేనికి సంబంధించి, ఏ విషయముతో నింపబడి, జ్ఞానమును ప్రకటించునట్లు) మీమధ్య నెరుగకుండునని నిశ్చయించుకొంటిని.**

**1 కొరింథీయులకు 2:1,2**

జ్ఞానము మరియు హేతువాదాన్ని గూర్చి పౌలు విధానం ఇది మరియు నేను దీనిని అర్థం చేసుకొనినప్పుడు దీనిని అభినందించాను. ఇది చాలా సమయం తీసుకున్నప్పటికినీ, చివరికి నేనెంత తక్కువ తెలుసుకుంటే అంత సంతోషంగా ఉన్నానని గ్రహించాను. కొన్నిసార్లు మనం అనేకం కనుగొన్నప్పుడు అది మనకు శ్రమకరంగా ఉంటుంది.

నేను ఎల్లప్పుడూ జిజ్ఞాస కలిగిన, శోధించి తెలుసుకొనవలెనని ఇష్టపడు వ్యక్తిగా ఉన్నాను. నేను తృప్తిపొందుటకై సమస్తము పూర్తిగా నాకు తెలియవలసియున్నది. నా నిరంతర తర్కము నన్ను అయోమయంలోకి నెట్టి, దేవుడు నాకు ఇవ్వవలెనని ఇష్టపడుతున్న దానిని నియంత్రించుచున్నదని దేవుడు నాకు తెలియజేసినాడు. ఆయన "జాయిస్, నీకు వివేచన కావాలని ఆశించినట్లటయితే నీవు శారీరక తర్కము ప్రక్కన పెట్టాలి అని చెప్పాడు."

నేను పరిస్థితి మొత్తాన్ని లెక్కకట్టగలిగినప్పుడు నేను చాలా నిశ్చింతగా ఉండేదానను, నా జీవితమును నేను వదులుకోదలచుకోలేదు. నేను నియంత్రణలో ఉండవలెనని ఆశ పడేదానను—మరియు నేను పరిస్థితులు అర్థం చేసుకోలేనప్పుడు, నేను నియంత్రణ తప్పినట్లు అనుకొనెడిదానను—భయపడేదానను. కానీ నేను కొంత పోగొట్టు

కుంటున్నాను. నేను మానసిక శాంతిని కోల్పోయి మరియు తర్కం ద్వారా శారీరకంగా విసిగిపోయాను.

ఇలాంటి ఎడతెగని తప్పుడు మానసిక కార్యక్రమమందు భౌతికమైన శరీరాన్ని కూడా అలసిపోయేటట్లు చేస్తుంది. అది మిమ్ములను అలసటతో నింపుతుంది.

దేవుడు నన్ను తర్కించటం విడిచిపెట్టమని కోరినాడు గనుక, తర్కానికి అలవాటుపడిన వారితో దాన్ని విడిచిపెట్టమని నేను బలంగా చెప్తాను. అవును, నేను తర్కించడానికి అలవాటుపడిన వారు అన్నాను. కొంతమంది సారాయి, మిగిలిన మత్తుపదార్థాలకు అలవాటు పడినట్లుగా, మనం తప్పుడు మానసిక కార్యక్రమాలకు అలవాటుపడతాము. మొదట నేను తర్కించడానికి అలవాడుపడ్డాను, కానీ దాన్ని విడిచిపెట్టిన తర్వాత నాలో వెనుదీసే లక్షణాలు కనిపించాయి. ఏమి జరుగుతుందో నాకు తెలియదు గనుక నేను తప్పిపోయానేమో అనుకుని భయపడ్డాను. అప్పుడు నా మనసులో విసుకు కూడా కలిగింది.

నేను ఆ తర్కించడాన్ని విడిచిపెట్టిన తర్వాత, తర్కించడం గూర్చి ఎంతో సమయాన్ని మానసికంగా గడిపాను. నా మనస్సు ప్రశాంతంగా ఉండటానికి అలవాటుపడాల్సివచ్చింది. కొంతసేపు ఏమి తోచక అది విసుగనిపించేది, కానీ ఇప్పుడైతే నేను దానిని ప్రేమిస్తున్నాను. అన్ని విషయాల నిమిత్తం ఎల్లప్పుడూ నా మనస్సు తిరుగుతూ ఉండేది కానీ ఇప్పుడు తర్కం వలన కలిగే బాధను మరియు కృషిని నేను సహించలేను.

దేవుడు కోరుకునేటువంటి ప్రశాంతమైన మానసిక స్థితి తర్కించుట ద్వారా కలుగదు.

మనస్సు హేతువాదంతో నిండియున్నప్పుడు అది సామాన్య స్థితికాదు, జాగ్రత్తగా ఉండవలెను. విజయవంతముగా ఉండవలెనన్న క్రైస్తవునికే కాదు—ఇది మానసిక రణరంగంలో జయించాలని తలంపువున్న విశ్వాసికి కూడా అవసరమైయున్నది.

అధ్యాయము

# 11

# అనుమానపూరిత మరియు అపనమ్మకమైన మనస్సు

# అనుమానపూరిత మరియు అపనమ్మకమైన మనస్సు

అధ్యాయము 11

*అల్పవిశ్వాసీ, యెందుకు సందేహపడితివని?*

*మత్తయి 14:31*

*...ఆయన వారి అవిశ్వాసమునకు ఆశ్చర్యపడెను.*

మార్కు 6:5

అనుమానం, అపనమ్మకం రెండూ ఒకటే అన్నట్టు, మనం సహజంగా ఆ రెండింటినీ కలిపి మాట్లాడుతూ ఉంటాం. ఆ రెండింటికి సంబంధం ఉన్నప్పటికినీ, అవి రెండూ చాలా వ్యత్యాసం కలిగిన విషయాలు.

అనుమానం—అను దానికి, క్రియా రూపంలో, "రెండు మార్గాల్లో నిలుచుట...ఏ మార్గం ఎంచుకోవలెనన్న సందిగ్ధత: విశ్వాసులకు సంబంధించి—తక్కువ విశ్వాసం కలిగిన వారు...ఆతృత కలిగివుండుట, దారితప్పిన మనఃస్థితి, నిరీక్షణ భయముల మధ్య ఊగిసలాడు మనసు..." వంటి అర్థాలతో *వైన్స్ ఎక్స్‌పోజీటరీ డిక్షినరీ ఆఫ్ ఓల్డ్ అండ్ న్యూ టెస్టమెంట్* వివరిస్తోంది.

అదే డిక్షనరీ వివరణలో రెండు గ్రీకు పదాల్లో ఒక దానిని "అపనమ్మకం" అని అనువదించారు. అవిధేయత అని కూడా కొన్ని బైబిలు అనువాదములలో వ్రాసియున్నారు.

శత్రువు యొక్క ఈ రెండు శక్తివంతమైన ఆయుధాలను మనం చూస్తున్నప్పుడు, అనుమానం అనునది ఒక వ్యక్తిని రెండు ఉద్దేశ్యాల మధ్య ఊగిసలాడేటట్లు చేయటం చూస్తున్నారు, ఎందుకంటే అపనమ్మకం అనునది అవిధేయతకు నడిపిస్తుంది.

సాతాను మనపై ఏ విధంగా దాడిచేయాలని ప్రయత్నిస్తాడో గుర్తించుటకు సహాయకరంగా ఉంటుందని నేను అనుకుంటున్నాను. మనం అనుమానాన్ని గురించి ఆలోచిస్తున్నామా? లేక అపనమ్మకం గురించి ఆలోచిస్తున్నామా?

## అనుమానం

**యెన్నాళ్ళ మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు?**

**1 రాజులు 18:21**

సందేహాన్ని గురించి వివరించే కథ ఒకటి నేను వినియున్నాను.

రోగియైయున్న ఒక వ్యక్తి ఉన్నాడు, అతను తన శరీరముపై దేవుని వాక్యాన్ని ఒప్పుకుంటూ, స్వస్థత సంబంధ వాక్యభాగములను చదువుతూ మరియు తనకు స్వస్థత కలుగుతుందని నమ్మచూపుతున్నాడు. ఈ విధంగా చేస్తూవుండగా, అతను అనుమానంతో కూడిన ఆలోచనలు తన లోపల ఎదుర్కొంటూ ఉన్నాడు.

కొంతకాలం కష్టాన్ని అనుభవించి, నిరుత్సాహపడటం ప్రారంభించిన తరువాత దేవుడు అతని కన్నులను ఆత్మీయ ప్రపంచముకై తెరిచాడు. అతను: ఒక సాతాను అతనికి అబద్ధము చెప్పుచూ, అతను ఎప్పటికీ స్వస్థపరచబడడని మరియు వాక్యమును ఒప్పుకున్న పనిచేయలేదని చెప్పుట చూశాడు. కానీ అతను వాక్యాన్ని ఒప్పుకున్న ప్రతిసారీ అతని నోటినుంచి వెలుతురు ఒక ఖడ్గం వలె వచ్చేది, మరియు ఆ సాతాను భయపడి, వెనుకకు పడుచున్నది.

అతనికి దేవుడు ఈ దర్శనం చూపించినప్పుడు, అతను దేవుని వాక్యాన్ని పలుకుచుండుట ఎంత ప్రాముఖ్యమైనదో అర్థం చేసుకొనినాడు. తనకు విశ్వాసముండుట చేతనే సాతాను తనను అనుమానంతో దాడిచేయుటను అతను చూసియున్నాడు.

అనుమానం అనునది దేవుడు మనలో పెట్టునది కాదు. దేవుడు ప్రతి మనిషికి **పరిమాణము చొప్పున** విశ్వాసము (రోమా 12:3) ఇస్తాడు అని బైబిల్ చెప్తుంది. దేవుడు మన హృదయంలో విశ్వాసమునుంచియున్నాడు. కానీ సాతాను అనుమానం ద్వారా మనపై దాడిచేసి విశ్వాసము లేకుండా చేయుటకు ప్రయత్నిస్తాడు.

దేవుని వాక్యమునకు వ్యతిరేకమైన తలంపుల రూపంలో అనుమానం వస్తుంది. కాబట్టి, మనం దేవుని వాక్యం ఎరిగియుండుట చాలా ప్రాముఖ్యమైనదైయున్నది. మనకు వాక్యం తెలిసినట్లయితే మనం సాతాను ఎప్పుడు అబద్ధం చెప్పుచున్నదని మనం గ్రహించవచ్చు. యేసు తన మరణము మరియు పునరుత్థానము ద్వారా కొనినదానిని దొంగిలించుటకై వాడు మనకు అబద్ధములు చెప్పుతూ ఉంటాడను విషయంలో నిశ్చయంగా ఉండండి.

## అనుమానం మరియు అపనమ్మకం

**నీ సంతానము ఈలాగు ఉండునని చెప్పినదానినిబట్టి తాననేక జనములకు తండ్రి యగునట్లు, నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను. మరియు అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక, రమారమి నూరేండ్ల వయస్సుగలవాడై యుండి, అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్టును, శారా గర్భమును మృతతుల్యమైట్టును ఆలోచించెను గాని,**

**అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమునుగూర్చి సందేహింపక దేవుని**

**మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసమువలన బలమునొందెను.**

**రోమా 4:18-21**

దేవుడు నాకు చేసిన వాగ్ధానములను ఎరిగియుండినప్పటికీ నాపై అనుమానం మరియు అపనమ్మకం దాడిచేసినప్పుడు, ఆ యుద్ధరంగంలో నేను వాక్యభాగాన్ని చదివి, ధ్యానించుటకు ఇష్టపడతాను.

తన శరీరం నుండి ఒక వారసుడిని ఇస్తానని దేవుడు అబ్రాహామునకు వాగ్ధానం చేశాడు. అనేక సంవత్సరాలు వచ్చినవి గతించినవి కానీ అబ్రాహాము, శారాలకు సంతానము కలుగలేదు. అబ్రాహాము ఇంకనూ విశ్వాసమందు నిలచియుండి, దేవుడు చెప్పినది జరుగునని నమ్ముతున్నాడు. అలా ఉన్నప్పుడు అతను అనుమాన ఆలోచనలతో దాడిచేయబడ్డాడు. మరియు అపనమ్మకపు ఆత్మ అతనిని దేవునికి అవిధేయత చూపునట్లు ఒత్తిడి చేసింది.

ఇలాంటి పరిస్థితిలో దేవుడు మనలను ముందుకు కొనసాగమన్నప్పుడు దానిని చేయక విడిచిపెట్టడమే అవిధేయత. అవిధేయత అంటే పది ఆజ్ఞలు చేయకపోవడం మాత్రమే కాదు గానీ వ్యక్తిగతంగా దేవుడు మనతో వ్యక్తిగతంగా మాట్లాడుతున్న మాటలప్రకారం చేయకపోవుడం కూడా.

అబ్రాహాము స్థిరముగానుండుటకు కొనసాగించినాడు. అతడు దేవుని స్తుతించుచు మహిమపరచుచున్నాడు. అతను అలా చేయుచున్నప్పుడు, విశ్వాసంలో బలము పొందాడని బైబిలు చెప్తుంది.

దేవుడు మనకు ఏదైనా చెప్పినప్పుడు లేక ఏదైనా చేయమని మనలను అడిగినప్పుడు, దానిని నమ్ముటకు లేక ఆ ప్రకారం చేయుటకు తగిన విశ్వాసం దేవుని ద్వారా వస్తుంది. మనకు ఒక పని చేయమని చెప్పి, మనం ఆ పని చేయగలమను నమ్మకమును తగిన సామర్థ్యమును ఇవ్వకపోవుట దేవునికే హాస్యాస్పదమైయున్నది. హృదయపూర్వక విశ్వాసంతో మనముండుట తనకెంత అపాయమో సాతానుకు తెలుసు, అందుకే వాడు మనపై అనుమానంతోను మరియు అపనమ్మకముతోనూ దాడి చేయాలనుకుంటాడు.

*మనలో విశ్వాసం లేదని కాదుగానీ సాతాను అబద్ధాలతో మన విశ్వాసాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాడు.*

నేను మీకొక ఉదాహరణనివ్వాలనుకుంటున్నాను. నేను సేవకు పిలుపు అందుకున్నప్పటి సమయానికి సంబంధించినది, అన్నింటిలాగే ఇది ఒక సామాన్యమైన ఉదయం కాకపోతే అప్పటికి మూడువారాల ముందు నేను పరిశుద్ధాత్మతో నింపబడ్డాను. అప్పుడే నేను నా

మొదటి బోధన టేప్‌ను వినటం ముగించాను. ఇది "అవతలివైపునకు దాటివెళ్ళుట" అనే మినిస్టర్ రెయే మాస్‌హెూల్డర్ గారి సందేశము. ఎవరైనా ఒక వాక్యభాగం నుండి ఒక గంటసేపు, ఆసక్తికరమైన వాక్యాన్ని బోధించగలరా అని నేను ఆశ్చర్యపోయాను మరియు నా హృదయంలో కదిలింపబడ్డాను.

నేను పడక వేసుకుంటున్నప్పుడు, హఠాత్తుగా దేవుని వాక్యమును బోధించవలెనన్న తీవ్రమైన కోరిక నాలో కలిగినది. అప్పుడు దేవుని స్వరం "నీవు అన్ని ప్రాంతాలకు వెళ్ళి నా వాక్యమును బోధించెదవు మరియు నీవు పెద్ద బోధనా టేపుల పరిచర్యను కలిగియుండెదవు" అని చెప్పింది.

దేవుడు నాతో నిజంగా మాట్లాడాడు అనడానికి సహజమైన కారణమేదీ నాకులేదు. లేక నేను ఎప్పటికైనా నేను విన్నది చేస్తానన్న నమ్మకం నాకు లేదు. నాలో నాకు అనేక సమస్యలున్నాయి. నాకు "పరిచర్యకు తగిన మూలపదార్థం" లేనట్లు నేను కనిపిస్తాను, కానీ జ్ఞానులను సిగ్గుపరచుటకై దేవుడు లోకంలోని బలహీనులను మరియు వెర్రివారిని ఎన్నుకొంటాడు. (1 కొరింథీయులకు 1:27) ఆయన మనిషి శరీరాన్ని కాదు గాని హృదయాన్ని చూస్తాడు (1 సమూయేలు 16:7) హృదయం సరిగా ఉన్నట్లయితే దేవుడు శరీరాన్ని మార్చగలడు.

నేను నమ్మదగిన విధంగా సహజమైనది ఏమిలేకపోయినప్పటికినీ, నాపైకి ఆ కోరిక వచ్చినప్పుడు, దేవుడు నన్ను చేయమన్నదెల్ల చేయగలనన్న విశ్వాసం నాకు కలిగింది. దేవుడు పిలిచినప్పుడు ఆపని చేయుటకు తగిన కోరిక, విశ్వాసం మరియు సామర్థ్యం ఆయనే ఇస్తాడు. కానీ తర్ఫీదులో వేచియున్నప్పుడు, సాతాను క్రమంగా నన్ను అనుమానం మరియు అపనమ్మకంతో దాడిచేశాడు.

తన ప్రజల హృదయాల్లో దేవుడు కలలను మరియు దర్శనాలను ఉంచుతాడు. అవి చిన్న "విత్తనాలు" గా మొదలవుతాయి. ఒక స్త్రీ గర్భంలో విత్తనం విత్తబడుటద్వారా ఆమె గర్భవతి అయినట్లే మనం కూడా దేవుని మాటలు మరియు వాగ్దానాలను గర్భం ధరిస్తాం. ఆ "గర్భధారణ" సమయంలో సాతాను మన కలలకు "గర్భస్రావం" కలిగించాలని గట్టిగా ప్రయత్నిస్తాడు. అతని ఆయుధాలలో ఒకటి అనుమానం మరియొకటి అపనమ్మకం. ఈ రెండూ మనస్సునకు వ్యతిరేకంగా పనిచేస్తాయి.

విశ్వాసము అనునది ఆత్మ యొక్క ఉత్పాదన. ఇది ఒక ఆత్మీయశక్తి మన మనస్సు మన ఆత్మతో ఒప్పందములోనికి వచ్చుట సాతానుకు ఇష్టముండదు. దేవుడు ఒక పనిచేయుటకు మన హృదయంలో విశ్వాసముంచినప్పుడు, మనం అనుకూలంగా స్పందించి ఆ పని నిజముగా చేయగలమని నమ్మినట్లయితే, తన రాజ్యానికి ఖచ్చితంగా నష్టం కలిగిస్తామని వానికి తెలుసు.

## నీటిపై నడుస్తూవుండుట!

**అప్పటికాదోనె దరికి దూరముగానుండగా గాలి యెదురైనందున అలల వలన కొట్టబడుచుండెను.**

**రాత్రి నాలుగవ జామున ఆయన సముద్రము మీద నడుచుచు వారియొద్దకు వచ్చెను. ఆయన సముద్రముమీద నడచుట శిష్యులు చూచి తొందరపడి, భూతమని చెప్పుకుని భయముచేత కేకలువేసిరి.**

**వెంటనే యేసు—ధైర్యము తెచ్చుకొనుడి; నేనే, భయపడకుడని వారితో చెప్పగా పేతురు—ప్రభువా, నీవే అయితే నీళ్లమీద నడిచి నీయొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్మని ఆయనతో అనెను.**

**ఆయన రమ్మనగానే పేతురు దోనెదిగి యేసునొద్దకు వెళ్లుటకు నీళ్ల మీద నడచెను గాని, గాలిని చూచి భయపడి మునిగిపోసాగి—ప్రభువా, నన్ను రక్షించుమని కేకలువేసెను.**

**వెంటనే యేసు చెయ్యిచాపి అతని పట్టుకుని—అల్ప విశ్వాసీ, యెందుకు సందేహపడితివని అతనితో చెప్పెను.**

**వారు దోనె యెక్కినప్పుడు గాలి అణిగెను.**

**మత్తయి 14:24-32**

ఈ వచనంలో సాతాను చేసిన పనిని మీరు గమనించునట్లుగా ఆఖరి వచనాన్ని నేను నొక్కి చెప్పాను: పేతురు యేసు ఆజ్ఞ ప్రకారం తాను ఇంతకు ముందెన్నడూ చేయనిదానిని చేయుటకై అడుగు ముందుకు వేశాడు. నిజం చెప్పాలంటే, యేసు తప్ప ఇంకెవ్వరూ ఎప్పుడూ దీనిని చేయలేదు.

*దీనికి విశ్వాసం అవసరమైయున్నది!*

పేతురు ఒక తప్పుచేశాడు. అతను తుఫాను చూస్తూ, ఎక్కువ సమయం గడిపాడు. అతను భయపడ్డాడు. అనుమానం మరియు అపనమ్మకం అతనిపై ఒత్తిడి తెచ్చాయి. దాని వలన అతను మునిగిపోవడం ఆరంభించాడు. అతను యేసును రక్షించమని కేకలు వేశాడు. యేసు అతనిని రక్షించాడు. కానీ *పేతురు దోనె ఎక్కగానే తుఫాను ఆగిపోవడం గమనించండి.*

రోమా 4:18-21నందు తన యొక్క అసాధ్యమైన పరిస్థితులలో కూడా అబ్రాహాము కదలింపబడకపోవుట గుర్తుచేసుకోండి. అబ్రాహామునకు పరిస్థితులు తెలుసు, కానీ పేతురువలెకాక అతను వాటి గురించి ఆలోచించాడని కానీ, మాట్లాడాడని కానీ నేను

అనుకోను. నీవు గాని, నేను గానీ మన పరిస్థితులను గూర్చి జాగ్రత్త కలిగివుండాలి. అయినప్పటికినీ, ఉద్దేశ్యపూర్వకంగా మనలను ఏది కట్టుతుందో మరియు విశ్వాసంలో వృద్ధికలుగజేస్తుందో దానిపై మన మనస్సుంచాలి.

అందుకే అబ్రాహాము దేవుని స్తుతించుటలోనూ మరియు మహిమపరచుటలోనూ తీరిక లేకుండా ఉన్నాడు. మనకు మంచిదని తెలిసిన దానిని ప్రతికూల పరిస్థితులలో కూడా కొనసాగించినప్పుడు మనం దేవుని మహిమపరుస్తాము. ఆత్మీయ యుద్ధసమయంలో మనం సత్యమను దట్టిని మనచుట్టూ గట్టిగా కట్టుకొనవలెనని ఎఫెసీయులకు 6:14 చెప్పుచున్నది.

మీ జీవితాలలో తుఫాను రేగినప్పుడు మీ రెండు పాదాలు నొక్కిపట్టి, మీ ముఖాన్ని చెకుముకి రాతివలె చేసుకుని పరిశుద్ధాత్మలో విశ్రమించుకొని దోనె వెలుపల ఉండుట చాలా తరచుగా నీవు మానివేసినప్పుడు మరియు సురక్షిత ప్రాంతానికి వెళ్ళిపోయిన వెంటనే తుఫాను ఆగిపోతుంది.

మిమ్మును పిరికివానిగా చేయుటకు సాతాను మీ జీవితంలోనికి తుఫాను తీసుకువస్తాడు. తుఫాను సమయంలో మీ మనస్సు ఒక రణరంగమని జ్ఞాపకం చేసకోండి. మీ నిర్ణయాలు మీ భావాలు లేక ఆలోచనలపై ఆధారపడి కాకుండా, ఆత్మలో సరిచూచి తీసుకోండి. మీరు అలా చేసినప్పుడు ప్రారంభంలో ఏ దర్శనం కలిగివున్నారో దానినే మరల చూడగలరు.

## ఊగిసలాటకు అనుమతిలేదు!

**మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు.**

**అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను; సందేహించువాడు గాలిచేత రేపబడి యెగిరిపడు సముద్రతరంగమును పోలియుండును.**

**అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన సమస్త మార్గములయందు అస్థిరుడు గనుక ప్రభువు వలన తనకేమైనను దొరుకునని తలంచుకొనరాదు.**

**యాకోబు 1:5-8**

మా పాస్టర్ రిక్‌షెల్టన్‌గారు, తాను బైబిల్ కళాశాలలో పట్టభద్రులైన తరువాత ఏమి

చేయాలన్న విషయం నిర్ణయించుకునే ప్రయత్నంలో ఎంత అయోమయానికి గురయ్యారో ఒక కథలా చెప్తారు. పట్టభద్రుడైన తర్వాత మిస్సోరిలోని సెయింట్ లూయిస్‌కు వెళ్ళి అక్కడ స్థానిక సంఘాన్ని స్థాపించాలన్న విషయం దేవుడు అతని హృదయంలో బలంగా ఉంచాడు కాబట్టి అతను అలా చేయాలనుకున్నాడు. ఏదేమైనా వెళ్ళాల్సిన సమయం వచ్చినప్పుడు అతని జేబులో కేవలం 50 డాలర్లు ఉన్నాయి. తన భార్య, ఒక బిడ్డ, మరొక బిడ్డ రేపోమాపో రానుంది. అతని పరిస్థితులు స్పష్టంగా అంతగా బాలేదు.

ఆయన నిర్ణయం తీసుకుంటూ ఉండగానే, బాగా స్థిరపడిన, రెండు పెద్ద సంస్థలనుండి అతనికి అవకాశాలు వచ్చాయి. అతనికి జీతం బాగానే ఉంటుంది. ఈ పరిచర్యలో అవకాశాలు ఆకర్షణీయంగా ఉన్నా మరియు ఈ రెండు సంస్థలలో దేనిలో పనిచేస్తే అది అతనికి గొప్ప గౌరవప్రదంగా ఉంటుంది అని అతను ఆలోచించేకొద్ది, అయోమయంలో పడిపోయాడు. (అతనిని అనుమానంగారు సందర్శిస్తున్నట్లున్నారు కదా?)

ఒకప్పుడు తానేమి చేయాలనుకుంటున్నాడో అతనికి బాగా తెలుసు, కానీ ఇప్పుడు రెండిటి మధ్య ఊగిసలాడుతున్నాడు. ఆయన పరిస్థితులు సెయింట్ లూయిస్ వెళ్ళడానికి అనుకూలంగా లేవు గనుక, వచ్చిన అవకాశాలను అంగీకరించాలను శోధన దీని విషయంలో కూడా అతనికి శాంతి లేకుండా చేసింది. చివరిగా అతను తనకు ఉద్యోగం ఇస్తానన్న ఒక పాస్టర్‌గారిని సలహా అడిగాడు. అతను జ్ఞానంగా “ఎక్కడికైనా వెళ్ళు ఏకాంతంగా, ప్రశాంతంగా ఉండి నీ మెదడును పనిచేయనివ్వకు. నీ హృదయంలోనికి చూడు, అక్కడ ఏముందో చూసి దానిని చెయ్యి” అని సలహా ఇచ్చాడు.

అతను పాస్టర్‌గారి సలహా పాటించినప్పుడు, తన హృదయంలో సెయింట్ లూయిస్ చర్చ్ ఉన్నట్లు కనుగొన్నాడు తన చేతిలో ఉన్న దానితో ఆ పని తాను ఎలా చేయగలడో ఆయనకు తెలియలేదు, కానీ విధేయతతో ముందుకు వెళ్ళాడు, ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి.

రిక్‌షెల్టన్ ఈ రోజు మిస్సోరిలోని సెయింట్ లూయిస్‌లో లైఫ్ క్రిస్టియన్ సెంటర్ యొక్క వ్యవస్థాపకుడు, సీనియర్ పాస్టర్‌గా ఉన్నారు. ప్రస్తుతం లైఫ్ క్రిస్టియన్ సెంటర్ చర్చ్‌లో మూడువేలమంది సభ్యులున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంఘాలున్నాయి. ఆ సంస్థ యొక్క సంవత్సరాల సేవ ద్వారా వేల మంది జీవితాలు రూపాంతరము చెంది ఆశీర్వదింపబడ్డాయి. నేను అక్కడ ఐదు సంవత్సరాలు పనిచేశాను. మరియు నా పరిచర్య లైఫ్ ఇన్ ద వర్డ్ అనునది ఆ సమయంలోనే పుట్టింది. పాస్టర్ షెల్టన్ తన హృదయం ద్వారా కాక తన స్వంత ఆలోచనల ద్వారా నడచినట్లయితే సాతాను అనుమానము మరియు అపనమ్మకం ద్వారా ఎంత దొంగిలించి ఉండేవాడో ఆలోచించండి.

## అనుమానం ఒక ఎంపిక

**ఉదయమందు పట్టణమునకు మరల వెళ్లుచుండగా ఆయన ఆకలిగొనెను. అప్పుడు త్రోవప్రక్కను ఉన్నయొక అంజూరపుచెట్టును చూచి, దానియొద్దకు రాగా, దానియందు ఆకులు తప్ప మరేమియు కనబడలేదు గనుక దానిని చూచి, ఇక మీదట ఎన్నటికిని నీవు కాపు కాయకుందువుగాక అని చెప్పెను; తక్షణమే ఆ అంజూరపు చెట్టు ఎండిపోయెను.**

**శిష్యులదిచూచి ఆశ్చర్యపడి—అంజూరపు చెట్టు ఎంత త్వరగా ఎండిపోయెనని చెప్పుకొనిరి.**

**అందుకు యేసు—మీరు విశ్వాసము గలిగి సందేహపడకుండినయెడల ఈ అంజూరపు చెట్టునకు జరిగిన దానిని చేయుట మాత్రమే కాదు, ఈ కొండను చూచి, నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుదువు గాకని చెప్పినయెడల అలాగు జరుగునని మీకు నిశ్చయముగా చెప్పుచున్నాను.**

**మరియు మీరు ప్రార్థనచేయునప్పుడు వేటిని అడుగుదురో అవి (దొరికినవని) నమ్మినయెడల మీరు వాటినన్నిటిని పొందుదురని వారితో చెప్పెను.**

**మత్తయి 21:18-22**

యేసు శిష్యులు ఆశ్చర్యపడి ఆయనను, ఒక్క మాటతో అంజూరపు చెట్టును నాశనం చేయుట ఎలా సాధ్యమని అడిగినప్పుడు, ఆయన వారితో ఖచ్చితంగా ఇలా చెప్పాడు *"మీరు విశ్వాసము కలిగి సందేహపడకుండిన యెడల, ఈ అంజూరపు చెట్టునకు కలిగిన దానిని మీరు చేయగలరు"* (యోహాను 14:12).

విశ్వాసం దేవుని వరమని మనం ముందే తెలుసుకున్నాం (రోమా 12:3) కానీ అనుమానం అనునది ఒక ఎంపిక, మన మనస్సులకు వ్యతిరేకంగా సాతాను యొక్క యుద్ధతంత్రమే అది.

మీ స్వంత ఆలోచనలను మీరు ఎంచుకొనవలసివుంది గనుక అనుమానం వచ్చినప్పుడు దానిని గుర్తించటం నేర్చుకొని "వద్దు, ధన్యవాదాలు" అని చెప్పి—విశ్వాసాన్ని కొనసాగించండి!

*ఎంపిక మీదే!*

## అపనమ్మకం అవిధేయతే!

**వారు జనసమూహము నొద్దకు వచ్చినప్పుడు ఒకడు ఆయనయొద్దకు వచ్చి**

**ఆయనయెదుట మోకాళ్ళూని—ప్రభువా, నాకుమారుని కరుణింపుము; వాడు చాంద్రరోగియై మిక్కిలి బాధపడుచున్నాడు. ఏలాగనగా అగ్నిలోను, నీళ్లలోను తరచుగా పడుచున్నాడు; నీ శిష్యుల యొద్దకు వానిని తీసికొని వచ్చితిని గాని వారు వానిని స్వస్థపరచలేకపోయారని చెప్పెను.**

**అందుకు యేసు—విశ్వాసములేని మూర్ఖతరమువారలారా, మీతో నేనెంత కాలము ఉందును? ఎంతవరకు మిమ్మును సహింతును? వానిని నా యొద్దకు తీసికొనిరండని చెప్పెను.**

**అంతట యేసు ఆ దయ్యమును గద్దింపగా అది వానిని వదలిపోయెను. ఆ గడియనుండి ఆ చిన్నవాడు స్వస్థతనొందెను.**

**తరువాత శిష్యులు ఏకాంతముగా యేసునొద్దకు వచ్చి—మేమెందుచేత దానిని వెళ్లగొట్టలేక పోతిమని అడిగిరి.**

**అందుకాయన—మీ అల్పవిశ్వాసము చేతనే;**

**మత్తయి 17:14-20**

అపనమ్మకం అవిధేయతకు నడిపిస్తుందని జ్ఞాపకం చేసుకోండి.

బహుశా, ఇటువంటి విషయాలలో ఏమి చేయవలెనో యేసు తన శిష్యులకు నేర్పివుంటాడు. మరియు వారి అపనమ్మకం వారి అవిధేయతకు కారణమయింది. వారు సఫలత సాధించలేకపోయారు.

ఏ విషయంలో అయినా, మన జీవితంలో దేనిని నెరవేర్చుటకు దేవుడు మనలను పిలచి, అభిషేకించాడో దాని నుండి అనుమానం వంటి అపనమ్మకం మనలను దూరం చేస్తుంది. మరియు ఆయనలో మన ఆత్మలకు విశ్రాంతిని మనము కనుగొనుచూ ఆయనలో ఆనందించుటను దేవుడు కోరుకొనుచుండగా, అటువంటి శాంతికరమైన అనుభవము నుండి కూడా అది దూరపరుస్తుంది. (మత్తయి 11:28,29)

## సబ్బాతు విశ్రాంతి

**కాబట్టి (అరణ్యములోని వారివంటి) అవిధేయతవలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండ (మనం తెలిసికొని, అనుభవించునట్లుగా, దేవుని యొక్క) ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్తపడుదుము.**

**హెబ్రీయులకు 4:11**

మీరు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 4వ అధ్యాయం పూర్తిగా చదివినట్లయితే, దేవుని ప్రజలకు అనువైన సబ్బాతు విశ్రాంతి గురించి ఇక్కడ మాట్లాడుకుంటున్నట్లు మీరు కనుగొనగలరు. పాత నిబంధన ప్రకారం, సబ్బాతు అనునది విశ్రాంతి దినంగా పరిగణించబడింది. నూతన నిబంధనానుసారంగా, ఈ సబ్బాతు విశ్రాంతి ఆత్మీయ విశ్రాంతి స్థలంగా పిలువబడినది చింతించుటను తిరస్కరించుట లేక తొందరపడుటకు తిరస్కరించుట అనునది ప్రతి విశ్వాసి యొక్క ఆధిక్యతయైయున్నది. విశ్వాసులుగా, నీవు మరియు నేను దేవుని యొక్క విశ్రాంతిలోనికి ప్రవేశించగలము.

హెబ్రీయులకు 4:11ను జాగ్రత్తగా గమనించుట ద్వారా, విశ్వసించుట ద్వారానే తప్ప మనం ఆ విశ్రాంతిలోనికి ఎప్పటికీ ప్రవేశించలేమనియు, అవిశ్వాసం మరియు అవిధేయతవలన మనము దాన్ని కోల్పోతామనియు గ్రహించగలం. అపనమ్మకం మనలను అరణ్య జీవితంలో ఉంచుతుంది, కానీ యేసు మనకొరకు విశ్వాసం ద్వారా మాత్రమే సంపాదించుకొనగల శాశ్వత విశ్రాంత ప్రదేశమును దయచేసియున్నాడు.

## విశ్వాసమూలముగా విశ్వాసము కలుగునట్లు జీవించుట

**ఎందుకనిన —నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది.**

**రోమా 1:17**

ఈ విషయాన్ని చక్కగా వివరించగలదన్న ఒక సంఘటన నాకు జ్ఞాపకం వస్తుంది. ఒకరోజు సాయంత్రం ఏదైనా ఇంటి పనులు చేయవలెనని ప్రయత్నిస్తూ నేను ఇంటి చుట్టూ తిరుగుతున్నాను. నేను చాలా బాధగావున్నాను. నాకు ఏ ఆనందమూ లేదు నా హృదయంలో శాంతిలేదు. నేను తరచూ అనుకునేటట్లుగా దేవుని "నాలో తప్పు ఏంటి ప్రభువా?" అని అడుగుతూవున్నాను. మరియు నా సమస్య ఏమిటో నేను నిజంగా తెలుసుకోవాలను కుంటున్నాను. యేసుతో నా నడకలో నేను నేర్చుకున్న అన్ని విషయాలు పాటించాలని నేను ప్రయత్నిస్తున్నాను. కానీ ఖచ్చితంగా ఏదో లోపం కనిపిస్తుంది.

ఆ సమయంలో ఫోన్ మ్రోగింది, నేను ఫోన్ మాట్లాడుతూ ఉండగా, ఎవరో నాకు పంపిన వాక్య భాగాలు వ్రాసివున్న కార్డులపై నా వ్రేలునుంచాను. నేను నిజంగా వాటిని చూడటంలేదు కానీ ఫోన్‌లో మాట్లాడుతూ వాటిని క్రిందికి జారవిడుస్తున్నాను. నేను ఫోన్ పెట్టేసిన తరువాత ఆ క్రింద పడిన కార్డులలో ఏదో ఒక దానిని ఎంచుకుంటే ఒకవేళ అది నాకు ప్రోత్సాహమిస్తుందేమోనని నిర్ణయించుకున్నాను.

నేను రోమా 15:3 తీసాను. **కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణగలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసముద్వారా సమస్తానందముతోను మిమ్మును నింపునుగాక.**

*నేను దానిని చూశాను!*

నా సమస్యంతా అనుమానం మరియు అపనమ్మకం. సాతాను అబద్ధములను నమ్ముట ద్వారా నాకు నేను అసంతృప్తి కలిగించుకుంటున్నాను. నేను వ్యతిరేక స్వభావిగా ఉంటున్నాను. నేను నమ్ముటలేదు గనుక నాకు సంతోషము మరియు శాంతి కలుగలేదు. అపనమ్మకంలో జీవిస్తూ శాంతిని, ఆనందమును కలిగివుండుట అసాధ్యము.

*సాతానును గాక దేవుని నమ్ముటకు నిర్ణయించుకో!*

విశ్వాసము ద్వారా అంతకంతకు విశ్వాసము కలుగునట్లుగా జీవించటం నేర్చుకో. రోమా 1:17ను అనుసరించి దేవుని నీతి బయల్పరచబడు మార్గం అదే. విశ్వాసము ద్వారా విశ్వాసమునకు జీవించుటకు బదులుగా నేను తరచుగా విశ్వాసము నుండి అనుమానంలోనికి, అపనమ్మకంలోనికి జీవించానని దేవుడు నాకు బయల్పరచవలసియున్నది. అప్పుడు నేను వెనుకకు విశ్వాసంలోనికి కొంతసేపు వెళ్ళి, మరల అనుమానం మరియొక దానిలోనికి వెళ్ళాను.

అందువలననే నేను నా జీవితంలో సమస్యలు మరియు బాధలు కలిగియున్నాను. యాకోబు 1:7,8 ప్రకారం ద్విమనస్కుడు తన సమస్త మార్గములయందు అస్థిరుడు గనుక ప్రభువు వలన తనకేమైనను దొరుకునని తలంచుకొనరాదని జ్ఞాపకం తెచ్చుకోండి. ద్విమనస్కులు ఉండరాదని మనస్సులో స్థిరపరచుకోండి, అనుమానంలో జీవించకండి!

నీ కొరకు దేవుడు గొప్ప జీవితాన్ని సిద్ధపరిచాడు. అబద్ధముల ద్వారా సాతాను దానిని మీ యొద్దనుండి దొంగలించనీయకండి! బదులుగా...వితర్కములను దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లుగా చెరపట్టవలెను. (2 కొరింథీయులకు 10:5)

అధ్యాయము

12

# ఆతృత కలిగిన చింతపడే మనస్సు

అధ్యాయము 12

# ఆతృత కలిగిన చింతపడే మనస్సు

> *కోపము మానుము, ఆగ్రహము విడిచిపెట్టుము...*
>
> కీర్తనలు 37:8

దేవుని సేవించుటనుండి మనలను తప్పించుటకు మన మనస్సుపై జరిగే దాడులు ఈ ఆతృత మరియు చింత. మన విశ్వాసమును అణచివేయటానికి సాతాను ఈ రెండు వేదనలను ఉపయోగించుకుంటాడు, దీని ద్వారా విశ్వాసం తిరిగిలేచి మన జీవితాలలో విజయానికి సహాయపడకుండా ఉంటుంది.

కొంతమంది చింతతో ఎంత సమస్య కలిగివుంటారంటే, వారు చింతించుటకు అలవాటు పడిపోయారు అని అంటారు. చింతించే అంత పరిస్థితులు వారికి లేకపోయినట్లయితే వారు ఇతరుల పరిస్థితిని గూర్చి చింతిస్తుంటారు. నాకు ఆ సమస్య ఉండేది కాబట్టి ఈ పరిస్థితిని వివరించగల యోగ్యత నాకు బాగా ఉంది.

నేను ఎడతెగక చింతిస్తూవుండుట వలన క్రీస్తు మరణించి నాకు ఇవ్వాలనుకున్న శాంతిని నేను అనుభవించలేకపోయాను.

*ఒకే సమయంలో చింతించుట మరియు శాంతిని కల్గియుండుట పూర్తిగా అసాధ్యం.*

శాంతి అనేది ఒక వ్యక్తిపై పెట్టేది కాదు. అది ఆత్మ ఫలము (గలతీయులకు 5:22), ఫలం అనునది ద్రాక్షావల్లిలో నిలిచియుండుట యొక్క ఫలితము (యోహాను 15:4). నిలిచియుండుట అనునది హెబ్రీయులకు 4వ అధ్యాయంలోనూ, ఇతర బైబిలు వాక్యాలలోనూ చెప్పబడిన "దేవుని విశ్రాంతి"లో ప్రవేశించుటతో సంబంధం కలిగివుంది.

బైబిల్ చింత అనే పదాన్ని వివరించుటకు అనేక అనువాదాలను ఉపయోగించుతుంది. ఆంగ్లంలో ఒక అనువాదం "చింత" అను పదమును ఉపయోగించలేదు, కానీ, దానికి బదులుగా "వ్యసనపడకుము" (కీర్తనలు 37:8), ఇతర వాక్యభాగాలు ఆలోచించవద్దు (మత్తయి 6:25) "దేనిని గూర్చి జాగ్రత్తపడవద్దు" (ఫిలిప్పీయులకు 4:6) అనియు 'మీ చింత యావత్తూ' (1 పేతురు 5:7) అని వ్రాయబడియున్నది. నేను సామాన్యంగా వేరొక అనువాద బైబిల్ ఉపయోగిస్తాను. బోధన తరువాత అధ్యాయంలో వివరంగా అర్థమవుటకు నేను 'చింత' అనే పదాన్నే ఈ స్థితికి ఉపయోగిస్తాను.

## చింత యొక్క నిర్వచనం

వెబ్‌స్టర్ *"చింత"* అనే పదాన్ని ఈ విధంగా వివరించాడు: 1.అసౌకర్యంగా మరియు సామరస్యంగా అనుకొనుట... 2.ఆతృతగా, నిరాశాపూరితంగా లేక సమస్యాకరంగా ఉండుటయే కారణమైనది గాను. 3.వెనుదీయుటకు కారణము ఇదేకాక ఆటంకపరచే తలంపుతో తనకు తాను బాధించుకొనుట అను అర్థంకూడా నేను విన్నాను.

ఆటంకపరిచే తలంపుతో తనను తాను బాధించుకొనుట అను భాగాన్ని నేను చూసినప్పుడు, అప్పుడే అక్కడే నేను చాలా తెలివిగలదానినని నేను అనుకున్నాను. ప్రతి క్రైస్తవుడు అలాగే అనుకుంటాడని నేను నమ్ముతున్నాను. కూర్చోని తమకు తాము బాధించుకునే కంటే ఎక్కువ జ్ఞానాన్ని విశ్వాసులు కలిగివుంటారని నేను నమ్ముతున్నాను.

చింత దేనినీ బాగుచేయదు, కాబట్టి దానిని ఎందుకు వదలివేయకూడదు?

మరొక నిర్వచనం కూడా నాకు జ్ఞానోదయం కలిగించింది. "ఒక జంతువు మరొక జంతువు మెడను పదే పదే కొరకటం ద్వారా హింసించినట్లు, మెడను పళ్ళతో కొరికిపట్టి, విదిలించడం."

ఈ నిర్వచనాన్ని పర్యాలోచించి, నేను ఈ క్రింది సంబంధమును తయారుచేశాను, పైన వివరించబడిన విధంగా మనలను హింసించుటకు సాతాను చింతను ఉపయోగించుకుంటాడు. కనీసం కొన్ని గంటలు మనం ఏదైనా విషయం చింతిస్తున్నట్లయితే, మనం ఖచ్చితంగా—ఎవరో మనలను మెడ పట్టుకుని మనం పూర్తిగా నిస్త్రాణమయ్యేవరకు విదిలించినట్లుగా అనుభవిస్తాము. మరల మరల వచ్చే ఆలోచనలపై నిర్వచనంలో చెప్పబడినట్లు పదేపదే కొరికినట్లుగా అనిపిస్తాయి.

ఖచ్చితంగా చింత అనేది మన మనస్సుపై సాతాను చేసే దాడియైయున్నది. విశ్వాసి తన మనసుతో చేయవలసిన కొన్ని నిర్థిష్టమైన విషయాలు సూచింపబడ్డాయి. మరియు వారు అలాగు ఉంచకుండా చేయాలని సాతాను ఆశిస్తున్నాడు. దేవుడు ఎందునిమిత్తమయితే మనసును పెట్టియున్నాడో, ఆ పనికై మనం ఉపయోగపడకుండునట్లుగా సైతాను మన మనసును తప్పుడు ఆలోచనలతో తీరికలేకుండా ఉంచే ప్రయత్నాలు చేస్తాడు.

తరువాతి అధ్యాయాలలో మన మనసుతో చేయవలసిన సరియైన పనులను గురించి చర్చిస్తాము. కానీ చింత అనునది ఎంత నిరుపయోగకరమైనదో పూర్తిగా అర్థమయ్యేవరకు దానిని గురించి చదువుట కొనసాగిద్దాం.

మనపైకి "చింత దాడి" జరుగుతుందనిపించినప్పుడు మత్తయి 6:25-34 చదువుటకు అద్భుతకరమైన వాక్యభాగమైయున్నది. ఈ ఆవశ్యకమైన విషయం ద్వారా దేవుడు ఏమి చెప్పుచున్నాడో చూచునట్లు ఈ వాక్యభాగాన్ని ప్రతివచనం వేరువేరుగా చూద్దాం.

## వస్తువులకంటే జీవితం గొప్పది కాదా?

**అందువలన నేను మీతో చెప్పునదేమనగా—ఏమి తిందుమో యేమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుండి; ఆహారముకంటె ప్రాణమును, వస్త్రము కంటె దేహమును గొప్పవి కావా?**

**మత్తయి 6:25**

మనం ఆనందంగా ఉండునట్లు జీవితం గొప్ప విలువైనదిగా చేయబడినది. యోహాను 10:10లో యేసు—**దొంగ దొంగతనమును హత్యను, నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికి రాదు, గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా (పొంగిపొరలునట్లు) కలుగుటకు** నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని చెప్పాడు. అనేక విధాలుగా ఆ జీవమును మన నుండి దొంగిలించుటకు సాతాను ప్రయత్నిస్తాడు. వాటిలో ఒకటి చింతించుట.

మనం జీవితంలో చింతించవలసినది ఏదీ లేదని మత్తయి 6:25 ద్వారా మనం బోధింపబడుతున్నాము. ఏ విషయంలోనూ దేవుడు మనకు అనుగ్రహించిన జీవితంలో సమస్తము ఉన్నాయి, కానీ మనం ఇతరమైన వాటి గురించి చింతించినట్లయితే, వాటినే గాక ఆయన మనకు ఉద్దేశించిన జీవితాన్ని కూడా పోగొట్టుకుంటాము.

## మీరు పక్షులకంటే శ్రేష్ఠులు కారా?

**ఆకాశపక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించు చున్నాడు; మీరు వాటికంటె బహు శ్రేష్ఠులు కారా?**

**మత్తయి 6:26**

మనమందరం కొంత సమయం పక్షులను గమనించడం మంచి చేస్తుంది. మన ప్రభువు మనలను చేయమని చెప్పింది అదే.

ప్రతిరోజూ కాకపోయినప్పటికీ, అప్పుడప్పుడూ మనం సమయం తీసుకుని ఈకలుగల మన స్నేహితులు ఏ విధంగా శ్రద్ధగా చూసుకొనబడుతున్నారో జ్ఞాపకం చేసుకొనవలెను మరియు గమనించవలెను. తమ తరువాతి భోజనం ఎక్కడినుంచి వస్తుందో అక్షరాలా వాటికి తెలియదు, అయినా ఒక పక్షి చెట్టుకొమ్మపై కూర్చుని చింతిస్తూ బాధపడడం నేనెప్పుడూ చూడలేదు.

*"మీరు పక్షికంటే శ్రేష్ఠులు కారా?"* అన్న ప్రభువు మాట ఇక్కడ చాలా సులువైనది.

నీవు తక్కువ స్వాభిమానంతో పోరాడుతున్నప్పటికీ, మీరు పక్షికంటే శ్రేష్ఠులని మీరు నమ్మవచ్చును మరియు పరలోకపు తండ్రి వాటిని గూర్చి ఎంత శ్రద్ధ తీసుకుంటున్నాడో గమనించవచ్చు.

## చింతించుట వలన ఏమి పొందగలవు?

**మీలోనెవడు చింతించుటవలన తన యెత్తు మూరడెక్కువ చేసికొనగలడు?**

**మత్తయి 6:27**

దీనిలో త్వరగా అర్థమయ్యేదేమిటంటే చింత నిష్ప్రయోజనమైనది. అది ఏ మంచి పనిని సాధించలేదు. అలా అయితే చింతించుట ఎందుకు, వ్యాకులపడుట ఎందుకు?

## ఆతృత ఎందుకు?

**వస్త్రములను గూర్చి మీరు చింతింపనేల? అడవి పువ్వులు ఏలాగు నెదుగుచున్నవో ఆలోచించుడి. అవి కష్టపడవు ఒడకవు.**

**అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదానివలెనైనను అలంకరింపబడలేదు.**

**నేడుండి రేపు పొయ్యిలో వేయబడు అడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించిన యెడల, అల్పవిశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపజేయును గదా,**

**మత్తయి 6:28-30**

తన సృష్టిలో ఒక ఉపమానమును తీసుకొని, ప్రభువు ఈ విషయం చెప్పుచున్నాడు. అది ఒక పువ్వు, ఏమి చేయకుండా, సొలొమోను యొక్క సమస్త వైభవము కంటే ఎక్కువగా అలంకరింపబడినప్పుడు, మనం కూడా తప్పకుండా శ్రద్ధచూపించబడతామని మరియు పోషించబడతామని నమ్మవచ్చును.

## కాబట్టి చింతింపవద్దు, ఆతృతపడవద్దు

**కాబట్టి—ఏమి తిందుమో, యేమి త్రాగుదుమో, యేమి ధరించుకొందుమో అని చింతింపకుడి; అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు.**

**మత్తయి 6:31**

నేను వచనాన్ని కొంచెం వివరించి ఒక ప్రశ్నను జోడించాలనుకుంటున్నాను "మనము ఏమి చేయబోతున్నాము?"

ఇదే మాటను పదేపదే విశ్వాసి చెవిలో దినమంతా చెప్పునట్లుగా సాతాను కొన్ని దయ్యాలను కూడా నియమిస్తుందని నేను తలంచుచున్నాను. అవి కష్టమైన ప్రశ్నలను ప్రయోగిస్తాయి, విశ్వాసి తన విలువైన సమయాన్ని వాటికి జవాబులు కనుగొనుటకు వ్యర్థం చేస్తాడు. క్రైస్తవుని బయటకులాగాలని, ద్వంధ్వ యుద్ధంలో ఇరికించాలని సాతాను మనసనే యుద్ధరంగంలో నిరంతరం పోరాడుతూనే ఉంటాడు.

ప్రభువు చింతింపవద్దని, ఆతృతపడవద్దని మనకు సూచిస్తున్న 31వ వచనాన్ని గమనించండి. హృదయము నిండినదానిని బట్టి నోరు మాట్లాడుతుందని జ్ఞాపకం చేసుకొనండి (మత్తయి 12:34). మన మనసులో తప్పు ఆలోచనలు వాడు తెచ్చినట్లయితే, సామాన్యంగా అవి మన నోటినుంచి బయటకు వస్తాయని సాతానుకు తెలుసు—మన మాటలు చాలా ముఖ్యమైనవి. ఎందుకంటే అవి మన విశ్వాసాన్ని స్థిరపరుస్తాయి—కొన్నిసార్లు విశ్వాసలేమిని సూచిస్తాయి.

## బహుమానాలను కాక దేవుని వెదకు

**ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును.**

**మత్తయి 6:32-33**

దేవుని బిడ్డలు లోకమువలెనుండకూడదని స్పష్టముగానున్నది. లోకము వస్తువులను వెదకుతుంది, కానీ మనం ప్రభువును వెదకవలెను. మనం అలా చేసినట్లయితే మనకు అవసరమైన అన్నింటినీ ఆయన మనకు అనుగ్రహించునని ఆయన వాగ్ధానము చేసియున్నాడు.

*మనం దేవుని హస్తమును కాక ముఖమును వెదకుటకు నేర్చుకొనవలెను!*

తన బిడ్డలకు మంచివాటిని ఇచ్చుటలో మన పరలోకపు తండ్రి ఆనందించువాడైయున్నాడు. కానీ కేవలం మనము వాటిని వెదకకుండినట్లయితేనే మనము అడుగకమునుపే మన అవసరతలు దేవునికి తెలియును. మనం కేవలం మన కోరికలు ఆయనకే తెలియజేసినట్లయితే (ఫిలిప్పీయులకు 4:6) ఆయన తన మంచి సమయములో వాటిని మనకు అనుగ్రహించును. చింత మనకు ఏ విధంగా సహాయపడదు. నిజానికి అది మన అభివృద్ధికి ఆటంకంగా ఉంటుంది.

## ఒకే సమయంలో ఒక రోజును ఎంచుకో

**రేపటినిగూర్చి చింతింపకుడి, రేపటి దినము దాని సంగతులనుగూర్చి చింతించును, ఏనాటికీడు ఆనాటికి చాలును.**

**మత్తయి 6:34**

రేపటిని లెక్కించుటలో చింత లేక ఆతృతతో ఆ దినమును గడుపుటను నేను వివరించాలనుకుంటున్నాను. ఆయన ఉద్దేశ్యం ప్రకారం దేవుడు మనకిచ్చిన సమయమును ఉపయోగించుట నేర్చుకుందాం.

*జీవితం జీవించుటకు ఇప్పుడు మరియు ఇక్కడే!*

విచారకరంగా, కేవలం కొద్దిమంది మాత్రమే ప్రతిదినం పూర్ణంగా జీవించుట ఎట్లో ఎరిగియున్నారు. కాని వారిలో నీవు కూడా ఒకనివైయుండవచ్చును. నీ శత్రువైన సాతాను జీవాన్ని దొంగిలించుటకు వచ్చునని యేసు చెప్పియున్నాడు. (యోహాను 10:10) ఇంకను అలా వానిని చేయనివ్వకండి! రేపటి గురించి చింతిస్తూ ఈ రోజును గడపకండి. ఈ దినమునకు చాలిన విషయాలు నీకు ఉన్నాయి. దానికై నీ పూర్తి ధ్యాసకావలెను. ఈ దినమున నీకు అవసరమైన వాటిని చేయుటకు తగిన దేవుని కృప నీపై ఉన్నది కానీ రేపటి కృషి రేపు వచ్చువరకు రాదు. కాబట్టి ఈ దినమును వ్యర్థం చేయవద్దు!

## వ్యాకులము పడవద్దు లేక ఆతృత పడవద్దు

**దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియజేయుడి.**

**ఫిలిప్పీయులకు 4:6**

ఇది “చింత దాడి” జరిగినప్పుడు ఆలోచించవలసిన మరియొక మంచి వాక్యభాగము.

నోటి ద్వారా దేవుని వాక్యమును మాట్లాడవలెనని నేను హెచ్చుగాను సిఫారసు చేసియున్నాను. అది సాతాను పైకి ప్రయోగించవలసిన రెండంచులు గల ఖడ్గమైయున్నది. (హెబ్రీయులకు 4:12; ఎఫెసీయులకు 6:17) ఒరలోని ఖడ్గం దాడి సమయంలో ఏ మంచి చేయదు.

దేవుడు మనకు తన వాక్యమును ఇచ్చియున్నాడు, *దానిని ఉపయోగించండి!* రెండంచుల ఖడ్గం వంటి వాక్యమును నేర్చుకుని, సాతాను దాడిచేసినప్పుడు, యేసు ఉపయోగించిన ఆయుధమునే అతనిపైకి ప్రయోగించండి.

## ఊహాత్మకాలను కూలద్రోయండి

**మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతిఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి...**

**2 కొరింథీయులకు 10:5**

దేవుని వాక్యముతో అంగీకరింపరాదను ఆలోచనలు నీకు వచ్చినప్పుడు, సాతాను నోరు మూయించుటకు ఉత్తమమైన మార్గం ఏమిటంటే దేవుని వాక్యము మాట్లాడుట.

ఒక విశ్వాసి నోటినుండి విశ్వాసముతో వచ్చే వాక్యము అనునది, చింత మరియు ఆతృతలకు విరోధంగా పోరాడు పోరాటంలో గెలువగల ఏకైక ఆయుధమైయున్నది.

## చింత యావత్తూ ఆయన మీద వేయుడి

**దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై (తగ్గించుకుని, మీ స్వంత ఊహలలో మిమ్మును మీరు తగ్గించుకుని)యుండుడి. ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు (ఆతృతను, భయాలను, సమస్తము) ఆయన మీద వేయుడి**

**1 పేతురు 5:6,7**

సాతాను మనకు ఒక సమస్యను ఇవ్వాలని ప్రయత్నించినప్పుడు, దానిని దేవునిపై వేసే అవకాశమును మనము కలిగియున్నాము. "వేయుట" అను మాట యొక్క నిజమైన అర్ధము విసురుట, త్రోయుటయైయున్నది. నీవు మరియు నేను మన సమస్యలను దేవునిపై విసరవచ్చు లేక త్రోయవచ్చును, నన్ను నమ్మండి, ఆయన వాటిని పట్టుకొనగలడు. వాటితో ఏమి చేయవలెనో ఆయనకు తెలియును.

ఈ వాక్యభాగం మనతో మనలను మనము తగ్గించుకొనుట, చింతింపకుండుటయేనని చెప్పుచున్నది. చింతించే వ్యక్తి తన సమస్యను తానే ఏదో ఒక విధంగా తీర్చుకోగలనని ఆలోచించుచున్నాడు. ఒక పరిస్థితికి తగిన సమాధానం వెదకుచూ మనస్సు పరుగెత్తుటే చింతించుట. గర్వించే వ్యక్తి తనతో తాను నిండియున్నాడు. దీనమనస్కుడు దేవునితో నిండియున్నాడు. గర్వముగల వ్యక్తి చింతిస్తాడు. దీనమనస్కుడు ఎదురుచూస్తాడు.

దేవుడు మాత్రమే విడుదలనివ్వగలడు. మరియు మనం దానిని తెలుసుకోవాలని ఆయన కోరుతున్నాడు. కాబట్టి ప్రతీ పరిస్థితిలో మన మొదటి స్పందన ఆయనపై ఆనుకుని ఆయన విశ్రాంతిలో ప్రవేశించుటయైయున్నది.

## దేవుని యొక్క విశ్రాంతి

**మా దేవా, నీవు వారికి తీర్పుతీర్చవా? మా మీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్ధము చేయుటకును మాకు శక్తి చాలదు; ఏమి చేయుటకును మాకు తోచదు; నీవే మాకు దిక్కు అని ప్రార్థన చేసెను.**

**2 దినవృత్తాంతములు 20:12**

ఈ వాక్యభాగం నాకు చాలా ఇష్టం. ఇందులోని ప్రజలు మూడు ముఖ్యమైన విషయములు నిర్ధిష్టంగా తెలిసికొని ఆ ప్రదేశమునకు వచ్చియున్నారు.

1. వారి శత్రువులకు విరోధంగా వారికి శక్తి లేదు.
2. వారేమి చేయవలెనో వారికి తెలియదు
3. వారు వారి దృష్టి దేవునిపై కేంద్రీకరించవలసియున్నది.

ఇదే వాక్యభాగంలోని 5,17 వచనములలో వారు ఒకసారి ఈ విషయం గుర్తించి మరియు స్వేచ్ఛగా దేవునితో పంచుకొనినప్పుడు, ప్రభువు వారితో మాట్లాడుట చూస్తున్నాం.

**...ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి, ఈ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును.**

**...ఈ యుద్ధములో మీరు పోట్లాడవలసిన అవసరం లేదు.**

**యూదా వారలారా, యెరుషలేము వారలారా, మీరు యుద్ధపంక్తులు తీర్చి నిలువబడి మీతో కూడనున్న యెహోవా దయచేయు రక్షణను మీరు చూచెదరు...**

మన స్థితి ఏమిటి? క్రీస్తులో నిలువబడి దేవుని విశ్రాంతిలో ప్రవేశించుటయే. దేవునిపై దృష్టి కేంద్రీకరించి, ఆయన నడిపించే విధంగా చేస్తూ మరియు లేకపోతే శరీరముతో "భయభక్తులు" కలిగియుండి నిరంతరం ప్రభువునందు వేచియుండుటయైయున్నది.

దేవుని విశ్రాంతిలో ప్రవేశించుటకు సంబంధించి నేను ఈ విషయం చెప్పాలని ఆశిస్తున్నాను. వ్యతిరేకత లేకుండా "దేవుని యందు విశ్రాంతి" అనునది లేనేలేదు.

ఉదాహరణకు, వారు గ్రహించిన విధంగా శాంతిని గురించి బొమ్మలు వేయవలెనని అడుగబడిన ఇద్దరు చిత్రకారుల గురించి నేను వినిన కథ పంచుకుంటాను. ఒకడు దూరంగా కొండలోని ప్రశాంతమైన కొలనును చిత్రించాడు. మరియొకడు తీవ్రమైన, వడిగా ఉరుకుతున్న జలపాతాన్ని, దాని మీదకి వంగిన చెట్టును, ఆ చెట్టు కొమ్మలలో ఒకదానిపైని గూడులో విశ్రాంతి తీసుకుంటున్న పక్షిని చిత్రించాడు.

ఎవరు నిజంగా శాంతిని చిత్రించారు? రెండవ వ్యక్తి, ఎందుకంటే వ్యతిరేకత లేకుండా శాంతి అనేదే లేదు. మొదటి చిత్రం మందస్థితిని సూచిస్తుంది. ఈ దృశ్యం కూడా ప్రశాంతంగా ఉండవచ్చు. ఒక వ్యక్తి ఆరోగ్యమును తిరిగిపొందుకొనుటకు అక్కడికి వెళ్ళవలెనని తలంచవచ్చు. ఇది ఒక మంచి చిత్రమే కావచ్చు, కానీ ఇది "దేవుని విశ్రాంతి" ని వర్ణించుటలేదు.

**శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్లుగా నేను మీకనుగ్రహించుటలేదు. మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి** (యోహాను 14:27) అని యేసు చెప్పుచున్నాడు. ఆయన శాంతి ఆత్మీయమైన శాంతి మరియు ఆయన విశ్రాంతి, తుఫాను మధ్యలో పనిచేయునది—తుఫాను లేనప్పుడు కాదు. మన జీవితాలలోనికి ప్రతి ప్రతికూలతను తొలగించుటకు యేసు రాలేదు, కానీ జీవితంలోని తుఫానులను నూతన రీతిలో ఎదుర్కొనునట్లు సహాయపడుటకు వచ్చియున్నాడు. మనము ఆయన యొక్క కాడిని మోసికొని, ఆయన యొద్ద నేర్చుకొనవలసియున్నది (మత్తయి 11:29) ఆయన వలె జీవించుటకు, మనం ఆయన మార్గములను నేర్చుకొనవలసియున్నదని దాని అర్థము.

*యేసు చింతించలేదు, మనము కూడా చింతించవలసిన అవసరం లేదు!*

చింతించుట ఆపుటకు ముందు, చింతించుట అవసరంరాని సమయం కొరకు నీవు ఎదురుచూస్తున్నట్లయితే, నీవు చాలా సమయం ఎదురుచూడవలసి వస్తుందని నేను చెప్తున్నాను. ఎందుకంటే ఆ సమయం ఇప్పటికీ లేదు నేను వ్యతిరేక స్వభావిగా లేను నిజాయితిగా చెప్తున్నాను!

మత్తయి 6:34 మనం రేపటిని గూర్చి చింతింపరాదని, ఎందుకంటే ఏనాటి కీడు ఆనాటికి చాలునని సూచిస్తుంది. యేసు తానే ఈ మాట చెప్పియున్నాడు. మరియు ఆయన ఖచ్చితంగా వ్యతిరేక స్వభావి కాదు మధ్యలో శాంతిగావుండూ, దేవుని విశ్రాంతిని ఆనందించుట అనునది ప్రభువుకు ఎక్కువ మహిమను ఇస్తుంది ఎందుకంటే ఆయన మార్గాలు పనిచేస్తాయని ఇది నిరూపిస్తుంది.

## చింత, చింత, చింత!

నేనేమి చేయలేని విషయాలను గూర్చి చింతిస్తూ నేను అనేక సంవత్సరాలు వ్యర్థం చేసుకున్నాను. ఆ సంవత్సరాలు మరల రావాలని వాటిని నేను వైవిధ్యమైన మార్గంలో ఎదుర్కోవాలని కోరుకుంటున్నాను. ఏదేమైనా, దేవుడు నీకిచ్చిన సమయమును నీవు ఒకసారి గడిపిన తరువాత, వాటిని మరలా వెనుకకు తీసుకుని మరొక దారిలో చేయుట అసాధ్యము.

నా భర్త అసలు చింతించడు. అతను నాతో కలిసి చింతించినందుకు—మరియు ఒకవేళ దేవుడు మా అవసరతలు తీర్చకపోయినట్లయితే ఏమి చేయాలనిన విషయాలను గూర్చి నాతో కలసి మాట్లాడనందుకు నేనే నా భర్తపై కోపపడిన సమయాలు కలవు. ఉదాహరణకు నేను వంటగదిలో కూర్చుని, రసీదులు, చెక్‌బుక్కులు అంతటా వేసుకుంటే డబ్బుకంటే రసీదులు ఎక్కువ ఉన్నందుకై మనసు పాడుచేసుకుంటుంటాను. దేవ్ వేరొక గదిలో కూర్చుని పిల్లలతో ఆడుకుంటూ, వారు అతనిపై ఎగురుతూ అతని జుట్టుతో ఆడుకుంటుండగా టి.వి చూస్తూ ఉంటాడు.

అప్రశాంతమైన స్వరంతో "ఈ గందరగోళం అంతా లెక్కచేయాలని నేను ప్రయత్నిస్తుంటే, అలా పిల్లలతో ఆడుకునే బదులు, ఇక్కడికి వచ్చి ఏదైనా చేయవచ్చు కదా!" అని అతనితో చెప్పటం నాకు జ్ఞాపకం ఉంది. అతను "నేనేం చెయ్యాలని అనుకుంటున్నావు?" అని అడిగినప్పుడు నాకు ఏమి గుర్తువచ్చేదికాదు. మేము ఇంతటి భయంకర ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు అతను తనకు తాను ఆనందించుటకు సాహసించుటకు నాకు కేవలం కోపం తెప్పించేది.

మనం మన వంతు భాగాన్ని చేస్తున్నంత వరకు (దశమ భాగం, కానుకలు ఇచ్చుట, ప్రార్థించుట మరియు నమ్మకముంచుట) దేవుడు తన వంతు భాగాన్ని చేయుట మానడనియు ఆయన ఎల్లప్పుడూ మా అవసరతలు తీర్చినాడనియు గుర్తుచేస్తూ దేవ్ నన్ను నెమ్మదిపరిచేవాడు. (నేను చింతపడుతున్నప్పుడు దేవ్ నమ్ముతూ ఉన్నాడని నేను తేటపరచాలి). నేను అతనితోనూ, పిల్లలతోనూ గదిలోనికి వెళ్ళేదానిని, కానీ కొద్దిసేపటికే "కానీ ఇప్పుడు మేము ఏమి చేయబోతున్నాము! ఈ బిల్లులన్నీ మేమెలా కట్టబోతున్నాము? ఒక వేళ..." వంటి ఆలోచనలు తిరిగి నా మనసులోకి ప్రవేశించేవి.

నా ఊహలలోని తెరపై అన్ని విపత్తులు చూసెడిదానను—తాకట్టు విడిపించలేకపోవడం, కారు బాగుచేయించలేకపోవడం, ఒకవేళ బంధువులను ఆర్థికపరమైన సహాయం అడుగవలెనంటే మొహమాటం వంటివి, ఇంకా అనేకం. మీ మనస్సులో ఎప్పుడైనా అటువంటి "చిత్రం" లేక అవే రకమైన ఆలోచనలు నిరంతరంగా మనస్సులో తిరగటం జరిగిందా? ఉండివుండవచ్చు. లేకపోతే బహుశా మీరు ఈ పుస్తకం చదవకుండా ఉండేవారు.

కొంతసేపు, సాతాను నాకు ఇచ్చిన ఆలోచనలను ఆలోచించినతరువాత, నేను మరల వంటగదిలోనికి వెళ్ళి బిల్లులు, కాల్కులేటర్ మరియు చెక్‌బుక్‌లన్నీ బయటకు తీసి ఆ గందరగోళాన్ని మరల మొదలు పెట్టేదానను. ఇలా చేసేకొలదీ, నేను ఎక్కువ కలవరపడిపోయేదానను. మరల అదే దృశ్యం జరిగేది! నేను "బాధ్యతలన్నీ" తీసుకుంటున్నప్పుడు, దేవ్ మరియు పిల్లలు మంచి సమయాన్ని గడుపుతున్నప్పుడు వారిపై కేకలు వేసేదానను.

నిజానికి నేను అనుభవిస్తున్నది బాధ్యత కాదు, అది దేవుడు తనపై వేయమని నిర్ధిష్టంగా చెప్పిన—చింతయైయున్నది.

నేను వెనుదిరిగి చూచినప్పుడు, నా పెళ్ళయిన మొదటి దినములలో దేవుడు నాకిచ్చిన సాయంత్రాలన్నీ నేను వ్యర్థం చేశానని గ్రహించాను. ఆయన మనకు ఇచ్చు సమయం అమూల్యమైన బహుమానం, అయితే నేను దానిని సాతానుకు ఇచ్చివేశాను. నీ సమయం నీ స్వంతం. దీనిని మరల నీవు పొందలేవు గనుక దానిని జ్ఞానంగా ఉపయోగించు.

దేవుడు మా అవసరతల్ని తీర్చినాడు, మరియు ఆయన దానిని వైవిధ్యమైన మార్గాలలో చేసినాడు. ఆయన మనలను ఒకసారి కూడా క్రిందపడనివ్వడు. దేవుడు నమ్మదగినవాడు.

## చింతింపద్దు-దేవుని నమ్ము

**ధనాపేక్ష (లోభత్వము, అత్యాశ, కామేచ్ఛ మరియు భూసంబంధ అధికారాలకై ప్రాకులాడుట) లేనివారై మీకు కలిగినవాటితో (పరిస్థితులు మరియు కలిగియున్నవన్నీ) తృప్తిపొందియుండుడి. నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా.**

**హెబ్రీయులకు 13:5**

దేవుడు మీ పక్షమున ఉండి మీ అవసరతలను తీరుస్తాడా తీర్చడా అను తలంపుల మీకు కలిగినప్పుడు ఈ అత్యుత్తమమైన వాక్యభాగము మీకు ప్రోత్సాహాన్ని ఇచ్చేదిగా ఉపయోగపడుతుంది.

ఈ వాక్యభాగమందు, మనలను గురించిన శ్రద్ధ ఆయన తీసుకుంటున్నాడు. గనుక మనము మన మనస్సులను డబ్బుపై పెట్టనవసరం లేదని, మన గురించి మనం శ్రద్ధ చూపించుటను గూర్చి ఆశ్చర్యపడనవసరంలేదని ప్రభువు మనకు తెలియజేస్తున్నాడు. మనలను విడువనని, ఎడబాయనని ఆయన వాగ్ధానము చేసియున్నాడు.

నీ వంతు మాత్రమే చేయి. కానీ దేవుని వంతు చేయుటకు ప్రయత్నించవద్దు. ఆ భారం చాలా బరువైనది, మోయలేనిది—ఒక వేళ నీవు జాగ్రత్తగా ఉండనట్లయితే ఆ బరువుకు క్రిందపడి విరిగిపోతావేమో.

**చింతింపవద్దు యెహోవాయందు నమ్మికయుంచి** (ఆనుకుని, ఆధారపడి, నిశ్చయతతో నుండి) **మేలు చేయుము, దేశమందు నివసించి సత్యమునసరించుము.** (కీర్తనలు 37:3)

*అది ఒక వాగ్ధానము!*

అధ్యాయము

13

# తీర్పు తీర్చు, పరిశీలించు మరియు సందేహించు మనస్సు

# తీర్పు తీర్చు, పరిశీలించు మరియు సందేహించు మనస్సు

అధ్యాయము 13

> *మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మునుగూర్చి తీర్పు తీర్చబడదు*
> మత్తయి 7:1

తీర్పు తీర్చు ఉద్దేశ్యములు, పరిశీలన మరియు సందేహముల ద్వారా మనుష్యుల జీవితాలలో ఎక్కువ హింస కలుగుతుంది. ఈ శత్రువుల వలన అనేక సంబంధ బాంధవ్యాలు నాశనమైనాయి. మరియొకసారి, మనసు ఒక రణరంగం.

ఆలోచనలు—కేవలం "నేను అనుకుంటున్నాను"—అనునది ఒక మనిషిని ఒంటరిని చేయటానికి సాతాను ఉపయోగించు సాధనమైయున్నది. ప్రతి విషయంలో తన స్వంత అభిప్రాయాన్ని చెప్పాలనుకునే వాని చుట్టూ ఉండి ఆనందించాలని ఎవరూ అనుకొనరు.

ఉదాహరణకు, నాకొక స్త్రీ తెలుసు, ఆవిడ భర్త చాలా ధనవంతుడైన వ్యాపారవేత్త, అతను సామాన్యముగా మాట్లాడడు, అతను ఎక్కువగా మాట్లాడవలెనని ఆవిడ కోరుకుంటుంది. అనేక విషయముల గురించి అతనికి చాలా పరిష్కారములు తెలుసు. ఆవిడ భర్త ఎక్కువగా పరిశీలనాత్మకంగా జ్ఞానము కలిగిన విషయం గురించి ఒక గ్రూపులోని వ్యక్తి సంభాషణ మొదలుపెట్టినట్లయితే, ఆవిడ ఆయనపై చాలా కోపించుకునేది. తనకు తెలిసినదంతా ఆయన వారికి చెప్పవచ్చును. కానీ ఆయన అలా చేసేవాడు కాదు.

ఒక సాయంకాలం అతను, అతని భార్య ఒక పార్టీ నుండి ఇంటికి తిరిగివచ్చిన తరువాత, ఆవిడ "ఆ వ్యక్తులు మాట్లాడుతున్న విషయం నీకు తెలిసినది వారితో ఎందుకు చెప్పలేదు? నీవు అక్కడ కూర్చుని నీకేమి తెలియనట్లుగా నటించావు" అని గద్దింపసాగింది.

దానికి అతను ఇలా జవాబిచ్చాడు "నాకేం, తెలుసో నాకు తెలుసు. ఇతరులకు ఏమి తెలుసో తెలుసుకోవడానికి నేను ప్రయత్నిస్తున్నాను."

అతను ఎందుకు ధనవంతుడైనాడో నేను ఖచ్చితంగా ఊహించుకొనగలను. అతను జ్ఞానము కలిగినవాడు! కొంతమంది మాత్రమే జ్ఞానముగా ధనము సంపాదించగలరు. సంబంధాలలో జ్ఞానము ఉపయోగించకుండా కొద్ది మంది మాత్రమే స్నేహితులను కలిగి ఉంటారు.

సంబంధములను పోగొట్టుకొనుట చూచుటకు మూడు మార్గములు, తీర్పు తీర్చుట, ఉద్దేశ్యము కలిగివుండుట మరియు పరిశీలనాత్మకముగా ఉండుట. సాతాను నీవు మరియు

నేను ఒంటరిగా మరియు తిరస్కరించబడిన వారముగా ఉండవలెనని కోరుకుంటున్నాడు గనుక వారు ఈ విషయములతో మన మనసుపై దాడి చేస్తాడు. ఈ అధ్యాయం, సందేహముతో ఎలా పరిష్కరించవలెనను దానితో పాటుగా తప్పుడు ఆలోచనలను గుర్తించుటలో సహాయపడుతుంది.

## తీర్పు తీర్చుట నిర్వచించబడింది

*వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ అండ్ న్యూ టెస్ట్‌మెంట్* వర్షన్ నందు ఒక గ్రీకు పదం "తీర్పు" అనునది "ఇతరుల తప్పుల విషయమైన నిర్ణయం" అని వివరించబడినది. ఇదే మూలము నుండి, గ్రీకు పదం తీర్పుతీర్చుట అనునది "ఒక అభిప్రాయము ఏర్పరచుట"గా నిర్వచించబడినది.

తీర్పు తీర్చుటకుగాను, శిక్షించుటకుగాను దేవుడు మాత్రమే హక్కు కలిగినవాడు. కాబట్టి, మనం ఎవరిపైనా తీర్పు తీరుస్తున్నప్పుడు వారి జీవితాలలో మనలను మనము దేవునిగా ఉంచుతున్నామని అర్థం.

మీ గురించి నాకు తెలియదు గాని నాలో కొంత "దేవుని భయము" ఉన్నది. నాకు చాలా ధైర్యమున్నది. అయితే దేవునివలె ఉండి ప్రయత్నించుటకు నాకు ఆసక్తిలేదు! ఒకానొకప్పుడు నా జీవితములో ఆ విషయములు పెద్ద సమస్యగా ఉన్నవి. మరియు దేవుడు నాకు బోధించిన కొన్ని విషయములు మీతో పంచుకొనుట ద్వారా అవి మీకు సహాయపడునని నమ్ముచున్నాను.

విమర్శించుట, అభిప్రాయము మరియు తీర్పుతీర్చుట అనునవి సంబంధికులుగా కన్పించుచున్నవి. కాబట్టి వీటన్నిటినీ కలిపి ఒక మహా సమస్యగా చర్చించుకుందాం.

నేనెల్లప్పుడు ఏది సరియైనదో కాక ఏది సరికానిదో అను విషయమునే చూస్తున్నట్లు కనపడేదానను. కనుక నేను విమర్శించు బుద్ధిని కలిగివున్నాను. కొంతమంది ఇతరులకంటే ఎక్కువగా ఈ విధమైన తప్పు చేస్తుంటారు. కొంతమంది ఎక్కువగా హాస్యపూరితముగా ఉండేవారు. జీవితములో "హాస్యము లేక ఆనందం" తప్ప దేనిని చూచుటకు ఇష్టపడరు కాబట్టి వారు వారి సంతోషాన్ని పాడుచేసే దేనినైనా ఎక్కువగా శ్రద్ధచూపరు. బాధతోకూడిన మనస్తత్వం కలవారు లేక అదుపులో ఉంచుకొనిన మనస్తత్వం కలవారు మొదటగా తప్పులనే చూస్తారు. సామాన్యంగా ఇటువంటి మనస్తత్వం కలవారు వారి యొక్క వ్యతిరేక భావనలు మరియు బాహ్య ఆలోచనలను ఇతరులతో పంచుకొనువారిగా ఉన్నారు.

మనం వస్తువులను చూచుచున్నప్పుడు మన స్వంత మార్గాలు మనం కలిగివున్నామని గ్రహించాలి. మనం ఏమి ఆలోచిస్తున్నామో, దానిని ఇతరులకు చెప్పటానికి ఇష్టపడతాము.

అదే అసలు సంగతి—నేనేమి ఆలోచిస్తున్నానో అది నాకు సరిగా కనిపించవచ్చు, కానీ నీకు సరిగా కనిపించవలసిన అవసరం లేదు. మరియు వ్యతిరేకంగా కూడా అనిపించవచ్చు. "దొంగిలింపరాదు" అనునది అందరికీ సరిగా ఉంటుందని, మనందరికీ తెలుసు, కానీ మనం ప్రతిదినం ఎదుర్కొనే వేయి విషయాలలో ప్రతీది దేనికది సరియైనది లేక సరికానిదిగా ఉన్నప్పటికినీ కేవలం వ్యక్తిగత ఎంపికలుగా ఉన్నాయి. బయటివారి అవసరతలేకుండా ప్రజలు తమంతట తాము ఎంచుకునే హక్కు కలిగివున్నారని నేను దీనికి చేరుస్తున్నాను.

అనేక విషయాలను ఎదుర్కొనుటలో నేను, నా భర్త పూర్తి వైవిధ్యంగా ప్రవర్తిస్తాము. వాటిలో ఒకటి ఇంటిని ఎలా అలంకరించుట అనునది. దీని అర్థం ఒకరికి నచ్చింది మరొకరు ఇష్టపడరు అనికాదు. కానీ మేమిద్దరం కలిసి ఇంట్లో వస్తువులు కొనడానికి బయటకి వెళ్తే, ఎప్పుడూ డేవ్ ఒకటి ఇష్టపడితే, నేను మరొకటి ఇష్టపడుతుంటాను. ఎందుకు? ఎందుకంటే మేమిద్దరం ఇద్దరు విభిన్న వ్యక్తులం. అతని అభిప్రాయం, నా అభిప్రాయమంత మంచిగావుంటుంది. అది కేవలం విభిన్నమైనది.

డేవ్ నాతో అంగీకరించకపోవుటలో తప్పేమి లేదని నేను అర్థం చేసుకొనుటకు నాకు సంవత్సరాలు పట్టింది. మరియు నేను ఎప్పటిలాగే అతను నాతో ఏకీభవించుటలేదు గనుక తప్పు అతనిలో ఉందని నేను అనుకుంటున్నానని అతనికి తెలియజేశాను. నా ఉద్దేశ్యము మాఇద్దరి మధ్య సంఘర్షణకు మరియు సంబంధములు దెబ్బతినుటకు కారణమైనవి.

## గర్వం: "నేను" అను సమస్య

**...తన్ను తను ఎంచుకొనతగినదానికంటె ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొక్కనికి విభజించి యిచ్చిన విశ్వాస పరిమాణప్రకారము, తాను స్వస్థబుద్ధిగలవాడగుటకై తగినరీతిగా తాన్ను ఎంచుకొనవలెనని, నాకు అనుగ్రహింపబడిన కృపనుబట్టి మీలోనున్న ప్రతివానితోను చెప్పుచున్నాను.**

**రోమా 12:3**

గర్వం అనే లోతైన సమస్యయొక్క ఫలములే తీర్పు తీర్చుట మరియు విమర్శించుట. మనలోని "నేను" అనునది అది ఉండవలసినంతకంటే ఎక్కువగా ఉన్నప్పుడు, ఇది ఎల్లప్పుడు మనం ఇప్పుడు చర్చించుకుంటున్న సమస్యలను మనకు కలిగిస్తుంది. హెచ్చుగా ఆలోచించే మనస్సులను గురించి బైబిల్ మనలను పదే పదే హెచ్చరిస్తుంది.

మనం ఒక ప్రదేశంలో అతిశయించినప్పుడు, అది కేవలం దేవుడు మనకు తన కృపావరమును అందులో ఇచ్చినందువలననే అవుతుంది. ఒకవేళ మనం హెచ్చైన మనస్తత్వము లేక అతిశయముతో కూడిన అభిప్రాయం కలిగివున్నట్లయితే దానివలన మనము ఇతరులను

తక్కువగా చూసి వారిని మనకంటే తక్కువగా లెక్కగడతాము. ఇటువంటి ఆలోచన లేక అభిప్రాయము దేవునికి అసహ్యమైనది మరియు మన జీవితాలలోనికి సాతానుకు అనేక మార్గాలు చూపిస్తుంది.

## పరిశుద్ధ భయము

**సహోదరులారా, ఒకడు ఏ తప్పితములోనైనను చిక్కుకొనినయెడల ఆత్మసంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదు నేమో అని తన విషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివానిని మంచిదారికి తీసికొని రావలెను.**

**ఒకని భారముల నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి. ఎవడైనను వట్టివాడైయుండి తాను ఎన్నికైనవాడనని యెంచుకొనిన యెడల తన్నుతానే మోసపరచుకొనును**

**గలతీయులకు 6:1-3**

ఇతరులలోని బలహీనతలను మనం చూసినప్పుడు మనం ఎలా ప్రతిస్పందించాలి అనునది ఈ వాక్యభాగం జాగ్రత్తగా పరిశీలించుట ద్వారా తెలుసుకొనగలము. మనకు మనము ఉండవలసిన మానసిక అభిప్రాయాలను ఇది మనకు తెలియజేస్తుంది. మనము గర్వము విషయంలో "పరిశుద్ధ భయము" కలిగివుండవలెను మరియు వారిని విమర్శించుట విషయములో ఇతరులతో జాగ్రత్తగా ఉండవలెను

## తీర్పు తీర్చుటకు మనమెవరము?

**పరుని సేవకునికి తీర్పుతీర్చుటకు నీవెవడవు? అతడు నిలిచియుండుటయైనను, పడియుండుటయైనను అతని సొంత యజమానుని పనియే; అతడు నిలుచును, ప్రభువు అతనిని నిలబెట్టుటకు శక్తిగలవాడు**

**రోమా 14:4**

దీనిని ఈ విధంగా ఆలోచించండి, మీ పొరుగువ్యక్తి మీ ఇంటికి వచ్చి మీ పిల్లలు బడికి ఏ బట్టలు వేసుకుని వెళ్ళవలెనో, ఏ వస్తువులు వారు తీసుకెళ్ళాలని ఆమె అనుకుందో చెబుతుందనుకుందాం. మీరు ఎలా ప్రతిస్పందిస్తారు? లేక మీ పక్కింటావిడ మిమ్మల్ని ఆపి మీ పనిమనిషి మీ ఇంటిని శుభ్రం చేసే విధానం ఆవిడకి నచ్చలేదని చెప్పిందనుకోండి? మీరు ఆవిడతో ఏమి చెప్తారు?

ఖచ్చితంగా ఇదే విషయాన్ని ఈ వాక్య భాగం చెప్తుంది. మనలో ప్రతి ఒక్కరం దేవునికి చెందియున్నాము. మనలో ఒకవేళ బలహీనత ఉన్నట్లైతే మనలను నిలువబెట్టి తీర్పుతీర్చుటకు ఆయన సమర్థుడు. మనము ఒకరికొకరం కాదు. దేవునికే జవాబు చెప్పవలెను.

కాబట్టి మనం ఒకరినొకరము విమర్శనాత్మకంగా తీర్పు తీర్చు ఆలోచనలు పెట్టుటకు దయ్యములను నియమించుటకు తీరిక లేకుండా ఉంటుంది. నేను పార్కులోగాని, ఒక బజారులోగాని కూర్చుని అటూ ఇటూ వెళ్ళే ప్రజలను గమనిస్తూ, వారిపై ఒక మానసిక అభిప్రాయాన్ని ఏర్పరుచుకొనుటలో ఆనందించుట నాకు జ్ఞాపకమున్నది. వారి దుస్తులు, తలకట్టు, వారి ప్రక్కవారు మొ॥వి. ప్రస్తుతం మనం అభిప్రాయములు ఏర్పరచుకొనుటను ఎల్లప్పుడూ నియంత్రించలేము. కానీ వాటిని మనం వ్యక్తపరచకూడదు. మనం అనేక అభిప్రాయాలు కలిగి ఉండని విధంగా కూడా పెరిగి ఉండవచ్చునని నేను నమ్ముతున్నాను.

నేను తరచుగా నాతో నేను ఇలా చెప్పుకుంటాను. "జాయిస్ ఇది నీ పనికాదు" అని నీ మనసులోని అభిప్రాయాన్ని తీర్పువలె క్రుమ్మరించుట అనునది నీలో పెద్ద సమస్య వలె ఉంటుంది. నీవు ఇతరుల వద్ద వ్యక్తపరిచే వరకూ నీవు ఆలోచించే కొలది ఆ సమస్య పెద్దగా మారుతుంది. ఇది పెద్ద ప్రేలుడుగా మారి మీ ఆత్మీయ ప్రదేశంలోనూ మీ సంబంధ బాంధవ్యాలలోనూ హాని కలుగజేసేదిగా ఉంటుంది. "ఇది నా పని కాదు" అని చెప్పుట ద్వారా నీవు భవిష్యత్ సమస్యల నుండి నిన్ను నీవు రక్షించుకొనగలవు.

తీర్పు తీర్చుట మరియు విమర్శించుట మా కుటుంబములో ప్రబలముగా ఉన్నాయి. గనుక నేను "వాటితో పెరిగాను" అని అనుకుంటే, అదే మీ విషయంలో కూడా నిజమయితే ఇది విరిగిన కాలుతో బంతి ఆడటంవంటిది. నేను దేవునితో "బంతి ఆట" ఆడాలని ప్రయత్నిస్తున్నాను. నేను ఆయనవలె చేయుటకు ఆలోచించుటకు ఆశపడ్డాను. కానీ చేయలేకపోయాను. నా మనస్సులోని ఆలోచనలను, కోటగోడలను ముందుగా పరిష్కరించుకొనుట ద్వారా నా ప్రవర్తన మారుతుందని తెలుసుకొనుటకు ముందు అనేక సంవత్సరములు శ్రమపడవలసి వచ్చింది.

*నీ మనసు మారనిదే "నీ క్రియలు మారవని జ్ఞాపకం చేసుకొనండి"*

తీర్పు తీర్చుట మరియు విమర్శించుటను గూర్చిన కొన్ని సాంప్రదాయ వాక్యభాగములు మత్తయి 7:1–6లో కలవు. మీ మనస్సునందు ఆ విషయంలో సమస్యలున్నప్పుడు ఈ వాక్యభాగమును, మిగిలినవాటిని చదవండి. వాటిని చదవండి, మరల బిగ్గరగా చదవండి మరియు నీ మనసులో కోటగోడలను నిర్మించుటకు ప్రయత్నిస్తున్న సాతానుకు వ్యతిరేకంగా వాటిని ఆయుధాలుగా ఉపయోగించండి. ఒకవేళ అప్పటికే అనేక సంవత్సరాలుగా ఉన్న కోటగోడలనుండి వాడు పని జరిపిస్తూ ఉండిఉండవచ్చు.

మనం ఒకసారి ఈ వాక్యభాగమును చూసిన తరువాత ఇందులో ప్రతిభాగాన్ని నేను వివరిస్తాను.

## విత్తుట మరియు కోయుటను గూర్చిన తీర్పు

**మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మునుగూర్చి తీర్పు తీర్చబడదు. మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచుకొలత చొప్పుననే మీకును కొలవబడును.**

**మత్తయి 7:1,2**

మనం దేనిని విత్తుతామో, దానినే కోస్తామని ఈ వాక్యభాగం తేటగా చెప్పుచున్నది. (గలతీయులకు 6:7) విత్తుట, కోయుట అనునది వ్యవసాయం మరియు ఆర్థిక పరిస్థితులను మాత్రమే కాక మానసిక పరిస్థితికి కూడా అన్వయిస్తుంది. ఒక పంట లేక పెట్టుబడి అయితేనే మనము ఉద్దేశ్యమును కూడా విత్తగలము, కోయగలము.

నాకు తెలిసిన ఒక పాస్టర్ తాను ఎవరైనా తనను దయలేకుండా మాట్లాడుట వినినప్పుడు, తనను తాను "వారు విత్తుచున్నారా లేక నేను కోయుచున్నానా?" అని ప్రశ్నించుకొనెడి వాడనని తరచుగా చెప్పేవాడు. అనేకసార్లు మనం ఇతరుల జీవితాలలో విత్తినదానిని మన జీవితాలలో కోస్తుంటాము.

## వైద్యుడా, నిన్ను నీవే స్వస్థపరచుకో!

**నీ కంటిలోనున్న దూలము నెంచక నీ సహోదరుని కంటిలోనున్న నలుసును చూచుట యేల? నీ కంటిలో దూలముండగా, నీవు నీ సహోదరుని చూచి-నీ కంటిలో నున్న నలుసును తీసివేయనిమ్మని చెప్ప నేల?**

**వేషధారి, మొదట నీ కంటిలోనున్న దూలమును తీసివేసికొనుము, అప్పుడు నీ సహోదరుని కంటిలోనున్న నలుసును తీసివేయుటకు నీకు తేటగా కనబడును.**

**మత్తయి 7:3-5**

ఇతరులను మానసికంగా తీర్పు తీర్చుటలో మనలను తీరికలేకుండా ఉంచుటకు ఇష్టపడతాడు. ఆ విధంగా, మనలో ఏమి తప్పుందో దానిని మనం చూడలేము లేక దానిని పరిష్కరించలేము.

మనము ఇతరులను మార్చలేము. దేవుడు మాత్రమే మార్చగలడు. మనలను మనము మార్చుకొనలేము, కానీ పరిశుద్ధాత్మకు అతని పనిలో సహకరించగలము. దేవుడు మనకు చూపించవలెనని ప్రయత్నిస్తున్న సత్యమును ఎదుర్కొనుటకు స్వేచ్ఛలోనికి అడుగులేయండి.

ఇతరులలోని తప్పును గురించి మాట్లాడుతున్నప్పుడు మరియు ఆలోచిస్తున్నప్పుడు, సామాన్యంగా మన స్వంత వ్యక్తిత్వమును గురించి మనం మోసపోతుంటాము. కాబట్టి మనలోనే అనేక తప్పులున్నప్పుడు. మనం ఇతరుల తప్పు ఏమిటన్న విషయంలో శ్రద్ధచూపించరాదని యేసు ఆజ్ఞాపించాడు. నీతో దేవుడు మాట్లాడునట్లు అంగీకరించు, తరువాత నీ సహోదరుని క్రైస్తవ నడకలో ఎదుగునట్లు అతనితో సహాయపడుటలో లేఖనానుసారమైన మార్గమును నీవు నేర్చుకొనగలవు.

## ఒకనినొకడు ప్రేమించుడి

**పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందులయెదుట వేయకుడి; వేసినయెడల అవి యొకవేళ వాటిని కాళ్ళతో త్రొక్కి మీ మీదపడి మిమ్మును చీల్చివేయును.**

**మత్తయి 7:6**

ఒకనినొకడు ప్రేమించునట్లు దేవునిచే మనకివ్వబడిన సామర్థ్యమును గూర్చి ఆ వాక్యభాగం చెప్పుచున్నదని నేను నమ్ముతున్నాను.

ఇతరులను ప్రేమించునట్లు మనము దేవుని నుండి సామర్థ్యమును మరియు ఆజ్ఞను కలిగియున్నట్లయితే, కాని అది చేయుటకు బదులుగా, మనము వారికి తీర్పు తీర్చి విమర్శిస్తాము, మనము పవిత్రమైనదానిని (ప్రేమను) కుక్కల ఎదుటను, పందుల ఎదుటను (అపవిత్రాత్మలు) వేస్తాము. అవి పవిత్రమైన వాటిని త్రొక్కివేసి మనలను చీల్చివేయునట్లుగా మనమే వాటికి ద్వారం తెరుస్తాము.

దయ్యముల దాడికి వ్యతిరేకంగా ఈ "ప్రేమనడక" మనకు రక్షణ అని మనం చూడవలసియున్నది. ప్రేమలో నిజముగా నడచుచున్నవారికి సాతాను ఎక్కువ కీడు చేయగలడని నేను నమ్మను.

నేను మా నాలుగవబిడ్డను గర్భిణీగా ఉన్నప్పుడు, నేను ఒక క్రైస్తవురాలిని, పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందియున్నాను. పరిచర్యకు పిలువబడియున్నాను. మరియు శ్రద్ధగల బైబిలు విద్యార్థినైయున్నాను. స్వస్థత కొరకైన విశ్వాసమును అభ్యసించుటకు నేను నేర్చుకొనియున్నాను. అయినప్పటికీ, నేను గర్భిణీగానున్న మొదటి మూడు నెలలు ఎంతో రోగిగానున్నాను. నేను

నా బరువునూ శక్తినీ కోల్పోయాను. ఎక్కువ సమయం పడకపై పండుకొని ఉండేదానను, బాగా అలసిపోయి కదులుటకు కష్టపడుతూ ఉండేదానను.

మొదట ముగ్గుర్ని గర్భవతిగానున్నప్పుడు నాకు ఏ సమస్యాలేనందున ఈ పరిస్థితి నాకు నిజంగా గందరగోళంగా ఉండింది. నేను మందిరములో ఉంటున్నప్పటికీ, దేవుని వాక్యము అప్పటికి నాకు ఎక్కువగా తెలియదు, మరియు దేనికీ నేను నా విశ్వాసమును క్రియా రూపముగా ఉపయోగించలేదు. ఇప్పుడు నాకు దేవుని వాగ్ధానములు బాగుగా తెలుసు, అయినప్పటికీ నేను రోగిగానున్నాను. నా ప్రార్థన కానీ నేను సాతానును గద్దించుట కానీ నా సమస్యను తొలగించుట లేదు.

ఒక రోజు నేను మంచముపై పడుకుని, వెనుక వైపు పెరటిలో నా భర్త మరియు పిల్లలు మంచి సమయమును గడుపుట వింటువుండగా, నేను దేవునితో కలహమాడుతున్నట్లుగా "అసలు నాలో తప్పేంటి? నేను ఎందుకు ఇంతగా రోగిగా ఉన్నాను? నేను ఎందుకు స్వస్థత పొందుటలేదు?" అని అడిగాను.

పరిశుద్ధాత్మ నన్ను మత్తయి 7వ అధ్యాయం చదువమని ప్రేరేపించినాడు. ఈ వాక్యభాగం నాతో మరియు నా ఆరోగ్యంతో ఏమి చేస్తుందని నేను దేవుని అడిగాను. దానిని పదే పదే చదువవలెనని నాకు అనిపిస్తూవుండసాగింది. చివరిగా, రెండు సంవత్సరాలక్రితం జరిగిన సంఘటన దేవుడు నాకు జ్ఞాపకం చేసినాడు.

నేను ఇంట్లోనే జరిపిస్తూ మరియు బోధిస్తూ ఉండే బైబిల్ స్టడీకి జేన్ అని మేము పిలిచే ఒక యౌవన స్త్రీ వచ్చేది. జేన్ తాను గర్భిణీ అగువరకు బైబిల్ స్టడీకి నమ్మకంగా వచ్చేది, కానీ తర్వాత ఆమెకు ఎల్లప్పుడూ అలసటగానుండుట మరియు బాగుండకుండుట వలన క్రమంగా వచ్చుట ఆమెకు కష్టమయ్యేది.

ఆ దినం నేను నా మంచంపైనుండగా, నేను వేరొక "క్రైస్తవ సహోదరి"తో జేన్ కష్టపడి తన పరిస్థితులలో ఏదో ఒక విధంగా బైబిల్ స్టడీకి శ్రద్ధగా రానందుకు తీర్పుతీర్చుటను మరియు విమర్శించుటను నేను జ్ఞాపకం చేసుకున్నాను. మేము ఆమెకు ఏ విధంగానూ సహాయం చేయలేదు. ఆమె బలహీనురాలని, తన బలహీనతను, సోమరిగా ఉండుటకు బద్ధకంగా ఉండుటకు తగిన కారణంగా ఉపయోగించుకుంటుందని మేము అభిప్రాయం ఏర్పరచుకున్నాము.

రెండు సంవత్సరముల క్రితం జేన్ ఎటువంటి పరిస్థితులలో ఉన్నదో, ప్రస్తుతం నేను కూడా అదే పరిస్థితులలో ఉన్నాను. నేను మొదట ముగ్గుర్ని గర్భవతిగానున్నప్పుడు ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, నేను తీర్పు తీర్చుట మరియు విమర్శించుట ద్వారా సాతానుకు పెద్ద ద్వారం తెరిచానని దేవుడు నాకు చూపించియున్నాడు. నేను నా ముత్యాలు తీసుకున్నాను,

పరిశుద్ధమైనది (జేన్‌ను ప్రేమించగల నా సామర్థ్యము) కుక్కలు మరియు పందులయెదుట త్రోయబడినవి, ప్రస్తుతం అది నాపైబడి చీల్చుచున్నది. నేను త్వరగా పశ్చాత్తాపపడతానని, నేను మీకు చెప్పగలను. నేను అలా చేసినవెంటనే, నా ఆరోగ్యం బాగైనది మరియు నేను గర్భవతిగా ఉన్న మిగిలినకాలమంతా నేను క్షేమంగా ఉన్నాను.

ఈ సంఘటన ద్వారా నేను ఇతరులకు తీర్పుతీర్చుట, విమర్శించుట ద్వారా వచ్చే సమస్యల గురించిన ముఖ్యమైన పాఠాలు నేను నేర్చుకున్నాను. ఆ అనుభవము తర్వాత నేనెప్పుడూ అటువంటి తప్పు చేయలేదని చెప్పగలుగుతున్నందుకు నేను సంతోషిస్తున్నాను, కానీ అప్పటివరకూ నేను అటువంటి తప్పులు అనేకం చేసినందుకు నేను బాధపడుతున్నాను. ప్రతిసారీ, దేవుడు నాతో మాట్లాడినందుకు, నేను కృతజ్ఞురాలిగావున్నాను.

మనందరం తప్పులు చేస్తాము. మనమందరమూ బలహీనతలు కలిగివుంటాము. మనము ఒకనియెడల ఒకరము కఠినహృదయము, విమర్శనాత్మక మనస్సు కలిగినవారము కాక ఒకనియెడల ఒకడు దయగలిగి, కరుణాహృదయులై, క్రీస్తునందు దేవుడు మనలను క్షమించిన ప్రకారము మనము ఒకరినొకరు క్షమించుకొనవలెనని బైబిలు చెప్పుచున్నది (ఎఫెసీయులకు 4:32).

## తీర్పు తీర్చుట శిక్షావిధిని కలుగజేస్తుంది

**కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా, నీవెవడవైనను సరే నిరుత్తరుడవై యున్నావు. దేనివిషయములో ఎదుటివానికి తీర్పు తీర్చుచున్నావో దాని విషయములో నీవే నేరస్థుడవని తీర్పు తీర్చుకొనుచున్నావు: ఏలయనగా తీర్పు తీర్చు నీవును అట్టి కార్యములనే చేయుచున్నావు కావా?**

**రోమా 2:1**

మరొకమాటలో, ఇతరులకు మనం ఏ విషయాలలో తీర్పు తీరుస్తామో మనం అదే చేస్తాము.

ఈ సిద్ధాంతం అర్థం చేసుకొనుటకు సహాయపడునట్లు దేవుడు నాకు ఒక సారి ఒక మంచి ఉదాహరణయిచ్చియున్నాడు. ఎందుకు మనం చేసే పని మనకు సరిగా అనిపిస్తుంది కానీ అదే పని ఇతలురులు చేస్తే తీర్పు తీరుస్తామని నేను పర్యాలోచించాను. ఆయన "జాయిస్, నిన్ను నీవు గులాబీ రంగు అద్దాలలో నుండి చూసుకుంటున్నావు, కానీ ఇతరులందరినీ భూతద్దాలలోనుండి చూస్తున్నావు" అని చెప్పాడు.

మనం మన స్వంత ప్రవర్తనను గూర్చి సాకులు చెప్పుకుంటాము, కానీ మనం చేసినదే వేరొకరు చేసినప్పుడు, మనం తరచుగా నిర్భయంగా ఉంటాం. "మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో అలాగునే మీరును వారికి చేయండి," (మత్తయి 7:12) అనునది తీర్పు తీర్చుటకు మరియు విమర్శించుటకు నియంత్రించుటకు మంచి జీవిత సిద్ధాంతమైయున్నది.

వ్యతిరేకభావాలు గల మననుండి, తీర్పు తీర్చు మనస్సు ఉద్భవిస్తుంది. ఒక వ్యక్తిలోని మంచి దానిని గూర్చి కాక చెడును గూర్చి ఆలోచించుట.

*వ్యతిరేకభావాలు గల వ్యక్తిలా కాక అనుకూలభావాలుగల వ్యక్తిలా ఉండు!*

ఇతరులు మేలు పొందుతారు, కానీ నీవు అందరికంటే ఎక్కువగా మేలు పొందుతావు.

## నీ హృదయమును కాపాడుకొనుము

**నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును. కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము.**

**సామెతలు 4:23**

నీకు మరియు నీలో నుండి జీవము ప్రవహించవలెనని నీవు కోరుకున్నట్లయితే, నీ హృదయమును కాపాడుకొనుము.

తీర్పు తీర్చుట మరియు విమర్శించుట వంటి కొన్ని తలంపులు విశ్వాసి "తలంచకూడని" తలంపులైయున్నాయి. దేవుడు మనకు బోధించాలని ప్రయత్నించే విషయాన్ని మన మేలుకై మరియు సంతోషమునకైయున్నది. ఆయన మార్గాలను అనుసరించుట ఫలవంతాన్నిస్తుంది: సాతాను మార్గాలను అనుసరించుట చెడిపోజేస్తుంది.

## అనుమానాన్ని అనుమానించు

**అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును.**

**1 కొరింథీయులకు 13:7**

ఈ వాక్య భాగమునకు విధేయత చూపుట అనునది నాకు ఎల్లప్పుడూ సవాలువలె ఉంటుందని నేను నిజాయితీగా చెప్పగలను. నేను అనుమానంతో పెరిగాను. నేను ఎవరినీ

నమ్మరాదని, ముఖ్యంగా ఎవరైనా మంచిగా నటిస్తే, వారు ఖచ్చితంగా ఏదో ఆశిస్తున్నారని నేను బోధింపబడ్డాను.

ఇతరులను, వారి కదలికలను అనుమానించుటకు బోధింపబడుటతో పాటుగా, ప్రజలతో అనేక నిరుత్సాహపూరిత అనుభవము కలిగియున్నాను. నేను క్రైస్తవురాలిగా కాకముందే కాదు గానీ ఆ తర్వాత కూడా అనుభవాలు కలిగియున్నాను. ప్రేమను గురించి ధ్యానించుట మరియు ప్రేమ ఎల్లప్పుడూ నమ్మును అనుదానిని గ్రహించుట అనునది నేను ఒక నూతన మనసును నాలో పెంపొందించుకొనుటకు గొప్పగా తోడ్పడిన నీ మనసు విషపూరితము చేయబడినప్పుడు, లేక నీ మనుసులో సాతాను బలమైన కోటగోడలను జయించినప్పుడు, అది దేవుని వాక్యముచే నూతన పరచబడవలసియున్నది. ఇది దేవుని వాక్యమును నేర్చుకొని దానిని ధ్యానించుట (పర్యాలోచించుట, నీలో నీవు చదువుట, ఆలోచించుట) ద్వారా జరుగుతుంది.

మన ఆలోచనలను తప్పు మార్గంలో ప్రయాణించునప్పుడు మనకు జ్ఞాపకం చేయునట్లుగా మనం అద్భుతమైన పరిశుద్ధాత్మను మనలో కలిగియున్నాము, నేను ప్రేమపూరిత ఆలోచనలకు బదులుగా అనుమానపూరిత ఆలోచనలు కలిగియున్నప్పుడు దేవుడు నాకు దీనిని ఇచ్చియున్నాడు. సామాన్య మానవుడు "నేను మనుష్యులను నమ్మినట్లయితే, నన్ను చులకనగా చూస్తారు" అని అనుకుంటాడు. కావచ్చును, కానీ అందులో లాభాలు అనునది వ్యతిరేకత అనుభవాలను మించుతాయి.

*నమ్మకం మరియు విశ్వాసం అనునది జీవితానికి ఆనందాన్నిచ్చి, సంబంధ బాంధవ్యాలు వాటి అధిక సామర్థ్యం వరకు పెరుగుటకు సహాయపడతాయి.*

*అనుమానం సంబంధాన్ని చెడగొట్టి దానిని పూర్తిగా నాశనం చేస్తుంది.*

అసలు విషయం ఇది—దేవుని మార్గాలు పనిచేస్తాయి, మానవ మార్గాలు పనిచేయవు. దేవుని తీర్పుతీర్చుట, విమర్శించుట మరియు అనుమానములను శిక్షిస్తాడు, గనుక మనము అలాగే చేయవలసివున్నది. దేవుడు ప్రేమించువాటిని ప్రేమించి ఆయన ద్వేషించువాటిని ద్వేషించండి, ఆయన అంగీకరించువాటిని అంగీకరించి, ఆయన అంగీకరించని వాటిని అంగీకరించకండి.

సమన్వయమైన ఉద్దేశ్యము ఎప్పటికీ ఉత్తమమైనది. అయితే ఇతరులతో మన పనులలో జ్ఞానమును, వివేచనను ఉపయోగించరాదనునది దీని అర్థం కాదు. మనకు ఎదురయ్యే ప్రతి వ్యక్తికి మన జీవితాన్ని అప్పగించి, వారికి లోబరచవలసిన అవసరం లేదు. మరోవిధంగా, మనం చూచే ప్రతివారిని గూర్చి చెడుగా, అనుమానస్పదంగా ఆలోచిస్తూ, వారు మనలను చులకనగా చూస్తారనుకోవలసిన అవసరం లేదు.

## దేవుని పూర్తిగా నమ్ము మరియు మానవునితో వివేచన కలిగియుండుము

**ఆయన పస్కా (పండుగ) సమయమున యెరూషలేములో ఉండగా, ఆ పండుగలో అనేకులు ఆయన చేసిన సూచకక్రియలను (అద్భుతములు, మహత్కార్యములు) చూచి ఆయన నామమందు విశ్వాసముంచిరి.**

**అయితే యేసు అందరిని ఎరిగినవాడు (మానవ హృదయమును చదువగలడు) గనుక ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు. ఆయన మనుష్యుని ఆంతర్యమును ఎరిగినవాడు.**

**గనుక ఎవడును మనుష్యునిగూర్చి ఆయనకు సాక్ష్యమియ్య నక్కరలేదు.**

**యోహాను 2:23-25**

చర్చిలో ఒక సమయములో ఒక నిరుత్సాహ పరిస్థితిలో ఉన్నప్పుడు దేవుడు యోహాను 2:23-25వ వచనములను నా మనస్సులోనికి తెచ్చాడు.

ఒక వాక్యభాగములో తన శిష్యులతో యేసు కలిగియున్న సంబంధమును గురించి చెప్పబడింది. ఆయనను వారి వశము చేసుకోలేదని ఇందులో స్పష్టముగా చెప్పబడింది. ఆయన వారిని అనుమానిస్తున్నాడని దీని అర్ధము కాదు లేక వారిని నమ్మడంలేదని అర్ధంకాదు; ఇక్కడ మనకు తెలియజేయునదేమనగా ఆయన (మనందరము కలిగియున్న) మానవ స్వభావమును అర్ధం చేసుకున్నాడు గనుక, ఆయన అసమతుల్యమైన మార్గములో ఆయనను వారి వశము చేసుకొనలేదు.

నేను ఒక మంచి పాఠమును నేర్చుకున్నాను. నేను ఒకసారి చర్చిలో కొంతమంది స్త్రీలగుంపుతో ఒక విషయములో అతిగా ఇమిడియుండుటను బట్టి నేను సమతుల్యతను తప్పి చాలా గాయపరచబడ్డాను. మనం ఏ సమయంలోనైనా మన సమతుల్యతను తప్పామంటే అప్పుడు సాతానుకు తలుపు తీస్తున్నాము.

1 పేతురు 5:8 ఇలా చెప్తుంది, **నిబ్బరమైన (మితమైన మరియు తెలివిగల) బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.**

నేను ఈ గుంపులోని స్త్రీలమీద ఆనుకొనియున్నానని నేర్చుకొనియున్నాను మరియు వారిలో ఉన్న నమ్మకము కేవలము దేవునికి చెందియున్నదని కూడా నేర్చుకొనియున్నాను. మనము మానవ సంబంధాలతో అంతవరకు మాత్రమే వెళ్ళగలము. మనము జ్ఞానమునకు మించి వెళ్ళినట్లయితే సమస్యలు వచ్చిపడతాయి మరియు మనము గాయపరచబడతాము.

నీ పరిపూర్ణ నమ్మకాన్ని ఎల్లప్పుడూ ప్రభునియందు ఉంచు, ఇలా చేయుటకు నీవు నీ సమన్వయమును చాటుచున్నావో లేదో పరిశుద్ధాత్ముడు నీకు తెలియజేయునట్లు ఆయనకు ద్వారము తెరచుటయే.

కొంతమంది కేవలం అనుమానపూరితులైయుండి, తాము వివేచన కలిగియున్నామని తలుస్తారు. వివేచనా వరం నిజమైన ఆత్మవరము కలదు (1 కొరింథీయులకు 12:10) ఇది మంచి, చెడులను వివేచిస్తుంది, కేవలం చెడును కాదు, అనుమానం నూతనపరచబడని మనసు నుండి వస్తుంది. వివేచన నూతనపరచబడిన మనుసునుంచి వస్తుంది.

శారీరకమైనవి, ఆత్మ వరములవలె కనిపించెడివి కాక—నిజమైన వరముల్కై ప్రార్థించండి. నిజమైన ఆత్మీయ వివేచన ప్రార్థనను ఇస్తుంది, కానీ పుకారులను పుట్టించదు. నిజమైన సమస్యను, వాస్తవమైన వరముతో వివేచించినప్పుడు, దానిని పరిష్కరించుటకు వాక్యానుసారమైన పద్ధతి అవలంబించవలెను, కానీ ఆ సమస్యను వ్యాపింపచేయునట్లు శరీరానుసార మార్గాలను అనుసరించరాదు.

## ఇంపైన మాటలు తీయనివి మరియు స్వస్థపరుచునవి

**జ్ఞానుని హృదయము వానినోటికి తెలివి కలిగించును. వాని పెదవులకు విద్య విస్తరింపజేయును. ఇంపైన మాటలు తేనెపట్టువంటివి. అవి ప్రాణమునకు మధురమైనవి యెముకలకు ఆరోగ్యకరమైనవి.**

**సామెతలు 16:23,24**

మాటలు మరియు ఆలోచనలు ఎముకలు మరియు ములిగవంటివి—చాలా దగ్గరైనవి, వాటిని విభజించుట చాలా కష్టమైయున్నది (హెబ్రీయులకు 4:12).

మన ఆలోచనలు మనము మరియు ప్రభువు మాత్రమే వినగలిగిన మాటలు, అయితే అవి మన అంతరంగపురుషుని, మన ఆరోగ్యమును, మన సంతోషమును మరియు మన ఉద్దేశ్యమును ప్రభావితం చేస్తున్నాయి. మనం ఆలోచించే విషయములు తరచుగా మన నోటినుండి బయటకు వస్తాయి. మరియు అవి మనలను వెర్రివారిగా చూపిస్తాయని చెప్పుటకు బాధపడుతున్నాను. తీర్పు తీర్చు, విమర్శ మరియు అనుమానం అనునవి ఎప్పటికి సంతోషాన్ని ఇవ్వవు.

మనం జీవం కలిగివుండి, దానిలో సంతోషించునట్లు తాను వచ్చియున్నానని యేసు చెప్పియున్నాడు (యోహాను 10:10). క్రీస్తు వంటి మనసు కలిగివుండుటను ప్రయత్నించు, అప్పుడు నీవు జీవముయొక్క పరిపూర్ణమైన నూతన ప్రదేశంలోనికి అడుగు పెడతావు.

అధ్యాయము

14

# నిశ్చేష్టమైన మనసు

అధ్యాయము 14

# నిశ్చేష్టమైన మనస్సు

> *నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు.*
>
> హోషేయ 4:6

ఈ వాక్యభాగం ఖచ్చితంగా నిశ్చేష్టతను గూర్చినదైయున్నది. అనేకమంది క్రైస్తవులు ఈ పదం తెలియనివారుగానున్నారు. కనీసం ఈ లక్షణాలను గుర్తించుట కూడా తెలియని వారుగా ఉన్నారు.

నిశ్చేష్టత అనునది క్రియకు వ్యతిరేకపదమైయున్నది. ఇది అపాయకరమైన సమస్యయైయున్నది. ఎందుకనగా మనము మెలకువగా ఉండవలెనని దేవుని వాక్యము స్పష్టముగా చెప్పుచున్నది. కాబట్టి (1 పేతురు 5:8) మనము మనలోని అగ్నిని మండించి, మనలోని వరమును ఉపయోగించుకొనవలెను. (2 తిమోతి 1:6)

నేను నిశ్చేష్టత యొక్క వివిధమైన వివరణలు వినియున్నాను మరియు నేను వానిని అనుభూతి లోపము, కోరికాలోపము సామాన్యమైన ఉదాసీనత, నులివెచ్చని స్థితి మరియు సోమరితనము అని నిర్వచిస్తాను. నిశ్చేష్టత వెనుక దురాత్మలు కలవు. నిశ్చేష్టత, చిత్తమును అభ్యసించకపోవుట అనునవి విశ్వాసిపై సంపూర్ణ అపజయమును విడుదల చేస్తాయని సాతానుకు తెలియును. ఒక వ్యక్తి తన చిత్తముతో అపవాదిని ఆపుతూ ముందుకు కదులుతాడో, సాతాను అంతకాలం యుద్ధమును గెలువలేదు. ఏదేమైనా, ఆ వ్యక్తి నిశ్చేష్టతలోనికి ప్రవేశించినట్లయితే, అతను గంభీరమైన సమస్యలోనున్నాడు.

అనేకులైన విశ్వాసులు తాము చేయవలెనని బోధింపబడినదానిని చేయకుండుటకు ఏ అనుభూతులు లేకుండుటే మార్గమని తలంచుతారు. స్తుతించాలనుకుంటే స్తుతిస్తారు, ఇవ్వాలనుకుంటే ఇస్తారు. మాట నిలబెట్టుకోవాలనుకుంటే నిలబెట్టుకుంటారు. అలా చేయకూడదనుకుంటే చేయరు.

## ఖాళీ స్థలమే స్థానము!

**అపవాదికి చోటియ్యకుడి.**

**ఎఫెసీయులకు 4:27**

మనము సాతానుకిచ్చే స్థలము తరచుగా ఖాళీ స్థలమైయుంటుంది. ఒక ఖాళీయైన నిశ్చేష్టమైన మనము సులభముగా తప్పు ఆలోచనలతో నింపబడుతుంది.

నిశ్చేష్టమైన మనస్సు కలిగి తప్పు ఆలోచనలను నిరోధించని విశ్వాసిని తరచుగా వాటిని తన స్వంత ఆలోచనలుగా అనుకుంటాడు. అతని మనసులో నింపబడవలసిన ఖాళీస్థలము ఉన్నది గనుక సాతాను వాటిని అందులో నింపాడని అతను గ్రహించలేదు.

నీ మనసునుండి తప్పుడు ఆలోచనలను వేరుగా ఉంచుటకు ఒక మార్గం మనసును సరియైన ఆలోచనలతో నింపుటయే. సాతాను వెళ్ళగొట్టబడతాడు, కానీ సమయము వచ్చువరకు వాడు నీరు లేని చోట్ల తిరుగుతూ ఉంటాడు. వాడు తిరిగివచ్చి తన పాత ఇల్లు ఖాళీగా చూసినప్పుడు బైబిలులో లూకా 11:24–26నందు వాడు తిరిగివచ్చి, తనతోపాటు ఇతరులను వెంటబెట్టుకుని వచ్చును. ఆ మనుష్యుని కడపటి స్థితి మొదటిదానికంటే చెడ్డదగును. అని వ్రాయబడివున్నది. ఈ కారణంగా ఒక వ్యక్తి తనలోని "ఖాళీస్థలాన్ని నింపుకొనుట" ఎలా అనునది సూచింపబడనిదే మేము ఆ మనిషిలోని దురాత్మను వెళ్ళగొట్టుటకు ప్రయత్నించము.

చెడు ఆలోచనలు కలిగియున్న ప్రతివ్యక్తి దురాత్మను కలిగివుంటాడని నేను చెప్పుటలేదు. కానీ చెడు ఆలోచనల వెనుక తరచుగా దురాత్మ ఉంటుంది. ఒక వ్యక్తి మరల మరల తనకు వచ్చే ఆలోచనలను వెళ్ళగొడుతూ ఉండవచ్చు, కానీ అతను సరియైన ఆలోచనా విధానముతో తనలోని ఖాళీస్థలమును నింపుకొనుట నేర్చుకొను వరకు అవి మరల వెనుకకు వస్తూ ఉంటాయి. సాతాను తిరిగి వచ్చినప్పుడు, ఆ వ్యక్తితో సాతాను స్థానమును కనుగొనడు.

కలహపూరితమైన పాపములు, లేక ఉద్దేశ్యపూర్వకమైన పాపములు కొన్ని నిశ్చేష్టతతో చేసే పాపాలు వీటిని మనం చేస్తున్న దోషకార్యాలు అనవచ్చును. మరో మాటలో మనం చేస్తున్న చెడుకార్యాలు కలవు, మనము చేయని మంచి కార్యములు కలవు. ఉదాహరణకు, ఒక సంబంధము ఆలోచనలేని మాటలు మాట్లాడుట వలన పాడైపోవచ్చును. కానీ మాట్లాడవలసిన ప్రోత్సాహకరమైన మాటలు మాట్లాడకపోవుట వలన కూడా పాడైపోతుంది.

ఒక నిశ్చేష్టుడైన వ్యక్తి తాను ఏమి చేయుటలేదు కనుక తాను ఏ తప్పు చేయుటలేదని తలంచవచ్చు, తన తప్పును ఎదుర్కొని అతను "నేను ఏమి చేయుటలేదు" అని చెప్పవచ్చు. అతని విశ్లేషణ సరియైనదే కానీ అతని ప్రవర్తన సరియైనదికాదు. అతను ఏమి చేయుటలేదు గనుకనే సమస్య ఉత్పన్నమవుతుంది.

## నిశ్చేష్టతను జయించుట

కొన్ని సంవత్సరాల క్రితం నా భర్త డేవ్ నిశ్చేష్టత వలన కొన్ని సమస్యలు కలిగియుండేవాడు. కొన్ని నిర్ధిష్టమైన విషయాలలో అతను చురుకుగా ఉండేవాడు. అతను ప్రతిరోజూ పనికి

వెళ్ళేవాడు. శనివారం గోల్ఫ్ ఆడేవాడు, ఆదివారం ఫుట్‌బాల్ చూసేవాడు. వాటికి వేరుగా, అతనితో ఏ పని చేయించటం చాలా కష్టమైనదైయుండేది. నేను ఒక చిత్రాన్ని గోడకి వ్రేలాడదీయబడాలని కోరితే, ఆ పని చేయటం అతనికి మూడు లేక నాలుగు వారములు పట్టేది. ఇది మా మధ్య గొప్ప ఘర్షణకు కారణమైనది. అతను తనకు ఇష్టమైనవి మాత్రమే చేస్తున్నాడని నాకు అనిపించేది.

డేవ్ దేవుని ప్రేమించాడు మరియు ఈ సమస్యను గూర్చి దేవుని అడిగినప్పుడు దేవుడు అతనికి నిశ్చేష్టత మరియు దాని అపాయముల గురించిన సమాచారములోనికి నడిపించినాడు. తన నిశ్చేష్టత వెనుక దురాత్మలు ఉన్నాయని అతను కనుగొన్నాడు. అతనికి ఏ సమస్యాలేని కొన్ని విషయములు కలవు. ఎందుకంటే ఆ విషయములలో అతను తన చిత్తమును సాధించుకునేవాడు, కానీ ఇతర విషయాలలో సామాన్యంగా తన నిశ్చేష్టత వలన తన చిత్తమును సాతానుకు అప్పగించినాడు. ఆ విషయాలలో అతను బాధింపబడి, ఏ కోరికా లేని ప్రదేశానికి చేరినాడు, ఈ విధమైన విషయాలు నెరవేర్చుటకు అతను ఏమీ కోరని, ఏ కదలిక లేని విధంగా ఉండినాడు.

దేవుని వాక్యమును చదువుట మరియు ప్రార్థించుట అను రెండు విషయములలో కూడా అతను నిశ్చేష్టునిగా ఉండినాడు. అతను దేవుని మార్గ నిర్దేశకత్వం వెదకుట లేదని నాకు తెలిసిన రోజునుండి అతను చెప్పినది వినుట నాకు కష్టమయ్యేది. ఎలాగూ నేను తిరుగుబాటుతనం అనే సమస్యను కలిగియున్నాను మరియు మాలో ఒకరికి వ్యతిరేకంగా ఒకరికి ఉన్న బలహీనతలను సాతాను ఎలా ఉపయోగించుకున్నాడో మీరు చూడవచ్చును. అనేక మంది కేవలం ఇటువంటి సమస్యల కారణంగా విడాకులు తీసుకుంటారు నిజంగా ఏది తప్పో వారు అర్థంచేసుకోరు.

సాధారణంగా నేను చాలా కలహపూరితమైనదానను. నేను ఎల్లప్పుడూ దేవునికంటే ముందుగా పరుగెత్తేదానను, శారీరకంగా, "నా స్వంత విషయాలు చేయుటలోనూ" మరియు దానిని దేవుడు ఆశీర్వదిస్తాడని ఆశించుటలోనూ అలా ఉండేదానను. డేవ్ ఏ విషయంలోనూ దేవునికై వేచివుండుట తప్ప ఏమి చేసేవాడు కాదు అది నాకు చాలా విసుగు తెప్పించేది. అప్పుడు మేము ఎలా ఉండేవారమో తలచుకుని ఇప్పుడు మేము నవ్వుకుంటాం కానీ అప్పుడు అలా దేవునిపై శ్రద్ధ చూపించకపోవుట ఆనందకరమైనది కాదు, మేము కూడా విడాకులు తీసుకునేవారిలో ఒకరిగా ఉన్నాము.

నేను అన్ని విషయాలలో దేవునికంటే ముందుగా ఉన్నానని డేవ్ చెప్పవచ్చును, డేవ్ అన్నిటిలో దేవునికి పది మైళ్ళ వెనుక ఉన్నాడని నేను చెప్పవచ్చును. నేను పూర్తిగా కలహపూరితంగా ఉన్నాను, డేవ్ మరీ నిశ్చేష్టుడిగా ఉన్నాడు.

ఒక విశ్వాసి తను సామర్థ్యం కలిగిన లేక తలాంతు కలిగిన విషయములో ఏ పనీ చేయకుండా ఉన్నట్లయితే, ఆ ప్రత్యేకమైన విషయం క్షీణించి పోతుంది లేక చలనం లేనిదిగా అయిపోతుంది. అతను ఏమి చేయనంతకాలం, ఏదైనా చేయాలన్న ఆశ అతనిలో తగ్గిపోతుంది. దీనికి శారీరక వ్యాయామం ఒక ఉత్తమమైన ఉదాహరణ.

ప్రస్తుతం నేను మంచిగా వ్యాయామం చేస్తూ ఉన్నాను మరియు నేను ఎంత ఎక్కువ వ్యాయామం చేస్తూ ఉంటే అది అంత సులభంగా ఉంటుంది, మొదట్లో నేను మొదలుపెట్టినప్పుడు, అది చాలా కష్టంగా ఉండేది. నేను ఆపనిని అనుసరించిన ప్రతిసారి అది నాకు బాధాకరంగా ఉండేది. ఎందుకంటే వ్యాయామ విషయంలో చాలా కాలంగా నేను నిశ్చేష్టంగా ఉన్నాను. నేను ఏమి చేయనంతకాలం, నా శారీరక పరిస్థితి చెడిపోతూ వచ్చింది. నా కండరాలను ఉపయోగించనందువలన నేను బలహీనపడుతూవచ్చాను.

దేవ్ తన సమస్య ఏమిటో చూడటం మొదలుపెట్టాడు! చాలాకాలంగా నిశ్చేష్టుడిగా ఉండుటవలన తనను అడ్డగిస్తున్న చెడు ఆత్మలతో తాను ఎదుర్కొంటున్నాడు, పరిశుద్ధాత్ముడు ఈ సత్యమును అతనికి ప్రత్యక్షపరచుచుండగా, దేవ్ ఇక సోమరిగా లేక కాలం వ్యర్థం చేసేవాడిగా ఉండకుండా మరల పనిచేయువానిగా, ముందుండువానిగా ఉండాలని నిర్ణయించుకొనినాడు.

నిర్ణయం తీసుకొనుట సులభమైన భాగము: దానిని క్రియలో పెట్టుట అనునది కష్టమైన భాగము. అది ఎందుకు కష్టమైనదంటే అతను ఇంతవరకు నిశ్చేష్టుడిగా ఉన్న ప్రతి విషయంలో మరల బలము పొందువరకు అతను అభ్యాసం చేయవలసియున్నది.

అతను ఉదయం 5:00 గం॥ వరకు లేచి దేవుని వాక్యం చదివి ప్రార్థన చేసుకుని పనికి వెళ్ళుట ప్రారంభించినాడు. *యుద్ధం మొదలైనది!* సాతాను తను పొందుకున్న ప్రదేశాన్ని వదలివేయదలుచుకోడు, పోరాడకుండా దానిని వదలివేయడు. దేవ్ దేవునితో సమయము గడుపవలెనని లేచి పడకపై నిద్రలోకి జారుకునేవాడు. అతను నిద్రలోకి జారుకొనిన ఉదయాలు ఉన్నప్పటికీ కేవలం పడకపైనుంచి లేచి ప్రార్థన జీవితం కట్టుకోవలెనని ప్రయత్నిస్తున్నాడు. గనుక అతను ప్రయత్నిస్తూనే ఉన్నాడు.

అతను విసుగుచెందిన సమయములు కూడా కలవు. తాను ఏ విధమైన అభివృద్ధి సాధించలేదని అనుకొనిన రోజులు కూడా ఉన్నాయి, అంటే తాను చదువుతున్నది తనకు అర్థం కావటంలేదని లేక ప్రార్థన కొనసాగించుటలేదని అనుకునేవాడు. కానీ పరిశుద్ధాత్మ తనకు ప్రత్యక్షపరచిన తన "నిశ్చేష్టత" అను స్థితి వలన అతను పట్టుదల కలిగి పనిచేశాడు.

నేను ఏదైనా చిత్రం వ్రేలాడదీయాలని లేక ఇంటి పరిసరాలలో ఏమైనా చేయాలని దేవ్‌ని కోరినప్పుడు, అతను వెంటనే ప్రతిస్పందించుట నేను గమనించాను. అతను మరల తన

స్వంత ఆలోచనలు ఆలోచించి తన స్వంత నిర్ణయాలు తీసుకొనుట ఆరంభించాడు, చాలాసార్లు అతను అది చేయకూడదని అనుకునేవాడు లేక దానిని సామాన్యంగా చేయాలనుకునేవాడు కానీ అతను తన అనుభూతులు మరియు శారీరక కోరికలకు పైగా వెళ్ళేవాడు. తనకు సరియైనదని తెలిసిన దానిపై ఆధారపడి అతను క్రియ చేసినంత ఎక్కువగా అతను స్వాతంత్ర్యతను అనుభవించాడు.

అది అతనికి సులభమైనది కాదని నేను నిజాయితీగా మీకు చెప్పవలసియున్నది. అతను కొన్ని రోజులు లేక కొన్ని వారాలలో స్వేచ్ఛ పొందలేదు. నిశ్చేష్టత అనునది అధిగమించుటకు అతి కష్టమైన స్థితియైయున్నది. ఎందుకంటే నేను ఇంతకుముందు చెప్పినట్లుగా ఇందులో సహాయపడటానికి ఏ ఆలోచనా ఉండదు.

డేవ్ దేవుని సహాయంతో పట్టుదలగా ఉన్నాడు. ప్రస్తుతం అతను నిశ్చేష్టుడు కాదు. అతను లైఫ్ ఇన్ ద వర్డ్‌కు కార్యనిర్వాహకుడైయుండి, మా రేడియో మరియు టెలివిజన్ ప్రసారాలను పర్యవేక్షిస్తూ మరియు పరిచర్యయొక్క ఆర్థిక సంబంధ వ్యవహారాలన్నిటికి బాధ్యత కలిగియున్నాడు. అతను పూర్తి సమయం నాతో ప్రయాణిస్తూ, మా ప్రయాణ జాబితాను చూసుకుంటూ, నిర్ణయాలు తీసుకుంటాడు. అతను అద్భుతమైన కుటుంబ పెద్దకూడా అతను క్రమంగా దేవుని వాక్యంలో సమయాన్ని గడుపుతూ, ప్రార్థిస్తూవుంటాడు. క్లుప్తంగా, అతను గౌరవించదగిన మరియు అభినందించదగిన వ్యక్తి.

అతను ఇప్పటికీ గోల్ఫ్ ఆడుతూ ఆటలు చూస్తూ ఉంటాడు, కానీ అతను చేయవలసిన ఇతర పనులు కూడా చేస్తాడు. అతను చేసినవాటిని చూస్తూ, అతని గురించి ప్రస్తుతం తెలిసినవారెవరూ, అతను ఒకప్పుడు నిశ్చేష్టుడుగా ఉన్నాడని తలంచరు.

నిశ్చేష్టతా స్థితిని అధిగమించవచ్చును. కానీ క్రియలలో నిశ్చేష్టతను అధిగమించుటకు మొదటి మెట్టు మనస్సులోని నిశ్చేష్టతను అధిగమించుట. డేవ్ ఒక నిర్ణయం తీసుకుని తన ఆలోచనాధోరణి మార్చుకునేవరకూ అతను అభివృద్ధి సాధించలేకపోయాడు.

## సరియైన ఆలోచనాఫలితాలే సరియైన క్రియలు

**మీరు ఈ లోక (ఈ యుగ) మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతము పొందుడి.**

**రోమా 12:2**

దేవుని వాక్యం ద్వారా చూపించబడిన శక్తివంతమైన సూత్రము కలదు మరియు ఏ వ్యక్తి

దానిని అర్థం చేసుకొనకుండా, క్రియ జరిగించకుండా అందులో విజయవంతముగా నడువలేడు. సరియైన ఆలోచనా ఫలితాలే సరియైన క్రియలు.

దీనిని వేరే విధంగా చెప్పనివ్వండి. *నీవు ఆలోచనలను మార్చుకొనువరకు నీ ప్రవర్తనను మార్చుకొనలేవు.*

ఈ విషయాలను దేవుని క్రమంలో చూస్తే, మొదట సరియైన ఆలోచన వస్తుంది, దానిని సరియైన క్రియలు అనుసరిస్తాయి. సరియైన క్రియ లేక సరియైన ప్రవర్తన అనునవి సరియైన ఆలోచన యొక్క 'ఫలం' అని నేను నమ్ముతాను. చాలామంది విశ్వాసులు సరియైనది చేయుటకు పోరాడుతారు కానీ ఫలం పోరాటం యొక్క ఉత్పత్తి కాదు, ద్రాక్షావల్లిలో నిలిచియుండుట యొక్క ఫలితమే ఫలము (యోహాను 15:4) ద్రాక్షావల్లిలో నిలిచియుండుటలో విధేయత మిళితమైయున్నది. (యోహాను 15:10)

ఈ సూత్రం గూర్చి బోధించే ప్రతిసారీ నేను ఎఫెసీయులకు 4:22-24 ఉపయోగిస్తాను 33వ వచనము **"కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశల వలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొనుడి."**

24వ వచనం ఈ విధంగా చెప్పుచూ కొనసాగుతుంది. **నీతియు యథార్థమైన భక్తిగలవారై, దేవుని పోలికగా (దేవుని వలె) సృష్టించబడిన (తిరిగి పుట్టించబడిన) మీరు నవీన స్వభావమును ధరించుకొనవలెను.**

కాబట్టి సామాన్యంగా 22వ వచనం అసాధారణంగా ప్రవర్తించుట ఆపివేయమని చెప్పుట మనం చూస్తున్నాము మరియు 24వ వచనం సరిగా ప్రవర్తించుటను గూర్చి చెప్పుచున్నది. కానీ 23వ వచనమును నేను 'వంతెన వాక్యభాగం' అని పిలుస్తాను. ఇది మనకు 22వ వచనం నుంచి (సరిగా ప్రవర్తించకపోవుట) 24వ వచనము (సరిగా ప్రవర్తించుట) కు ఎలా వెళ్ళవలెనో చెపుతుంది. **మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై (స్వచ్ఛమైన మానసిక మరియు ఆత్మీయ అభిప్రాయం కలిగివుండుట)**

*మొదటగా* ఆలోచనలను మార్చుకొనకుండా తప్పుడు ప్రవర్తన నుండి మంచి ప్రవర్తనకు వెళ్ళుట అసాధ్యము ఒక నిశ్చేష్టుడైన వ్యక్తి సరియైనది చేయవలెనని తలంచవచ్చును, కానీ అతను ఉద్దేశ్యపూర్వకంగా తన మనసును పనిచేయనివ్వకుండా మరియు దానిని దేవుని వాక్యము మరియు చిత్తముతో సరిచూడకుండా ఎప్పటికీ అలా చేయలేడు.

నా యొక్క సభలలో ప్రార్థనా జీవితంలోనికి వచ్చిన ఒక వ్యక్తిని గురించిన ఉదాహరణ ఒకటి నా మనస్సులోనికి వస్తుంది. అతను మోహాము వలన సమస్య కలిగివున్నాను. అతను తన భార్యను నిజముగా ప్రేమించినాడు మరియు తమ వివాహము నాశనము కాకూడదని

కోరుకుంటున్నాడు. కానీ అతని సమస్య కారణంగా వారి వివాహబంధం ఖచ్చితంగా నాశనమవుతుంది కనుక అది పరిష్కరించబడవలసియున్నది.

అతను 'జాయిస్, నేను మోహపు సమస్య కలిగివున్నాను' అని చెప్పాడు. నేను ఇతర స్త్రీలనుండి దూరంగా ఉండలేకపోతున్నాననిపిస్తుంది. నా విడుదల కొరకు నీవు ప్రార్థన చేయగలవా? నేను చాలాసార్లు ప్రార్థించాను, కానీ ఏ అభివృద్ధి నాకు కనిపించంలేదు.

"నేను నీకొరకు ప్రార్థిస్తాను, కానీ నీ మనసనే తెరపై ఏమి చూచుటకు నీవు అనుమతిస్తున్నావో ఆ విషయం నీవే బాధ్యత కలిగివుండాలి. నీ ఆలోచనలలో బహుభార్యత్వం గూర్చిన చిత్రాలు నీవు ఆలోచించకూడదు, లేక ఇతర స్త్రీలతో నిన్ను నీవు ఊహించుకొన కూడదు. అలాగైతేనే నీవు ఎప్పటికైనా విడుదల పొందగలవు" అని చెప్పమని పరిశుద్ధాత్ముడు నన్ను ప్రేరేపించినాడు.

ఈ వ్యక్తివలెనే, ఇతరులు కూడా తాము విడుదల పొందవలెనని ఆశిస్తున్నప్పటికినీ ఒక మలుపును అనుభవించలేకపోతున్నారు. *వారు తమ ప్రవర్తనను మార్చుకోవాలని అనుకుంటున్నారు —కానీ వారి ఆలోచనను కాదు.*

మనుష్యులు తరచుగా 'పాపముతో ఆడుకునే' ప్రదేశమే మనస్సు, యేసు మత్తయి 5:27,28 నందు **"వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదమనగా — ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును"** అని చెప్పినాడు. పాపపూరిత ప్రవర్తన అనునది పాపపూరిత ఆలోచనద్వారా మొదలవుతుంది.

నేను ఇంటిలో బైబిల్ స్టడీ మొదలు పెట్టినప్పుడు తన కుటుంబము, వైవాహిక జీవితము బాగుపడాలని ఆశపడుతూ తన జీవితాన్ని ప్రభువునకు అప్పగించుకున్న ఒక స్త్రీ ఆ బైబిల్ స్టడీకి హాజరయ్యేది. ఆవిడ జీవితంలో సమస్తము గందరగోళముగా ఉండేది —గృహం, పిల్లలు, వివాహం, ఆర్థికసమస్యలు, శారీరక స్థితి మొదలైనవి, ఆవిడ బాహాటంగా తన భర్తను ప్రేమించుటలేదని చెప్పేది. నిజానికి ఆవిడ అతనిని అలక్ష్యము చేసేది. అది దైవికము కాదని తెలుసుకున్న తర్వాత ఆవిడ అతనిని ప్రేమించుటకు ఇష్టపడినది, కానీ అతని సాన్నిహిత్యాన్ని భరించలేకపోతుంది.

మేము ప్రార్థించాము, ఆవిడ ప్రార్థించింది అందరము ప్రార్థించాము! మేము ఆవిడతో వాక్యభాగాలు పంచుకుని, వినుటకు క్యాసెట్లను ఇచ్చాము. మాకు తెలిసినదంతా మేము చేశాము. ఆవిడ మా సలహాలు ఆచరిస్తున్నప్పటికినీ ఆవిడ ఏ అభివృద్ధి సాధించలేకపోయింది. తప్పు ఏమిటి? ఒక సలహా చెప్పేవిధానము ఆవిడ తన జీవితమంతా పగటికలలను కనే వ్యక్తిగా ఉన్నదని ప్రత్యక్షపరచబడినది. ఆవిడ ఎప్పుడూ ఒక కట్టుకథను ఊహిస్తూ ఉండేది.

అందులో ఆవిడ ఒక యువరాణి మరియు అందమైన యువరాజు పనినుండి పువ్వులు మరియు బహుమానములతో వచ్చి ఆమెపై అభిమానంతో ఆమెను ముంచెత్తేవాడు.

ఆవిడ ఈ విధంగా ఆలోచిస్తూ తన రోజులు గడిపింది మరియు ఎప్పుడైతే అలసిపోయిన, లావుగావున్న, చెమటతో, మురికిగావున్న తన భర్త (ఒక పన్ను లేకుండా) ఇంటికి పనినుండి వచ్చినప్పుడు ఆమె అతనిని తృణీకరించింది.

ఒక్క నిమిషం ఈ పరిస్థితిని గురించి ఆలోచించండి. ఈ స్త్రీ తిరిగి జన్మించింది, అయినప్పటికీ ఆమె జీవితం గందరగోళంగా ఉన్నది. ఆవిడ దేవునికి లోబడి, ఆయనకొరకు జీవించాలని అనుకున్నది మరియు తన భర్తను ప్రేమించుట దైవ చిత్తమని తెలుసుకుని అలా చేయాలనుకున్నది. తన జీవితంలోనూ, వివాహంలోనూ విజయం సాధించాలని ఆశించింది కానీ ఆమె మనస్సు ఆమెను ఓడించింది. ఆమె భర్త పట్ల ఆమెకున్న అసహ్యమును ఆమె మరచి “ఆరోగ్యకరమైన మనుస్సు”ను సాధించేవరకు అధిగమించలేదు.

ఎప్పటికీ సాధ్యపడని, ఎక్కడాలేని ఒక ప్రపంచంలో ఆమె మానసికంగా నివసిస్తుంది. కాబట్టి, సత్యంతో ఎదుర్కొనుటకు ఆమె పూర్తిగా సిద్ధంగా లేదు. ఆమె నిశ్చేష్టమైన మనస్సును కలిగివుంది మరియు దేవుని వాక్యానుసారంగా తన ఆలోచనాసరళిని ఎన్నుకొనకపోవుట చేత అపవిత్రాత్మలు ఆమె మనస్సులోనికి ఆలోచనలను పంపిస్తున్నాయి.

అవి తన స్వంత ఆలోచనలనుకుని వాటిని ఆమె సంతోషించినంతవరకు విజయాన్ని అనుభవించలేదు. ఆమె తన ఆలోచనా సరళిని మార్చుకుంది. ఆమె జీవితం మారటం మొదలయింది. తన భర్తయెడల తన మానసిక అభిప్రాయామును మార్చుకుంది. అతను ఆమె పట్ల తన ప్రవర్తనను తన రూపాన్ని మార్చుకున్నాడు.

## పైనున్న వాటిపై మనస్సునుంచుడి

**మీరు క్రీస్తుతోకూడా లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు.**

**పైనున్న వాటిమీదనేగాని భూసంబంధమైన వాటిమీద మనస్సుపెట్టుకొనకుడి..**

**కొలొస్సయులకు 3:1,2**

మరియొకసారి మనం అదే నియమమును చూస్తున్నాము. క్రీస్తు అనుగ్రహించిన పునరుత్థాన జీవితమును నీవు జీవింపగోరినట్లయితే, భూమిపైనున్న వాటియందు కాక పైనున్న వాటిపై మీ మనుస్సును ఉంచుట ద్వారా వచ్చు శక్తివంతమైన నూతన జీవితమును వెదకుడి.

నీవు మరియు నేను మంచి జీవితమును కోరుకున్నట్లయితే, మంచి విషయాలపై మన మనుస్సునుంచవలెనని అపొస్తలుడైన పౌలు చెప్పుచున్నాడు.

అనేకమంది విశ్వాసులు మంచి జీవితమును కోరుకుంటారు, కానీ వారు నిశ్చేష్టులుగా కూర్చుని తమకు ఏదైనా మంచి జరుగుతుందని కోరుకుంటుంటారు. తరచుగా, వారు విజయంలో జీవిస్తున్న వారిని చూచి అసూయపడి, తమ జీవితములు కష్టముగా ఉన్నందున ప్రతీకారంతో నింపబడతారు.

నీవు నీ సమస్యలపై విజయమును కోరుకున్నట్లయితే, నిజముగా పునరుత్థాన జీవితము జీవించవలెననుకుంటే, నీవు కేవలం ఆశలు కలిగియుండుట కాదుగానీ నిలబడుటకు ఆధారము కలిగియుండుము! నీవు చురుకుగా ఉండవలెను, గానీ నిశ్చేష్టతతో కాదు. సరియైన ఆలోచనలతో సరియైన క్రియలు మొదలవుతాయి. నీ మనస్సులో నిశ్చేష్టత కలిగియుండవద్దు, సరియైన ఆలోచనలను నిర్ణయించుకొనుటకు ఈ దినమే ఆరంభించు.

అధ్యాయము

15

# క్రీస్తు మనస్సు

అధ్యాయము
15

# క్రీస్తు మనసు్స

> *ప్రభువు మనస్సును (ఆలోచనలు మరియు ఉద్దేశ్యములు) ఎరిగి ఆయనకు బోధింపగల వాడెవడు? మనమైతే క్రీస్తు మనస్సు కలిగినవారము.*
>
> 1 కొరింథీయులకు 2:16

సరియైన ఆలోచనలు కలిగివుండవలెనన్న ధృఢనిర్ణయాన్ని మీరు తీసుకొనియున్నారని నేను నమ్ముతున్నాను, కాబట్టి దేవునిచే సరియైనదనబడిన ఆలోచనా విధానములను మనం చూద్దాం. యేసు ఈ భూమిపైనున్నప్పుడు ఆయన ఆలోచింప దగనివిగా ఎంచిన ఆలోచనా విధానాలు అనేకము వుండి ఉండవచ్చును. ఆయన అడుగుజాడలలో నడువవలెననుకుంటే, మనము ఆయనవలె ఆలోచించుటకు ప్రారంభించవలసియున్నది.

ఈ క్షణంలో బహుశా మీరు 'అది అసంభవం. జాయిస్, యేసు పరిపూర్ణుడు, నేను ఆలోచనా విధానమును అభివృద్ధి చేసుకొనగలనేమో, కానీ ఎప్పటికీ ఆయనవలె ఆలోచించలేను', అని అనుకుంటూవుండి ఉండవచ్చును.

మంచిది, మనము క్రీస్తు మనస్సు—మరియు నూతన హృదయము, ఆత్మ కలిగియున్నామని బైబిలు చెప్తుంది.

## నూతన హృదయము మరియు ఆత్మ

**నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకెచ్చెదను.**

**నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారిగాను నా విధులను గైకొను వారినిగాను మిమ్మును చేసెదను.**

**యెహెజ్కేలు 36:26,27**

క్రైస్తవులముగా, నీవు నేను మన నూతన జన్మయందు మనలోనుంచబడిన దేవునియొక్క స్వభావమైన నూతన స్వభావమును కలిగియున్నాను.

మనము ఆయన కట్టడములననుసరించి, ఆయన విధులను గైకొనవలెనంటే ఆయన తన ఆత్మను మరియు నూతన హృదయము (మరియు మనస్సు)ను మనకు ఇవ్వవలెనని దేవునికి

తెలియునను విషయం మనం ఈ వాక్యభాగంలో చూస్తున్నాము. రోమా 8:6 శారీరక మనస్సు అనుసరించుటయొక్క ఫలితము మరణమనియు ఆత్మీయ మనస్సు అనుసరించుట యొక్క ఫలితము జీవమని చెప్పుచున్నది.

జీవము మరియు మరణము వివేచించుట, నేర్చుకొనుట ద్వారా మనము అద్భుతమైన అభివృద్ధిని సాధించగలవు.

ఏదైనా నీకు మరణాన్ని పరిచయం చేస్తున్నట్లయితే, దానిని ఎక్కువ కాలం కొనసాగించును. నిర్ధిష్టమైన ఆలోచనలు నిన్ను మరణముతో నింపినప్పుడు, అది ఆత్మయొక్క మనస్సు కాదని నీవు వెంటనే తెలుసుకొనగలవు.

ఉదాహరణకు, నాకు మరియొక వ్యక్తి వలన జరిగిన అన్యాయమును, బాధను గురించి నేను ఆలోచిస్తూ, కోపం తెచ్చుకొనుటకు ప్రారంభించాననుకుందాం. ఆ వ్యక్తిని నేనెంత ఇష్టపడుటలేదో దానిని గురించి ఆలోచించుటకు ప్రారంభిస్తాను. ఒక వేళ, నేను వివేచించగలిగినట్లయితే, నేను మరణముతో నింపబడుతున్నానని నేను గమనించగలను. నేనూ కలవరపడతాను, ఆందోళన పడతాను, ఒత్తిడికి లోనవుతాను—నేను శారీరిక అసౌకర్యమునకు కూడా గురి అవ్వుతాను. తలనొప్పి, కడుపునొప్పి లేక తీరని ఆయాసము అనునవి నా చెడుతలంపు ఫలములైయున్నది. మరొక విధంగా, నేనెంత ఆశీర్వదింపబడి యున్నానో, దేవుడు నాకెంత మేలు చేసియున్నాడో నేను ఆలోచించటం మొదలుపెట్టినట్లయితే, నేను జీవముతో నింపబడుచున్నానని కూడా నేను వివేచింపగలను.

తనలో తాను జీవమును, మరణమును వివేచింపగలుగుట ఒక విశ్వాసికి ఎంతో సహాయకరమైయున్నది. తన స్వంత మనసును మనలోనుంచుట ద్వారా జీవముతో నింపబడునట్లు యేసు మనకొరకు ఏర్పాట్లు చేసియున్నాడు. క్రీస్తు మనస్సులో నివసించునట్లు మనం ఎంచుకొనగలము.

ఈ అధ్యాయంలోని మిగిలిన పుటలలో క్రీస్తు మనస్సులో నివసించునట్లుగా క్రమముగా చేయవలసిన విషయము జాబిత కలదు.

### *1. అనుకూలమైన ఆలోచనలను ఆలోచించు.*

**సమ్మతింపకుండ ఇద్దరు కూడి నడుతురా?**

**ఆమోసు 3:3**

ఒక వ్యక్తి క్రీస్తు మనస్సు అనుసరించి ఆలోచిస్తున్నట్లయితే, అతని ఆలోచనలు ఏ విధంగా ఉంటాయి? అవి అనుకూలంగా ఉంటాయి, ఇది ఖచ్చితం ఇందుకు ముందు అధ్యాయాలలో అనుకూలమైన ఆలోచనలయొక్క అత్యావశ్యకతను గూర్చి చర్చించుకునియున్నాము. ఈ

విషయమై ఇప్పుడే 5వ అధ్యాయంలోనికి వెళ్ళి అనుకూలంగా ఉండు విషయమైన ఆవశ్యకతను గూర్చిన జ్ఞాపకాన్ని మరల తెచ్చుకొనవచ్చును. నీవే వ్రాసినప్పటికినీ నేను వెనుకకు వెళ్ళి దానిని చదువుట ద్వారా ఆశీర్వదించబడినాను.

అనుకూలముగానుండుటలోని శక్తి గూర్చి తగినంతగా ఎప్పుడూ చెప్పబడలేదు. దేవుడు అనుకూలమైన స్వభావముగలవాడు. నీవు నేను ఆయనతో పాటుగా ప్రవహించవలెనంటే అదే విధమైన సామర్థ్యమును కలిగివుండునట్లుగా, అనుకూలంగా ఆలోచించుటకు ప్రారంభించాలి. నేను మనస్సును స్వాధీనములో ఉంచుకొనుటను గూర్చి మాట్లడుటలేదు గాని అన్ని విధాలుగా అనుకూల స్వభావముగల వ్యక్తిగా ఉండుటను గూర్చి మాట్లాడుతున్నాను.

అనుకూల వ్యక్తిత్వమును మరియు అభిప్రాయమును కలిగివుండు. అనుకూలమైన ఆలోచనలను మరియు ఆశలను కలిగివుండు. అనుకూలమైన సంభాషణలు చేస్తూవుండు.

క్రీస్తు ఖచ్చితంగా అనుకూలమైన స్వభావమును మరియు బాహ్యప్రవర్తనను అగుపరచినాడు. తను వ్యక్తిగతంగా ఎదుర్కొనినవి—అబద్ధమాడుట. తన శిష్యుల అవసరం ఎక్కువగా కలిగినప్పుడు వారిచే విడిచిపెట్టబడుట, హేళన చేయబడుట, ఒంటరిగానుండుట, అపార్థం చేసుకొనబడుట, అనేకములైన నిరుత్సాహకర పరిస్థితులలోనుండుట వంటివే కాక అనేకమైన కష్టాలను ఓర్చియున్నాడు. ఆయన ఎల్లప్పుడూ హెచ్చైన వ్యాఖ్యానము మరియు ప్రోత్సాహకరమైన పదములు కలిగివున్నాడు, తాను సమీపించిన ప్రతీ పరిస్థితిలో ఆయన నిరీక్షణ కలిగియున్నాడు.

మనలోని క్రీస్తు మనస్సు అనుకూలమైనదైయున్నది, కాబట్టి ఏ సమయములోనైనా మనం వ్యతిరేక స్వభావము కలిగివున్నప్పుడు, మనం క్రీస్తు మనస్సుతో పని జరిగించుటలేదని అర్థం. వేలకొలది ప్రజలు కృంగిన మనస్సు కలిగివున్నారు. వ్యతిరేక స్వభావము కలిగిలేకుండా కృంగినమనస్సు కలిగివుండుట అసాధ్యము—ఒక వేళ అది వైద్యపరమైన సమస్యకానట్లయితే ఆ విషయంలో కూడా వ్యతిరేక స్వభావము కలిగివుండుట ఆ సమస్యకు మరియు ఆ లక్షణాలను పెంచుతుంది.

కీర్తనలు 3:3 ప్రకారము దేవుడే మన అతిశయాస్పదముగానూ, మన తల ఎత్తువాడుగానూ ఉన్నాడు. ఆయన ప్రతిదీ పైకెత్తవలెనని కోరుతున్నాడు. మన ఆశలు, మన ఉద్దేశ్యములు మన అనుభవాలు, మన తల, చేతులు మరియు హృదయము—మన పూర్తి జీవితము. ఆయన మన ఆత్మీయతను పైకెత్తువాడుగానున్నాడు.

దేవుడు మనలను పైకెత్తవలెనని కోరుకుంటున్నాడు మరియు సాతాను మనలను అణగద్రొక్కవలెనని కోరుకుంటున్నాడు. మన జీవితంలోని వ్యతిరేక సంఘటనలు మరియు పరిస్థితులను మనలను అణగద్రొక్కుటకై సాతాను ఉపయోగించుకుంటాడు. ఈ *కృంగుబాటుకి*

నిఘంటువు అర్థము 'ఆత్మలో తక్కువ చేయబడుట, బాధ' వెబ్‌స్టర్ ప్రకారం. కృంగుబాటు అనగా 'చుట్టూవున్న ప్రదేశము లోపలికి ఇంకుట, తొలచుట' కృంగుట అనగా ఇంకిపోవుట, అణచివేయుట లేక నేలమట్టుకు వంచబడుట, వ్యతిరేక ఆలోచనలు ఆలోచించు అవకాశం మనకు ప్రతిదినం కలుగుతుంది, కానీ అవి మనలను క్రిందకు అణచివేస్తాయి. వ్యతిరేకముగానుండుట మన సమస్యలను పరిష్కరించదు. పైగా వాటిని సమకూరుస్తుంది.

## కృంగుబాటు అధిగమించు

కీర్తనలు 143:3–10 కృంగుబాటు యొక్క వివరణను మరియు వాటిని ఎలా అధిగమించవలెనన్న వివరమును ఇస్తుంది. శత్రువు యొక్క ఈ దాడిని అధిగమించుటకు మనం ఏ విధమైన మార్గాలు అవలంబించవలెనో వివరంగా ఈ వాక్యభాగమును చూద్దాము.

1. సమస్య యొక్క కారణమును మరియు లక్షణములను గుర్తించుడి.

**శత్రువులు నన్ను తరుముచున్నారు వారు నా ప్రాణమును నేల పడగొట్టుచున్నారు, చిరకాలముక్రిందట చనిపోయిన వారితోపాటు గాఢాంధకారములో నన్ను నివసింపజేయుచున్నారు.**

**కీర్తనలు 143:3**

"చిరకాలము క్రిందట చనిపోయినవారివలె గాఢాంధకారములో నివసించుట," అనుమాట ఖచ్చితంగా కృంగిపోయిన వ్యక్తికి చెందిన వివరణవలె నాకు అనిపిస్తుంది.

కృంగుబాటు యొక్క కారణము లేక ఆధారము, ఆత్మపై జరిగే ఈ దాడికి కారణము సాతాను అనునది గమనించండి.

2. కృంగుబాటు జీవాన్ని మరియు కాంతిని దొంగిలిస్తుందని గ్రహించండి.

**కావున నా ఆత్మ నాలో కృంగియున్నది. నాలో నా హృదయము విస్మయమొందెను.**

**కీర్తనలు 143:4**

కృంగుబాటు అనునది ఒక వ్యక్తియొక్క ఆత్మీయ స్వేచ్ఛను మరియు శక్తిని పీడిస్తుంది.

(దేవుని ఆత్మచే శక్తివంతము చేయబడి, ప్రోత్సాహించబడి) మన ఆత్మ శక్తివంతము మరియు స్వేచ్ఛ కలిగినదైయున్నది. కాబట్టి మన మనస్సును అంధకారము మరియు దిగులుతో నింపుట ద్వారా సాతాను మన శక్తి మరియు స్వేచ్ఛను పీడించవలెనని చూస్తాడు.

'కృంగుబాటు' యొక్క రాక కనిపెట్టి వెంటనే దానిని అడ్డగించుట అత్యావశ్యకమని దయచేసి గ్రహించండి. అది ఎంతకు నిలిచివుంటే, దానిని అడ్డగించుట అంత కష్టమవుతుంది.

3. మంచి సమయములను జ్ఞాపకం చేసుకోండి.

**పూర్వ దినములు జ్ఞాపకము చేసుకొనుచున్నాను, నీ క్రియలన్నియు ధ్యానించుచున్నాను. నేను నీ చేతుల పని యోచించుచున్నాను.**

**కీర్తనలు 143:5**

తన పరిస్థితికి కీర్తనాకారుని ప్రతిస్పందనను మనం ఈ వచనంలో చూస్తున్నాము. జ్ఞాపకము చేసుకొనుట, ధ్యానించుట మరియు యోచించుట అనువన్నీ మనస్సుయొక్క పనులైయున్నవి. తన ఆలోచనలు తన అనుభూతులను ప్రభావితం చేస్తాయని అతనికి తెలుసు, కాబట్టి తన మనస్సుపై జరుగుచున్న దాడిని అధిగమించుటకు సహాయపడు ఆలోచనలు ఆలోచించుటకు తీరిక లేకుండా చేసుకొనుచున్నాడు.

4. సమస్యల నడుమ ప్రభుని స్తుతించుడి.

**నీ తట్టు నా చేతులు చాపుచున్నాను, ఎండిపోయిన భూమివలె నా ప్రాణము నీ కొరకు ఆశపడుచున్నది.**

**కీర్తనలు 143:6**

స్తుతి యొక్క ఆవశ్యకతను కీర్తనాకారుడు ఎరిగియున్నాడు, ఆరాధనలో అతను తన చేతులనెత్తుచున్నాడు. తన నిజమైన అవసరత ఏమైయున్నదో అతను స్పష్టపరుస్తున్నాడు. అతని అవసరత దేవుడే. దేవుడు మాత్రమే అతనిని తృప్తిపరచగల కారణమైయున్నాడు.

చాలా తరచుగా మనుష్యులు దేనినైనా అవసరత కలిగివుండి, దానిని తమకు కేవలం సమస్యలు తెచ్చిపెట్టే తప్పుడు మార్గంలో వెదకుట ద్వారా కృంగిపోతుంటారు.

యిర్మియా 2:13 నందు ప్రభువు ఇలాగ సెలవిచ్చుచున్నాడు, **నా జనులు రెండు నేరములు చేసియున్నారు, జీవ జలముల ఊటనైన నన్ను విడిచియున్నారు, తమ కొరకు తొట్లను, అనగా బద్దలై నీళ్ళు నిలువని తొట్లను తొలిపించుకొనియున్నారు.**

దప్పికగొనిన ఆత్మకు దాహం తీర్చగలవాడు దేవుడొక్కడే. మరేదైనా నిన్ను సంపూర్ణంగా, పూర్తిగా తృప్తిపరచగలదని ఆలోచించుట ద్వారా మోసపోవద్దు. తప్పుడు తలంపును వెంబడించుట ఎల్లప్పుడూ నీకు నిరుత్సాహాన్ని మిగుల్చుతుంది మరియు నిరుత్సాహం కృంగుబాటునకు ద్వారం తెరుస్తుంది.

5. దేవుని యొక్క సహాయము అడగండి.

**యెహోవా, నా ఆత్మ క్షీణించుచున్నది. త్వరగా నాకు ఉత్తరమిమ్ము నేను సమాధిలోనికి దిగువారివలె కాకుండునట్లు నీ ముఖమును నాకు మరుగుచేయకుము.**

**కీర్తనలు 143:7**

కీర్తనాకారుడు సహాయమునకై అడుగుచున్నాడు. అతను చెప్పినది. ఏమనగా "త్వరపడు, దేవా ఎందుకంటే నీవు లేకుండా నేను ఎక్కువకాలం భరించలేను."

6. దేవుని మాట వినండి.

**నీయందు నేను నమ్మికయుంచియున్నాను, ఉదయమున నీ కృపావార్తను నాకు వినిపింపుము. నీ వైపు నా మనస్సు నే నెత్తికొనుచున్నాను, నేను నడువవలసిన మార్గము నాకు తెలియజేయుము.**

**కీర్తనలు 143:8**

దేవుని నుండి వినుట తనకు అవసరమైయున్నదని కీర్తనాకారుడు ఎరిగియున్నాడు. దేవునియొక్క ప్రేమ మరియు దయను తాను నిశ్చయముగా కలిగివుండవలసిన అవసరత కలిగియున్నాడు. అతను దేవుని యొక్క శ్రద్ధను మరియు మార్గనిర్దేశికత్వమును అవసరత కల్గియున్నాడు.

7. విడుదలకొరకై ప్రార్థించండి.

**యెహోవా, నేను నీ మరుగు జొచ్చియున్నాను. నా శత్రువుల చేతిలోనుండి నన్ను విడిపింపుము.**

**కీర్తనలు 143:9**

దేవుడు మాత్రమే తనకు సహాయము చేయగలడని కీర్తనాకారుడు మరియొకసారి ప్రకటిస్తున్నాడు.

ఈ సంభాషణ అంతటిలో అతను తన మనస్సును సమస్యపైకాక దేవునిపై నిలుపుటను దయచేసి గమనించండి.

8. దేవుని జ్ఞానమును, తెలివిని మరియు నాయకత్వమునుండి వెదకుడి.

**నీవే నా దేవుడవు నీ చిత్తానుసారముగా ప్రవర్తించుటకు నాకు నేర్పుము, దయగల నీ ఆత్మ సమభూమిగల ప్రదేశమందు నన్ను నడిపించుగాక.**

**కీర్తనలు 143:10**

బహుశా కీర్తనాకారుడు తన ఆత్మపై దాడి జరుగునట్లుగా ద్వారం తెరువబడుటకు దేవుని చిత్తం నుండి తాను తొలగిపోవుటయే కారణమని సూచిస్తున్నాడు. దేవుని చిత్తమే తనకు సురక్షిత ప్రదేశమని అతను ఇప్పుడు గ్రహించినాడు గనుక అతను దేవుని చిత్తములో ఉండవలెనని కోరుకుంటున్నాడు.

తరువాత అతను తాను స్థిరముగానుండుటకు సహాయం చేయమని దేవునికి మనవి చేసుకుంటున్నాడు. "సమభూమిగల ప్రదేశమందు నన్ను నడిపించుము" అన్న వాక్యభాగము అతని స్థిరములేని ఉద్రేకములను సూచిస్తున్నవని నేను నమ్ముతున్నాను. అతను పైకి కానీ క్రిందకు గానీ కాక సమమైన స్థాయిని కోరుతున్నాడు.

## నీ ఆయుధములను ఉపయోగించు

**మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి (రక్తమాంస యుక్తములు) కావుగాని, దేవునియెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవైయున్నవి.**

**మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనలను క్రీస్తుకు లోబడునట్టు చెరపట్టి**

**2 కొరింథీయులకు 10:4,5**

అనేక వేలమందిని అంధకారము మరియు నిరాశయను గోతిలోనికి లాగుటకు సాతాను కృంగుబాటును ఉపయోగించుకుంటాడు. తరచుగా ఆత్మహత్య అనునది కృంగుబాటు యొక్క ఫలితమైయున్నది. ఆత్మహత్య చేసుకునే వ్యక్తి సామాన్యంగా చాలా వ్యతిరేక స్వభావియై తన భవిష్యత్తును గూర్చిన ఏ నిరీక్షణ లేనివాడుగానుంటాడు.

జ్ఞాపకముంచుకొనండి: *వ్యతిరేక తలంపుల నుంచి వ్యతిరేక భావనలు వస్తాయి*

మనస్సు ఒక రణరంగం, మనం గెలిచినా, ఓడినా తెలియజేసే ప్రదేశం. ప్రతి వ్యతిరేక ఊహలను కూలద్రోయుచూ—యేసు క్రీస్తునకు లోబడునట్లు ప్రతి ఆలోచనను చెరపడుతూ —అనుకూల స్వభావిగానుండుట ఈదినమే ఎంచుకొనండి (2 కొరింథీయులకు 10:5)

*2. దేవుని మనస్సు కలిగి ఉండుడి.*

**ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు.**

**యెషయా 26:3**

యేసు తన పరలోకపు తండ్రితో నిరంతర సహవాసాన్ని కలిగియున్నాడు. ఏ వ్యక్తిపైన అయినను నీ మనసు పెట్టకుండా ఆ వ్యక్తితో నిరంతరం సహవాసం కలిగియుండుట అసాధ్యము. నేను నా భర్త కలిసి కారులో ఉన్నప్పుడు, అతను నాతో మాట్లాడుతుంటే నేను నా మనసు మరియొక చోట ఉంచినట్లయితే, మేము నిజంగా సహవాసం చేస్తున్నట్లు కాదు, ఎందుకంటే నేను నా పూర్తి శ్రద్ధను అతనిపై చూపుటలేదు. కాబట్టి, క్రీస్తు మనసుతో పనిచేస్తున్న తలంపులు కలిగిన వ్యక్తి మనస్సు దేవునిపై మరియు ఆయన మహత్కార్యములపై ఉంటుందని నేను నమ్ముతున్నాను.

## దేవుని మరియు ఆయన కార్యములను ధ్యానించుడి

**క్రొవ్వు మెదడు నాకు దొరికినట్లుగా నా ప్రాణము తృప్తిపొందుచున్నది. ఉత్సహించు పెదవులతో నా నోరు నిన్నుగూర్చి గానము చేయుచున్నది. కాగా నా జీవితకాలమంతయు నేనీలాగున నిన్ను స్తుతించెదను, నీ నామమును బట్టి నా చేతులెత్తెదను.**

**కీర్తనలు 63:5,6**

**నీ కార్యమంతయు నేను ధ్యానించుకొందును, నీ క్రియలను నేను ధ్యానించుకొందును.**

**కీర్తనలు 77:12**

**నీ ఆజ్ఞలను నేను ధ్యానించెదను, నీ త్రోవలను మన్నించెదను (జీవిత విధానములు, నీ ధర్మశాస్త్రము ద్వారా నియమింపబడినవి).**

**కీర్తనలు 119:15**

**పూర్వదినములు జ్ఞాపకము చేసికొనుచున్నాను. నీ క్రియలన్నియు ధ్యానించు చున్నాను. నేను నీ చేతుల పని యోచించుచున్నాను.**

**కీర్తనలు 143:5**

కీర్తనాకారుడైన దావీదు తరచుగా దేవుని, ఆయన మంచితనమును పనులను మరియు మార్గములను గూర్చి ధ్యానించుటను గురించి మాట్లాడేవాడు. దేవుని మంచితనమును మరియు ఆయన చేతుల మహత్కార్యములను ధ్యానించుట ఎంతో అద్భుతముగా మనలను ఎత్తిపడుతుంది.

నేను టెలివిజన్‌లో ప్రకృతి, జంతువులు, సముద్రజీవాల మొ॥వాటి గురించి చూపించు కార్యక్రమాలను చూచుటలో ఆనందిస్తాను. ఎందుకంటే అవి దేవుని యొక్క గొప్పతనమును, మహాత్యమును, ఆయన అంతులేని సృజనాత్మకతను మరియు ఆయన తన శక్తితో సమస్తమును ఎలా ఎత్తిపడుతున్నాడన్న విషయమును వర్ణిస్తాయి. (హెబ్రీయులకు 1:3)

నీవు విజయమును అనుభవించవలెననుకుంటే, దేవుని క్రియలను, మార్గాలను ధ్యానించుట నీ ఆలోచనా విధానములో క్రమమైన భాగముగా మారవలసియున్నది.

నాకు ఇష్టమైన వాక్యభాగాలలో ఒక కీర్తనలు 17:15లో కీర్తనాకారుడు దేవుని గుర్చి **నేనైతే నీతిగలవాడనై నీ ముఖదర్శనము చేసెదను, నేను మేల్కొనునప్పుడు నీ స్వరూపదర్శనముతో నా ఆశను తీర్చుకొందును** అని చెప్పబడియున్నది.

నేను ప్రతి ఉదయముననే లేచినవెంటనే నేను చేసిన తప్పు పనులన్నింటినీ గూర్చి ఆలోచించుట మొదలు పెట్టుటవలన నేను అనేకమైన అసంతోషకర దినములు గడుపవలసివచ్చింది. నాలో ఉన్న క్రీస్తు మనస్సు (ఆత్మయొక్క మనస్సు)తో పనిచేయుటకు పరిశుద్ధాత్మ సహాయపడినది మొదలుకాని నేను సంపూర్ణంగా తృప్తిపరచబడ్డానని నేను నిజముగా చెప్పగలను. సంతోషకరమైన జీవితం గడుపుటకు ప్రతి ఉదయం దేవునితో సహవాసం కలిగివుండుటే ఒక ఖచ్చితమైన మార్గము.

## దేవునితో సహవాసము చేయుట

**...నేను వెళ్ళనియెడల ఆదరణ కర్త (ఆలోచన కర్త, సహాయకుడు, న్యాయవాది, విజ్ఞాపన కర్త, బలపరుచువాడు, నిలువబడువాడు) మీ యొద్దకు (సన్నిహిత సంబంధం కలిగివుండునట్లుగా) రాడు. నేను వెళ్ళినయెడల ఆయనను మీ యొద్దకు పంపుదును.**

**యోహాను 16:7**

ఈ మాటలు తాను తండ్రి కుడిపార్శ్వమున కూర్చుండుటకై యేసు, పరమునకు కొనిపోబడకమునుపు మాట్లాడినవి. దేవునితో సన్నిహిత సంబంధము కలిగియుండుట దేవుని చిత్తమని ఈ వాక్యభాగంద్వారా ఋజువవుతున్నది.

మన ఆలోచనలకంటే మనకు సన్నిహితమైనదేదీ లేదు. కాబట్టి మనం మన మనసును దేవునిచే నింపుకున్నట్లయితే అది సంతోషాన్ని, సమాధానాన్ని మరియు నిత్యజీవితంలో విజయాన్నిచ్చు దేవుని సహవాసాన్ని మనం ఆనందిచ్చునట్లుగా ఆయనను మన మనస్సాక్షికి దగ్గరగా తెస్తుంది.

ఆయన మనతో ఉంటానని వాగ్ధానము చేసినట్లుగా ఎల్లప్పుడు మనతో కూడావున్నాడు. (మత్తయి 28:20, హెబ్రీయులకు 13:5) కానీ ఆయన గురించి ఆలోచించకుండా ఆయన సన్నిధిని గూర్చిన జ్ఞానమును కలిగియుండలేము. నేను ఎవరితోనైనా ఒక గదిలో ఉన్నప్పుడు, నా మనస్సులో అనేక విషయములను కలిగివున్నట్లయితే, నేనావ్యక్తిని వదిలి...అక్కడ ఒక వ్యక్తి ఉన్నారన్న విషయాన్నే మర్చిపోగలను. ఇదే విధమైన సంబంధం మనకు దేవునితో సహవాసాన్ని

కలిగిస్తుంది. ఆయన ఎల్లప్పుడు మనతోనున్నాడు, కానీ మనం ఆయన గురించి ఆలోచిస్తూ ఆయన సన్నిధిని గూర్చిన జాగ్రత్త కలిగివుండవలసివున్నది.

*3. "దేవుడు నన్ను ప్రేమించుచున్నాడు" అను మనసు కలిగివుండుడి.*

**మనయెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగినవారమై దాని నమ్ముకొనియున్నాము; దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవుని యందు నిలిచియున్నాడు. దేవుడు వానియందు నిలిచియున్నాడు.**

**1 యోహాను 4:16**

దేవుని సన్నిధి విషయములో సత్యమైన విషయమే దేవుని ప్రేమలోనూ సత్యమని నేను నేర్చుకున్నాను. మనకొరకైన దేవుని ప్రేమను మనం ఎప్పుడూ ధ్యానించకపోయినట్లయితే, మనం దానిని అనుభవించలేము.

ఎఫెసీయులు 3లో పౌలు జనులు తమకు తాముగా దేవుని ప్రేమను అనుభవించునట్లు ప్రార్థించినాడు. ఆయన మనలను ప్రేమించుచున్నాడని బైబిలు చెప్పుచున్నది. కానీ ఎంతమంది దేవుని బిడ్డలు ఆయన ప్రేమ విషయమై ప్రత్యక్షతలోపం కలిగివున్నారు?

లైఫ్ ఇన్ ద వర్డ్ మినిస్ట్రీస్‌లో నేను జీవితాన్ని ప్రారంభించిన రోజులు నాకు జ్ఞాపకం ఉన్నాయి. మొదటి వారం నేను ఒక సభ జరిపించవలసివుండగా, నేను ఏమి బోధించవలెనని ప్రభువు కోరుచున్నాడో నేను అడిగియున్నాను మరియు ప్రభువు "నేను వారిని ప్రేమిస్తున్నానని నా ప్రజలకు చెప్పు" అని కోరినాడు.

"అది వారికి తెలుసు" నేను ఏదైనా నిజంగా శక్తివంతమైనది చెప్పాలనుకుంటున్నాను, కానీ యోహాను 3:16 నుండి చిన్నబిడ్డలకు చెప్పేపాఠం లేదు అని నేను చెప్పాను.

దేవుడు నాతో ఇలా చెప్పాడు "చాలా కొద్ది మంది ప్రజలు మాత్రమే నిజంగా నేను వారినెంత ప్రేమిస్తున్నానో ఎరిగియున్నారు. వారికి తెలిసివుంటే, వారు భిన్నంగా వ్యవహరించేవారు."

నేను దేవుని ప్రేమను పొందుకొనుటను గురించి పఠించుట ప్రారంభించగా, నాకు నేనుగా దానిని ఎంతో అవసరం కలిగియున్నానని కనుగొన్నాను. మనం దేవుని ప్రేమను గూర్చిన జ్ఞానమును కలిగియుండవలెనని చెప్పుచున్నాను. 1 యోహాను 14:16నకు దేవుడు నా అధ్యాయాన్ని నడిపించినాడు, అంటే అది మనం నిజముగా జాగ్రత్త కలిగివుండవలసిన ఒక విషయమని దాని అర్థం.

దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడని అర్థం చేసుకొనుటలో నేను అనిశ్చితమైన, ఎరుగని స్థితిని కలిగివుండెడిదానను. కానీ మన జీవితములలో దేవుని ప్రేమ ఒక శక్తివంతమైన బలమైయున్నది, అది చాలా కష్టమైన విషయములను కూడా విజయమునకు నడిపించేదిగానున్నది.

రోమా 8:35లో అపొస్తలుడైన పౌలు **మనలను క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపువాడెవడు? శ్రమయైనను, బాధయైనను, హింసయైనను, కరువైనను, వస్త్రహీనతనైనను, ఉపద్రవమైనను, ఖడ్గమైనను మనలను ఎడబాపునా?** అని ప్రోత్సహిస్తున్నాడు. తరువాత 37వ వచనం **అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము** అని చెప్పుచున్నది.

ఆ విషయమును గూర్చి నేను చాలాకాలం అభ్యాసం చేసియున్నాను. మరియు ఆయన ప్రేమను గూర్చి ఆలోచించుట ద్వారా మరియు దానిని బిగ్గరగా ఒప్పుకొనుట ద్వారా నా కొరకైన దేవుని ప్రేమను గుర్తించి, ఎరిగియున్నాను. దేవుని ప్రేమను గూర్చిన, వాక్యభాగములను నేను నేర్చుకున్నాను. మరియు వాటిని ధ్యానించి, నా నోటితో ఒప్పుకొనియున్నాను. నేను ఇలా నెలల తరబడి పదేపదే చేశాను. ఈ సమయమంతా నా కొరకైన ఆయన ప్రేమయొక్క ప్రత్యక్షత మరింత ఎక్కువగా నిజమవుతూ వచ్చింది.

ప్రస్తుతం, ఆయన ప్రేమ నాకెంత నిజమైనదంటే చాలా కష్టసమయములలో కూడా, ఆయన నన్ను ప్రేమిస్తున్నాను, నేను ఎక్కువ కాలం భయపడనవసరం లేదని "ఎరిగియుండుట" నాకు ఆదరణనిస్తుంది.

## భయపడవద్దు

**ప్రేమలో భయముండదు; అంతేకాదు; పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును;**
**1 యోహాను 4:18**

దేవుడు మనలను మనవలెనే పరిపూర్ణంగా ప్రేమిస్తున్నాడు. రోమా 5:8, **"అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరుచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను"** అని చెప్పుచున్నది.

క్రీస్తు మనస్సుతో ఆలోచించు విశ్వాసులు వారు ఎంత భయంకరంగా ఉన్నారో ఆలోచించరు. వారు నీతివంతమైన ఆలోచనలను కలిగివుంటారు. నీవు క్రమంగా "క్రీస్తునందు" నీవేమైయున్నావో దానిని ధ్యానించడం ద్వారా నీతివంతమైన మనస్సాక్షిని కలిగియుండగలవు.

## పాపపు మనస్సాక్షికాక నీతివంతమైన మనస్సాక్షి కలిగియుండుడి

**ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.**

**2 కొరింథీయులకు 5:21**

అనేక మంది విశ్వాసులు తమను గూర్చిన వ్యతిరేక భావనలతో హింసింపబడుతూ ఉంటారు. వారి బలహీనతలు మరియు అపజయములతో దేవుడు ఎంత అసంతోషంగా ఉన్నాడో అని ఆలోచించండి.

అపరాధభావన మరియు శిక్షావిధి క్రింద నివసిస్తున్న నీవు ఎంత సమయాన్ని వ్యర్థం చేసియున్నావు? నీవు ఎంత సమయం వ్యర్థం చేసినావని నేను చెప్పానని గమనించండి, ఎందుకంటే ఆలోచన వైఖరి అంతా సమయాన్ని వ్యర్థం చేయుట.

క్రీస్తు యొద్దకు రాకముందు నీవు ఎంత భయంకరంగా ఉన్నావన్న విషయం గురించి ఆలోచించవద్దు. దానికి బదులుగా, ఆయనయందు నీవు దేవుని యొక్క నీతిగా ఎలా మార్చబడినావో దానిని గురించి ఆలోచించండి, గుర్తుంచుకోండి. ఆలోచనలు క్రియలుగా మారుతాయి. నీవు మంచిగా ప్రవర్తించవలెనని కోరుకుంటే మొదట నీ ఆలోచనలు మార్చుకొనవలెను. నీవు ఎంత భయంకరముగానున్నావో దానినే ఆలోచిస్తుంటే, నీవు భయంకరంగానే ప్రవర్తిస్తావు. ఒక వ్యతిరేక, శిక్షాపూరిత తలంపు నీ మనస్సులోనికి వచ్చిన ప్రతిసారి, దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడనియు, దాని ద్వారా నీవు క్రీస్తునందు దేవుని నీతిగా చేయబడినావనియు జ్ఞాపకం చేసుకో.

అన్ని సమయాలలో నీవు మేలుకై మారుతావు. ప్రతిదినం నీవు ఆత్మీయంగా ఎదుగు చుంటావు. దేవుడు నీ జీవితంలో మహిమకరమైన ప్రణాళిక కలిగియున్నాడు. ఇవి నీవు ఆలోచించవలసిన సత్యములు.

*నీవు నీ మనసుతో చేయుచుండవలసినది ఇదే!*

దేవుని వాక్యమును సమీక్షించి ఆలోచించు, నీ మెదడులోనికి ఏది వస్తే దానిని నీ స్వంత ఆలోచనగా స్వీకరించి దానిని ఆలోచించవద్దు.

*సాతానును గద్దించి, సరియైన ఆలోచనలను కొనసాగించండి*

*4. ప్రోత్సాహకరమైన మనస్సును కలిగివుండుడి.*

**...హెచ్చరించువాడైతే (ప్రోత్సాహపరచువాడు) హెచ్చరించుటలోను పని కలిగియుందుము.**

**రోమా 12:8**

క్రీస్తు మనస్సును కలిగిన వ్యక్తి తన గురించి, తన పరిస్థితులను గురించే కాక ఇతరుల గురించి కూడా అనుకూలమైన ఉన్నతమైన, క్షేమాభివృద్ధికరమైన ఆలోచనలను కలిగివుంటాడు.

ఆరోజుల్లో ప్రపంచంలో ప్రోత్సాహపరిచే పరిచర్య ఎంతో అవసరమైయున్నది. ఒక వ్యక్తి గురించి దయాపూరిత ఆలోచనలు కలిగివుండకుండా అతనిని నీవు ఎప్పటికీ ప్రోత్సాహపరచలేవు. నీ హృదయము నిండినదానిని బట్టి నీ నోరు మాట్లాడుతుందని జ్ఞాపకముంచుకొనండి ఉద్దేశ్యపూర్వకముగా కొంత "ప్రేమపూరితంగా ఆలోచించండి."

ఇతర వ్యక్తుల గురించి ప్రేమ పూరిత ఆలోచనలను పంపించండి ప్రోత్సాహకరమైన మాటలను వారితో మాట్లాడండి.

*వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షినరీ ఆఫ్ ఓల్డ్ అండ్ న్యూటెస్ట్‌మెంట్ వర్డ్స్* అనునది హెచ్చరికగా అనువదించబడిన గ్రీకు మాట "పారకలయో" "ప్రాముఖ్యంగా ఒక వ్యక్తి బోధించుటకు, హెచ్చరించుటకు, ఒక వ్యక్తిత్వమును కొనసాగించుటకై వాదించుటకు పిలచుట (పారా అనగా ఒక ప్రక్కకు, కలయో అనగా పిలుచుట)య" నేను ఈ వివరణను ఒక వ్యక్తిని దూరంగా పిలచి ఒక విధమైన ప్రవర్తన కలిగియుండునట్లుగా ఒత్తిడి చేయుట అను అర్థం వచ్చేటట్లు అనువదిస్తాను. రోమా 12:8లో చెప్పబడిన పరిచర్యావరమైన హెచ్చరించుట, అది కలిగియున్నవారిలో వెంటనే కనిపిస్తుంది. వారు ఎల్లప్పుడూ అందరితో ప్రోత్సాహకరమైన, ఎత్తిపట్టే మాటలు, ఇతరులు తీవ్రంగా పనిచేయనట్లుగా వారిని మంచిగాను ప్రోత్సాహపరచే మాటలు మాట్లాడుతూ ఉంటారు.

మనమందరమూ హెచ్చరించే పరిచర్యావరం కలిగివుండకపోవచ్చును, కానీ ప్రోత్సాహపరచుట ఎవరైనా నేర్చుకొనవచ్చును. సామాన్యమైన నియమం ఏమిటంటే, అది మంచిది కాకపోయినట్లయితే, దానిని గురించి మాట్లాడకు, ఆలోచించకు.

ప్రతి ఒక్కరు తగినంత సమస్యలు కలిగివున్నారు. వారిని కృంగదీయుట ద్వారా వాటికి ఇంకా సమస్యలు చేర్చవలసిన అవసరం లేదు. మనం ఒకనినొకరం ప్రేమలో కట్టుకొనవలసియున్నది. (ఎఫెసీయులకు 4:29) మరచిపోవద్దు: ప్రేమ అందరిలో ఉత్తమమైనది దానిని ఎల్లప్పుడూ నమ్ముతుంది. (1 కొరింథీయులకు 13:7)

ప్రజల గురించి నీవు అందమైన ఆలోచనలు ఆలోచించుట ప్రారంభింపగా, వారు ఇంకా అందమైన రీతిలో ప్రవర్తించు నీవు కనుగొనగలవు. ఆలోచనలు మరియు మాటలు, సృజనాత్మకమైన లేక నాశనకరమైన శక్తిని మోసికొని వెళ్ళు ఆయుధాలైయున్నవి. అవి సాతానుకు, వాని పనులకు విరోధంగా ఉపయోగపడగలవు లేక దానికి వాని నాశనకరమైన ప్రణాళికలో సహాయపడగలవు.

మీకు తన ప్రవర్తన సమస్య కలిగి, ఖచ్చితంగా మార్పు అవసరమైన ఒక బిడ్డ మీకు ఉందని అనుకుందాం. మీరు అతని కొరకు ప్రార్థించి, అతని జీవితంలో ఏయేమార్పులు అవసరమైయున్నవో వాటిని చేస్తూ అతని జీవితంపై పనిచేయమని అడిగారు. మరి ఈ వేచియున్న సమయంలో అతనిని జీవితంపై పనిచేయమని అడిగారు. మరి ఈ వేచియున్న సమయంలో అతనిని గూర్చిన నీ ఆలోచనలు మరియు మాటలలో మీరేమి చేస్తారు? అనేక మంది ప్రజలు తాము అడిగినదానికి దేవుని ముందు తమ తరపున తమ స్వంత ఆలోచనలు మాటల ద్వారా పనిచేసే అవకాశం ఇవ్వరు గనుక తమ ప్రార్థనలకు జవాబు ఎప్పటికీ చూడలేకుండా ఉన్నారు.

నీవు నీ బిడ్డలను మార్చుమని ప్రార్థన చేసి తర్వాత ఆ బిడ్డను గూర్చిన అన్ని రకముల వ్యతిరేక ఆలోచనలతో వినోదిస్తారా? లేక మార్పుకొరకై ప్రార్థన చేసిన తర్వాత "ఈ బిడ్డ ఎప్పటికీ మారదు"! అని ఆలోచించి, ఇతరులతో కూడా చేప్తారా? విజయంలో జీవించవలెనంటే, నీవు నీ ఆలోచనలను దేవుని వాక్యములతో సరిచూచుటకు ఆరంభించాలి.

*మన ఆలోచనలు వాక్యము చెప్పిన దానికి వ్యతిరేకముగా ఉన్నట్లయితే మనం దేవుని వాక్యములో నడువనట్లే. మనం వాక్యమును ఆలోచించినట్లయితే వాక్యములో నడుస్తున్నవారము కాదు.*

నీవు ఒకరి గురించి ప్రార్థించినప్పుడు, నీవు ఏమి ప్రార్థించియున్నావో దానితో నీ మాటలు, నీ ఆలోచనలు సరిచూడు, అప్పుడు నీవు గొప్పమలుపు చూస్తావు.

నిన్ను సమతుల్యత కోల్పోమని నేను సలహా ఇచ్చుటలేదు. నీ బిడ్డ తమ బడిలో ప్రవర్తనా సమస్య కలిగివున్నట్లయితే, నీ స్నేహితుడు నీ బిడ్డ ఎలా ఉంటున్నాడని అడిగినప్పుడు, నిజంగా ఏ మార్పు కనబడకపోయినట్లయితే, నీవు ఏం చేస్తావు? నీవు "ఇప్పటికీ ఏ మలుపు కనిపించలేదు, కానీ దేవుడు ఈ బిడ్డలో పనిచేస్తున్నాడనియూ, ఈ బిడ్డ దేవుని శక్తికి గృహంగా ఉన్నాడనియు నేను నమ్ముచున్నాను. అతను మహిమ నుండి మహిమను, క్రమక్రమంగా, దిన దినమూ మీరు చూస్తారు" అని చెప్పవచ్చు.

### *5. కృతజ్ఞతా పూరిత మనస్సును అభివృద్ధి పొందించు*

**కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించండి. కీర్తనలు పాడుచు ఆయన ఆవరణములలో ప్రవేశించుడి. ఆయనను స్తుతించుడి ఆయన నామమును ఘనపరచుడి.**

**కీర్తనలు 100:4**

క్రీస్తు మనస్సుతో కొనసాగు వ్యక్తి తన ఆలోచనలు స్తుతి మరియు కృతజ్ఞతలతో నిండియుండుట చూస్తాడు.

ఫిర్యాదు చేయుట ద్వారా సాతానుకు అనేక ద్వారాలు తెరచుకుంటాయి. చాలా మంది వారి ఆలోచనలపై సంభాషనలపై దాడిచేసే ఈ ఫిర్యాదు అనే జబ్బు వలన శారీరకంగా రోగులైయుండి, బలహీనమైన శక్తిహీనమైన జీవితాలు జీవిస్తారు.

కృతజ్ఞతాస్తుతులు లేకుండా శక్తివంతమైన జీవితం జీవించలేరు. కృతజ్ఞతా నియమమును గూర్చి బైబిలు పదేపదే చెప్పుచున్నది. ఆలోచనలో గానీ మాటలో గానీ ఫిర్యాదు చేయుట మరణ నియమము. కానీ కృతజ్ఞత కలిగివుండి, మాట్లాడుట జీవనియమము.

ఒక వ్యక్తి కృతజ్ఞతా పూర్వక హృదయం (మనస్సు) కలిగివుండనట్లయితే, కృతజ్ఞత అతని నోటినుండి బయటకు రాదు. మనం కృతజ్ఞత కలిగివున్నప్పుడు, మనం అలానే మాట్లాడుతాము.

## అన్ని సమయములలో కృతజ్ఞత కలిగియుండుడి

**కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము**

**హెబ్రీయులకు 13:15**

మనం ఎల్లప్పుడు కృతజ్ఞత అర్పించాలి? అన్ని సమయములలో—ప్రతి పరిస్థితిలో, అన్ని విషయములలో ఇలా చేయుటద్వారా సాతాను మనలను నియంత్రించలేని జయ జీవితములోనికి మనం ప్రవేశిస్తాము.

మన పరిస్థితులు ఏమైనప్పటికినీ మనం సంతోషంగా, కృతజ్ఞతాపూర్వకంగా ఉండునప్పుడు వాడు మనలను ఎలా నియంత్రించగలడు? ఒప్పుకోవలసిన విషయమేమిటంటే, ఈ విధమైన జీవన విధానమునకై కొన్ని సమయాలలో కృతజ్ఞతాస్తుతుల బలి అవసరమైయున్నది. కానీ నేను నా సంతోషాన్ని సాతానుకు బలిగా అర్పించుటకంటే దేవునికి కృతజ్ఞతాస్తుతులు బలిఅర్పించుట మంచిది. నేను కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు తిరస్కరించి, కోపగించినట్లయితే నేను నా ఆనందాన్ని అంతం చేసుకున్నట్లేనని నేను (కష్టమైన మార్గంలో) నేర్చుకున్నాను. మరొక మాటలో, నేను ఫిర్యాదు చేసే ఆత్మ కొరకై దానిని పోగొట్టుకుంటాను.

కీర్తనలు 34:1లో కీర్తనాకారుడు, **నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను, నిత్యము ఆయన కీర్తి నా నోటనుండును** అని చెప్పుచున్నాడు. మనం దేవునికి ఎలా ఆశీర్వాదకరంగా ఉండగలము? మన ఆలోచనలతో, నోటితో ఆయన స్తుతిని నిరంతరం ఉండనిచ్చుట ద్వారానే.

కృతజ్ఞత కలిగిన వ్యక్తిగా ఉండు—దేవునిపట్ల మాత్రమే కాక మనుష్యుల పట్లకూడా

కృతజ్ఞతతో నింపబడిన వ్యక్తిగావుండు. ఎవరైనా నీపట్ల మంచిని చేసినప్పుడు, అందుకే నీవు వారిని అభినందిస్తున్నావని వారికి తెలియజేయి.

వివిధమైన సభ్యులందరికీ నీ కుటుంబములోనూ అభినందన చూపించు, తరచుగా, దేవుడు, మనకొర్కకై నియమించిన, ఆశీర్వదించిన వాటిని, మనం పొందుకుంటాము. వాటిని ఖచ్చితంగా పోగొట్టుకునే మార్గం ఏమిటంటే దానిని అభినందించకపోవుటయే.

నేను నా భర్తను అభినందిస్తాను, మేము వివాహం చేసుకుని చాలా కాలమయింది. కానీ ఇప్పటికీ నేను నా భర్తను అభినందిస్తున్నానని అతనికి చెప్తాను. అతను అనేక విధాలుగా సహనం కలిగిన వ్యక్తి మరియు అనేక ఇతర మంచి గుణాలు అతనిలో కలవు. ఇతరులను మనము అభినందిస్తున్నామని, కొన్ని నిర్ధిష్టమైన విషయాలను బట్టి వారికి కృతజ్ఞత కలిగియున్నామని చెప్పుట మంచి సంబంధములను కట్టుటకు సహాయపడుతుందని నాకు తెలుసు.

నేను అనేక మంది మనుష్యులను చూస్తుంటాను, కొందరు వారికి ఎంత మంచి జరిగినప్పటికీ తృప్తిపొందకపోతుండగా, కొంతమంది చిన్న చిన్న విషయాలకు కూడా తమకు జరిగిన దానిని బట్టి ఎంతో కృతజ్ఞత కలిగివుండుట నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తూవుంటుంది. ఈ సమస్యతో గర్వానికి కొంత సంబంధం ఉంటుందని నేను నమ్ముతున్నాను. కొంతమంది ఎవరు తమకేం చేసిన పట్టించుకోరు. తమతో తామే పూర్తిగా నిండిపోయివుంటారు. వారు తాము ఇంకనూ పొందవలసియున్నది తలంచుతారు! వారు అరుదుగా అభినందనను వ్యక్తపరుస్తారు.

అభినందనను వ్యక్తపరచుట అవతలి వ్యక్తికి మాత్రమే మంచిది కాదు. కానీ అది మనకు కూడా మంచిది, ఎందుకంటే అది సంతోషాన్ని మనలో విడుదలచేస్తుంది.

మీరు కృతజ్ఞత చూపవలసిన విషయాలను గూర్చి ప్రతి దినము ధ్యానించండి. ప్రభువు దగ్గర దానిని పఠించు, మరియు అలా చేయుచుండగా నీ హృదయము జీవంతోనూ, వెలుగుతోనూ, నింపబడుట నీవు గమనిస్తావు.

## ప్రతి విషయమై ఎల్లప్పుడు కృతజ్ఞత చెల్లించండి

**మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మ పూర్ణులైయుండుడి.**

**ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుచు మన**

**ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమునుగూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి.**

**ఎఫెసీయులకు 5:18-20**

ఎంత శక్తివంతమైన వాక్యభాగముల సమూహము!

నీవు, నేను ఎప్పుడూ పరిశుద్ధాత్మతో నింపబడి ఎలా ఉండగలము? మనలో మనం మాట్లాడుకొనుట (ఆలోచనల ద్వారా) లేదా ఇతరులతో (మాటలద్వారా) కీర్తనలతోను, సంగీతములతోను మరియు ఆత్మసంబంధమైన పాటలతోను మాట్లాడుకొనుట ద్వారా మరియొక మాటలో, మన తలంపులను, మాటలను దేవుని వాక్యంతో నింపుకొనుట ద్వారా *స్తుతి చెల్లించుట, సమస్తమునుగూర్చి ఎల్లప్పుడు కృతజ్ఞతాస్తుతి చెల్లించుట ద్వారా.*

*6. వాక్యానుసారమైన మనస్సు కలిగియుండుడి*

**ఆయన ఎవరిని పంపెనో ఆయనను మీరు నమ్మలేదు గనుక మీలో ఆయన వాక్యము నిలిచియుండలేదు. (మీరు ఆయన పంపిన సందేశకుని మీరు నమ్మలేదు కనుక మీరు మీలో నివసించుచున్న సందేశాన్ని నిలుపుకొనలేకపోయారు)**

**యోహాను 5:38**

మన అధ్యయనం కొరకును, ఆలోచనకొరకును కాగితముపై వ్రాయబడిన దేవుని తలంపులే ఆయన వాక్యము. ప్రతి పరిస్థితిని గూర్చి, విషయమును గూర్చి ఆయన ఎలా ఆలోచిస్తాడన్న విషయమే వాక్యము.

యోహాను 5:38 నందు యేసు కొందరు అవిశ్వాసులను గద్దిస్తున్నాడు. దేవుని వాక్యం అనునది ఆయన తలంపులను వ్యక్తపరచుట అని నమ్ముటవలన మంచి ఫలితములు పొందవలెనని ఆశిస్తూ, నమ్ము ప్రతివారు తప్పక ఆయన వాక్యమును జీవసందేశముగా తమ హృదయములలో కలిగివుండాలనియు ఈ అనువాదం చెప్తుంది. ఇది దేవుని వాక్యమును ధ్యానించుట వలన సాధ్యమవుతుంది. ఈ విధంగానే ఆయన ఆలోచనలు మన ఆలోచనలుగా మారాయి—మనలో క్రీస్తు మనస్సును అభివృద్ధి పొందించుకొనుటకు గల ఒకే మార్గము.

బైబిలులో యోహాను 1:14 యేసు శరీరధారియైన దేవుని వాక్యమని చెప్పుచున్నది. ఆయన మనస్సు నిరంతరంగా దేవుని వాక్యముతో నింపబడియుండకపోయినట్లయితే అది సాధ్యమయివుండేది కాదు.

మనము నేర్చుకొనగలిగిన ప్రాముఖ్యమైన జీవిత నియమము దేవుని వాక్యమును ధ్యానించుటనగా అనువదింపబడిన రెండు గ్రీకు పదాలను *వైన్స్ ఎక్స్‌పోటిజరీ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ అండ్ న్యూ టెస్టమెంట్ వర్డ్స్* ఈ క్రింది విధంగా వివరిస్తుంది. "శ్రద్ధ చూపుట"

"అనుసరించుట, అభ్యసించుట", "శ్రమపడుట" "వాక్యము యొక్క వ్యాపించుటను గుర్తించుట మరియు అభ్యసించుట" మరొక భాగము "గొణుగుట" లేక "సణుగుట" అను అర్ధం వస్తుంది.

*ఈ సూత్రం ఎంత ప్రాముఖ్యమైనదో నేను బలంగా నొక్కి చెప్పలేను.* నేను దీనిని జీవిత నియమము అని అంటాను. ఎందుకంటే దేవుని వాక్యమును ధ్యానించుట నీకు మరియు నీ చుట్టూవున్న వారి జీవమునకు పరిచర్య చేస్తుంది.

ఇతర అన్యమతముల ధ్యానపద్ధతి ద్వారా చాలామంది క్రైస్తవులు వాక్యమును *"ధ్యానించుట"*కు భయపడతారు. కానీ సాతానునకు నిజముగా తనదైన ఏ తలంపు లేదని నేను మీకు గుర్తుచేస్తున్నాను. వాడు వెలుగు లోకమునకు సంబంధించిన దానిని తీసుకొని తప్పుదోవలో తన చీకటి రాజ్యానికి మళ్ళిస్తాడు. ధ్యానము చెడు తరుపున అంతశక్తిని విడుదల చేయగలిగితే, అది తప్పకుండా మంచి కొరకు కూడా అంతే శక్తిని విడుదల చేయగలదని మీరు గ్రహించాలి. ధ్యాననియమము నేరుగా దైవవాక్యము నుండి వస్తుంది. బైబిలు దీని గురించి ఏమి చెప్పుచున్నదో మనం ఒకసారి చూద్దాం.

## ధ్యానించు మరియు వృద్ధిపొందు

**ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటిప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు**

**యెహోషువా 1:8**

ఈ వచనములో, మనము మొదటిగా దైవవాక్యాన్ని మానసికంగా అభ్యసించకపోయిన యెడల దానిని శారీరకంగా అభ్యాసములో ఉంచలేమని ప్రభువు తేటగా చెప్పుచున్నాడు.

కీర్తనలు 1:2,3 దైవసంబంధమైన మనిషి గూర్చి: **యెహోవా ధర్మశాస్త్రము (నియమములు, సూచనలు, మరియు దేవుని బోధలు) నందు ఆనందించుచు, దివారాత్రము దానిని ధ్యానించువాడు (పఠించుచూ, పర్యాలోచించువాడు) ధన్యుడు. అతడు నీటికాలువల యెరను నాటబడినదై ఆకువాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును. అతడు చేయునదంతయు సఫలమగును. అని చెప్పుచున్నది.**

## ధ్యానించు మరియు స్వస్థత పొందు

**నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము, నా వాక్యములకు నీ చెవి యొగ్గుము.**

**నీ కన్నుల యెదుటనుండి వాటిని తొలగిపోనియ్యకుము, నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము.**

**దొరికినవారికి అవి జీవమును, వారి సర్వశరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.**

**సామెతలు 4:20-22**

“ధ్యానించుటకు” గల ఒక వివరణ శ్రద్ధ చూపుట అని గుర్తుచేసుకుని ఈ వాక్యభాగము చెప్పుచున్న ఆరోగ్యమునకు మరియు శారీరక ఆరోగ్యమునకు దేవుని మాటలు మూలమను మాట ఆలోచించండి.

మన మనసులో దేవుని వాక్యమును ధ్యానించుట (ఆలోచించు, పర్యాలోచన చేయుట) అనునది మన భౌతిక శరీరమును ప్రభావితం చేస్తుంది. గత 18 సంవత్సరాలలో నా రూపము చాలా మారినది. నేను మొదటగా వాక్యమును నా జీవితం మొత్తమునకు కేంద్రం చేసుకుని పఠించుట ప్రారంభించినప్పటికంటే ఇప్పుడు కనీసం 15సం॥లు చిన్నదానిలా కనిపిస్తున్నానని అందరూ నాతో చెప్తారు.

## వినుము మరియు ఫలము పొందు

**మరియు ఆయన—మీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి, మీరెట్టి కొలత (ఆలోచన మరియు అభ్యాసం)తో కొలుతురో (మీరు విను సత్యము) మీకును అట్టి కొలతతోనే (జ్ఞానము మరియు నీతి) కొలువబడును, మరి ఎక్కువగా మీకియ్యబడును.**

**మార్కు 4:24**

ఇది విత్తుట మరియు కోయుట నియమము వలెవున్నది. మనం ఎంత ఎక్కువ విత్తితే, కోత సమయంలో అంత ఎక్కువగా కోస్తాము. మార్కు 4:24నందు ప్రభువు నీవునేను మనం విను వాక్యమును చదువుటలోను, ఆలోచించుటలోను ఎంత సమయాన్ని పెడుతున్నామో, దాని నుండి అంతగా పొందుకుంటాము.

## పఠించు మరియు పంట కోయుము

**(విషయములు బయలుపరచబడుటకే తాత్కాలికముగా మరుగు చేయబడినది). రహస్య మేదైనను తేటపరచబడకపోదు; బయలుపరచబడుటకే గాని యేదియు మరుగుచేయబడలేదు.**

**మార్కు 4:22**

దేవుడు మనకు బయలుపరచదలచిన అద్భుతకరమైన విధులు, శక్తివంతమైన జీవమునిచ్చెడు మర్మములలో వాక్యమును దేవుడు దాచివుంచినాడని ఈ రెండు వాక్యములు చెప్పుచున్నవి. అవి దేవుని వాక్యమును ధ్యానించి, పర్యాలోచించి, పఠించి, మానసికంగా దానిని అభ్యసించువారికి ప్రత్యక్షపరచబడతాయి.

ఈ నియమము యొక్క సత్యమును, దేవుని వాక్యమును బోధించుదానిని నేను వ్యక్తిగతంగా ఎరిగియున్నాను. ఒక వాక్యభాగం నుండి దేవుడు నాకు చూపించగలిగినదానిని అంతులేనట్లుగా నాకు అనిపిస్తుంది. నేను దానిని ఒకసారి చదివి కొంత పొందుకుంటాను, రెండవసారి చదివినప్పుడు నేను ఇంతకు ముందెన్నడూ గమనించని దానిని చూస్తాను.

ఆయన వాక్యము గూర్చి శ్రద్ధకలిగిన వారికి దేవుడు తన మర్మమును బయలుపరుస్తూవుంటాడు. వేరొకరికి బయల్పరచబడిన దానిపై ఆధారపడి జీవించుటకు ఇష్టపడేందుగా ఎల్లప్పుడూ ఉండకండి. మీరు వాక్యమును పఠించి పరిశుద్ధాత్మ సత్యముతో మీ జీవితములను ఆశీర్వదించునట్లుగా ఉండండి.

దేవుని వాక్యమును ధ్యానించుట అను అంశమును గూర్చి నేను చెప్తూనే ఉండగలను. నీవు నేను చేయుటకు నేర్చుకొనగలిగిన అత్యంత ప్రాముఖ్యమైన విషయము ఇదియే రోజంతా, నీవు నీ రోజువారి కార్యక్రమాలను మొదలుపెట్టుచుండగా, నీవు ధ్యానించగలిగిన వాక్యభాగములను నాకు జ్ఞాపకము చేయుమని పరిశుద్ధాత్మను అడుగు. ఈ అభ్యాసము ద్వారా ఎంత శక్తి నీ జీవితంలోనికి విడుదల అవుతుందో చూసి ఆశ్చర్యపడతావు. నీవు ఎంత ఎక్కువగా దేవుని వాక్యమును ధ్యానిస్తే, అంత ఎక్కువగా దాని ద్వారా సమస్యల సమయంలో బలము తెచ్చుకునే సమర్థునిగా ఉంటారు. జ్ఞాపకముంచుకొనండి: *వాక్యమును చేయుటకు శక్తి దానిని ధ్యానించుట ద్వారా వస్తుంది.*

## వాక్యమును పొందుకొనండి మరియు ఆహ్వానించండి

**అందుచేత సమస్త కల్మషమును, విఙ్గవీగుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి.**

**యాకోబు 1:21**

పాపపు జీవితము నుండి మనలను రక్షించు శక్తిగల వాక్యమునకు కలదని మనము ఈ వాక్యమునుండి చూడగలము, కానీ అది వాక్యమును మనము పొందుకొని, ఆహ్వానించి మరియు దానిని మీ హృదయములలో (మనసులలో) నాటుకొనినప్పుడు మాత్రమే. ఈ నాటబడుట అనేది దేవుని వాక్యమును శ్రద్ధగా ఉంచుకొనుట ద్వారా మరియు మిగిలిన వాటికంటే ఎక్కువగా మనసులో ఉంచుకొనుట ద్వారా జరుగుతుంది.

మనము అన్ని సమయాలలో సమస్యలను ధ్యానించుచున్నట్లయితే, మనం వాటిలో లోతుగా నాటబడతాము. ఇతరులతో లేదా మనలో ఉన్న తప్పును గురించి మనం ఎక్కువగా ధ్యానించినట్లయితే, నీవు లోతుగా ఆ సమస్య గురించి ఒప్పుదల కలిగినవాడివై ఎప్పటికి పరిష్కారం కనుగొనలేవు. ఇది ఎలా ఉందంటే మనకు పెద్ద సముద్రమంత జీవం అందుబాటులో ఉంది. మరియు దానిని తీసుకొనుటకు నీకున్న సాధనం శ్రద్ధగా పఠించుట మరియు దేవుని వాక్యమును గూర్చి ధ్యానించుట.

మా పరిచర్య పేరు వాక్యములో జీవము మరియు దైవ వాక్యములో జీవము ఉండదని నేను అనుభవపూర్వకంగా చెప్పగలను.

## జీవమును ఎంచుకో!

**...శరీరానుసారమై మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది.**

**రోమా 8:5**

ఫిలిప్పీయులకు 4:8ను మరల మనము శ్రద్ధగా చూసినట్లయితే పుస్తకములోని ఈ భాగమును ముగించుటకు ఇది మంచి మార్గములా కనిపిస్తుంది. **మెట్టుకు నా సహోదరులారా, ఏ యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏమి సాధ్యమైనవో, ఏమి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచండి.**

నీ మనస్సు ఏ స్థితిలో ఉండవలెనో ఈ వాక్యభాగంలో వివరించబడినది. నీవు క్రీస్తు మనస్సును కలిగియున్నావు. దానిని ఉపయోగించుటకు ప్రారంభించు. ఆయన దీనిని ఆలోచించియుండకపోతే, నీవు కూడా ఆలోచించకూడదు.

నీవు నీ ఆలోచనలను నిత్యము "గమనించుకొనుట" ద్వారానే, నీవు నీ ఆలోచనలను చెరపట్టే యేసుక్రీస్తుకు లోపరచగలవు. (2 కొరింథీయులకు 10:5)

నీ మనసు తప్పు మార్గంలో నిర్ణయం తీసుకొనుట ప్రారంభించగానే పరిశుద్ధాత్మ నీకు వెంటనే జ్ఞాపకం చేస్తాడు. అప్పుడు నిర్ణయం నీదవుతుంది. నీవు ఆత్మ మనసులో ప్రవహిస్తావా లేక శారీరక మనసులో ప్రవహిస్తావా! ఒకటి మరణానికి దారితీస్తుంది, మరొకటి జీవానికి. ఎంపిక నీదే.

*జీవమును ఎంచుకో!*

# ఉపోద్ఘాతము

సామాన్యముగా పదకొండు రోజుల ప్రయాణముల ప్రయాణమునకు ఇశ్రాయేలు జనాంగము అరణ్యము చుట్టూ తిరుగుటలో నలువది సం॥లు పట్టినది...ఎందుకు? వారి శత్రువులా, వారి పరిస్థితులా, మార్గమంతటిలో బంధాలా లేక వారి గమ్యమును చేరకుండా వారిని పూర్తిగా ఆపుచున్న వైవిధ్యమైన విషయమా?

*హోరేబునుండి శేయీరు మన్నెపు మార్గముగా కాదేషు, బర్నేయవరకు పదకొండు దినముల ప్రయణము (కనాను సరిహద్దు ఇశ్రాయేలీయులకు 40 సం॥లు దాటినప్పటికీ)*

ద్వితీయోపదేశకాండము 1:2

నేను ఈ పరిస్థితిని పర్యాలోచించుచుండగా, నాకును, నావలె అనేక వేలమందికి సహాయపడిన ప్రత్యక్షతను శక్తివంతముగా ప్రభువు నాకిచ్చినాడు. ప్రభువు నాతో "ఇశ్రాయేలు సంతతి పదకొండు దినముల ప్రయాణముగా చేసుకున్నారు. ఎందుకంటే వారిది "అరణ్య మనస్తత్వము" అని చెప్పాడు.

## ఇక్కడ మీరు నివసించిన కాలము చాలును

**మన దేవుడైన యెహోవా హోరేబులో మనకు ఈలాగు సెలవిచ్చెను—ఈ పర్వతము వద్ద మీరు నివసించిన కాలము చాలును**

**ద్వితీయోపదేశకాండము 1:6**

మనతో చాలామంది ఇలాగే చేస్తున్నారు. గనుక మనము ఇశ్రాయేలీయులను చూసి ఆశ్చర్యపోవనవసరం లేదు. అభివృద్ధి పొందుటకు బదులుగా మనం ఒకే విషయం చుట్టూ తిరుగుతూ ఉంటాము. ఫలితం ఏమిటంటే, చాలా త్వరగా జరగవలసిన విషయానికే ఇది సంవత్సరాలు సంవత్సరాలు విజయం పొందటానికి తీసుకునేలా చేస్తుంది.

వారి దినములలో ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు చెప్పిన విషయమును ప్రభువు ఈ రోజు నీతో, నాతో చెప్తున్నాడని నేను అనుకుంటున్నాను.

*"ఈ పర్వతము వద్ద మీరు నివసించిన కాలము చాలును, ఇది కదలవలసిన సమయము."*

## మీ మనస్సును నిలుపుకొనుడి

**పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి.**
**కొలొస్సయులకు 3:2**

ఇశ్రాయేలీయులకు అరణ్యమువలన కలిగిన "అరణ్య మనస్తత్వమును" పదింటిని దేవుడు నాకు చూపించినాడు. అరణ్య మనస్తత్వము ఒక తప్పుడు మనస్తత్వము.

మనము తప్పులేక మంచి మనస్తత్వమును కలిగియుండవచ్చు. సరియైనవి మనకు ఉపయోగకరము. తప్పుడు మనస్తత్వము మనలను బాధపెట్టును మరియు మన అభివృద్ధికి ఆటంకములుగానున్నవి. కొలొస్సయులకు 3:2 మన మనస్సులను స్థిరపరచుకొనమని చెప్పుచున్నది. మన మనస్సులను సరియైన దిశలో వంచుకోవలసియున్నది. తప్పుడు మనస్తత్వం మన పరిస్థితులను మాత్రమే కాక, మన లోపలి జీవితమును కూడా ప్రభావితం చేస్తాయి.

కొంతమంది తామే అరణ్యము వలెనుండగా, ఇతరులు అరణ్యములో నివసిస్తారు.

నా పరిస్థితులు నిజంగా పాడుగావుండని సమయములు కలవు కానీ, నేను దేనియందు సంతోషించలేకుండా ఉన్నాను, ఎందుకంటే నేను లోపల "అరణ్యము" వలె ఉన్నాను. డేవ్ మరియు నేను మంచి గృహము, ముగ్గురు చక్కని పిల్లలు, మంచి ఉద్యోగములు మరియు సంతోషంగా జీవించుటకు తగిన డబ్బులు కలిగియున్నను నేను అనేకములైన అరణ్య మనస్తత్వములను కలిగియుండుట వలన నేను మా ఆశీర్వాదములలో సంతోషించలేక పోయాను. నేను ప్రతిదానిని అదేరీతిలో చూసెడి దానను గనుక నాకు నా జీవితం అరణ్యం వలె కనిపించింది.

కొంతమంది అసంతోషకరమైన పరిస్థితులను తమ జీవితమంత అనుభవిస్తారు మరియు ఏదైనా ఉత్తమముగా మారుతుందని తలంచరు గనుక వారు విషయములను వ్యతిరేకంగా చూస్తూవుంటారు. కొంతమంది ప్రతిదానిని తప్పుగా, వ్యతిరేకంగా చూస్తారు. ఎందుకంటే వారు అంతరంగములో అలాగే ఉంటారు. కారణమేదైనప్పటికీ, వ్యతిరేక స్వభావము మనిషిని బాధాకరంగానూ మరియు వాగ్ధానము వైపు అభివృద్ధి సాధించకుండానే చేస్తుంది.

నిత్యమైన స్వాస్థ్యముగా ఇచ్చుటకు దేవుడు వారికి వాగ్ధానము చేసిన భూమికి వెళ్ళుటకు దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు బంధకాలనుండి పిలిచినాడు—వారు ఊహించు ప్రతి మంచిని పాలు, తేనెలను ప్రవహింపచేయు భూమి—వారు కోరుకొను దేనికీ కొరతలేని భూమి వారి ఉనికికి అవసరమైన సమృద్ధి కలిగినభూమి.

ప్రభువు ఐగుప్తులో నుండి బయటకు పిలిచిన తరములో అనేకులు వాగ్ధాన భూమిలో ఎప్పటికీ ప్రవేశించలేదు. దానికి బదులుగా, వారు అరణ్యంలో మరణించారు. నా మట్టుకైతే, ఒక దేవుని బిడ్డకు సంభవించే అత్యంత బాధాకరవిషయాలలో ఇది ఒకటి—చాలా అందుబాటులో కలిగివుండి దానియందు సంతోషించలేకపోవుట.

నా క్రైస్తవ జీవితములో అనేక సంవత్సరములు నేను వారిలో ఒకదానివలె ఉన్నాను. నేను వాగ్ధాన భూమి (పరలోకము)కి ప్రయాణం చేస్తూ ఉన్నాను. కానీ నా ప్రయాణములో ఆనందించుటలేదు. నేను అరణ్యములో చనిపోవుచున్నాను. కానీ, ఆయన కృపకై దేవునికి వందనములు, నా అంతరంగములో ఒక వెలుగు ప్రకాశించినది, ఆయన నన్ను బయటకు నడిపించాడు.

ఈ పుస్తకములోని ఈ భాగము మీకు ఒక వెలుగువలె ఉండి, దేవుని మహత్తరమైన రాజ్యము యొక్క మహిమకరమైన వెలుగులోనికి నడుచునట్లుగా అరణ్యములో నుండి మీ మార్గమును సిద్ధపరచునట్లు నేను ప్రార్థిస్తున్నాను.

# అధ్యాయము

# 16

# *"నా గతము మరియు వర్తమానము ద్వారా నా భవిష్యత్తు నిర్ణయింపబడినది."*

**అరణ్య మనస్తత్వము # 1**

# *“నా గతము మరియు వర్తమానము ద్వారా నా భవిష్యత్తు నిర్ణయింపబడినది.”*

అధ్యాయము

16

## అరణ్య మనస్తత్వము # 1

> *దేవోక్తి లేనియెడల జనులు కట్టులేక తిరుగుదురు*
>
> సామెతలు 29:18

ఇశ్రాయేలీయులు తమ జీవితములను గూర్చిన అనుకూలమైన దర్శనమును కలిగిలేరు, కలలు లేవు, వారికి వారు ఎక్కడినుండి వచ్చియున్నారో తెలుసు, కానీ వారు ఎక్కడికి వెళ్తున్నారో వారికి తెలియదు. ప్రతిదీ వారు ఏమి చూస్తున్నారో, ఏమి చూడగలరు. అనుదానిపై ఆధారపడివుంది. వారికి “విశ్వాసపు కన్నులతో ఎలా చూడవలెను” తెలియదు.

### విడుదలకై అభిషేకింపబడుట

**ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది, బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకిటించుటకును నలిగినవారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు అని వ్రాయబడిన చోటు ఆయనకు దొరకెను.**

**లూకా 4:18,19**

నేను పాడైపోయిన గతము నుండి వచ్చియున్నాను. నేను క్రమమైన పద్ధతులు లేని గృహంలో పెరిగియున్నాను. నా బాల్యం భయముతోను, వేదనలతోను నిండియున్నది. ఒక చిన్న బిడ్డ వ్యక్తిత్వము అతని జీవితంలోని మొదటి ఐదు సంవత్సరములలో ఏర్పడుతుందని నిపుణులు చెప్తారు. నా వ్యక్తిత్వము గందరగోళముగానున్నది. నన్ను మనుష్యులు బాధపెట్టకుండునట్లు రక్షణకై నేను తెచ్చిపెట్టుకున్న గోడల వెనుక నేను జీవించాను. నేను ఇతరులకు బయట ఉండేదానను. కానీ నేను కూడా లోపల బంధింపబడియున్నాను. నేను నియంత్రించుకొనేదానివలె ఉన్నాను, పూర్తిగా భయముతో నింపబడి నేను జీవితమును ఎదుర్కొనుటకు ఒకటే దారి ఏమిటంటే ఎవరూ నన్ను బాధపరచకుండునట్లు నేను నియంత్రణలో ఉన్నానని భావించుట.

యౌవనస్థురాలిగా దేవుని కొరకు జీవిస్తూ, క్రైస్తవ జీవిత విధానమును అనుసరిస్తూ నేను ఎక్కడ నుండి వచ్చానో నాకు తెలుసు, కానీ ఎక్కడికి వెళ్తున్నానో నాకు తెలియదు. నా

గతం ద్వారా నా భవిష్యత్తు ఎప్పుడో పాడైపోతుందని నేను భావించా. “నా వంటి గతం కలిగినవారెవరైనా ఎలా సరియైన వారిగా ఉండగలరు, అది అసాధ్యం!” అని అనుకొనేదానను. ఏదేమైనా, తాను రోగులు, పగిలిన హృదయం కలవారు, గాయపరచబడి, బాధపడినవారు, దుర్ఘటనలలో క్రుంగినవారి కొరకే వచ్చియున్నానని యేసు చెప్పాడు.

యేసు చెరసాల తలుపులు తెరచి బంధింపబడినవారిని విడుదల చేయుటకు వచ్చియున్నాడు. నేను విడుదల పొందగలనని నమ్ముట మొదలు పెట్టువరకు నేను ఏ అభివృద్ధి సాధించలేకపోయాను. నేను నా జీవితమును గురించి ఒక అనుకూల దర్శనం కలిగియుండవలసివున్నది. నా భవిష్యత్తు, నా గతం వలన కానీ నా వర్తమానం వలన కానీ నిర్ణయింపబడినదని నేను నమ్మవలసియున్నది.

నీకు బాధాకరమైన గతం ఉండిఉండవచ్చును, వ్యతిరేకమైన నిరాశాపూరితమైన పరిస్థితులలో నీవు ఉంటూ ఉండవచ్చును. ప్రస్తుతం నీవు ఎదుర్కొంటున్న పరిస్థితులు చాలా చెడ్డవైయుండి, నీకు నిరీక్షణకు ఏ కారణం లేనట్లు కనిపించవచ్చును. కానీ నేను మీకు ధైర్యంగా చెప్తున్నాను, *నీ భవిష్యత్తు, నీ గతం వలన కానీ, నీ వర్తమానం వలన కానీ నిర్ణయింపబడదు!*

నూతనమైన మనస్తత్వమును పొందుకొనండి. దేవునికి సమస్తమును సాధ్యమేనని నమ్మండి. (లూకా 18:27) మానవుని కొన్ని విషయములు అసాధ్యమే కానీ మనం చూస్తున్న ప్రతిదానిని శూన్యంలో నుండి సృజించిన దేవున్ని మనం స్తుతిస్తున్నాము (హెబ్రీయులకు 11:3). నీ శూన్యాన్ని ఆయనకిచ్చి అందులో ఆయన పనిని చూడండి. ఆయనకు అవసరమైనదల్లా ఆయనలో నీ విశ్వాసం, నీవు నమ్మవలెనని కోరుతున్నాడు. మిగిలినది ఆయన చేస్తాడు.

## చూచుటకు కన్నులు<br>వినుటకు చెవులు

**యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును వాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును. యెహోవా ఆత్మ జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ తెలివిని యెహోవాయెడల భయభక్తులను పుట్టించు ఆత్మ అతనిమీద నిలుచును. యెహోవా భయము అతనికి ఇంపైన సువాసనగా ఉండును...**

**యెషయా 11:1-3**

మన సహజ కన్నుల దృష్టినిబట్టి మనం న్యాయంగా తీర్పు తీర్చలేము. మనం “చూచుటకు ఆత్మ కన్నులకు” మరియు “వినుటకు ఆత్మీయ చెవులను” కలిగియుండవలసియున్నది.

లోకం ఏమి చెప్పుచున్నదో కాదుగానీ, ఆత్మ ఏమి చెప్పుచున్నదో మనం వినవలసియున్నది. ఇతరుల గురించి గాదుగాని—దేవున్ని నీ భవిష్యత్తు గురించి మాట్లాడనివ్వు.

ఇశ్రాయేలీయులు ఎల్లప్పుడు పరిస్థితులనే చూశారు, వాటి గురించే మాట్లాడుకునేవారు, మోషే చేతి ద్వారా దేవుడు వారిని ఐగుప్తు నుండి బయటకు తీసుకునివచ్చాడు. అతని ద్వారా వారితో వాగ్ధానభూమిని గురించి మాట్లాడాడు, వారు ఎక్కడవుండేవారు—అన్న విషయం గురించి కాక—ఎక్కడికి వెళ్తున్నాము అను దానిపై వారు తమ దృష్టినుంచాలని ఆయన కోరుకున్నాడు. వారి తప్పుడు అభిప్రాయాలను వివరించే కొన్ని వాక్యభాగాలను మనం చూద్దాం.

## సమస్య ఏమిటి?

**మరియు ఇశ్రాయేలీయులందరు మోషే అహరోనులపైని సణుగుకొనిరి. ఆ సర్వసమాజము—అయ్యో ఐగుప్తులో మేమేల చావలేదు? ఈ అరణ్యమందు మేమేల చావలేదు? మేము కత్తివాత పడునట్లు యెహోవా మమ్మును ఈ దేశములోనికి ఏల తీసికొనివచ్చెను? మా భార్యలు మా పిల్లలు కొల్లపోవుదురు; తిరిగి ఐగుప్తుకు వెళ్ళుట మాకు మేలుకాదా? అని వారితో అనిరి.**

**సంఖ్యాకాండము 14:2,3**

ఈ వాక్యభాగమును జాగ్రత్తగా గమనించమని నేను మిమ్మును ప్రోత్సహించుచున్నాను. ఈ ప్రజలు ఎంత వ్యతిరేక స్వభావము కలిగివున్నారో గమనించండి. ఫిర్యాదు చేస్తారా, సులువుగా వదిలివేయుటకు సిద్ధపడి, వాగ్ధాన భూమిలోనికి అరణ్యము గుండా వెళ్ళుటకు బదులుగా వారు తిరిగి బంధకములలోనికి వెళ్ళవలెనని ఇష్టపడుతున్నారు.

*నిజానికి వారికి సమస్యలేదు. వారే సమస్యవలె ఉన్నారు.*

## చెడు తలంపులు, చెడు ఉద్దేశ్యాలనిస్తాయి

**ఆ సమాజమునకు నీళ్లు లేకపోయినందున వారు మోషే అహరోనులకు విరోధముగా పోగైరి.**

**జనులు మోషేతో వాదించుచు—అయ్యో మా సహోదరులు యెహోవా ఎదుట చనిపోయినప్పుడు మేమును చనిపోయినయెడల ఎంతో మేలు. అయితే మేమును మా పశువులును ఇక్కడ చనిపోవునట్లు ఈ అరణ్యములోనికి యెహోవా సమాజమును మీరేల తెచ్చితిరి?**

**సంఖ్యాకాండము 20:2-4**

ఇశ్రాయేలీయులు ఎంత మాత్రము దేవునిపై నమ్మికయుంచుటలేదని వారి స్వంత మాటల ద్వారానే చూచుట సులభముగా ఉన్నది. ప్రతి పరిస్థితీ సరిగా లేనందున, వారు మొదలుపెట్టక మునుపు ఓడిపోయామని వారు నిర్ణయించుకున్నారు. తప్పుడు మనస్తత్వము నుండి వచ్చు అభిప్రాయమును వారు చూపించుచున్నారు.

చెడు తలంపులు, చెడు ఉద్దేశ్యాలనిస్తాయి.

## కృతజ్ఞతా భావన లోపము

**వారు ఎదోముదేశమును చుట్టి పోవలెనని హోరు కొండనుండి ఎఱ్ఱసముద్ర మార్గముగా సాగినప్పుడు మార్గాయాసముచేత జనుల ప్రాణము సొమ్మసిల్లెను (నిరాశపొంది, నిస్పృహతో నిండెను).**

**కాగా ప్రజలు దేవునికిని మోషేకును విరోధముగా మాటలాడి—ఈ అరణ్యములో చచ్చుటకు ఐగుప్తులోనుండి మీరు మమ్ము నెందుకు రప్పించితిరి? ఇక్కడ ఆహారము లేదు, నీళ్లులేవు, చవిసారములు లేని యీ అన్నము మాకు అసహ్యమైనదనిరి**

**సంఖ్యాకాండము 21:4-5**

ఇంతకు మునుపు వాక్యభాగములలో మనం చూసిన చెడు ఉద్దేశ్యముతో పాటుగా ఇశ్రాయేలీయులలోని కృతజ్ఞతా లోపమునకు ఋజువును మనం ఈ వాక్యభాగంలో చూస్తున్నాం. ఇశ్రాయేలీయులు తాము ఎక్కడినుండి వచ్చాము మరియు తాము వెళ్ళు స్థలమునకు ఎంత దూరంలో ఉన్నాము అను విషయమును ఆలోచించకుండా ఉండలేకపోయారు.

వారు తమ పితరుడైన అబ్రాహామును గూర్చి ఆలోచించుట వారికి సహాయపడగలదు. ఆయన తన జీవితంలో కొన్ని నిరాశపూరిత అనుభవముల నుండి వెళ్ళియున్నాడు. కానీ అతను వాటిని తన భవిష్యత్తును వ్యతిరేకంగా ప్రభావితము చేయనివ్వలేదు.

## కలహముతో జీవితం లేదు

**అప్పుడు అబ్రాము పశువుల కాపరులకును, లోతు పశువుల కాపరులకును కలహము పుట్టెను. ఆ కాలమందు కనానీయులు పెరిజ్జీయులు ఆ దేశములో కాపురముండిరి.**

**కాబట్టి అబ్రాము—మనము బంధువులము గనుక నాకు నీకును, నా పశువుల కాపరులకు నీ పశువుల కాపరులకును కలహముండకూడదు.**

**ఈ దేశమంతయు నీ యెదుటనున్నదిగదా, దయచేసి నన్ను విడిచి వేరుగా నుండుము, నీవు ఎడమతట్టుకు వెళ్ళిన యెడల నేను కుడి తట్టుకును, నీవు కుడి తట్టునకు వెళ్ళిన యెడల నేను ఎడమ తట్టునకు వెళ్లుదునని లోతుతో చెప్పగా.**

**లోతు తన కన్నులెత్తి యోర్దాను ప్రాంతమంతటిని చూచెను. యెహోవా సొదొమ గొమొఱ్ఱా అను పట్టణములను నాశనము చేయకమునుపు సోయరుకు వచ్చువరకు అదంతయు యెహోవా తోటవలెను ఐగుప్తు దేశమువలెను నీళ్లుపారు దేశమైయుండెను.**

**కాబట్టి లోతు తనకు యోర్దాను ప్రాంతమంతటిని ఏర్పరచుకొని తూర్పుగా ప్రయాణము చేసెను. అట్లు వారు ఒకరికొకరు వేరైపోయిరి.**

**ఆదికాండము 13:7-11**

కలహములో నివసించుటలోని అపాయములు అబ్రాహామునకు తెలిసేయున్నవి. కాబట్టి అతను లోతుతో తాము వేరు పడవలసియున్నదని చెప్పాడు. ప్రేమలో నడచునట్లుగా, మరియు భవిష్యత్తులో వారి మధ్య కలహముండకుండునట్లుగా, అబ్రాహాము తన సహోదరుని కుమారుడైన లోతు తను ఏ లోయలో నివసిస్తాడో మొదట కోరుకొనుమన్నాడు. లోతు ఉత్తమమైనదానిని కోరుకున్నాడు—యోర్దాను లోయను—వారు వేరైపోయినారు.

అబ్రాహాము అతనిని ఆశీర్వదించువరకు లోతు ఏమి కలిగియుండలేదని మనము జ్ఞాపకము చేసుకొనవలెను. అబ్రాహాము కలిగియుండవలసిన ఉద్దేశ్యమును గూర్చి ఆలోచించండి, కానీ అబ్రాహాము అలా ఎంచుకొనలేదు! తాను సరిగా ప్రవర్తించినట్లయితే, దేవుడు తన గురించి శ్రద్ధతీసుకుంటాడని అతనికి తెలుసు.

## నీ కన్నులెత్తి చూడుము

**లోతు అబ్రామును విడిచి పోయినతరువాత యెహోవా—ఇదిగో నీ కన్నులెత్తి నీవు ఉన్నచోటనుండి ఉత్తరపుతట్టు దక్షిణపుతట్టు, తూర్పుతట్టు, పడమరతట్టును చూడుము, ఎందుకనగా నీవు చూచుచున్న యీ దేశమంతటిని నీకును నీ సంతానమునకును సదాకాలము ఇచ్చెదను.**

**ఆదికాండము 13:14,15**

అబ్రాహాము తన సహోదరుని కుమారుని నుండి వేరైపోయిన తర్వాత పరిస్థితులు కొంచెంగా మాత్రమే కోరుకొనతగినవిగా ఉన్నప్పటికీ, దేవుడు అతనికి తనున్న ప్రదేశం నుండి దేవుడు అతనిని తీసుకెళ్ళదలచిన ప్రదేశమునకు "కన్నులెత్తి" చూడమన్నట్లు ఈ వాక్యభాగంలో స్పష్టంగా చెప్పుచున్నది.

అబ్రాహాము తన పరిస్థితిని గురించి మంచి ఉద్దేశ్యము కలిగియున్నాడు మరియు దాని ఫలితంగా సాతాను దేవుని ఆశీర్వాదము అతని నుండి దూరంగా ఉంచలేకపోయినాడు. వేరుపడుటకు ముందు అతను అనుభవించిన స్వాస్థ్యముకంటే దేవుడు అతనికి ఎక్కువగా దయచేసినాడు, ప్రతి విధముగానూ గొప్పగా ఆశీర్వదించినాడు.

భవిష్యత్తు యొక్క సాధ్యములవైపు అనుకూలపథములో చూస్తూ లేనివాటిని ఉన్నవాటిగా పిలుచుట ప్రారంభించమని మిమ్మును ప్రోత్సాహిస్తున్నాను. నీ భవిష్యత్తును గురించి ఆలోచిస్తూ వాటిని గురించి అనుకూలంగా మాట్లాడండి, దేవుడు మీ హృదయములలో ఉంచిన దానిప్రకారము మాట్లాడండి కానీ, మీ జీవితముగా గడిచిన సందర్భాలనుగురించి లేక ప్రస్తుతం జరుగుతున్న సందర్భాలను గురించి మాట్లాడకండి.

అధ్యాయము

17

# “నాకు బాధ్యత తీసుకోవడం ఇష్టం లేదు ఎవరైనా నాకు బదులుగా చేయండి.”

## అరణ్య మనస్తత్వము # 2

# "నాకు బాధ్యత తీసుకోవడం ఇష్టం లేదు ఎవరైనా నాకు బదులుగా చేయండి."

అధ్యాయము

17

## అరణ్య మనస్తత్వము # 2

*తెరహు తన కుమారుడగు అబ్రామును, తన కుమారుని కుమారుడు, అనగా హారోను కుమారుడగు లోతును, తను కుమారుడగు అబ్రాము భార్యయయిన శారయి అను తన కోడలిని తీసికొని కనానుకు వెళ్లుటకు కల్దీయుల ఊరను పట్టణములో నుండి వారితోకూడా బయలుదేరి హారాను మట్టుకు వచ్చి అక్కడ నివసించిరి.*

ఆదికాండము 11:31

బాధ్యత అనేది తరచుగా దేవుని యొక్క సామర్థ్యతకు మన ప్రతిస్పందనగా వివరించబడుతుంది. బాధ్యత కలిగియుండుట అంటే దేవుడు మనముందు ఉంచిన అవకాశములకు ప్రతిస్పందించుట.

అబ్రాహాము యొక్క తండ్రికి దేవుడు ఒక బాధ్యతనిచ్చాడు, ఆయన యొక్క సామర్థ్యతకు ప్రతిస్పందించే ఒక అవకాశమిచ్చాడు. ఆయన, అతని యెదుట కనాను వెళ్ళు అవకాశమును పెట్టినాడు. కానీ చివరివరకు దేవునితో వెళ్ళుటకు బదులుగా అతను హారానులో ఆగి, స్థిరపడుటకు నిర్ణయించుకొనినాడు.

దేవుడు మొదటగా మనతో మాటలాడి, ఏదైనా చేయుటకు అవకాశం ఇచ్చినప్పుడు ఉత్సాహపడుట అనునది చాలా సులభం, కానీ, ...మనం ప్రారంభించినదానిని అనేక సార్లు ముగించము. ఎందుకంటే అనందంలో ఉత్సాహంతో పాటుగా ఇంకా ఎన్నో మిళితమైయున్నాయని మనం దిగిన తర్వాత గ్రహిస్తాము.

చాలా క్రొత్త సాహసకార్యాలు ఉత్తేజభరితంగా ఉంటాయి ఎందుకంటే అవి క్రొత్తవి గనుక. ఉత్సాహం ఒక వ్యక్తిని కొంత దూరం మోసుకెల్తుంది. కానీ అది అతనిని చివరి గీత వరకు తీసుకెళ్ళదు.

బైబిలులో తెరహు ఏమి చేశాడని చెప్తుందో, దానిని అనేక మంది విశ్వాసులు చేస్తారు. వారు ఒక ప్రదేశంలో ప్రారంభించి, అదే దారిలో ఎక్కడో ఒక చోట స్థిరపడిపోతారు. వారు అలసిపోతారు లేక విసిగిపోతారు, వారు తమ పనిని పూర్తిచేయవలెననుకుంటారు, కానీ ఆ పనితో పాటు వచ్చే బాధ్యతను వారు నిజంగా ఇష్టపడరు. వేరే ఎవరైనా దానిని తమ కొరకు చేసేటట్లయితే, వారు మహిమను తీసుకొనుటకు ఇష్టపడతారు, కానీ అది ఆ విధంగా పనిచేయదు.

## వ్యక్తిగత బాధ్యత ప్రాతినిధ్యం కాలేదు

**మరునాడు మోషే ప్రజలతో—మీరు గొప్ప పాపము చేసితిరి గనుక యెహోవా యొద్దకు కొండయెక్కి వెళ్లుదము; ఒకవేళ మీ పాపమునకు ప్రాయశ్చిత్తము చేయగలనేమో అనెను. అప్పుడు మోషే యెహోవాయొద్దకు తిరిగి వెళ్లి- అయ్యో యీ ప్రజలు గొప్ప పాపము చేసిరి; వారు బంగారు దేవతను తమకొరకు చేసికొనిరి. అయ్యో నీవు వారి పాపమును ఒకవేళ పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములో నుండి నా పేరు తుడిచివేయుమని బతిమాలుకొనుచున్నాననెను.**

**నిర్గమకాండము 32:30-32**

ఇశ్రాయేలీయులు ఏ విషయంలోనూ బాధ్యత తీసుకొనుటకు ఇష్టపడరని నా అధ్యయనంలోనూ, పఠనంలోనూ నేను గమనించాను. మోషే వారి కొరకు ప్రార్థనలు చేశాడు, వారికొరకు దేవుని అడిగాడు, వారు తమకు తాముగా సమస్యలో పడినప్పుడు వారికి బదులుగా కూడా అతనే పశ్చాత్తాపపడినాడు. (నిర్గమకాండము 32:1-14)

చిన్నబిడ్డకు ఏ బాధ్యతావుండదు, కానీ బిడ్డ ఎదిగే కొలది, అతను ఎక్కువగా బాధ్యత తీసుకొనవలసివున్నది. తల్లిదండ్రుల యొక్క ముఖ్యమైన పాత్ర ఏమిటంటే బాధ్యతలను అంగీకరించుట, వారి బిడ్డలకు బోధించుట దేవుడు తన బిడ్డలకు ఇదే విషయం నేర్పించవలెనని కోరుతున్నాడు.

దేవుడు పూర్ణసమయం పరిచర్యలో ఉండు అవకాశమును నాకు ఇచ్చినాడు—రాష్ట్రవ్యాప్తంగా రేడియోలోను, టెలివిజన్‌లోనూ ఆయన వాక్యం బోధించుట—సంయుక్త రాష్ట్రాలలోనూ మరియు ఇతర రాష్ట్రాలలోనూ సువార్త ప్రకటించుటకును, కానీ చాలా మందికి తెలియని ఒక బాధ్యత ఈ పిలుపు ప్రక్కనవున్నదన్న విషయమై నేను మీకు నిశ్చయతనివ్వగలను. చాలా మంది పరిచర్య అనునది నిరంతర ఆత్మీయ సంఘటన కనుక తాము పరిచర్యలో ఉండగోరుతున్నామని చెప్తారు.

చాలాసార్లు మా సంస్థలో ఉద్యోగం కొరకు అడుగువారు తాము క్రైస్తవ పరిచర్యలో భాగమగుటకు తమకు సంభవించే గొప్ప విషయాలలో ఒకటిని తలంచుతారు. తర్వాత, ఇతర ప్రదేశములలో వలెనే ఇక్కడ కూడా పనిచేయవలసివున్నదని గ్రహిస్తారు. వారు అక్కడకు సమయానికి వచ్చి, సమయానికి వెళ్ళవలసియుంటుంది. అధికారం క్రింద పనిచేయవలసివుంటుంది. రోజువారీ కార్యక్రమాలు పాటించవలసివుంటుంది, మొదలైనవి. ఎవరైనా మా కొరకు పనిచేయవలెనని కోరుకుంటున్నామని చెప్పినట్లయితే, నేను వారితో మేము ఎప్పుడూ "హల్లెలూయ" అని పాడుతూ రోజంతా తీరికగా గడిపేయము—మేము

పనిచేస్తాము, మేము కష్టపడి పనిచేస్తాము అని చెప్తాను. మేము పరిపూర్ణతలోనికి నడచి మేము అద్భుతంగా చేయగలిగినది చేస్తాము.

పరిచర్యలో పనిచేయుట గొప్ప అవకాశమే, కానీ ఎప్పుడైతే ఉత్సాహం అణగారిపోయినప్పుడు మేము వారి నుండి మరి హెచ్చైన స్థాయి బాధ్యతలు ఆశిస్తున్నామని వారు కనుగొనాలన్న విషయాన్ని క్రొత్తగా పనిచేసేవారికి చెప్పాలనుకుంటున్నాను.

## చీమల యొద్దకు వెళ్ళండి!

**సోమరి, చీమలయొద్దకు వెళ్ళుము, వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము. వాటికి న్యాయాధిపతి లేకున్నను, పై విచారణకర్త లేకున్నను, అధిపతి లేకున్నను అవి వేసవికాలమందు ఆహారము సిద్ధపరచుకొనును, కోతకాలమందు ధాన్యము కూర్చుకొనును.**

**సోమరీ ఎందాక నీవు పండుకొనియుందువు? ఎప్పుడు నిద్రలేచెదవు? ఇక కొంచెము నిద్రించెదనని కొంచెము కునికెదనని, కొంచెముసేపు చేతులు ముడుచుకొని పరుండెదనని నీవనుచుందువు. అందుచేత దోపిడిగాడు వచ్చునట్లు దారిద్ర్యము నీయొద్దకు వచ్చును, ఆయుధధారుడు వచ్చునట్లు లేమి నీయొద్దకు వచ్చును.**

**సామెతలు 6:6-11**

ఇశ్రాయేలీయులు పదకొండు రోజుల ప్రయాణమును నలువది సంవత్సరములు చేసి అరణ్యములో ఉంచిన విషయాలలో ఒకటి వారి సోమరి మనస్తత్వము.

మన శ్రద్ధ చీమపై చూపించమని సామెతలలోని ఈ వాక్యభాగం చదువుట నాకిష్టము, ఈ చీమకు గాని దాని కుటుంబమునకు కానీ న్యాయాధిపతిగానీ, పై విచారణకర్త గానీ లేరు.

తమను ఎవరైనా ఎల్లప్పుడూ ముందుకుతోస్తూ ఉండవలెనన్న మనుష్యులు ఎప్పటికీ ఏ గొప్ప విషయం చేయలేరు. ఇతరులు గురించి తక్కువగా ఆలోచించేవారు ఏది సరైనదో దానిని చేస్తారు. మనలో మనము కదలిక కలవారం అయివుండవలెను కానీ మనకు వేరుగా లేదు. దేవుడు సమస్తము చూచుచున్నాడనియు. ఆయన మనలను చేయమనినది మనము చేసినప్పుడు ఆయనే మనకు బహుమానము దయచేయునని మనము తెలుసుకొని, ఆయన ఎదుట మన జీవితములను జీవించవలసియున్నది.

ఈ బైబిలు వచనము యొక్క అర్థము, చాలామంది పిలువబడినారు లేక దేవుని కొరకు ఏదైనా చేయుటకు అవకాశం దయచేయబడినవారు. కానీ చాలా కొద్దిమంది మాత్రమే ఆ

బాధ్యత తీసుకొనుటకు ఇష్టపడి ఆ పిలుపునకు జవాబివ్వదలిచారు అని ఒక బైబిలు బోధకుడు చెప్పుట నేను విన్నాను.

నేను ఇంతకు ముందు అధ్యాయంలో చెప్పినట్లుగా, చాలామంది కోరుకుంటారు కానీ, వెన్నెముక కలిగివుండరు. "అరణ్య మనస్తత్వము" కలిగినవారు అన్ని కలిగివుండాలనుకుంటారు కానీ ఏమి చేయరు.

## అనేకులు పిలువబడిరి కొందరే ఏర్పరచబడిరి

**"కాగా పిలువబడినవారు అనేకులు, ఏర్పరచబడినవారు కొందరే."**

**మత్తయి 22:14**

ఒకసారి బైబిల్ భోధకులు ఒకరు అనేకమందికి ప్రభువు పనిచేయు అవకాశము కలిగియుంటారని చెప్పడం విన్నాను, కానీ ఆ పిలుపుకు స్పందించటానికి కొందరు మాత్రమే అంగీకారంగా ఉంటారు.

నేను ముందటి అధ్యాయంలో ప్రస్తావించినట్లుగా అనేకమంది ప్రజలు వెన్నెముక కాక ఇష్టపడే ఎముకను కలిగియుండాలని ఆశిస్తారు. అరణ్యమనస్తత్వముగల వారు సమస్తమును కలిగియుండాలనుకుంటారుగానీ దేనిని చేయరు.

## లేచి వెళ్ళుము!

**యెహోవా సేవకుడైన మోషే మృతినొందిన తరువాత, యెహోవా నూను కుమారుడును మోషే పరిచారకుడునైన యెహోషువకు ఈలాగు సెలవిచ్చెను—నా సేవకుడైన మోషే మృతినొందెను. కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యోర్దానునది దాటి నేను ఇశ్రాయేలీయులకిచ్చుచున్న దేశమునకు వెళ్లుడి. నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను.**

**యోహోషువా 1:1-3**

మోషే చనిపోయాడని, అతని స్థానము యెహోషువా తీసుకుని ప్రజలు యోర్దాను నుండి వాగ్దాన భూమికి నడిపించవలెననియు దేవుడు యెహోషువాతో చెప్పినప్పుడు, ఈ క్రొత్త బాధ్యత యెహోషువాకు చాలా ఉన్నతమైనదైయున్నది.

మన ఆత్మీయ స్వాస్థ్యము పొందగోరుచున్నప్పుడు ఇదే విషయం మనకు సత్యమైయున్నది.

మన బాధ్యతను మనం గంభీరంగా స్వీకరించుటకు ఇష్టపడక పోయినట్లయితే, నీవు నేను దేవుని అభిషేకము క్రింద నిలచి, పరిచర్యచేసే భాగ్యమును ఎప్పటికీ పొందలేము.

## ఇదే అనుకూల సమయం

**గాలిని గురుతుపట్టువాడు విత్తడు, మేఘములను కనిపెట్టువాడు కోయడు**

ప్రసంగి **11:4**

1993లో దేవుడు మేము టి.వి పరిచర్యలోనికి వెళ్ళవలెనని నాకు, డేవ్‌కు చూపించినప్పుడు, ఆయన "నేను టెలివిజన్ పరిచర్యకు అవకాశం ఇచ్చియున్నాను, కానీ మీరు ఈ అవకాశం ఇప్పుడు తీసుకొనకపోయినట్లయితే, అది మరలా మీకెన్నడూ కలుగదు" అని చెప్పాడు బహుశా, ఆ అవకాశం కేవలం ఆ నిర్ధిష్టమైన సమయం కొరకే అని దేవుడు చెప్పక పోయినట్లయితే మేము ఆలస్యము చేసివుండేవారము. చివరకు మేము సౌఖ్యమైన స్థితిలో ఉన్నాము.

తొమ్మిది సంవత్సరాలు, మేము "లైఫ్ ఇన్ ద వర్డ్ మినిస్ట్రీస్" స్థాపించు ప్రక్రియలోనే ఉన్నాము. ప్రస్తుతం హఠాత్తుగా దేవుడు అనేక మంది ప్రజలను చేరు అవకాశమును, ఇస్తున్నాడు. దానిని మేము పూర్ణ హృదయముతో చేయాలనుకున్నాము. ఏదేమైనా, దానిని చేయు క్రమంలో మేము మా సౌఖ్యమైన స్థితిని విడచి క్రొత్త బాధ్యతను తీసుకొనవలసియున్నది.

ప్రభువు తన ప్రజలను ఏదైనా చేయమని అడిగినప్పుడు "అనుకూల సమయం"నకై ఎదురుచూచుచున్న శోధన ఒకటి ఉంటుంది (అపొస్తలుల కార్యములు 24:25). అది ఏ విధమైన వెలలేనిది చాలా కష్టమైనది గనుక వెనుకకులాగు ఉద్దేశ్యము ఎల్లప్పుడూ ఉంటుంది.

బాధ్యత విషయమై ఏ భయము లేని వ్యక్తిగా మీరుండవలెనని మిమ్మును ప్రోత్సహించుచున్నాను. అవరోధాలను ఎదుర్కొనుటలో నీవు బలమును కట్టుకొనగలవు. నీవు కేవలం సులభమైన దానినే చేస్తున్నట్లయితే, ఎల్లప్పుడూ బలహీనుడవుగానే ఉండిపోతావు.

మనం బాధ్యత కలిగిన వారుగా ఉండాలని ఆయన ఇచ్చు ప్రతిదాని విషయమై శ్రద్ధ తీసుకోవాలని దేవుడు నిన్ను కోరుతున్నాడు. మంచి ఫలము ఫలింపచేయునది ఏదైనా చేయవలెనని, ఆయన మనకు ఇచ్చిన తలంపులు మరియు బహుమతులను మనకు ఉపయోగించకపోయినట్లయితే, ఆయన మనలో ఉంచిన వాటిపట్ల మనము బాధ్యత కలిగివుండనట్లే.

## సిద్ధపడివుండుడి

**ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు గనుక మెలకువగా (మీ ధ్యాసనుంచుడి, హెచ్చరిక కలిగియుండి ఉత్సాహముగా)ఉండుడి.**

**మత్తయి 25:13**

యజమానుని రాక కొరకు ఎదురుచూచునప్పుడు మనం ఏమిచేస్తూ ఉండవలెనో బైబిలులోని మత్తయి 25వ అధ్యాయం చెప్పుచున్నది.

మొదటి 12 వచనములు మనకు పదిమంది కన్యకలను చూపిస్తున్నది. ఐదుగురు బుద్ధిలేనివారు, ఐదుగురు బుద్ధిగలవారు. బుద్ధిలేనివారు ఆయన వచ్చినప్పుడు ఎదుర్కొనుటకు తాము సిద్ధపడియన్నామని నిశ్చయత కలిగివుండునట్లు అదనంగా ఏమి చేయదలంచలేదు. తాము చేయగలిగినంత తక్కువ వారు కష్టపడ్డారు. వారు అదనపు మైలు వెళ్ళటానికి ఇష్టపడలేదు గనుక వారి దివిటీలకు సరిపోయినంత నూనె మాత్రమే తీసుకున్నవారు. బుద్ధిగల కన్యకలు, ఏదేమైన వారు చేయవలసినదానికంటే ఎక్కువగా వెళ్ళారు. ఎక్కువసేపు వేచివుండుటకు తగిన అదనపు నూనెను వారు తీసుకొనినారు.

పెండ్లి కుమారుడు వచ్చినప్పుడు, బుద్ధిలేనివారు తమ దివిటీలు ఆరిపోవుట కనుగొన్నారు మరియు బుద్ధిగలవారిని తమ నూనెలోనుండి కొంత ఇమ్మని కోరినారు. సామాన్యంగా ఇదే పరిస్థితి కలుగుతుంది. సోమరిగా మరియు ఆలస్యము చేస్తూ ఉండేవారు కష్టపడి పనిచేస్తూ, బాధ్యత తీసుకునేవారి కొరకు మాత్రమే కాక తమ కొరకును పనిచేయమని కోరుతారు.

## నీకు ఇవ్వబడినదానిని ఉపయోగించు

**...సోమరివైన చెడ్డ దాసుడా, ...**

**మత్తయి 25:26**

తమ యజమానికి చెందిన తలాంతులు ఇవ్వబడిన ముగ్గురు దాసులగురించి యేసు చెప్పిన ఉపమానము మత్తయి 25 నందు పొందుపరచబడియున్నది. తరువాత ఆ యజమానుడు తాను దాసులకిచ్చిన వాటిని వారు మంచి శ్రద్ధతీసుకుంటారని ఆశిస్తూ దేశాంతరము వెళ్ళిపోయెను.

ఐదు తలాంతులు ఇవ్వబడిన వ్యక్తి వాటిని ఉపయోగించుకొనినాడు. అతను వాటితో వ్యాపారము చేసి మరి ఐదు తలాంతులు సంపాదించాడు. రెండు తలాంతులు ఇవ్వబడినవాడు అలానే చేశాడు. కానీ ఒక తలాంతు ఇవ్వబడినవాడు భయంతో నిండినాడు గనుక వాడు

భూమి త్రవ్వి దానిని పూడ్చివేసినాడు. వాడు ముందుకు వచ్చి ఏదైనా చేయుటకు భయపడ్డాడు. వాడు బాధ్యత తీసుకొనుటకు భయపడినాడు.

యజమాని వచ్చినప్పుడు, తాను వారికి ఇచ్చిన వాటితో వ్యాపారము చేసిన ఇద్దరు సేవకులను అతను మెచ్చుకున్నాడు. కానీ తన తలాంతును పూడ్చిపెట్టి, దానితో ఏమి చేయనివానిని “సోమరివైన చెడ్డ దాసుడా” అని అన్నాడు మరియు ఆ తలాంతును వానియొద్దనుండి తీసివేసి పది తలాంతులు గలవానికి ఇవ్వమని చెప్పాడు మరియు ఆ చెడ్డ దాసుని కఠినంగా శిక్షింపమని చెప్పాడు.

నీలో దేవుడువుంచిన సామర్థ్యముతో నీవు చేయగలిగిన సమస్తమును చేయుచు ప్రతిస్పందించమని నేను మిమ్మును ప్రోత్సహించుచున్నాను. దానిద్వారా యజమాని వచ్చినప్పుడు, ఆయన నీకిచ్చినదేకాక మరిఎక్కువగా ఆయనకు నీవు ఇవ్వగలవు.

*మనము మంచి ఫలములు ఫలించుట దేవుని చిత్తమైయున్నదని బైబిలు స్పష్టంగా చూపించుచున్నది.* (యోహాను 15:16)

## చింతను విడువండి, బాధ్యతను కాదు

**దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి. ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి.**

**1 పేతురు 5:6,7**

బాధ్యతను గూర్చి భయపడకుడి, మీ చింతను విడువుట నేర్వండి, మీ బాధ్యతను కాదు. కొంతమంది దేనికి చింతించకుండుట నేర్చుకుంటారు. “చింతను విడుచుటలో” నిపుణులైన వారు చాలా సౌఖ్యంగా ఉంటారు, అలానే వారు తమ బాధ్యతను కూడా విడిచిపెడతారు.

సవాలుగా కనిపిస్తున్న దానినుండి పారిపోవుటకు కాక నీ ముందున్న దానిని చేయుటకు నీ మనస్సును స్థిరపరచుకోండి.

నీవు దేవుని అడిగిన ప్రతిదీ దేవుడు నీకు ఇచ్చినప్పుడు, ఆ ఆశీర్వాదముతో పాటు బాధ్యత కూడా ఉంటుందని ఎల్లప్పుడూ జ్ఞాపకము చేసుకొనుడి. నీవు ఒక గృహం లేక కారును కొనినట్లయితే, దానిని నీవు జాగ్రత్త చేసుకొనవలెనని దేవుడు కోరుతున్నాడు, నీ మనస్సును, నీ అనుభూతులను, సోమరియైన దురాత్మలు ఎదుర్కొనవచ్చును కానీ, నీవు క్రీస్తు మనస్సును కలిగియున్నావు. నీవు ఖచ్చితంగా సాతాను మోసమును గ్రహించి, వాటిని

అణచివేసి, నీకు సరియైనదని తెలిసిన దానిని చేయగలవు. ఏదైనా సులభమైన దానిని అడిగి దానియెడల బాధ్యత కలిగియుండుట అనునది వ్యక్తిత్వమును అభివృద్ధి చేయుటలో భాగమైయున్నది.

మేము అలసట తీర్చుకొనునట్లు, ప్రార్థించునట్లు, చదువుకొనునట్లు ఒక ఇల్లు కొనవలెనని నా భర్తను అడుగుటకు ప్రయత్నించిన సమయములు నాకు జ్ఞాపకం వచ్చుచున్నవి. “వీటన్నిటి నుండి దూరంగా ఉండు” ప్రదేశము. అది ఎంత అద్భుతముగా ఉంటుందో, మా పిల్లలు మరియు మనవళ్ళు, మనవరాళ్ళు ఎంతగా ఆనందిస్తారో, అంతేకాకుండా మేము మా అధికారులతో అక్కడ నాయకుల సమావేశాలు జరిపి ప్రార్థనలో ఆనందకరమైన సమయమును ఎలా గడపగలమో నేను ఆయనతో చెప్పాను.

అది చాలా బాగుంది, అది నా ఉద్రేకాలకు నచ్చింది కానీ మేము చేయవలసిన ప్రతి పనికీ మేము శ్రద్ధ చూపించవలసివున్నదని డేవ్ చెప్తూ ఉన్నాడు. మేము అప్పటికే ఎంత తీరికలేకుండా ఉన్నామో, మరియొక గృహమునకు బాధ్యత వహించలేమనియు అతను నాకు గుర్తుచేశాడు. అతను నాకు పెరటి సంరక్షణ, ఇంటి సంరక్షణ మరియు జీతాలు మొదలైనవాటి గురించి చెప్పాడు. ఇంకా అతను మేము వేరొక గృహమును కొనే బాధ్యత తీసుకునే బదులు ఒక స్థలమును అద్దెకు తీసుకొనుట మంచిదని చెప్పాడు.

నేను ఈ విషయానికి ఉద్రేకపూరిత భాగం చూస్తున్నాను. అతను అభ్యాసపూరిత భాగమును చూస్తున్నాడు. మనము ఒక నిర్ణయం తీసుకునే సమయంలో రెండు వైపులా చూడవలసియున్నది. మనం సంతోషపడే భాగమునే కాక, దానికి అవసరమైన బాధ్యత—విషయమును కూడా ఒక గృహం అనునది అందులో సమయం పెట్టగలిగిన వారికి అవసరమైనదైయున్నది, కానీ మాకు సమయం లేదు. నా లోపల నాకు అది తెలుసు, కానీ ఒక సంవత్సరం పాటు నేను డేవ్‌తో దానిని కొనుటను గురించి మాట్లాడుటకు ప్రయత్నించాను.

అతను స్థిరంగా ఉండుటనుబట్టి నేను ఆనందిస్తున్నాను. ఒకవేళ అతను అలా ఉండనట్లయితే, మేము ఖచ్చితంగా ఆ ప్రదేశమును కాని, కొంత కాలమైన తరువాత దానిని అమ్మివేసి ఉండేవారము, ఎందుకంటే అది చాలా పని. ఇలా ఉండగా మా స్నేహితులొకరు ఒక గృహమును కొని మా పని ప్రకారము, అవసరమైనప్పుడు తన అనుమతితో దానిని వారు కొనవచ్చునని చెప్పారు.

నీవు జ్ఞానమును వాడినట్లయితే, దేవుడు నీ అవసరతలను తీర్చుట నీవు కనుగొనగలవు. క్రీస్తు మనస్సుతో పనిచేయువారెవరు ఉద్రేకాలతో పనిచేయరు కానీ జ్ఞానమందు నడుచుకొందురు.

*బాధ్యత కలిగివుండుడి!*

అధ్యాయము

# 18

## "దయచేసి సమస్తం సులువుగా చేయండి, అది మరీ కష్టమైనదైతే నేను చేయలేను!"

అరణ్య మనస్తత్వము # 3

# “దయచేసి సమస్తం సులువుగా చేయండి, అది మరీ కష్టమైనదైతే నేను చేయలేను!”

అధ్యాయము
18

## అరణ్య మనస్తత్వము # 3

*నేడు నేను నీకాజ్ఞాపించు ఈ ధర్మమును గ్రహించుట నీకు కఠినమైనది కాదు, దూరమైనది కాదు.*

ద్వితీయోపదేశకాండము 30:11

మనం ఇంతకు మునుపు చర్చించుకున్న మనస్తత్వమునకు దగ్గరగా ఉన్న తప్పుడు మనస్తత్వమే ఇది, కానీ ఈ పుస్తకములోని ఈ అధ్యాయమునకు తగిన సమస్యను దేవుని బిడ్డల మధ్య ఈ సమస్య కలిగివుందని నేను నమ్ముతున్నాను.

ప్రార్థనా అవసరతలలో నేను ప్రజల నుండి ఎక్కువ శాతం వినినసాకులలో ఇది ఒకటి. తరచుగా, కొందరు నా వద్దకు సలహాకై మరియు ప్రార్థనకై వస్తారు మరియు నేను వారితో దైవవాక్యం ఏమి చెప్తుందో చెప్పినప్పుడు, లేక పరిశుద్ధాత్మ నాతో ఏమి చెప్పినదో చెప్పినప్పుడు “అది సరియైనదని నాకు తెలుసు, దేవుడు నాకు కూడా ఇదే విషయం చూపిస్తున్నాడు. కానీ జాయిస్, అది చాలా కష్టం.”

మనుష్యులు వదలివేయునట్లుగా సాతాను ఈ వాక్యాన్ని వారి మనసులులోనికి ఎక్కించుటకు ప్రయత్నిస్తున్నాడని దేవుడు నాకు చూపించినాడు. కొన్ని సంవత్సరాల క్రితం దేవుడు నాకు ఈ సత్యాన్ని చూపించినప్పుడు, ప్రతిదీ ఎంత కష్టమైనదో చెప్పటం ఆపమని, నేను చేసినట్లయితే విషయాలు చాలా సులువవుతాయని నాకు నిశ్చయతనిస్తూ దేవుడు నాకు సూచించినాడు.

మనం ఏదైనా దూసుకు వెళ్ళి చేయాలనుకున్నప్పటికీ, మనం “అది ఎంత కష్టమైనదో” ఆలోచించుటలోను, మాట్లాడుటలోను చాలా సమయం గడుపుతాము. దానివలన ఆ పని వ్యతిరేకంగా కంటే అనుకూలంగా ఉన్నట్లయితే ఎంత కష్టంగా ఉండేదో అంతకంటే కష్టంగా ముగుస్తుంది.

నేను దేవుని వాక్యం ప్రకారంగా జీవించాలని, ప్రవర్తించాలని నాకు నేనుగా ప్రారంభించి, నేను ప్రస్తుతం ఉన్న పరిస్థితికి దానిని పోల్చుకొనినప్పుడు, నేను ఎల్లప్పుడు “దేవా, నేను నీ మార్గంలో పనిచేయాలనుకుంటున్నాను, కానీ అది చాలా కష్టంగా ఉంది” అని చెప్తుంటాను. ప్రభువు నన్ను ద్వితీయోపదేశకాండము 30:11నకు నడిపించినాడు. అందులో ప్రభువు తన ధర్మమును గ్రహించుట కఠినమైనది కాదని, దూరమైనదని కాదని చెప్పుచున్నాడు.

దేవుని ధర్మములు మనకు ఎందుకు కఠినమైనవికావంటే మనలో శక్తివంతముగా పనిచేయుటకును, మనకు ఆయన అప్పగించిన పనిలో సహాయపడుటకును ప్రభువు తన ఆత్మను మనకు దయచేయును.

## సహాయకుడు

**నేను తండ్రిని వేడుకుందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, (ఆలోచనకర్త, సహాయకుడు, విజ్ఞాపనకర్త, న్యాయవాది, బలపరుచువాడు)అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును.**

**యోహాను 14:16**

దేవుని కృపపై ఆనుకొనకుండా, ఆధారపడకుండా మన స్వంతగా పనులు చేయ ప్రయత్నించినప్పుడు అవి కష్టంగా మారతాయి. జీవితంలో ప్రతిదీ సులభమైనదైతే, మనకు సహాయమునకై పరిశుద్ధాత్ముడు అవసరములేదు. బైబిలు ఆయనను "సహాయకుడు" అని చెప్తుంది. ఆయన మనకు సహాయపడుటకు మనము చేయలేని దానిని మనతో చేయించుటకు మరియు ఆయన లేకుండా కష్టమైనదానిని సులువుగా చేయుటకు మనలో, మనతో ఎల్లప్పుడు ఉన్నాడు.

## సులువైన మార్గము మరియు కష్టమైన మార్గము

**మరియు ఫరో ప్రజలను పోనియ్యగా దేవుడు–ఈ ప్రజలు యుద్ధము చూచునప్పుడు వారు పశ్చాత్తాపపడి ఐగుప్తుకు తిరుగుదురేమో అనుకొని, ఫిలిష్తీయులదేశము సమీపమైనను ఆ మార్గమున వారిని నడిపింపలేదు**

**నిర్గమకాండము 13:17**

దేవుడు నిన్ను ఎక్కడకు నడిపించినా, నిన్ను కాపాడగల సమర్థుడని నీవు నమ్మవచ్చును. మనం సహింపగలిగినంతకంటే ఎక్కువగా ఆయన మనపైకి రానివ్వడు (1 కొరింథీయులకు 10:13) ఆజ్ఞ ఇచ్చిన ప్రతిదానికి, ఆయన చేస్తాడు. మనకు అవసరమైన శక్తి కొరకై నిరంతరం ఆయనపై ఆనుకొనుటను మనం నేర్చుకొనినట్లయితే మనం నిత్యపోరాటంలో జీవించాల్సిన అవసరము లేదు.

నిన్ను ఏదైనా చేయమని దేవుడు అడిగినట్లు నీకు తెలిసినట్లయితే కేవలము అది కష్టమైనందువలన వెనుకడుగు వేయవద్దు. పరిస్థితులు కష్టమైనప్పుడు, ఆయనలో ఎక్కువగా సమయం గడపండి, ఆయనపై ఎక్కువగా ఆనుకుని, ఆయన నుండి ఎక్కువ కృపను పొందుకొనండి (హెబ్రీయులకు 4:16).

ఏ వెల నీవు చెల్లించకుండా నీకు దేవుని నుండి వస్తున్న శక్తియే కృప, దాని ద్వారా నీకు నీవుగా చేయలేని దానిని చేయగలవు. "నేను దీనిని చేయలేను, ఇది చాలా కష్టం" అని నీతో చెప్పు ఆలోచనల విషయమై జాగ్రత్తగా ఉండండి.

కొన్నిసార్లు దేవుడు సులువైన మార్గమునకు బదులుగా మనలను కష్టమైన మార్గంలో నడిపిస్తాడు, ఎందుకంటే ఆయన మనలో ఒక పని జరిపిస్తున్నాడు. జీవితాలలోవన్నీ చాలా సులువైనవైయుండి, మనంతట మనము చేసుకొనగలిగినవైతే, మనకు ఆయనపై ఆనుకొనుటకు ఎలా నేర్చుకోగలము?

ఇశ్రాయేలు ప్రజలను దేవుడు పెద్దదైన, కష్టమార్గంలో నడిపించేవాడు. ఎందుకంటే వారు ఇంకను పిరికివారుగా ఉన్నారు మరియు వారు వాగ్దాన భూమిలో ఎదుర్కొనబోవు యుద్ధములలో వారు పోరాడునట్లుగా వారిని సిద్ధపరుస్తూ వారిలో క్రియ జరిగించుచున్నాడు.

వాగ్దాన భూమిలోనికి ప్రవేశించుట అంటే యుద్ధములు లేకపోవుట అని అనేకులు తలుస్తారు, కానీ అది తప్పు ఇశ్రాయేలీయులు యోర్దాను నది దాటి వాగ్దాన భూమిని స్వతంత్రించుకొనుటకు వెళ్ళినప్పుడు జరిగిన సంఘటనలను గూర్చి మీరు చదివినట్లయితే, వారు ఒక యుద్ధం తరువాత ఒక యుద్ధంలో పోరాడినట్లు చూడగలరు. కానీ వారు ఆ పోరాటములన్నీ దేవుని శక్తితో ఆయన పద్ధతులలో పోరాడి గెలిచారు.

వారికి చిన్నదైన, సులువైన మార్గమున్నప్పటికినీ దేవుడు వారిని పెద్దదైన, కష్టమైన మార్గంలో ఎందుకు నడిపించాడంటే వారు ఆ దేశమును స్వతంత్రించుకొనుటలో పోరాడవలసిన యుద్ధములకు సిద్ధంగా లేరని ఆయనకు తెలియును. వారు శత్రువును చూచినప్పుడు, ఐగుప్తునకు పరుగెడతారని ఆయనకు తెలియును, అందుకే ఆయన ఎవరో వారు తెలుసుకొనునట్లు వారు తమపైతాము ఆధారపడకుండునట్లు వారికి నేర్పుటకై వారిని కష్టమైన మార్గంలో నడిపించాడు.

ఒక వ్యక్తి కష్టసమయములో ఉన్నప్పుడు, అతని మనస్సు వదిలివేయాలని అనుకుంటుంది. మనలను మనసులో ఓడించినట్లయితే, మన అనుభవంలోను తాను మనలను జయించగలనని సాతానుకు తెలుసు కాబట్టి, మనం హృదయం స్థిరపరచుకొని, అలసిపోకుండా, సొమ్మసిల్లకుండా ఉండుట చాలా ప్రాముఖ్యమైయున్నది.

## అలయకయుందుము

**మనము మేలుచేయుటయందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంటకోతుము.**

**గలతీయులకు 6:9**

విసిగిపోవుట, అలసిపోవుట అనేవి మనస్సులో ఆశవదలివేయుటకు సూచించుచున్నవి. మనస్సులో ఆశ వదలివేయవద్దని పరిశుద్ధాత్మ మనతో చెప్పుచున్నాడు, ఎందుకంటే మనము ఆశవదలకయుంటే, మనం తగిన కాలమందు పంటకోస్తాము.

యేసును గూర్చి ఆలోచించండి. బాప్తీస్మము పొంది, పరిశుద్ధాత్మతో నింపబడిన వెంటనే, ఆయన ఆత్మచే అరణ్యములోనికి నడిపింపబడినాడు, అక్కడ పరీక్షింపబడినాడు. అపవాదితో ప్రయత్నింపబడినాడు. ఆయన ఫిర్యాదు చేయలేదు, నిరాశపడి నిస్పృహచెందలేదు. ఆయన వ్యతిరేకంగా ఆలోచించలేదు, మాట్లాడలేదు, ఇది ఎందుకు జరిగింది. అని ఆలోచించుటలో ఆయన అయోమయం చెందలేదు! ఆయన ప్రతి పరీక్షలో విజయవంతంగా గెలిచాడు.

ఆయనయొక్క శ్రమలు మరియు శోధనల మధ్యలో అవి ఎంత కష్టమైనవో ఆలోచిస్తూ మన ప్రభువు నలువది రాత్రులు, పగళ్ళు అరణ్యములో తిరుగలేదు. ఆయన తన పరలోకపు తండ్రినుండి బలాన్ని పొందుకుని దానినుండి విజయవంతముగా బయటకు వచ్చినాడు. (లూకా 4:1-13)

యేసు తన శిష్యులతో ప్రతిదీ ఎంత కష్టమైనదో మాట్లాడుతూ దేశమంతా ప్రయాణము చేయడాన్ని నీవు ఊహించుకొనగలవా? సిలువను మోయుట ఎంత కష్టమైనదో ఆయన చర్చించుటను నీవు ఊహించుకొనగలవా లేక ఆయన ముందున్న పరిస్థితులు ఎంత భయంకరమైనవో. వారి దైనందిన జీవితాలలో వారి పరిస్థితులు సరియైన నివాసము లేక దేశమంత తిరుగుట, వారితలలపై ఏ కప్పు లేకపోవుట, రాత్రుళ్ళు నిద్రపోవుటకు మంచం లేకపోవుట వంటి వాటిని గూర్చి చర్చించుట.

నా స్వంత పరిస్థితులలో నేను సువార్త ప్రకటించుటకు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశమునకు ప్రయాణించుచుండగా, నా పరిచర్యలో మిళితమైయున్న కష్టమైనవాటిని గురించి మేము మాట్లాడకూడదని నేర్చుకున్నాను. ప్రతిసారి ఒక క్రొత్త హోటల్‌లో ఉండుట, తరచుగా బయట తినుట, ప్రతివారాంతంలో వైవిధ్యమైన మంచంపై నిద్రపోవుట, ఇంటికి దూరంగా ఉండుట, క్రొత్తవారిని కలియుట మరియు వెళ్ళబోయే సమయానికి వారితో కలిసిపోవుట ఎంత కష్టమైనవైన విషయాలను గురించి ఫిర్యాదు చేయకూడదని నేర్చుకున్నాను.

నీవు నేను క్రీస్తు మనస్సును కలిగియున్నాము, ఆయనవలె మనము పరిస్థితులను ఎదుర్కొనవలసివున్నది. "వదిలివేయు ఆలోచనను" బట్టికాక విజయవంతమైన ఆలోచన ద్వారా మానసికంగా సిద్ధపడుట.

## శ్రమవెంబడి విజయం వస్తుంది

**క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి.**

**శరీర విషయములలో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలము ఇకమీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక, దేవుని ఇష్టానుసారముగానే నడుచుకొనునట్లు పాపముతో జోలి యిక నేమియులేక యుండును.**

**1 పేతురు 4:1,2**

కష్టవిషయాలు మరియు సమయములద్వారా వెళ్ళుటను గూర్చి ఒక రహస్యమును ఈ వాక్యభాగం మనకు బోధించుచున్నది. ఈ రెండు వాక్యభాగాలకు నా భాషాంతరము ఇది.

"క్రీస్తు తన శరీరమందు ఎలా శ్రమపడ్డాడో, ఏ విధమైన వాటిద్వారా వెళ్ళాడో ఆలోచించండి, అది మీకు మీ శ్రమలగుండా దాటుటకు సహాయపడుతుంది. యుద్ధమునకై మీకు మీరుగా ఆయుధములు ధరించుకొనుడి, క్రీస్తువలె "దేవుని సంతోషపరచుటలో ఓడిపోవుటకంటే నేను సహనంతో భరిస్తాను" అని చెప్పుట ద్వారా గెలుచుటకు మిమ్మును మీరు సిద్ధపరచుకొనుడి. దానియెడల క్రీస్తువంటి మనసు కలిగి, నేను శ్రమపడినట్లయితే, నన్నునేను సంతోషపరచుకొనుటకు ఇకను జీవించను, సులభమైన వాటినే చేయుచు, కష్టమైనవాటినుండి పరుగెత్తను, కానీ నేను నా ఆలోచనలు మరియు శారీరక ఆలోచనలను బట్టి కాక దేవుని చిత్తప్రకారముగా జీవించుటకు సమర్ధుడనవుతాను.

దేవుని చిత్తము చేయు క్రమములో మనము పొందవలసిన శ్రమ "శరీరమందు" పొందవలసియున్నది.

నా శరీరము, నా పరిచర్య జీవిత విధానంలో చేయవలసిన ప్రయాణములకు అనువుగా ఎల్లప్పుడూ ఉండదు. కానీ ఇది నా కొరకైన దేవుని చిత్తమని, నేను అనుసరించవలసియున్నదని నాకు తెలియును. కాబట్టి, దీనిని గూర్చిన సరియైన ఆలోచనతో నాకు నేనుగా ఆయుధములు ధరించుకొనవలసియున్నది, లేకపోతే, నేను ప్రారంభించకముందే నేను ఓడిపోయివుండేదానను.

నీ జీవితంలో ఎవరైనా ఒక వ్యక్తి ఉండి ఉండవచ్చును. అతను చుట్టుప్రక్కల ఉండటం నీకిష్టం లేకపోయినప్పటికీ నీవు ఆ వ్యక్తితో సంబంధం కలిగివుండుట దేవుని చిత్తమని నీకు తెలిసివుండవచ్చు. నీ శరీరం శ్రమపడుతుంది, ఆ వ్యక్తి నీ చుట్టూ ఉండుట నీకు సులువుగా ఉండకపోవచ్చు. కానీ ఆ పరిస్థితిని గురించి సరిగా ఆలోచించుటద్వారా నీవు సిద్ధ పడవచ్చును.

## క్రీస్తుయొక్క సమృద్ధిలోనే స్వసమృద్ధి

**దీనస్థితిలో ఉండ నెరుగుదును, సంపన్న స్థితిలో ఉండనెరుగుదును; ప్రతి విషయములోను అన్ని కార్యములలోను కడుపు నిండియుండుటకును ఆకలిగొని**

**యుండుటకును, సమృద్ధికలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చుకొని యున్నాను.**

**నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను (నాలో అంతరంగ బలము నిచ్చుచున్న అతనిలో నేను ప్రతిదీ సమానంగా చూడగలను, చేయగలను, క్రీస్తు సమృద్ధిలో నేను సమృద్ధిని కలిగియున్నాను)**

**ఫిలిప్పీయులకు 4:12,13**

సరియైన ఆలోచన మనలను యుద్ధమునకై సాయుధులనుగా చేస్తుంది, యుద్ధములోనికి తప్పు ఆలోచనలతో అనునది యుద్ధములోని మొదట పంక్తిలోనికి ఆయుధము లేకుండా వెళ్ళుట వంటిది. అలా చేసినట్లయితే మనం ఎక్కువ కాలం నిలువలేము.

ఇశ్రాయేలీయులు "సణిగేవారు," ఈ కారణము వలన కూడా వారు తమ పదకొండు దినముల ప్రయాణమును నలువది సంవత్సరముల ప్రయాణముగా చేసుకున్నారు. వారు ప్రతి శ్రమను బట్టి సణిగారు, ప్రతి క్రొత్త సవాలులోను ఫిర్యాదు చేశారు. వారు నిత్యము ప్రతిదీ ఎంత కష్టమైనదో మాట్లాడేవారు. వారి మనస్తత్వము "దయచేసి ప్రతిదీ సులువు చేయండి, బాగా కష్టమైన విషయమైతే నేను ఎదుర్కొనలేను" అన్నట్లుగా ఉంటుంది.

చాలా మంది విశ్వాసులు ఆదివారం పోరాడేవారు, సోమవారం సణిగేవారని నేను ఈ మధ్యనే గ్రహించాను. సంఘంలో ఆదివారం తమ స్నేహితులతో వారు మంచిగా మాట్లాడువారు, కానీ సోమవారం తమ చుట్టుప్రక్కల ఎవరూ ప్రభావితం చేయుటకు లేనప్పుడు, చిన్న పరీక్షలోనే వారు సొమ్మసిల్లుతారు.

ఒకవేళ నీవు సణిగేవాడివి మరియు ఫిర్యాదు చేసేవాడివైతే, **నన్ను బలపరుచువానియందే నేను సమస్తము చేయగలను** (ఫిలిప్పీయులకు 4:13) అను క్రొత్త మనస్తత్వమును తెచ్చుకో.

అధ్యాయము

# 19

## "నేనేమి చేయలేను; నేను కేవలం సణుగుటకు, తప్పులెంచుటకు ఫిర్యాదు చేయుటకు బానిసనైనాను."

అరణ్య మనస్తత్వము # 4

# *“నేనేమి చేయలేను; నేను కేవలం సణుగుటకు, తప్పులెంచుటకు ఫిర్యాదు చేయుటకు బానిసనైనాను.”*

అధ్యాయము
19

## అరణ్య మనస్తత్వము # 4

*ఎవడైనను అన్యాయముగా శ్రమపొందుచు, దేవుని గూర్చిన మనస్సాక్షి కలిగి, దుఃఖము సహించినయెడల అది హితమగును.*

*తప్పిదమునకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించినయెడల మీకేమి ఘనము? మేలుచేసి బాధపడునప్పుడు మీరు సహించినయెడల అది దేవునికి హితమగును; ఇందుకు మీరు పిలువబడితిరి.*

1 పేతురు 2:19,20

కష్టసమయాలలో మన ఉద్దేశ్యముల ద్వారా దేవుని మహిమపరచుట మనము నేర్చుకొను వరకు మనం విడుదల పొందము. శ్రమపడుట దేవుని మహిమ పరచదు, కానీ శ్రమలో దైవిక ఉద్దేశ్యమును కలిగియుండుట దేవునిని సంతోషపరుస్తుంది, మహిమను తెస్తుంది.

ఈ వచనములద్వారా మనము ఏమి పొందుకొనలవలెనని దేవుడు కోరుకుంటున్నాడో, మనం వాటిని చిన్నగా చదివి ప్రతిమాటా, వాక్యం అర్థం చేసుకోవాలి. నేను చాలా సంవత్సరాలు ఈ వాక్యం చదువుతూ, యేసు నా శ్రమలు సహించాడని నా పాపాలు నా శిక్ష భరించాడని బైబిలు చెప్పుచుండగా (యెషయా 53:3–6) నేను శ్రమపడుట దేవున్ని ఎందుకు సంతోషపరుస్తుందో తెలుసుకోవాలని ప్రయత్నించాను.

చాలా సంవత్సరాలక్రితం 1 పేతురులోని వచనాల అర్థం శ్రమలను గూర్చి కాదుగాని, ఆ శ్రమలలో ఒక వ్యక్తి యొక్క ఉద్దేశ్యాలను గూర్చినదని నేను గ్రహించాను.

ఈ వచనంలో ఎవరైనా మనలను అన్యాయముగా శిక్షించినయెడల దానిని సహనముతో భరిస్తే, అది దేవుని సంతోషపరుస్తుందని చెప్పిన “సహనము” అను మాటను గమనించండి. దేవుని సంతోషపరుచునది మన శ్రమలు కాదు, మన సహనము. మన శ్రమలలో మనకు ప్రోత్సాహం కలుగునట్లుగా, తనపై అన్యాయముగా జరిగిన వాటిని యేసు ఎలా ఎదుర్కొన్నాడో చూచునట్లుగా మనం హెచ్చరింపబడ్డాము.

### యేసే మన ఉదాహరణ

**క్రీస్తుకూడా మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను.**

**ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు.**

**ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను.**

**1 పేతురు 2:21-23**

యేసు మహిమకరంగా శ్రమపడినవాడు మౌనంగా, ఫిర్యాదు చేయకుండా, పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, దేవుడు, ప్రతి పరిస్థితిలో ఒకే విధంగా ఉన్నాడు. పరిస్థితి సులువుగా ఉన్నప్పుడు సహనంతోనూ, కష్టంగా, అన్యాయంగా ఉన్నప్పుడు అసహనంతోనూ ఆయన ప్రతిస్పందించలేదు.

పైవచనం యేసు మన ఉదాహరణ అనియు, మనం ఎలా జీవించవలెనో మనకు చూపించుటకు యేసు వచ్చాడని తెలియజేయుచున్నవి. ఇతరుల యెదుట మనము పరిస్థితులను ఎలా ఎదుర్కొంటాము అనునది వారికి ఎలా జీవించాలో చూపిస్తుంది. మనం పిల్లలకు మాటలతో కంటే ఉదాహరణ ద్వారా ఎక్కువ నేర్పించగలము. అందరూ చదువునట్లుగా మనము సజీవపత్రికలము (2 కొరింథీయులకు 3:2-3). మనం అందరము అంధకార ప్రపంచంలో తేజోవంతముగా ప్రకాశించుచున్న దివిటీలమైయున్నాము (ఫిలిప్పీయులకు 2:15).

## వినయము, సాత్వికము మరియు సహనము కలిగివుండుటకై పిలువబడినాము

**కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను, సాత్వికముతోను నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను.**

**ఎఫెసీయులకు 4:1,2**

శ్రమను వినయముతోనూ, సాత్వికముతోను, సహనముతోను భరించుట అను విషయమునకు అద్భుతమైన ఉదాహరణగా ఉపయోగపడితే ఒక పరిస్థితి కొంతకాలం క్రితం మా కుటుంబ జీవితంలో జరిగింది.

మా కుమారుడు, డానియేల్, డోమినికన్ ప్రజాస్వామ్య దేశానికి సేవా పరిచర్యకు వెళ్ళి అప్పుడే వచ్చాడు. అతను వచ్చినప్పుడు అతని చేతుల నిండా చాలా దద్దుర్లు అనేకమైన

పుండ్లు కలిగి వచ్చాడు. డోమినికన్ ప్రజాస్వామ్యంలోని విషపు తీగ వలన అలా వచ్చిందని, అతను చెప్పాడు అది చాలా భయంకరంగా ఉన్నది గనుక అసలు అది ఏమిటో కనుగొనాలని మేము నిశ్చయించుకున్నాము. మా ఫ్యామిలీ డాక్టర్ లేడు గనుక అతని బదులుగా ఉన్న అతని దగ్గర మేము సహాయం తీసుకున్నాము.

మా కుమార్తె, సాంద్రా వారితో మాటలాడి సమయాన్ని తీసుకుంది. ఇంకా డానియేల్ వయస్సు చెప్పి, తాను అతని సహోదరినని, తానే అతనిని తీసుకువస్తానని చెప్పింది. ఆ రోజు మేమందరం, సాంద్రాతో సహా చాలా తీరికలేకుండా ఉన్నాము. ఆమె 45 నిమిషాలు ప్రయాణించి అక్కడకు చేరిన తరువాత, ఆ డాక్టర్ "క్షమించాలి, మేము తల్లిదండ్రులు లేకుండా చిన్న పిల్లలకు వైద్యం చేయము" అని చెప్పాడు.

సాంద్రా వారితో తాను ముందే వారితో తన తమ్ముడ్ని తానే తీసుకొస్తానని చెప్పానని వివరించింది. ఎందుకంటే, మా ప్రయాణముల కారణంగా అతనిని డాక్టర్ వద్దకు తానే తీసుకువెళ్తుంటుంది. నర్స్ మాత్రం తల్లిదండ్రులలో ఎవరో ఒకరు లేకుండా అతనిని చూచుటకు వీలుకాదని స్థిరంగా చెప్పింది.

సాంద్రాకు కలవరపడటానికి అది ఒక అవకాశం. తీరికలేకుండా ఉన్న తన పనిలో ఇది అదనపు భారమైనా ఇప్పుడు అన్ని వ్యర్ధమైనట్లు తోచాయి తాను మరియొక్క 45 నిమిషాలు వెనుకకు ప్రయాణం చేసినా అన్ని వ్యర్ధమైపోతాయి.

ఆమె మౌనంగా మరియు ప్రేమపూరితంగా ఉండుటకు దేవుడు సహాయం చేసాడు. ఆమె తన తండ్రితో మాట్లాడింది, అతను తన తల్లిని పరామర్శించుటకు వెళ్ళివున్నాడు. డేవ్ తాను వచ్చి ఆ పరిస్థితిని చూసుకుంటానని ఆమెతో చెప్పాడు. తాను ఏమి చెయ్యాలో తెలియకపోయినా, డేవ్ ఆ ఉదయం మా ఆఫీస్‌పైగా వెళ్ళుతూ నా పుస్తకాలు క్యాసెట్లు కొన్ని తీసుకునివెళ్ళాడు.

అతను డాక్టర్ భవంతికి వెళ్ళినప్పుడు, అక్కడ రోగుల పేర్లు నమోదు చేసుకుంటూవున్న ఆమె అతనిని మీరు క్రీస్తు పరిచారకులా, మీరు జాయిస్ మేయర్‌ను వివాహం చేసుకున్నారా? అని అడిగింది. అవునని అతను చెప్పాడు, ఆమె తాను టెలివిజన్‌లో నా కార్యక్రమం చూస్తున్నానని, మా కుటుంబసభ్యుల పేర్లు విని డేవ్‌ను గుర్తించిందని చెప్పింది. డేవ్ ఆమెతో కొంతసేపు మాట్లాడిన తరువాత, ఉద్రేకపు స్వస్థతను గురించి నేను వ్రాసిన ఒక పుస్తకాన్ని ఆమెకు ఇచ్చాడు.

ఈ కథలో మేము చెప్పాలనుకున్నదేమిటంటే, సాంద్రా తన సహనాన్ని కోల్పోయి, అసహనంతో వ్యవహరించినట్లయితే ఏమయివుండేది? ఆమె సాక్ష్యం చెడిపోకపోయినా, కొంత పాడైవుండేది. నిజానికి, ఇది నన్ను టెలివిజన్‌లో చూస్తున్న ఆమె ఆత్మీయతకు హాని చేసియుండేది. తరువాత మాకుటుంబం చెడుగా ప్రవర్తించుటను చూచియుండేది.

ఈ లోకంలో అనేక మంది దేవుని చూడాలని ప్రయత్నిస్తుంటారు. మరియు మనం వారికి చెప్పేదానికంటే మనం చూపించునదే ఎక్కువ ముఖ్యమైనదైయున్నది. అవును నిజమే, మనం సువార్తను పదాలతో చాటటం ముఖ్యమే, కాని మనం చెప్పిన దానిని మన ప్రవర్తన ద్వారా చూపకపోవటం అనేది ఏమీ చెప్పకుండా ఉండడం కంటే భయంకరమైనది.

ఈ పరిస్థితి సాంద్రా తన శ్రమను సహనంతో భరించింది. మరియు మనం ఈ విధమైన ప్రవర్తన కొరకై పిలువబడ్డామని దైవవాక్యం చెప్తుంది.

## యోసేపు సహనంతో శ్రమపడుట

**వారికంటె ముందుగా ఆయన యొకని పంపెను. యోసేపు దాసుడుగా అమ్మబడెను. వారు సంకెళ్ళచేత అతని కాళ్లు నొప్పించిరి. ఇనుము అతని ప్రాణమును బాధించెను. అతడు చెప్పిన సంగతి నెరవేరువరకు యెహోవా వాక్కు అతని పరిశోధించుచుండెను.**

**కీర్తనలు 105:17-19**

పాత నిబంధన ఉదాహరణ, తన సహోదరులతో అన్యాయముగా బాధింపబడిన యోసేపును గురించి ఆలోచించండి. వారు అతనిని బానిసగా అమ్మివేసి, అతని తండ్రికి అతను ఒక క్రూరమృగం వలన చంపబడ్డాడని చెప్పారు. అదే సమయంలో, అతను పోతీఫరను ఒక ధనవంతునిచే కొనబడినాడు. అతను యోసేపును తన గృహానికి ఒక బానిసగా తీసుకొని వెళ్ళాడు. యోసేపు వెళ్ళిన ప్రతిచోట అభిమానమును దేవుడు దయచేసినాడు. త్వరలో అతను తన క్రొత్త యజమాని దయను పొందాడు.

యోసేపు మంచి అధికారమును పొందాడు, కానీ వేరొక అన్యాయము అతనికి జరిగింది. పోతీఫరు భార్య అతనితో సంబంధము పెట్టుకొనవలెనని ప్రయత్నించినది, కానీ అతను న్యాయబుద్ధిగలవాడు గనుక అతను అలా చేయలేదు. యోసేపు తనను బలత్కరించబోయినాడని ఆమె తన భర్తతో అబద్ధము చెప్పింది. దానివలన తాను చేయనిదానికి యోసేపు ఖైదులో ఉంచబడినాడు.

అతను ఖైదులో ఉంచబడినంతకాలం యోసేపు ఇతరులకు సహాయం చేయ ప్రయత్నించినాడు. అతను ఎన్నడూ ఫిర్యాదు చేయలేదు. మరియు శ్రమలో అతను సరియైన ఆలోచన కలిగియున్నందువలన, దేవుడు అతనిని తగినకాలమందు విడుదల చేసి, గొప్ప స్థానంలో ఉంచినాడు. అతను పరిపూర్ణంగా ఐగుప్తు అంతటిలో ఫరో తప్ప తనపై ఏ పైఅధికారి ఉండనంత పెద్ద స్థాయిలో ఉన్నాడు.

ప్రపంచమంతా కరువులోనున్నప్పుడు, ధాన్యము కొరకై యోసేపు వద్దకు వచ్చిన అతని

సహోదరులతోని పరిస్థితిలో, యోసేపు నిర్దోషియని దేవుడు మరియొకసారి కూడా నిరూపించినాడు. వారు దానికి పాత్రులైనప్పటికీ యోసేపు తన సహోదరులను బాధించకుండా దైవసంబంధ ఆలోచనను ప్రదర్శించినాడు. వారు తనకు చేసిన హానిని, దేవుడు మేలుగా చేశాడు గనుక వారు తన చేతిలో కాదు గాని దేవుని చేతిలో ఉన్నారనియు, గనుక వారిని ఆశీర్వదించుట తప్ప ఏ హాని తాను చేయనని యోసేపు తన సహోదరులతో చెప్పినాడు. (ఆదికాండము 39-50 అధ్యాయములు చూడండి)

## ఫిర్యాదు చేయుటలోని అపాయములు

**మనము ప్రభువును శోధింపక యుందము; (ఆయన సహనమును పరీక్షించకూడదు, ఆయనకు పరీక్ష కాకూడదు, కుటిలంగా ప్రస్తుతించువారు, ఆయన మంచితనమును కించపరచరాదు) వారిలో కొందరు శోధించు సర్పములవలన నశించిరి.**

**మీరు సణుగకుడి; వారిలో కొందరు సణిగి సంహారకుని చేత నశించిరి (మరణించిరి).**

**ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను.**

**1 కొరింథీయులకు 10:9-11**

ఈ వాక్యభాగం ద్వారా, యోసేపు మరియు ఇశ్రాయేలీయుల మధ్యవున్న వ్యత్యాసమును వెంటనే చూడగలము. అతను ఏ మాత్రమును ఫిర్యాదు చేయలేదు, ఇశ్రాయేలీయులు చేసినదంతా ప్రతి చిన్న విషయమునకు ఫిర్యాదు చేయుటయే, సణుగుట, తప్పులెంచుట మరియు ఫిర్యాదు చేయుటను గూర్చి బైబిలు చాలా నిర్ధిష్టంగా చెప్తుంది.

సందేశము చాలా స్పష్టముగానున్నది. ఇశ్రాయేలీయులు ఫిర్యాదు చేయుట అనునది సాతానునకు ద్వారములు తెరచి, వాడు వచ్చి వారిని నాశనము చేయునట్లు చేసినది. వారు దేవుని మంచితనమును అభినందించవలసివున్నది. వారు అలా చేయలేదు. కనుక వారు వెల చెల్లించారు.

వారు చేసినట్లే మనము కూడా ప్రవర్తించినట్లయితే ఏమి జరుగుతుందో చూపుటకై వారి శ్రమలు మరియు మరణమును గూర్చిన విషయములు వ్రాయబడినవని చెప్పబడినది.

మనము మొదట మన తలంపులలో ఫిర్యాదు చేయనిదే నీవు నేను మన నోటితో ఫిర్యాదు చేయము, మనలను వాగ్ధాన భూమిలోనికి ప్రవేశించకుండా ఆపు అరణ్య మనస్తత్వం ఈ ఫిర్యాదు చేయుట.

యేసు మన ఉదాహరణ, ఆయన చెప్పినట్లు మనము చేయవలసియున్నది.

ఇశ్రాయేలీయులు *ఫిర్యాదు* చేసి అరణ్యములో *మిగిలిపోయారు.*

యేసు *స్తుతించి* మరణము నుండి *తిరిగి* లేచాడు.

ఈ విధంగా మనం స్తుతి ఆరాధన యొక్క శక్తిని, అదేవిధంగా ఫిర్యాదు చేయుటయొక్క శక్తిని చూడగలము. అవును, ఫిర్యాదు చేయుట, సణుగుట, గొణుగుట తప్పులెంచుట శక్తిని కలిగియున్నాయి. కానీ అది వ్యతిరేక శక్తి, వీటిలో ఏ ఒక్కదానికి మన మనసును మరియు నోటిని ఇచ్చిన ప్రతిసారీ, మనం సాతానుకు దేవుడు ఇవ్వని శక్తిని మనపై మనం ఇస్తున్నాము.

## సణుగవద్దు, తప్పులెంచవద్దు లేక ఫిర్యాదు చేయవద్దు

**మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులను నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, సణుగులను సంశయములను మాని సమస్త కార్యములను చేయుడి.**

**అట్టి జనము మధ్యన మీరు జీవవాక్యమును చేత పట్టుకొని, లోకమందు జ్యోతులవలె కనబడుతున్నారు.**

**ఫిలిప్పీయులకు 2:14,15**

కొన్నిసార్లు ప్రపంచమంతా ఫిర్యాదు చేస్తున్నట్లు కనబడుతుంది. చాలా సణుగుట, గొణుగుట మరియు చాలా కొద్దిగా మాత్రమే కృతజ్ఞత, అభినందన కనబడుతాయి. ప్రజలు తాము “అనాధి” కొరకైన గృహములో ఉండుటలేదను సత్యమును లేక ఉద్యోగము లేకుండా సత్యమును బట్టి కృతజ్ఞత కలిగివుండకుండా తమ ఉద్యోగమును గూర్చి లేక తమ పైఅధికారిని గూర్చి ఫిర్యాదు చేస్తుంటారు.

చాలా మంది బీదలు అలాంటి ఉద్యోగం కోసం ఆశపడుతుంటారు, దానిలోని లోపాలను పట్టించుకోరు. క్రమంగా వచ్చు జీతం, స్వంత గృహంలో జీవనం మరియు తమ అన్నం తామే వండుకొనుట కొరకు సరిగాలేని అధికారిని భరించుటకు ఇష్టపడతారు.

ఒక వేళ నీకు ఇంకా బాగా జీతమిచ్చు ఉద్యోగం అవసరమైయుండవచ్చు లేక బహుశా నిన్ను ప్రవర్తింపని అధికారి నీకుండవచ్చు. అది దురదృష్టకరం, కానీ దానినుండి బయటపడటానికి ఫిర్యాదు చేయడం ఒక దారి కాదు.

## చింతింపవద్దు బాధపడవద్దు— ప్రార్థన, కృతజ్ఞతార్పణలు చెల్లించుడి!

**దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి.**

**ఫిలిప్పీయులకు 4:6**

ఈ వచనంలో అపోస్తలుడైన పౌలు మనకు మన సమస్యలను ఎలా పరిష్కరించుకొనవలెనో బోధిస్తున్నాడు. ప్రతి పరిస్థితిలోను కృతజ్ఞతాస్తుతులతో మన ప్రార్థనా విజ్ఞాపనములు దేవునికి తెలియజేయాలని సూచిస్తున్నాడు.

దేవుడు నాకు ఇదే సూత్రాన్ని ఈ విధంగా నేర్పించాడు: “జాయిస్, నేను నీకు ఇంతకు ముందు ఇచ్చిన వాటి విషయమై నీవు కృతజ్ఞత కలిగివుండకపోతే, నేను వేరే ఏదైనా నీవు ఫిర్యాదు చేయునట్లుగా నీకు ఎందుకివ్వాలి?”

ప్రస్తుతం కృతజ్ఞతా భావంతో నింపబడిన జీవిత పునాది ద్వారా ప్రార్థనా విన్నపములు మనం చెల్లించలేనట్లయితే మనం అనుకూలమైన స్పందనను పొందలేము. వాక్యము ఫిర్యాదులతో ప్రార్థన చేయమని చెప్పుట లేదుగాని, కృతజ్ఞతాస్తుతులతో ప్రార్థించమని చెప్తుంది.

ఎవరైనా లేక ఏదైనా మనమనుకున్నట్లు జరుగకపోయిన్పటికి లేక మనం అనుకున్న దానికంటే ఏ విషయంలో అయినా ఎక్కువసేపు వేచివుండాల్సి వచ్చినప్పటికీ సాధారణంగా గొణుగుట, సణుగుట, తప్పులెంచుట మరియు ఫిర్యాదు చేయుట వస్తాయి. ఇటువంటి సమయములలో సహనంతో ఉండమని దైవవాక్యం చెప్తుంది.

సహనం అనునది వేచివుండు సామర్థ్యం కాదు గానీ, వేచివున్నప్పుడు మంచి ఉద్దేశ్యం కలిగివుండు సామర్థ్యమని నేను కనుగొనియున్నాను.

ఈ విధమైన ఫిర్యాదు చేయుట మరియు అన్ని వ్యతిరేక తగువులు మరియు సంభాషణలు చాలా గంభీరంగా తీసుకొనబడతాయనునది చాలా ప్రాముఖ్యమైనదైయున్నది. వాటికి మన మనసును, నోటిని ఇచ్చుట ఎంతో అపాయకరమైనవో అను ప్రత్యక్షతను దేవుడు నాకిచ్చియున్నాడని, నేను నమ్ముతున్నాను.

ద్వితీయోపదేశకాండము 1:6 నందు దేవుడు ఇశ్రాయేలీయులతో **మీరు ఈ పర్వతమునొద్ద నివసించిన కాలము చాలును,** అని చెప్పినాడు. బహుశా నీవు ఒకే పర్వతం చుట్టూ చాలా సార్లు తిరిగియుండి ఇప్పుడు సాగిపోవలసివుండి ఉండవచ్చు. అలా వచ్చే నీ ఆలోచనలు

మరియు సంభాషణ ఫిర్యాదుతో నింపబడినట్లయితే నీవు ఎప్పటికీ అనుకూల మార్గంలో ముందుకు వెళ్ళలేవనునదీ జ్ఞాపకం చేసుకొనుట నీకు మంచిది.

ఫిర్యాదు చేయకుండుట సులువైనదని నేను చెప్పుటలేదు, కానీ మీరు క్రీస్తు మనస్సును కలిగియున్నారు. ఎందుకు దానిని ఎక్కువగా కలిగివుండకూడదు?

అధ్యాయము

# 20

## “నన్ను ఎక్కువ నిరీక్షించేలా చేయవద్దు; నేను అన్నీ వెంటనే పొందుటకు పాత్రుడను.”

**అరణ్య మనస్తత్వము # 5**

# "నన్ను ఎక్కువ నిరీక్షించేలా చేయవద్దు; నేను అన్నీ వెంటనే పొందుటకు పాత్రుడను."

అధ్యాయము

20

## అరణ్య మనస్తత్వము # 5

*సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దానికొరకు కనిపెట్టును గదా.*

యాకోబు 5:7

అసహనం అనునది గర్వఫలము. గర్వముగల వ్యక్తి దేనికొరకు సరియైన ఉద్దేశ్యముతో వేచియుండలేడు. ఇంతకు మునుపు అధ్యాయంలో మనం చర్చించుకున్న విధంగా, సహనం అనునది వేచివుండు సామర్ధ్యం లేదా, అది వేచివుండునప్పుడు సరియైన ఉద్దేశ్యమును కలిగియుండు సామర్ధ్యము.

"నీవు వేచివున్నట్లయితే సహనం కలిగివుండు" అని ఈ విధానము చెప్పుటలేదు, "సహనముతో వేచియుండమని" చెప్పుచున్నది. వేచియుండుట జీవితంలోని భాగము. చాలామంది "సరిగా, వేచియుండలేరు" మరియు మనం నిజానికి పొందుకున్నదానికంటే ఎక్కువే వేచియుంటున్నాము.

నేను చెప్పేది ఏమిటంటే: మనం ప్రార్ధనలో దేవుని ఒకదానికొరకు అడుగుతాము, నమ్ముతాము మరియు అది ప్రత్యక్షమగుటకొరకు వేచి ఉంటాము. అది వచ్చినప్పుడు, మనం ఆనందిస్తాము, ఎందుకంటే మనం దేనికొరకు వేచియున్నామో దానిని చివరకు పొందుకుంటాము.

ఏదేమైనా, మనం ఎప్పుడూ ఏదో ఒక ఒత్తిడికరమైన విషయం కలిగి గురికలిగిన మనుష్యులము గనుక—ఎదురుచూచు వారము గనుక మనం తిరిగి దేవుని అడిగి, నమ్మువారముగానే ఉంటాము మరియు మరియొక మలుపు వచ్చువరకు ఎదురుచూచువారముగా ఉంటాము.

ఈ పరిస్థితి గురించి ఆలోచించుట వలన, నేను పొందుకున్న వాటికంటే ఎదురుచూచుటలోనే నా జీవితం ఎక్కువకాలం గడిపానని నేను గ్రహించాను. కాబట్టి నేను వేచియున్న సమయములో ఆనందించుటకు నిర్ణయించుకున్నాను, కేవలం పొందుకున్న సమయములోనే ఆనందించుటలేదు.

*మనం వెళ్తున్న దారిలో ఉండగానే మనం ఉన్న ప్రతి దారిలో ఆనందించుట నేర్చుకొనవలసి యున్నది.*

## సహనముతో వేచిచూచుటను గర్వం నియంత్రిస్తుంది

**తన్నుతాను ఎంచుకొనతగినదానికంటె ఎక్కువగా ఎంచుకొనక, దేవుని ఒక్కొక్కనికి విభజించి యిచ్చిన విశ్వాస పరిమాణప్రకారము, తాను స్వస్థబుద్ధి గలవాడగుటకై తగినరీతిగా తన్ను ఎంచుకొనవలెనని, నాకు అనుగ్రహించబడిన కృపనుబట్టి మీలోనున్న ప్రతి వానితోను చెప్పుచున్నాను.**

**రోమా 12:3**

సహనంతో వేచియుండుట ఎలాగో నీకు తెలియనిదే, వేచియుండుటలో ఆనందించుట అసంభవము, గర్వముగల వ్యక్తి తాను ఏ విధముగానూ అసౌకర్యము పొందదని తనను గూర్చి తాను హెచ్చుగా ఆలోచించుకుంటాడు గనుక గర్వము సహనముతో వేచియుండుటను నియంత్రిస్తుంది.

మనలను గురించి మనం చెడుగా ఆలోచించకపోయినప్పటికీ, మన గురించి మనం హెచ్చుగా కూడా ఆలోచించకొనకూడదు, ఇతరులను తక్కువగా చూచుటకు కారణమగు ఎత్తైన స్థలములోనికి మనలను మనము హెచ్చించుకొనుట అపాయకరము, వారు మనము ఇష్టపడిన విధముగా చేయకపోయినప్పటికీ లేక వారు త్వరగా చేయగలరని మనమనుకున్నప్పటికీ, మనం అసహనంగా వ్యవహరిస్తాము.

తగ్గింపు మనస్తత్వంగల వ్యక్తి అసహనమైన ఉద్దేశ్యాన్ని ప్రదర్శించడు.

## యథార్థంగా ఉండు!

**నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమకలుగును, అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను.**

**యోహాను 16:33**

సాతాను మన మనస్సులను మళ్ళించే మరియొక దారి యథార్థంగా కంటే కల్పితమైన ఆలోచనల ద్వారా అసహనమైన ప్రవర్తనలోనికి మళ్ళించుటయే.

ఒకవేళ మనం మన పరిస్థితులు, సంబంధాలు ఎల్లప్పుడు ఖచ్చితంగా ఉంటాయని ఏ అసౌకర్యాలు ఉండకుండా, ఏ ఆటంకాలు లేకుండా, చెడ్డ వ్యక్తులు ఎదురులేకుండా ఉంటాయని మన ఆలోచనలతో అనుకుంటున్నట్లయితే, మనల్ని మనం పడిపోవునట్లుగా ఉంచుతున్నామని అర్థం, లేక నిజానికి చెడు ఆలోచనల ద్వారా మనం పడిపోవునట్లుగా సాతాను మనలను ఎత్తైన స్థలంలో ఉంచుతున్నాడని నేను చెప్పవలెను.

మనం వ్యతిరేక స్వభావం కలిగివుండాలని నేను చెప్పుటలేదు, అనుకూల ఆలోచనలు మరియు ఉద్దేశ్యాలను నేను స్థిరంగా నమ్ముతాను. కానీ, నిజజీవితంలో చాలా కొద్ది విషయాలు మాత్రమే ఖచ్చితంగా ఉంటాయన్న విషయాన్ని గ్రహించుటలో యథార్ధంగా ఉండాలని నేను సలహా ఇస్తున్నాను.

దాదాపు, ప్రతి వారాంతంలో నేను, నా భర్త, సభలు నిర్వహించుటకు వేరు వేరు నగరాలకు వెళ్తుంటాము. చాలా సార్లు మేము హోటల్‌లో నాట్యం చేసే హాలు మరియు సమావేశ కేంద్రాలను అద్దెకు తీసుకుంటాము. మొదట్లో, ఈ ప్రదేశాలలో ఏ చిన్న తప్పు జరిగినా—ఎయిర్ కండీషన్ సరిగా పనిచేయనప్పుడు (లేదా పూర్తిగా పనిచేయనప్పుడు) సమావేశపు గదిలో వెలుతురు సరిపోయినంత లేనప్పుడు, కుర్చీలు మరకలతో పాడైపోయినప్పుడు, లేక క్రితం రాత్రి జరిగిన పెళ్ళి తాలూకు కేకు ముక్కలు ఇంకా నేలపై ఉండిపోయినప్పుడు నేను అసహనంతో నిరాశపడేదానను.

ఆ గదులు మంచి క్రమంగా ఉంటాయని ఆశిస్తూ మంచి నమ్మకంలో మేము అద్దెకట్టాము, వాటి ఉపయోగమునకై ఎక్కువ డబ్బు వెచ్చించాము అని ఆలోచించేదానను, కనుక అలా జరుగనప్పుడు నేను చిరాకుపడేదానను. ఆ ప్రదేశము శుభ్రముగా, సౌకర్యంగా ఉన్నాయని తెలుసుకొనుటకు మేము ప్రయత్నించేవారము, అయినప్పటికీ 75% వాటిలో మా ఆశలకు అనుగుణంగా ఉండేవి కావు.

మా ప్రయాణపు టీమ్ కొరకు అన్ని ముందుగానే సరిచూస్తామని చెప్పేవారు. అయినా మేము వెళ్ళిన తరువాత చాలా గంటలవరకు గదులు అందుబాటులో ఉండేవి కావు. మేము వారికి పదేపదే చెప్పినప్పటికీ హోటల్‌లో పనిచేసేవారు మా సభల సమయాలను గురించి తరచుగా తప్పుడు సమాచారం ఇస్తుండేవారు. మేము వారికి మా సభల తేదీలకు, సమయమును గూర్చిన అచ్చుకాగితాలను కూడా పంపినప్పటికీ అలాగే చేసేవారు. తరచుగా హోటల్ మరియు విందుశాలలో పనిచేసేవారు సోమరులుగాను, మూర్ఖులుగాను ఉండేవారు. చాలాసార్లు మేము సభల భోజనాల వద్ద తెమ్మన్న భోజనాలు మేము చెప్పినవి ఉండేవి కావు.

ఒకసారి క్రైస్తవ స్త్రీలకు (దాదాపు 800 మందికి) భోజనానంతర ఫలహారములలో రమ్ము (మధ్యం) కలపబడిన విషయం నాకు జ్ఞాపకం ఉన్నది. ఒక పెండ్లి విందులో వాడబడిన పాత్రలతో ఈ పాత్రలు వంటగదిలో కలిసిపోయినవి. ఆ స్త్రీలు మాతో ఆ ఫలహారంలో మత్తు పదార్ధం కలుపబడినట్లుగా ఉన్నదని చెప్పినప్పుడు మేమెంత భయపడ్డామో చెప్పనవసరం లేదనుకుంటాను.

నేనిలా చెప్పుకుంటూ పోవచ్చు, కానీ విషయం ఇది: అప్పుడప్పుడు, ఎప్పుడైనా ఒక్కసారి, మనం సరియైన ప్రదేశాన్ని, సరియైన మనుష్యుల్ని, సరియైన సభలను కలిగివుంటాము.

ఈ పరిస్థితులలో నేను అసహనం కలిగి, మంచిగా ప్రవర్తించలేకపోవటానికి కారణం నేను యథార్థంగా లేక కల్పితంగా ఆలోచించుటయేనని నేను చివరగా గ్రహించినాను.

నేను ఓడిపోవుటకు ప్రణాళిక వేయను, కానీ ఈ లోకంలో మనము శ్రమను, పరీక్షలను, నిరాశలను మరియు నిస్పృహలను ఎదుర్కొనవలసి వస్తుందని యేసు చెప్పిన మాటలను నేను జ్ఞాపకం చేసుకుంటాను. విశ్వాసికి మరియు అవిశ్వాసికి ఈ విషయములు భూమిపైని జీవితంలో ఒక భాగము, కానీ, మనము దేవుని ప్రేమలో నిలిచియుండి, ఆత్మ ఫలములు ఫలించినట్లయితే లోకములోని దురదృష్టము మనకు హాని చేయలేదు.

## సహనము: ఓర్చుకొను శక్తి

**కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులను ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి.**

**కొలొస్సయులకు 3:12**

ప్రతి పరిస్థితిలో నేను ఎటువంటి ప్రవర్తన చూపించవలెనో నాకు గుర్తు చేయునట్లుగా నేను ఈ వాక్యభాగం వైపు తిరుగుతాను. సహనము అనునది వేచియుండు సామర్థ్యము లేదు గాని వేచియున్న సమయంలో మంచి ఉద్దేశ్యము కలిగియుండసామర్థ్యమని నేను గుర్తు చేసుకుంటాను.

## శోధనలలో సహనము బయటపడుతుంది

**నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి.**

**మీరు సంపూర్ణులును, అనూనాంగులను, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి**

**యాకోబు 1:2-4**

సహనము ఆత్మ ఫలము (గలతీయులకు 5:22) మరియు తిరిగి జన్మించిన ప్రతి విశ్వాసిలోనూ పొందుపరచబడుతుంది. తన ప్రజల సహనము యొక్క ప్రత్యక్షత లేదా బయల్పడుట అనునవి ప్రభువునకు చాలా ముఖ్యమైనవి. ఇతర ప్రజలు తన బిడ్డల ద్వారా తన లక్షణాలను చూడాలని ఆయన ఇష్టపడుతున్నాడు.

మనము పరిపూర్ణులమైనప్పుడు, మనకు ఏ లోపము ఉండదని యాకోబు 1వ అధ్యాయం బోధిస్తుంది, సహనము గలవానిని సాతాను నియంత్రించలేదు.

మనలను మనం కష్టమైన సమయంలో కనుగొనినప్పుడు, బైబిలు “నానావిధములైన శోధనలు” అని చెప్పుచున్న వాటిద్వారా దేవుడు మన సహనమును బయల్పరచుటకు ఉపయోగించు పద్ధతి అని ఎరిగి ఆనందించవలెనని కూడా యాకోబు 1వ అధ్యాయం చెప్తుంది.

నా జీవితంలోనూ ఈ “నానా విధములైన శోధనలు” నాలో ఓర్పును తెచ్చినట్లు నేను కనుగొన్నాను, కానీ మొదటగా అవి ఇతరములైన దైవిక సంబంధం కాని లక్షణాలను తెస్తాయి. గర్వము, కోపము, తిరుగుబాటు, స్వంతసానుభూతి, ఫిర్యాదు చేయుట ఇంకా అనేకములు. సహనము వచ్చుటకు ముందు ఈ ఇతర విషయాలు ఎదుర్కొనవలసియున్నది.

## పరీక్ష లేక అసౌకర్యమా?

**వారు ఎదోముదేశమును చుట్టి పోవలెనని హోరు కొండనుండి ఎఱ్ఱ సముద్రమార్గముగా సాగినప్పుడు మార్గాయాసముచేత జనుల ప్రాణము సొమ్మసిల్లెను (బాధపడెను, ఎక్కువ నిరుత్సాహపడెను)**

**సంఖ్యాకాండము 21:4**

మీరు జ్ఞాపకం చేసుకున్నట్లయితే, ఇశ్రాయేలీయులను 40 సంవత్సరములు అరణ్యములో తిరుగులాడజేసిన అరణ్య మనస్తత్వాలలో అసహనమైన ఉద్దేశ్యములు కూడా ఒకటి.

కొద్ది అసౌకర్యంలోనూ ఈ ప్రజలు సహనంతోనూ మరియు స్థిరంగానూ నిలిచియుండకపోయినట్లయితే, వీరు ఎలా వాగ్దానభూమిలో ప్రవేశించి, అక్కడ ప్రస్తుతం ఉన్నవారిని వెళ్ళగొట్టి ఆ దేశాన్ని స్వతంత్రించుకొనుటకు సిద్ధముగా ఉండగలరు.

నీలో సహనమును ఫలమును వృద్ధిపొందించుచుండగా పరిశుద్ధాత్మతో కలిసి పని చేయమని నేను మిమ్మును నిజముగా ప్రోత్సహించుచున్నాను. నీవు ఆయనను ఎంత ఎక్కువగా నిరోధిస్తే ఈ క్రమం అంత కాలం పడుతుంది. ప్రతి పరీక్షల సహనముతో ప్రతిస్పందించుటకు నేర్చుకో, అప్పుడు నీవు కేవలం నిలిచియుండుటయే కాక పూర్తిగా ఆనందించు ఉత్తమమైన జీవితమును నీవు జీవించుటను కనుగొంటావు.

## సహనము మరియు ఓర్పు యొక్క ప్రాముఖ్యత

**మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్ధానముపొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది.**

**హెబ్రీయులకు 10:36**

ఓర్పు మరియు సహనము లేకుండా మనము దేవుని యొక్క వాగ్ధానమును పొందలేమని ఈ వాక్యభాగం చెప్పుచున్నది. మరియు విశ్వాసము మరియు సహనము ద్వారానే మనము వాగ్ధానములు స్వతంత్రించుకొనగలమని హెబ్రీయులకు 6:12 చెప్పుచున్నది.

గర్విష్ఠియైన వాడు తన శరీరముయొక్క బలముతో పరుగెత్తి తన సమయములో పనులు జరిగించవలెనని ప్రయత్నిస్తాడు. గర్వము "నేను ఇప్పుడు సిద్ధంగా ఉన్నాను" అని చెప్తుంది.

వినయము "దేవునికి ఉత్తమమైనది తెలియును, ఆయన ఎప్పుడూ ఆలస్యము చేయడు" అని చెప్తుంది.

వినయముగల వ్యక్తి సహనముతో వేచియుంటాడు, తన స్వశక్తిపై కదులుటకు అతను గౌరవకరమైన భయమును కలిగివుంటాడు. కానీ గర్విష్ఠియైన వ్యక్తి ఒకదాని తరువాత ఒకటి సమస్త ప్రయోజనము లేకుండుటకే చేస్తాడు.

## తిన్నని మార్గం ఎల్లప్పుడూ గమ్యానికి దగ్గరదారి కాదు

**ఒకని మార్గము వాని దృష్టికి యథార్థముగా కనబడును, అయినను తుదకుఅది మరణమునకు చేరును**

**సామెతలు 16:25**

ఆత్మీయ ప్రదేశములో కొన్నిసార్లు మనకు, మనం ఉండదలచిన ప్రదేశానికి మధ్యగల తిన్నని మార్గం ఎల్లప్పుడూ గమ్యానికి దగ్గరదారికాదు. అది కేవలం నాశనమునకు దగ్గరదారికాదు.

మనం కోరుకున్న గమ్యానికి దేవుడు చుట్టూ త్రిప్పి తీసుకువెళ్తున్నట్లు కనబడుతున్నప్పటికీ మనం సహనం కలిగిదేవునిపై వేచియుండుట నేర్చుకొనవలెను.

దేవుని సమయములో దేవుని మార్గములో విషయములు జరిగించునట్లుగా ఓపికతో

వేచియుండక, ఏదైనా జరుగవలెనని ప్రయత్నించుటలో తీరికలేకుండుట వలన నేడు అనేకులైన క్రైస్తవులు ఈ ప్రపంచంలో అసంతోషంతోనూ, అసంతృప్తిగాను ఉన్నారు.

నీవు దేవునికై వేచియుండుటకు ప్రయత్నిస్తున్నప్పుడు నీవు "ఏదైనా చేయాలి" అని సాతాను నిరంతరంగా నీ మనసును పీడిస్తుంది. "శరీరము కేవలము నిష్ప్రయోజనము అని వానికి తెలియును గనుక శరీరేచ్ఛలలో నిన్ను తిరుగజేయవలెనని వాడు కోరుకుంటాడు" (యోహాను 6:63; రోమా 13:14).

మనం ఇంతకు ముందు చూచినట్లుగా, అసహనం అనునది గర్వమునకు చిహ్నమై యున్నది మరియు గర్వమునకు ఒకే ఒక్క జవాబు వినయము.

## నిన్ను నీవు తగ్గించుకుని ప్రభువుకై వేచియుండుము

**దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి.**

**1 పేతురు 5:6**

ఈ వాక్యభాగంలో "నిన్ను గూర్చి నీవు తక్కువగా ఎంచుకొనుట" అనునది నిన్ను గూర్చి నీవు చెడుగా ఆలోచించుటకాదు. దాని అర్థం నీ అంతట నీకు అన్ని సమస్యలు పరిష్కరించుకోగలనని ఆలోచించవద్దు అని చెప్తుంది.

గర్వంగా అన్ని విషయాలు నీ చేతులలోనికి తీసుకొనుటకు బదులుగా, దేవుని బలిష్టమైన చేతుల క్రింద మనలను మనం తగ్గించుకొనుట నేర్చుకొనవలెను. సరియైన సమయము ఆయనకు తెలిసినప్పుడు, ఆయన మనలను హెచ్చించి, పైకెత్తువాడునైయున్నాడు.

మనం దేవునికై వేచియుండి, శరీరేచ్ఛ ప్రకారం నడచుటకు తృణీకరించునట్లయితే అక్కడ "స్వంతమునకై మరణించుట" అనునది చోటు చేసుకుంటుంది. మనం మన స్వంత మార్గాలలో మన స్వంత సమయాలకై మరణించిన వారమై మన కొరకైన దేవుని చిత్తము మరియు మార్గములలో జీవించువారమైయుందుము.

దేవుడు మీకు ఏమి చేయమని చేప్తాడో వాటికి మనం ఎల్లప్పుడు విధేయత చూపవలసిన వారమైయున్నాము. నీవలన శరీర గర్వము విషయమై కూడా దేవుని భయము కలిగియుండవలెను. జ్ఞాపకముంచుకొనండి. గర్వం అనునది అసహనమునకు గురియైయున్నది. గర్విష్టియైన వ్యక్తి "నేను దేనికొరకు నిరీక్షించలేను, నేను ప్రతీది వెంటనే పొందుటకు పాత్రుడను" అని చెప్తాడు.

నీవు నిరుత్సాహపడుటకు లేక అసహనం కలిగివుండుటకు శోధింపబడినప్పుడు, నీవు "ప్రభువా, నేను నీ సమయములో నీ చిత్తమును కోరుతున్నాను. నేను నీకంటే ముందుగా ఉండాలనుకోవటం లేదు, నేను నీకు వెనుకగా కూడా ఉండాలనుకోవటం లేదు. తండ్రీ, నేను సహనంతో వేచియుండుటకు, నాకు సహాయం చేయుము!" అని చెప్పవలెనని నేను మిమ్మును బతిమాలుకుంటున్నాను.

అధ్యాయము

# 21

# *“నా ప్రవర్తన తప్పుగా ఉండవచ్చు, కానీ అది నా తప్పు కాదు!”*

**అరణ్య మనస్తత్వము # 6**

# "నా ప్రవర్తన తప్పుగా ఉండవచ్చు, కానీ అది నా తప్పు కాదు!"

అధ్యాయము
21

## అరణ్య మనస్తత్వము # 6

ఒకని క్రియలకైన బాధ్యతను తీసుకొనుటకు అయిష్టత చూపుట, తప్పుగా పోవుచున్నదానిని, వేరొకని తప్పులను నిందించుట అనునవి అరణ్య జీవితంలో ముఖ్యమైన కారణాలు.

ప్రారంభదినములనుండియే ఈ సమస్య యొక్క ప్రత్యక్షతను మనం చూడగలము. ఏదేను వనములో వారి పాపము బయటపడినప్పుడు, ఆదాము, హవ్వ ఒకరినొకరు నిందించుకున్నా, దేవుని మరియు సాతానుని నిందించారు. ఈ విధంగా వారు తమ క్రియలకు స్వంత బాధ్యతను విస్మరించారు.

*అందుకు ఆదాము–నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్షఫలములు కొన్ని నాకియ్యగా నేను తింటిననెను.*

*అప్పుడు దేవుడైన యెహోవా స్త్రీతో–నీవు చేసినది యేమిటని అడుగగా స్త్రీ–సర్పము నన్ను మోసపుచ్చినందున తింటిననెను.*

ఆదికాండము 3:12,13

### ఇదంతా నీ తప్పు!

**అబ్రాము భార్యయైన శారయి అతనికి పిల్లలు కనలేదు. ఆమెకు హాగరు అను ఐగుప్తీయురాలైన దాసియుండెను.**

**కాగా శారయి—ఇదిగో నేను పిల్లలు కనకుండ యెహోవా చేసి యున్నాడు. నీవు దయచేసి నా దాసితో పొమ్ము; ఒకవేళ ఆమెవలన నాకు సంతానము కలుగవచ్చునని అబ్రాముతో చెప్పెను; అబ్రాము శారయి మాట వినెను.**

**కాబట్టి అబ్రాము కనాను దేశములో పదియేండ్లు కాపురమున్న తరువాత అబ్రాము భార్యయైన శారయి తన దాసియైన హాగరను ఐగుప్తీయురాలిని తీసికొని తన పెనిమిటియైన అబ్రామునకు భార్యగా ఉండునట్లు అతనికిచ్చెను.**

**అతడు హాగరుతో పోయినప్పుడు అది గర్భవతి ఆయెను. అది తాను గర్భవతి నైతినని తెలిసికొనినప్పుడు దాని యజమానురాలు దానిదృష్టికి నీచమైనదాయెను. అప్పుడు శారయి నా ఉసురు నీకు తగులును; నేనే నా దాసిని నీ కౌగిటికిచ్చిన తరువాత తాను గర్భవతినైతినని తెలిసికొనినప్పుడు నేను దానిదృష్టికి నీచమైనదాననైతిని; నాకును నీకును యెహోవా న్యాయము తీర్చునుగాక అని అబ్రాముతో అనెను.**

**అందుకు అబ్రాము ఇదిగో నీ దాసి నీ చేతిలో ఉన్నది; నీ మనస్సు వచ్చినట్లు దాని చేయుమని శారయితో చెపెను. శారాయి దాని శ్రమ పెట్టినందున ఆమె యొద్దనుండి అది పారిపోగా.**

**ఆదికాండము 16:1-6**

అదాము, హవ్వల మధ్య జరిగిన విషయమే ఇక్కడ అబ్రాము శారయిల మధ్యకూడా జరుగుచున్నది. వారికి దేవుడు ఇస్తానని వాగ్దానము చేసిన బిడ్డను పొందుకునే వరకు వారు వేచియుండలేకపోయారు, కాబట్టి వారు శరీరానుసారులై “వారి స్వంత విధానమును చేసినారు” అది చేటునకు తిరిగి, సమస్యను మొదలు పెట్టినప్పుడు, వారు ఒకరినొకరు నిందించుకొనుట మొదలుపెట్టినారు.

గతములో డేవ్‌కు, నాకు మధ్య ఇదే విధమైన సన్నివేశం లెక్కలేనన్నిసార్లు జరుగుట నేను గమనించాను, మేము జీవితంలో జరుగుతున్న నిజమైన విషయాలను పూర్తిగా విస్మరిస్తూ, యధార్ధతను ఎదుర్కొనుటకు ఇష్టపడనట్లుగా కనిపించేది.

నేను డేవ్‌లోని మార్పుకొరకు ప్రార్థించుట నాకు జ్ఞాపకం ఉన్నది. నేను బైబిల్ చదువు చుండగా నాకు అతని తప్పులు మరి ఎక్కువగా కనబడసాగినాయి. అతను ఎంత వైవిధ్యంగా ఉండవలసియున్నదో కనబడసాగింది. నేను ప్రార్థించుచుండగా, ప్రభువు నాతో మాట్లాడి “జాయిస్, సమస్య డేవ్ కాదు...నీవే” అని చెప్పినాడు.

నేను పాడైపోయాను. నేను బాగా ఏడ్చాను. నాతో నేను ఇదే ఇంట్లో నివసించుట దేవుడు నాకు చూపించాడు. గనుక నేను మూడు దినములు ఏడ్చినాను. జరుగుతున్న ప్రతిదానిని నియంత్రించుటకు నేనెలా ప్రయత్నించానో, నేను ఎలా వెనుకాడానో, ఫిర్యాదులు చేశానో, నన్ను సంతోషపరచుట ఎంత కష్టమో, నేను ఎంత వ్యతిరేకముగా ఉన్నానో ఇంకా చాలా విషయాలు చూపించాడు. నా గర్వానికి అది ఒక నిశ్చేష్టతవంటిది, కానీ ప్రభువులో నా సమకూర్పును అది ప్రారంభం కూడా అయివున్నది.

అనేక మంది ప్రజలవలెనే, నేను కూడా ఒకరిమీద లేక పరిస్థితి మీద నిగ్రహము లేకుండా నేరము మోపాను. నేను బాధపెట్టబడ్డాను కాబట్టి నేను చెడ్డగా ప్రవర్తించాను. కానీ దేవుడు “నీవు ఇలా ప్రవర్తించుటకు నీ వేదనే కారణం కావచ్చు గానీ, నీవు ఇలా నిలిచియుండుటకు దీనిని సాకుగా చెప్పవద్దని” చెప్పాడు.

సాతాను మన మనసులలో బలంగా పనిచేస్తాడు. సత్యమును ఎదుర్కొనుటకు నియంత్రించే బలమైన కోటగోడలను కడతాడు. సత్యము మనలను స్వతంత్రులనుగా చేస్తుంది. వానికి అది తెలుసు.

మన గురించి, మన ప్రవర్తన గురించిన సత్యమును ఎదుర్కొనుటకంటే ఎక్కువ

ఉద్రేకపూరితమైన బాధాకరమైనది ఏదీ లేదనుకుంటాను. అది బాధాకరమైనది కనుక, చాలా మంది దానినుండి పారిపోతారు. ఇతరుల గురించిన సత్యమును ఎదుర్కొనుట చాలా సులభం కానీ మనలను మనము ఎదుర్కొనునప్పుడు. అది ఎదుర్కొనుటకు చాలా కష్టమైనదని కనుగొంటాము.

## ఒకవేళ...

**కాగా ప్రజలు దేవునికి మోషేకును విరోధముగా మాటలాడి–ఈ అరణ్యములో చచ్చుటకు ఐగుప్తులోనుండి మీరు మమ్ము నెందుకు రప్పించితిరి? ఇక్కడ ఆహారము లేదు, నీళ్లు లేవు, చవిసారములు లేని యీ అన్నము మాకు అసహ్యమైనదనిరి.**

**సంఖ్యాకాండము 21:5**

మరల చదివినట్లయితే, ఇశ్రాయేలీయులు తమ సమస్యలన్నియు దేవుని, మోషే యొక్క తప్పులని ఫిర్యాదు చేస్తున్నారు. వారు అరణ్యములో ఎక్కువకాలం ఎందుకు ఉంటున్నారన్న విషయంలో తమ వ్యక్తిగత బాధ్యతను వారు విజయవంతంగా విస్మరించారు. వారిని నలువది దినములు ఉంచిన ప్రాధాన్యత అరణ్య మనస్తత్వము ఇదేనని దేవుడు నాకు చూపించినాడు.

నా జీవితంలో అనేక సంవత్సరాలు ఒకటే పర్వతంపై చుట్టూ తిరుగుతూ గడిపిన కారణాలలో ఇది ఒకటి. నేను ఎందుకు చెడుగా ప్రవర్తిస్తున్నాను అన్న విషయమై నా సాకులు ఆనందంగా ఉండేవి.

“ఒకవేళ నేను చిన్నతనంలో గాయపరచబడియుండక పోయినట్లయితే, నాకు కోపం ఎక్కువ ఉండేది కాదు.”

“ఒకవేళ నా బిడ్డలు నాకు ఎక్కువ సహాయం చేస్తే, నేను ఇంకా బాగా ప్రవర్తించగలను.”

“ఒకవేళ డేవ్ శనివారాలు గోల్ఫ్ ఆడకుంటే, నేను అతని విషయంలో కలత చెందను.”

“ఒకవేళ డేవ్ నాతో ఎక్కువ మాట్లాడితే, నేను ఒంటరిగా అనుభూతి చెందను.”

“ఒకవేళ డేవ్ నాకు ఎక్కువ బహుమతులు కొంటే, నేను ఎక్కువ వ్యతిరేకంగా ఉండను.”

“ఒకవేళ నేను పనిచేయనవసరం లేనట్లయితే, నేను ఎక్కువగా అలసిపోను మరియు అహంకారంగా ఉండను.” (కాబట్టి నేను పని మానేస్తాను, అప్పుడు...)

“ఒకవేళ నేను ఎక్కువగా బయట తిరుగుతుంటే, నేను తొందరపడను!”

"ఒకవేళ మేము ఎక్కువ ధనము కలిగియున్నట్లయితే..."

"ఒకవేళ మేము ఒక ఇల్లు కొనుక్కున్నట్లయితే..." (కాబట్టి మేము ఒక ఇల్లు కొనినను, అప్పుడు...)

"ఒకవేళ మాకు చాలా బిల్లులు లేకపోయినట్లయితే..."

"ఒకవేళ మాకు ఇంతమంచి పొరుగువారు లేక వేరే స్నేహితులు ఉన్నట్లయితే..."

*ఒకవేళ! ఒకవేళ! ఒకవేళ! ఒకవేళ! ఒకవేళ! ఒకవేళ! ఒకవేళ!*

## కానీ...

**యెహోవా మోషేకు ఈలాగున సెలవిచ్చెను,**

**నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చుచున్న కనానుదేశమును సంచరించి చూచుటకు నీవు మనుష్యులను పంపుము. వారి పితరుల గోత్రములలో ఒక్కొక్క దానినుండి ఒక్కొక్క మనుష్యుని మీరు పంపవలెను; వారిలో ప్రతివాడు ప్రధానుడై యుండవలెను.**

**మోషే యెహోవా మాటవిని, పారాను అరణ్యమునుండి వారిని పంపెను. వారందరు ఇశ్రాయేలీయులలో ముఖ్యులు. వారు నలుబది దినములు ఆ దేశమును సంచరించి చూచి తిరిగి వచ్చిరి.**

**అట్లు వారు వెళ్లి పారాను అరణ్యమందలి కాదేషులోనున్న మోషే అహరోనుల యొద్దకును ఇశ్రాయేలీయుల సర్వసమాజమునొద్దకును వచ్చి, వారికిని ఆ సర్వసమాజమునకును సమాచారము తెలియచెప్పి ఆ దేశపు పండ్లను వారికి చూపించిరి.**

**వారు అతనికి తెలియపరచినదేమనగా—నీవు మమ్మును పంపిన దేశమునకు వెళ్లితిమి; అది పాలు తేనెలు ప్రవహించు దేశమే; దాని పండ్లు ఇవి.**

**అయితే ఆ దేశములో నివసించు జనులు బలవంతులు వారి పట్టణములు ప్రాకారముగలవి అవి మిక్కిలి గొప్పవి, మరియు అక్కడ అనాకీయులను చూచితిమి.**

**సంఖ్యాకాండము 13:1-3, 25-28**

సాతాను ఎల్లప్పుడు మనసులో *"ఒకవేళ"* మరియు *"కానీ"* అనే రెండు మోసకరమైన మాటలను నాటాడు. వాగ్దానభూమిని...? చూచుటకు వెళ్ళిన పన్నెండు మంది, ఇద్దరు మనుష్యులు ఒక ద్రాక్ష గెలను దండెతో మోసికొనుచు తిరిగివచ్చిరి, కానీ ఈ మనుష్యులు ఇచ్చిన సమాచారము వ్యతిరేకముగా ఉన్నది.

*"కానీ"* అను మాట వారిని ఓడించినది! వారు సామర్థ్యము సమస్యపై కాక దేవునిపై తమ దృష్టి ఉంచవలసియున్నది.

మన సమస్యలు మనలను ఓడించే కారణాలలో ఒకటి ఏమిటంటే మనం దేవుని కంటే పెద్దవని తలంచుటయే. మనము సత్యమును ఎదుర్కొనుటకు కష్టసమయమును కలిగియుండుటకు కూడా అదియే కారణము. దేవుడు మనలను మార్చుతాడని మనము నమ్మము కనుక యథార్థంగా ఎవరమైయున్నామో ఎదుర్కొనుటకు బదులుగా దాగుకుంటున్నాము.

దేవుడు నాతో మాట్లాడుతున్నప్పుడు నన్ను గురించిన సత్యమును ఎదుర్కొనుట నాకు అంత కష్టమైనది కాదు, ఎందుకనగా ఆయన నన్ను మార్చుతాడని నాకు తెలుసు ఆయన ఏమి చేయగలడో నేను ఇంతకు మునుపే చూసియున్నాను, నేను ఆయనను నమ్ముచున్నాను. ఏదేమైన మొదట్లో ఆయనతో నా నడక చాలా కష్టంగా ఉండేది. నా జీవితంలో అనేకసార్లు ఒకదాని తర్వాత ఒకదాని విషయంలో దాగుకొనుట గడిపాను, నేను చాలా సమయం అంధకారంలో గడిపాను, వెలుగులోనికి వచ్చుట అంత సులభమైనది కాదు.

## అంతరంగములో సత్యము

**దేవా, నీ కృపచొప్పున నన్ను కరుణింపుము, నీ వాత్సల్య బాహుళ్యము చొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము. నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము. నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి. నా పాపమెల్లప్పుడు నా యెదుట నున్నది. నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసియున్నాను. నీ దృష్టి యెదుట నేను చెడుతనము చేసియున్నాను. కావున అజ్ఞ ఇచ్చునప్పుడు నీవు నీతిమంతుడవుగా అగపడుదువు తీర్పు తీర్చునప్పుడు నిర్మలుడవుగా అగపడుదువు. నేను పాపములో పుట్టినవాడను. పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను. నీవు అంతరంగములో సత్యము కోరుచున్నావు. అంతర్యమున నాకు జ్ఞానము తెలియజేయుదువు.**

**కీర్తనలు 51:1-6**

51వ కీర్తన యందు, రాజైన దావీదు యొక్క దేవుని కృప మరియు క్షమాపణ కొరకు ప్రార్థించుచున్నాడు, ఎందుకనగా అతను బత్షెబ విషయములోను ఆమె భర్త హత్య విషయంలోను అతని పాపమును గూర్చి దేవుడు అతనితో మాట్లాడుచున్నాడు.

నమ్మండి, నమ్మకపోండి, ఈ కీర్తన వ్రాయుటకు ఒక సంవత్సరము ముందు దావీదు పాపము చేశాడు, కానీ అతను నిజానికి దానిని ఎప్పుడూ గమనించలేదు, ఎదుర్కొనలేదు.

అతను సత్యమును ఎదుర్కొనుట లేదు, మరియు అతను సత్యమును ఎదుర్కొనుటకు తిరస్కరించినంత కాలము, అతను నిజముగా పశ్చాత్తాప పడతాడు. అతను నిజముగా పశ్చాత్తాపపడనంత వరకు దేవుడు అతనిని క్షమించలేదు.

ఈ వాక్యభాగంలో 6వ వచనం శక్తివంతమైన వాక్య భాగము దేవుడు "అంతరంగమందు సత్యము" కోరుచున్నాడని ఇది చెప్పుచున్నది. దాని అర్థం ఏమిటంటే మనం దేవుని ఆశీర్వాదములను పొందుకోవాలనుకుంటే, మనను గురించి మన పాపములను గురించి ఆయనతో నిజాయితీగా ఉండవలసివున్నదని.

## క్షమాపణకు ముందుగా ఒప్పుకోలు ఉంటుంది

**మనము పాపములేనివారమని (పాపులమని ఒప్పుకొనుటకు తిరస్కరించుట) చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు (సువార్త చెప్పుచున్నది).**

**మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక (ఆయన వ్యక్తిత్వములో సత్యముగలవాడై) ఆయన మన పాపములను (నిరంతరంగా) క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.**

**మనము పాపము చేయలేదని చెప్పుకొనియెడల, ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము, మరియు ఆయన వాక్యము మనలో ఉండదు.**

**1 యోహాను 1:8-10**

మనము నిజముగా పశ్చాత్తాపపడినయెడల, దేవుడు త్వరగా క్షమించును, కానీ మనం చేసిన దానిని గురించి మనము ఎదుర్కొని గ్రహించియుండనిచో మనము నిజంగా పశ్చాత్తాపపడలేము.

మనము తప్పు చేశామని? ఒప్పుకొనుట, కానీ తరువాత దానికి సాకులు ఏర్పరచుకొనుట అనునది సత్యమును ఎదుర్కొనుటయందలి దేవుని మార్గము కాదు, సామాన్యముగా మన పనులను, మనలను మనకు తీర్పు తీర్చుకోవాలని కోరుకుంటాము, కాని మనము క్రీస్తునందు మాత్రమే తీర్పు తీర్చబడతామని బైబిలు చెప్పుచున్నది (రోమా 3:20-24). నీవు, నేను మన పాపమునకై దేవుని రక్తము ద్వారానే నీతిమంతులుగా తీర్చబడతారు—కానీ సాకులవలన కాదు.

ఒక రోజు మా పొరుగున ఉండే ఒకావిడ తనను బ్యాంక్ మూసివేయుటకు ముందే అక్కడికి తీసుకువెళ్ళవలసిందిగా నన్ను అడుగుట నాకు జ్ఞాపకమున్నది. ఎందుకంటే ఆమె కారు పనిచేయలేదు "నా విషయములో" తీరిక లేకుండా ఉన్నాను. ఆగిపోవుటకు ఇష్టపడలేదు, కనుక నేను ఆమెతో ఎంతో అసహనంగాను, కఠినంగాను ఉండిపోయాను. నేను ఫోన్ పెట్టిన వెంటనే, నేనెంత భయంకరంగా ప్రవర్తించానో నేను తెలుసుకున్న వెంటనే ఆమెకు ఫోన్ చేసి క్షమాపణ చెప్పి ఆమెను బ్యాంకుకు తీసుకునివెళ్ళాలనుకున్నాను. నేను ఎందుకు అంత చెడుగా ప్రవర్తించవలసి వచ్చినదో చెప్పవలసిన సాకులతో నా మనసు నిండియున్నది: "నేను బాగాలేను.." "నేను తీరిక లేకుండా ఉన్నాను" "నాకు ఈరోజు చాలా కష్టంగా ఉంది."

కానీ నా ఆత్మలో లోతుగా, ఏ సాకూ చెప్పవద్దని పరిశుద్ధాత్మ నాలో చెప్పుట నేను గ్రహించగలిగాను.

"కేవలం ఆవిడతో నీవు తప్పు చేశావని చెప్పు! నేను తప్పు చేశాను. నేను ప్రవర్తించిన విధానము విషయం సాకులేవి లేవు. దయచేసి నన్ను క్షమించి మిమ్మల్ని బ్యాంక్‌కు తీసుకెళ్ళనివ్వండి."

ఇది చాలా కష్టమని చెప్పగలను నా శరీరము కష్టపడుచున్నది! నా ఆత్మలో నా శరీరము తిరుగుచూ దాగుకొనుటకు స్థలమును వెదకుట నేను తెలుసుకొనుచున్నాను. కానీ సత్యము నుండి తప్పించుకొనవలెను, ఎందుకంటే సత్యము వెలుగైయున్నది.

## సత్యము వెలుగైయున్నది

**ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను, ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను, సమస్తమును ఆయన మూలముగా కలిగెను.**

**కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను.**

**యోహాను 1:1-5**

అంధకార రాజ్యానికి విరుద్ధముగా అతి శక్తివంతమైన ఆయుధాలలో ఒకటి సత్యము. సత్యమువెలుగైయున్నది, మరియు అంధకారము ఎప్పటికి వెలుగుపై శక్తి సంపాదించలేదని బైబిలు చెప్పుచున్నది.

అంధకారములో విషయములను దాచిపెట్టాలని సాతాను కోరుకుంటాడు. కానీ పరిశుద్ధాత్మ వాటిని వెలుగులోనికి తేవాలనుకుంటాడు మరియు వాటిని ఎదుర్కోవాలనుకుంటాడు, కాబట్టి నీవు నేను నిజముగా స్వేచ్ఛగా ఉండగలము.

సత్యము మనలను స్వతంత్రులనుగా చేస్తుందని యేసు చెప్పాడు (యోహాను 8:32) సత్యమును ఆత్మవలన సత్యమును ప్రత్యక్షపరచబడుతున్నది.

## సత్య స్వరూపియగు ఆత్మ

**నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ (సర్వమును ఇచ్చుఆత్మ) వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును, ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును.**

**యోహాను 16:12,13**

యేసు తన శిష్యులకు సత్యమంతటిని చూపించి ఉండవచ్చును, కానీ వారు అందుకు సిద్ధముగా లేరని ఆయనకు తెలియును. పరిశుద్ధాత్మ పరమునుండి దిగివచ్చి వారిలో ఉండి, వారిలో నివసించువరకు వారు వేచియుండవలెనని ఆయన వారితో చెప్పాడు.

యేసు పరమునకు ఆరోహణమైన తరువాత, ఆయన మనలో దేవుని మహిమ అనేక విధాలుగా ప్రత్యక్షమగునట్లు మనలను సిద్ధపరచునట్లుగా పని జరిగించుటకు పరిశుద్ధాత్మను పంపాడు.

మనము సత్యమును ఎదుర్కొనకపోయినట్లయితే ఎలా మన జీవితములలో పనిచేయు పరిశుద్ధాత్మను కలిగియుండగలము? ఆయన "సత్య స్వరూపియైన ఆత్మ" అని పిలువబడినాడు మనము సత్యమును ఎదుర్కొనునట్లు మనలను సత్యము ఉండు ప్రదేశమునకు తీసుకుని వచ్చునట్లు సహాయము చేయుటయే ఆయన పరిచర్యలో ప్రాధాన్యభాగము, ఎందుకంటే కేవలం సత్యము మనలను స్వతంత్రులుగా చేస్తుంది.

నీ గతంలో, ఒక వ్యక్తి, సంఘటన లేక పరిస్థితి నిన్ను బాధపరిచినదై నీతప్పు ఆలోచనలకు మరియు ప్రవర్తనకు కారణమైయుండవచ్చును, కానీ అది నీవు ఆ మార్గములోనే నిలచియుండుటకు సాకుగా మారనివ్వవద్దు.

నేను అనేక సంవత్సరాలుగా లైంగికంగా, భాషాపరంగా మరియు ఉద్రేకపరంగా చెడిపోవుట ఖచ్చితంగా అనేకమైన ప్రవర్తనా సమస్యలకు కారణమైనది—కానీ నేను దానిని

ఒక సాకుగా వాడుకున్నంతకాలం నేను చెడు ప్రవర్తనా విధానాలలో చిక్కుబడిపోయాను. ఇది "నేను దీనిని అసహ్యించుకుంటున్నాను, కానీ ఈ కారణం వలన ఉంచుకుంటున్నాను" అని శత్రువుతో చెప్పుటవంటిది.

ప్రతి బంధకం నుండి నీవు ఖచ్చితంగా మహిమకరమైన స్వేచ్ఛను పొందగలవు నీవు అరణ్యములలో తిరుగుచూ నలువది సంవత్సరములు గడుపవలసిన అవసరం లేదు. లేక ఒకవేళ నీవు నలువది సంవత్సరములు లేక అంతకంటే ఎక్కువ సంవత్సరాలు ఇవి "అరణ్య మనస్తత్వమని" తెలియక గడిపివుంటే, ఈ దినమే నీవు నిర్ణయం తీసుకొనవలసిన దినము.

నిన్ను గురించిన సత్యమును చూపుటకు ప్రారంభించమని దేవుని అడుగుము. ఆయన చూపినప్పుడు, వదలివేయకు! ఇది సులభం కాదు, కాని గుర్తుంచుకో, "నిన్ను ఎన్నడును విడువను, ఎడబాయను" అని ఆయన వాగ్ధానము చేసియున్నాడు (హెబ్రీయులకు 13:5).

*నీవు అరణ్యము నుండి బయటకు వెళ్ళుమార్గంలో ఉన్నావు వాగ్దాన భూమిలో సంతోషించు.*

అధ్యాయము

# 22

## *"నా జీవితం చాలా బాధాకరముగా ఉన్నది; నా జీవితం పాడైనది గనుక నన్ను గూర్చి నేను బాధపడుచున్నాను!"*

**అరణ్య మనస్తత్వము # 7**

*"నా జీవితం చాలా బాధాకరముగా ఉన్నది*
*నా జీవితం పాడైనది గనుక*
*నన్ను గూర్చి నేను బాధపడుచున్నాను!"*

అధ్యాయము
# 22

## అరణ్య మనస్తత్వము # 7

*అప్పుడు ఆ సర్వసమాజము యెలుగెత్తి కేకలు వేసెను, ప్రజలు ఆ రాత్రి యెలుగెత్తి యేడ్చిరి. మరియు ఇశ్రాయేలీయులందరు మోషే అహరోనులపైని సణుగుకొనిరి.*

సంఖ్యాకాండము 14:1,2

ఇశ్రాయేలీయులు తమను గూర్చి తాము బాధపడినారు. ప్రతి అనుకూలత గూర్చి తాము బాధపడుటకు ఒక సాకుగా మారింది.

"నన్ను గూర్చి నేను బాధపడుట"ను గూర్చి ప్రభువు నాతో మాట్లాడుట నాకు జ్ఞాపకం ఉన్నది. ఆయన "జాయిస్, నీవు బాధపడుతూ ఉండగలవు లేక శక్తివంతముగా ఉండగలవు కానీ నీవు రెండు విధాలుగా ఉండలేవు" అని చెప్పాడు.

నేను త్వరగా ముగించుటకు ఇష్టపడని అధ్యాయం ఇది. *మనం దేవుని శక్తిలో నడుస్తూ "స్వయం సానుభూతి" అను దయ్యమును కలిగియుండలేమనుటకు* అర్థం చేసుకొనుటకు ప్రాణాధార ఆవశ్యకతయైయున్నది.

## <u>ఒకనినొకడు ఆదరించి, క్షేమాభివృద్ధి కలుగచేయుడి</u>

**కాబట్టి మీరిప్పుడు చేయుచున్నట్టుగానే యొకనినొకడు ఆదరించి (ప్రోత్సాహపరచి, హెచ్చరించి) యొకనినొకడు క్షేమాభివృద్ధి (బలపరచి, కట్టుకొనుడి) కలుగ జేయుడి.**

**1 థెస్సలొనీకయులకు 5:11**

సానుభూతిని వదలివేయుట నాకు కష్టమైయున్నది. అనేక సంవత్సరాలుగా నేను బాధపడు ప్రతిసారి దీనిని ఉపయోగించుచున్నాను.

మనలను ఎవరైనా బాధపెట్టిన సమయంలో, నిరుత్సాహపడినప్పుడు, మనం ఎంత క్రూరంగా, అన్యాయంగా బాధపరచబడుతున్నామనే అబద్ధమును మనకు చెప్పునట్లు సాతాను ఒక దూతను నియమిస్తాడు.

నీవు చేయవలసినదంతా, నీ మనసులోనికి ఇలాంటి సమయములలో వచ్చు ఆలోచనను

విని వెంటనే స్వయం సానుభూతి ద్వారా సాతాను ఎలా మనలను బంధకాలలో ఉంచుతాడనుటను గ్రహించుటయే.

ఏదేమైనా, బైబిలు మనలను గూర్చి మనము బాధపడుటకు ఏమాత్రం స్వతంత్ర్యము ఇవ్వలేదు. దానికి బదులుగా మనము ఒకనినొకరు ప్రభువునందు ఆదరించి, క్షేమాభివృద్ధి కలుగజేసికోవలసియున్నది.

నిజమైన కనికరమను వరము కలదు, ఇది బాధపరచుచున్నవారి యెడల వారి బాధను పోవునట్లు మన సమయము గడుపుటయైయున్నది. కాని స్వయం సానుభూతి త్రోవ తప్పించునది, ఎందుకంటే ఇది దేవుడు మనం ఇతరులకివ్వదలచిన దానిని తీసుకుని దానిని మనవైపునకు త్రిప్పుకొనుటయే.

ప్రేమ ఇదే విధమైనది. రోమా 5:5 పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో క్రుమ్మరింపబడియున్నదని చెప్పుచున్నది. దేవుడు మనలను ఎంత ప్రేమించుచున్నాడో ఎరిగి మనము కూడా ఇతరులను ప్రేమించునట్లుగా దేవుడు దీనిని చేసియున్నాడు.

మనం దేవుని ప్రేమను ఇతరులకు ఇవ్వకుండా దానిని మనవైపునకు త్రిప్పుకొనినప్పుడు అది మనలను నాశనముచేయు స్వార్ధము మరియు స్వార్ధం ఇష్టముగా మారుతుంది. స్వయం సానుభూతి అనునది ఊహాతీతమైనది—అది మనలను గురించి మనము ఆలోచించుకొను స్వార్ధపు ఆలోచన, ఇది మన గురించి మన అవసరతల గురించిన ఆలోచన కలిగివుండునట్లుగా చేస్తుంది ఇది నిజంగా ఇరుకు మనస్సు విధానమైయున్నది.

## ఇతరులను గూర్చి ఆలోచించు

**మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడా చూడవలెను.**

**ఫిలిప్పీయులకు 2:4**

ఈ మధ్యనే మేము మాట్లాడవలసిన ఒక కార్యక్రమం అనుకోకుండా రద్దు చేయబడినది. దీని కోసమే నేను ఎదురుచూస్తున్నాను, వెంటనే, నేను నిరుత్సాహపరచబడ్డాను. ఇటువంటి సంఘటనలు నాకు స్వయంసానుభూతి, మిమ్మును, ఇతరులను నిందించునటువంటి అన్నిరకాల వ్యతిరేక ఆలోచనలు, క్రియలలోనికి దారితీస్తాయి, కానీ అప్పటికీ నేను అటువంటి సమయములలో మౌనంగా ఉండుట మరియు చెడు విషయాలు మాటలాడుటకంటే ఏమీ మాట్లాడకుండుట మంచిదని నేర్చుకున్నాను.

నేను మౌనంగా కూర్చునియుండగా, దేవుడు ఈ సన్నివేశాన్ని ఇతరుల వైపునుండి చూపించుట ప్రారంభించినాడు. వారు కార్యక్రమం జరుగవలసిన భవనాన్ని సిద్ధపరచలేకపోయారు. వారు ఎంత నిరుత్సాహపడినారో దేవుడు నాకు చూపించినాడు, వారు ఆ కార్యక్రమంపై ఎన్నో ఆశలు పెట్టుకుని, దాని కొరకు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు అది జరిగించలేకపోయారు.

మనం కేవలం మనవైపుకాక, ఇతరుల వైపు నుండి చూచినప్పుడు స్వయం సానుభూతి నుండి బయటపడుట ఎంత సులభము. స్వయం సానుభూతి అనునది కేవలం మన గురించి మనం ఆలోచించుట ద్వారా బలపరచబడుతుంది.

సానుభూతి పొందుటకై మనలను మనం కొన్నిసార్లు ప్రోత్సాహపరచుకుంటాము. అవును, స్వయం సానుభూతి అనునది మనలను అరణ్యములోనే ఉంచునట్లు ప్రాముఖ్య వ్యూహము మరియు సాతానుకు ఇష్టమైన సాకుయైయున్నది. మనం జాగ్రత్తగా ఉండకపోతే, మనం దానికి బానిసలమైపోతాము.

వ్యసనంగా మారుట అనగా ఏదైనా విషయానికి మనం అనుకోకుండా ప్రతిస్పందించుట —నేర్చుకొనిన ప్రవర్తనా విధానం అలవాటుగా మారుట.

నీవు స్వయంసానుభూతికి ఎంత సమయాన్ని గడుపుతావు? నిరుత్సాహములకు నీవెలా ప్రతిస్పందిస్తావు?

ఒక క్రైస్తవుడు నిరుత్సాహమును పొందినప్పుడు తిరిగి నియమింపడునట్లు అరుదైన అవకాశం పొందియున్నాడు. దేవునితో ఎప్పుడూ ఒక క్రొత్త ప్రారంభం అనువుగా ఉంటుంది. స్వయంసానుభూతి మనలను గతంలోనే ఉంచేస్తుంది.

## విడిచిపెట్టుదాం మరియు దేవునిని చేయనిద్దాం

**మునుపటివాటిని జ్ఞాపకము చేసికొనకుడి, పూర్వకాలపు సంగతులను తలంచుకొనకుడి. ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును మీరు దాని నాలోచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను ఎడారిలో నదులు పారజేయుచున్నాను.**

**యెషయా 43:18,19**

నాగురించి నేను బాధపడుచూ నేను నా జీవితంలో అనేక సంవత్సరాలు వ్యర్థం చేసుకున్నాను. నేను దానిని వ్యసనంగా చేసుకున్న వారిలో ఒకతెను. ఏ విధమైన నిరుత్సాహానికైనా నా అసంకల్పిత ప్రతిస్పందన స్వయంసానుభూతి, సాతాను వెంటనే నా

మనసును చెడు ఆలోచనలతో నింపెవాడు, “నేను ఎలా ఆలోచిస్తున్నానో ఆలోచించుట” తెలియక నేను నా తలంపులలోనికి ఏమివస్తే దానిని ఆలోచించేదానను. నేను ఆలోచించేకొలది అంత ఎక్కువ సానుభూతి అనుభవించేదానను.

నేను తరచుగా మా వివాహము జరిగిన తొలి సంవత్సరాలను గురించిన విషయాలు చెప్తాను. ఫుట్‌బాల్ జరిగే సమయాలలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం, డేవ్ టెలివిజన్‌లో ఆట చూచుటకు ఇష్టపడినాడు. ఒకవేళ అది ఫుట్‌బాల్ సమయం కాకపోతే ఇంకొక “బంతి సమయం”, డేవ్ ప్రతిదానిని ఆనందించేవాడు, నేను దానిని ఆనందించలేకపోయేదానను. ఎగిరే ఏ బంతి ఉన్న ఆట అయినా అతను త్వరగా ఇష్టపడి దానిలో అంతగా మిళితమైపోయే వాడంటే, నేను బ్రతికివున్నానన్న విషయం కూడా తెలియనంతగా చూసేవాడు.

ఒకసారి నేను అతని ఎదురుగా నిల్చొని, ఇలా స్పష్టంగా చెప్పాను “డేవ్, నాకు ఏమీ బాగాలేదు, నేను చనిపోతానేమో అనిపిస్తుంది.”

టెలివిజన్ నుండి తన దృష్టి మరల్చకుండా అతను “ఆ, చాలా బాగుంది, డియర్” అన్నాడు.

నేను అనేక ఆదివారం మధ్యాహ్నాలు కోపంతోను స్వయం సానుభూతితోనే గడిపాను. నాకు డేవ్ పై కోపమొచ్చి నేను ఇంటిని శుభ్రం చేసేదానను. నేను ఎంతో కష్టపడుచుండగా, తాను సంతోషిస్తున్నందుకు అతను అపరాధభావన పొందాలని నేను గంటలతరబడి నేను ఇలాంటి శబ్దాలు చేసేదానను, తలుపులు, సొరుగులు పెద్ద శబ్దంతో వేసేదానను, అతను ఉన్నస్థలంలో ముందుకు వెనకకు చేతిలో ఒక వాక్యూమ్ క్లీనర్‌తో తిరుగుచూ, నేను చేస్తున్న పనిని పెద్దగా ప్రదర్శించేదానను.

నేను అతని దృష్టి నాపైకి మరల్చుకోవాలని ప్రయత్నించేదానను. కానీ అతను నన్ను చాలా తక్కువ గమనించేవాడు. నేను వదలివేసి, ఇంటి వెనుకకు వెళ్ళి స్నానాలగదిలో నేలపై కూర్చుని ఏడ్చేదానను. నేను ఎంత ఎక్కువ ఏడ్చితే అంత సానుభూతికరంగా అనుకునేదానను. తరువాత సంవత్సరాలలో ప్రభువు ఒక స్త్రీ ఏడ్చుటకు స్నానాల గదిలోనికి ఎందుకు వెళ్తుందో తెలియచేశాడు. ఎందుకంటే అక్కడ పెద్ద అద్దం ఉంటుంది గనుక ఆమె ఏడ్చిన తరువాత, అద్దం ముందు నిల్చుని తాను ఎంత సానుభూతికరంగా కనిపించుచున్నదో చూచుకుంటుంది అని ఆయన చెప్పినాడు.

నేను కొన్నిసార్లు చాలా బాధాకరంగా కన్పించెడిదానను. నేను అద్దంలో నా ప్రతిబింబం చూసుకొనిన తరువాత మరల ఏడ్చుటకు ఆరంభించేదానను. చివరగా నేను మా ఇంటిలోనికి డేవ్ ఉన్నగదిలోనికి చిన్నగా నడుస్తూ వచ్చేదానను. అతను అరుదుగా నావైపు చూసి నేను వంటగదిలోనికి వెళ్ళినట్లయితే తనకు కొంచెం ఐస్ టీ తెమ్మని అడిగాడు.

చివరగా ఏమిటంటే, ఇది పనిచేయలేదు! నేను ఉద్రేకపూరితంగా ఉండి చివరకు నా చెడు ఉద్రేకాలవలన శారీరకంగా రోగం బారిన పడేదానను.

దేవుడు నిన్ను నీ స్వంత చేతిద్వారా విడిపించడు గానీ, కాని తన చేతిద్వారా విడిపిస్తాడు. దేవుడు మాత్రమే మనుష్యులను మార్చగలడు! మహోన్నతుడు మాత్రమే తాను కోరుకున్నన్ని ఆటలను చూచుట నుండి దేవ్ మార్చగలడు. నేను స్వయంసానుభూతితో తిరుగుటమాని దేవుని నమ్ముట నేర్చుకొనిన తరువాత దేవ్, ఆటలను చూసే విషయంలో సమన్వయ స్థాయికి వచ్చాడు.

అతను ఇప్పటికి వాటిని చూస్తుంటాడు, ప్రస్తుతం అది నాకు ఏ మాత్రం తొందర కలుగజేయదు. నేను ఆ సమయాన్ని నాకిష్టమైన పనులుచేయుటకు ఉపయోగించుకుంటాను. ఒకవేళ నాకు ఏదైనా నిజంగా అవసరమైనట్లయితే, నేను దేవ్‌ను నెమ్మదిగా (కోపంలో కాదు) అడుగుతాను, అనేకసార్లు అతను తన ప్రణాళికను ఆపుకుని నా పనిచేసేవాడు. అలాంటి సమయములున్నవి ఉంటూనే ఉన్నాయి కానీ నా ఉద్రేకాలు లేచిన ప్రతిసారీ, వెంటనే నేను “ఓ దేవా, ఈ పరీక్ష గెలుచుటకు సహాయం చేయుము... మరియొకసారి ఈ పర్వతం చుట్టూ నేను తిరుగుటకు ఇష్టపడుట లేదు!”

అధ్యాయము

23

# “నేను అర్హుడను కాను గనుక దేవుని ఆశీర్వాదములకు పాత్రుడను కాను.”

**అరణ్య మనస్తత్వము # 8**

# *"నేను అర్హుడను కాను గనుక దేవుని ఆశీర్వాదములకు పాత్రుడను కాను."*

**అరణ్య మనస్తత్వము # 8**

అధ్యాయము
23

> *అప్పుడు యెహోవా —నేడు నేను ఐగుప్తు అవమానము మీ మీదనుండకుండ దొరలించి వేసియున్నానని యెహోషువా ననెను. అందుచేత నేటి వరకు ఆ చోటికి గిల్గాలను (దొరలించిన)పేరు.*
>
> యెహోషువ 5:9

యెహోషువ యోర్దాను నదిదాటి వాగ్దాన భూమిలోనికి ఇశ్రాయేలీయులను నడిపించిన తరువాత, వారు తమ మొదటి పట్టణమైన యెరికో పై పోరాడి, స్వాధీన పరచుకొనుటకు ముందు దేవుడు చేయవలసినది ఒకటివున్నది.

ఇశ్రాయేలీయులు నలువది సంవత్సరాలుగా అరణ్యములో సున్నతి చేయబడకుండా తిరుగులాడుచున్నారు. గనుక ఇశ్రాయేలీయులలోని మగవారందరు సున్నతి చేయబడవలెనని ప్రభువు ఆజ్ఞాపించాడు. అది జరిగిన తరువాత, తన ప్రజలపైనుండి ఐగుప్తు అవమానము దొరలించివేసియున్నానని దేవుడు యెహోషువాతో చెప్పాడు.

కొన్ని వచనముల తరువాత 6వ అధ్యాయం నుండి, దేవుడు ఇశ్రాయేలీయులను, యెరికో జయించునట్లుగా ఎలా నడిపించాడను విషయములు పొందుపరచబడియున్నవి. ఎందుకు ఈ అవమానం మొదటగా తీసివేయబడవలెను? అవమానము అనగా ఏమిటి?

## అవమానము వివరణ

అవమానము అనగా "నింద...అగౌరవము, సిగ్గు" దేవుడు ఐగుప్తు అవమానమును తాను దొరలించివేస్తానని అనినప్పుడు ఆయన ఒక విషయం చెప్తున్నాడు. ఐగుప్తు ఈ లోకమును సూచిస్తుంది. ఈ లోకంలో కొన్ని సంవత్సరములు జీవించిన తరువాత మనందరం అవమానము దొరలించబడవలసిన అవసరం కలిగియున్నాము.

నేను చేసినపనులు లేక నాకు జరిగిన వాటివలన, నేను సిగ్గుపడు వ్యక్తిత్వము కలిగియున్నాను. నాకు జరిగిన వాటి విషయమై నన్ను నేను నిందించుకొనేదానను (వీటిలో చాలావరకు నా బాల్యంలో జరిగినప్పటికీ, అలా చేయుట ఆపలేకపోయేదానను).

కృప అనునది మనకు లభించు దేవుని శక్తి అనియు, అది ఉచిత బహుమానము అనియు, అది మనము చేయలేని దానిని చేయుటకు సహాయపడుతుందని మనకు చెప్పబడినది

దేవుడు మనకు కృప ఇవ్వవలెననుకుంటాడు. సాతాను మనకు అవమానము కలుగజేయాలని అనుకుంటాడు.

అవమానము నాతో నేను మంచిదానను కాదని చెప్తుంది—దేవుని సహాయమునకు గాని ప్రేమకు గానీ నేను పాత్రురాలను కాదని చెప్తుంది. సిగ్గు నాలోని అంతరంగ పురుషుని విషపూరితం చేసింది. నాకు జరిగినదానికి మాత్రమేకాదు గాని నా గురించి నేను సిగ్గుపడినాను. నా అంతరంగంలో నన్ను నేను ఇష్టపడలేదు.

దేవుడు మన అవమానమును దొరలించినాడంటే అర్థం ఏమిటంటే మనలో ప్రతి ఒక్కరూ మన గత పాపములకై ఆయన ఇచ్చుచున్న క్షమాపణను పొందుకొనవలసియున్నది.

నీవు ఎప్పటికి దేవుని ఆశీర్వాదములకు పాత్రుడవుకాదని గ్రహించవలసియున్నది. నీవు కేవలం వినయముతో వాటిని అంగీకరించి, అభినందించాలి, మరియు ఆయన ఎంత ఉన్నతుడో నిన్నెంత ప్రేమిస్తున్నాడో తెలుసుకొనవలసియున్నది.

దేవుని క్షమాపణ పొందకుండా నిన్ను నీవు అసహ్యించుకుని, తిరస్కరించుకొనుట అనునవి, క్రీస్తు రక్తం ద్వారానైన నీతిని అర్థం చేసుకోక లేకపోవుట అనునవి ఖచ్చితంగా నిన్ను అరణ్యంలో తిరుగులాడచేయు సమస్యలు, నీ మనసు నీ స్వంత పనుల ద్వారా కాదు గానీ క్రీస్తు ద్వారా దేవునిలో సరియైన సంబంధం కలిగియుండుటను నూతనపరచబడవలెను.

అనేక సంవత్సరముల పరిచర్య తరువాత, మన సమస్యలు 85% మనలను గురించి మనం అనుకొనుట నుండి మొదలవుతాయని నేను అంగీకరించాను. నీకు తెలిసి విజయంలో నడుచు ప్రతి వ్యక్తి నీతిలో కూడా నడుచుచున్నాడు.

నేను దేవుని ఆశీర్వాదములకు పాత్రురాలను కాదని నాకు తెలుసు, కానీ నేను క్రీస్తుతో సహవారసురాలిగా వాటిని పొందుకుంటున్నాను. (రోమా 8:17) ఆయన వాటిని సంపాదించాడు, నేను ఆయనలో విశ్వాసముంచుట ద్వారా వాటిని పొందుకున్నాను.

## వారసుడా లేక దాసుడా?

**కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే, కుమారుడవైతే దేవునిద్వారా వారసుడవు**

**గలతీయులకు 4:7**

నీవు కుమారుడవా లేక దాసుడవా—వారసుడవా లేక బానిసవా? వారసుడనగా తన ప్రతిభ వలన కాక పొందుకొనువాడు, ఎలాగనగా ఒక సంపద వీలునామా ద్వారా ఒకని నుండి మరియొకనికి అర్హతద్వారా సంక్రమించునట్లుగానే, ఒక బానిస లేక దాసుడు, బైబిలు

పరంగా, ధర్మశాస్త్రమును అనుసరించ ప్రయత్నించి, విసిగినవాడు, ఈ పదం భారమైన పనిని మరియు సమస్యను ధ్వనిస్తుంది.

నేను అరణ్యములో కొన్ని సంవత్సరాలు దేవుడు నాకు ఉచితంగా ఇవ్వదలచిన కృపను పొందుటకు మంచిదానిగా ఉండవలెనని ప్రయత్నిస్తూ తిరిగాను. నేను తప్పుడు మనస్తత్వము కలిగియున్నాను.

మొదటిగా, ప్రతిదీ సంపాదించుకొనవలసియున్నది మరియు అర్హత కలిగియుండవలసి యున్నది అనుకునేదానను; ఎవరూ నీకు ఏమీ లేకుండా ఏమీ చేయరు "నేను అనేక సంవత్సరాలు ఆ నియమమును బోధించబడినాను. నేను ఎదుగుచుండగా పదేపదే దానిని వినినాను. నాకు ఏమైనా చేస్తానని చెప్పిన ప్రతి ఒక్కరూ అబద్ధమాడుతున్నారు మరియు వారు చివరలో నన్ను చులకనగా చూస్తారనే" నేను బోధింపబడినాను.

మనం పొందు ప్రతిదానికి మనం అర్హత కలిగివుండాలని లోకం చెప్పుచున్నదని అనుభవం పొందండి. మనం స్నేహితులను కోరుకుంటే, మనం వారిని ప్రతి నిమిషం సంతోషంగా ఉంచాలి. లేకపోతే వారు మనలను నిరాకరిస్తారనే మనకు చెప్పబడినది. మనకు మన ఉద్యోగములో పైస్థాయి అవసరమైనట్లయితే మనం సరియైన మనుష్యులను తెలుసుకొనవలెననియు, వారిని మనం సరియైన విధానంలో చూస్తే మనం ముందుకు వెళ్తామని ప్రతి ఒక్కరూ చెప్తారు. మనం లోకంలో పూర్తిచేసిన తరువాత, దాని అవమానం మనపై భారంగా పడుతుంది మరియు అది ఖచ్చితంగా దొరలింపబడవలసియున్నది.

## నిన్ను నీవు ఎలా చూసుకుంటున్నావు?

**అక్కడ నెఫీలీయుల సంబంధులైన అనాకు వంశపు నెఫీలీయులను చూచితిమి; మా దృష్టికి మేము మిడుతలవలె ఉంటిమి, వారి దృష్టికి అట్లే ఉంటిమనిరి.**

**సంఖ్యాకాండము 13:33**

ఇశ్రాయేలీయులు తమపై ఆ అవమానమును కలిగియున్నారు. ఈ వచనంలో వారు తమపై తమకుగల వ్యతిరేకభావన చూపిస్తున్నారు. యొర్దాను నది దాటుటకు ముందు వాగ్దాన భూమిని వేగు చూచుటకు వెళ్ళిన పన్నెండుమందిలో పదిమంది తాము వెనుకకు వచ్చినప్పుడు ఆ భూమి అనాకీయులతో ఆక్రమించబడినదని, వారు తమను మిడతలవలె చూశారని తమకు తాము అలానే ఉన్నామని చెప్పినారు.

ఈ ప్రజలు తమను గురించి తాము ఏమని అనుకుంటున్నారో ఇది స్పష్టంగా చెబుతున్నది.

దయచేసి జాగ్రత్తగా ఉండండి (వాడిని చేయనిస్తే) సాతాను నిన్ను గూర్చిన అన్నిరకాల

వ్యతిరేక భావనలతో నీ మనసును నింపుతాడు. వాడు త్వరగా నీ మనసులో బలమైన కోటలు కట్టుటకు ప్రారంభిస్తాడు, నిన్ను గూర్చిన అనేక వ్యతిరేక భావనలు మరియు ఇతరులు నీ గురించి ఏమని ఆలోచిస్తున్నారను విషయమైన వ్యతిరేక భావనలు నిర్మిస్తాడు. నీవు తిరస్కారమును అనుభవించు కొన్ని పరిస్థితులు నీ కోసం ఎల్లప్పుడు కల్పిస్తాడు, కాబట్టి దాని బాధను వాడు మరల నీకు జ్ఞాపకం తెచ్చి నీవు అభివృద్ధి సాధించాలనుకుంటున్న సమయంలో నీకు బాధ కలుగజేస్తాడు.

ఓడిపోతామను భయము మరియు తిరస్కారం అనేకులను అరణ్యములో నిలిపివేస్తుంది. ఐగుప్తులో అనేక సంవత్సరాలు బానిసలుగా ఉండుట మరియు హింసింపబడుట ఇశ్రాయేలీయులకు అవమానమును మిగిల్చింది. మోషేతో ఐగుప్తు నుండి బయటకు వచ్చిన మరెవరు వాగ్దాన భూమిలోనికి అడుగుపెట్టలేదని తెలుసుకొనుట ఆసక్తికరమైనది. వారి పిల్లలు అందులోనికి ప్రవేశించారు. దేవుడు వారిపై ఉంచిన అవమానము దొరలించివేశారని చెప్పినప్పటికీ.

వారిలో చాలామంది తమ తల్లిదండ్రులు ఐగుప్తును వదలినతరువాత జన్మించినవారు వారు అక్కడ జీవించినప్పుడు వారిపై అవమానము ఎందుకు ఉంటుంది?

నీ తల్లిదండ్రుల విషయములు నీకు సంక్రమిస్తాయి. ఉద్దేశ్యములు, తలంపులు, ప్రవర్తన విధానములు సంక్రమిస్తాయి. నీ తల్లిదండ్రులకు గల చెడు మనస్తత్వము నీకును రావచ్చును. నీవు ఒక విషయమును గురించి ఆలోచించు విధానం నీకు సంక్రమించియుండవచ్చును, నీవు అలా ఎందుకు ఆలోచించుచున్నావను విషయం నాకు తెలియకవుండవచ్చును.

ఒక తల్లి లేక తండ్రి స్వాభిమానం తక్కువ కలిగి, తనను తాను అపాత్రునిగా ఎంచుకొను "దేవుని ఆశీర్వాదములకు నాకు అర్హత లేదా" అను మనస్తత్వము కలిగివుంటే అది వారి పిల్లలకు సంక్రమిస్తుంది.

నేను ఈ విషయమై ఈ పుస్తకంలో ఇంతకు మునుపే మాట్లాడినప్పటికీ, ఇది చాలా ముఖ్యమైన విషయం గనుక నేను దీనిని మరల చెప్పుట ద్వారా నీ మనసులో నిన్ను గురించి నీవు ఏమనుకుంటున్నావు అను విషయమై నీవు జాగ్రత్త పడవలసియున్నది. నీవు పొందుకొనుటకు ఇష్టపడినట్లయితే, దేవుడు నీ అపజయములకై దయను ఇవ్వవలెనని కోరుకుంటున్నాడు. దేవుడు ఎన్నడూ తప్పుచేయని వ్యక్తికి బహుమతినివ్వడు కానీ ఎవరైతే విశ్వాసమును, నమ్మకమును ఆయనపై ఉంచుతారో వారికి బహుమతినిస్తాడు.

## దేవునియందలి నీ విశ్వాసం ఆయనను సంతోషపరుస్తుంది

**విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు**

**వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా.**

**హెబ్రీయులకు 11:6**

విశ్వాసము లేకుండా నీవు దేవుని సంతోషపరచలేవని దయచేసి గమనించండి; కాబట్టి నీవు ఎన్ని "మంచి పనులు" చేశావన్నది అనవసరం, అది అతని ఇష్టమును "సంపాదించలేకపోయినట్లయితే" అవి అతనిని సంతోషపరచలేవు.

మనం ఆయన కొరకు ఏమి చేసిన ఆయన నుండి ఏదైనా పొందటానికి ప్రయత్నించుట కాక మనము ఆయనను ప్రేమించుటవలననైయుండవలెను.

ఆయనను శ్రద్ధగా వెదకువారికి దేవుడు బహుమానమును ఇచ్చువాడని ఈ శక్తివంతమైన వాక్యము చెప్పుచున్నది. నేను చివరిగా దీనిని చూచినప్పుడు నేను ఆనందించాను! నేను గతంలో అనేక తప్పులు చేశానని నాకు తెలుసు, కానీ నేను నా పూర్ణ హృదయముతో దేవుని శ్రద్ధగా వెదికానని నాకు తెలుసు. దాని అర్థం నేను బహుమతికి అర్హత కలిగివున్నాను. దేవుడు నాకు ఇచ్చు ఏ ఆశీర్వాదమైనను నేను పొందుకుంటానని చాలా కాలం నేను నిర్ణయించుకున్నాను.

దేవుడు ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి తీసుకునివెళ్ళి ఊహాతీతంగా వారిని ఆశీర్వదించాలనుకున్నాడు, కానీ మొదటగా ఆయన వారిపైనుండి అవమానము దొరలించవలియున్నది. వారు సిగ్గు, నింద మరియు అవమానముతో భారంగా ఉన్నంత కాలం ఆయన నుండి సరిగా పొందుకొనలేదు.

## అవమానమునకు పైగా

**ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును, నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

**ఎఫెసీయులకు 1:4**

ఇది ఒక అద్భుతమైన వాక్యభాగము! ఇందులో ప్రభువు మనము ఆయన వారమనియు మనకొరకు నిర్ణయింపబడినట్లుగా ఏర్పరచబడినామని చెప్పుచున్నాడు దాని వలన మనము

ప్రేమించబడినామని, ప్రత్యేకమైనవారమని, విలువగలిగినవారమని అందువలన పరిశుద్ధులమును, నిర్ధోషులమైయుండి అవమానము లేకుండా ఉండవలెనని చెప్పుచున్నాడు.

సామాన్యంగా, పరిశుద్ధజీవితం జీవించుటకు మనము చేయగలిగిన దానిని మనం చేయగలము కానీ దేవునికి స్తోత్రము, మనము తప్పు చేసినప్పుడు అంతయు “ఆయనయందు” మనం క్షమించబడి, పరిశుద్ధతలో తిరిగి కట్టబడి, మరల ఒకసారి నిందారహితులముగా మరియు నిర్ధోషులముగా చేయబడతాము.

## నిందారహితంగా లేకు నిర్దోషముగా

**మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు.**

**యాకోబు 1:5**

దేవుని దగ్గర నుండి మనము అడిగిన దానిని పొందుకొనుటకు ఇది ఒక గొప్ప లేఖనము.

శోధనలనుండి వెళ్తున్న ప్రజలతో యాకోబు మాట్లాడుతున్నాడు మరియు, ఇప్పుడు ఆయన వారితో చెప్పునదేమనగా వారి పరిస్థితులలో వారికి జ్ఞానము అవసరమైన యెడల వారా దేవునిని అడుగవలెను. ఆయన వారిని ఏమాత్రము గద్దింపక వారికి ధారాళముగా దయచేయునని నిశ్చయతను ఇచ్చాడు. ఆయన కేవలం సహాయం చేయును.

దేవుని నుండి నింద లేకుండా నీవు అరణ్యమునుంచి ఎప్పటికి బయటకు రాలేవు. కానీ, నిన్ను గూర్చి నీవు వ్యతిరేకభావన కలిగి ఉన్నట్లయితే ఆయన నీకు సహాయము చేయదలచినప్పటికీ దానిని నీవు పొందుకొనలేవు.

నీవు శక్తివంతమైన, విజయవంతమైన, అనుకూల జీవితం కావాలనుకుంటే, నిన్ను గూర్చి నీవు వ్యతిరేకభావన కలిగివుండరాదు నీవు ఎంత దూరం వెళ్ళవలసియున్నదో చూడకు గానీ నీవు ఎంతదూరం వచ్చినావో చూడు, నీవు అభివృద్ధిని ఆలోచించి (ఫిలిప్పీయులకు 1:6) **మీలో ఈ సత్క్రియనారంభించినవాడు యేసు క్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను అనునది జ్ఞాపకం చేసుకొనుడి.**

*నిన్ను గూర్చి నీవు అనుకూలంగా ఆలోచించు, మాట్లాడు!*

# అధ్యాయము
# 24

# "నాకంటే అందరూ మంచిగా ఉన్నప్పుడు నేనెందుకు అసూయపడి, మత్సరపడకూడదు?"

**అరణ్య మనస్తత్వము # 9**

# “నాకంటే అందరూ మంచిగా ఉన్నప్పుడు నేనెందుకు అసూయపడి, మత్సరపడకూడదు?”

## అరణ్య మనస్తత్వము # 9

అధ్యాయము

24

*పేతురు అతనిని (యోహానును) చూచి —ప్రభువా, యితని సంగతి ఏమగునని యేసును అడిగెను. యేసు–నేను వచ్చువరకు అతడుండుట నాకిష్టమైతే అది నీకేమి? నీవు నన్ను వెంబడించు మనెను.*

యోహాను 21:21,22

యోహాను 21లో యేసు పేతురుతో అతను తనను సేవిస్తూ మహిమపరచు క్రమంలో పొందబోవు కష్టములను గురించి మాటలాడుచున్నాడు. యేసు అతనితో ఈ మాటలు చెప్పిన వెంటనే, పేతురు తిరిగి, యోహానును చూచి, వెంటనే అతని విషయంలో ఆయన చిత్తమేమిటని అడిగాడు, తాను కష్ట సమయములలోగుండా వెళ్లినట్లుగా, యోహాను వెళ్తాడో లేదో పేతురు కనుగొనదలచాడు.

జవాబునందు, తనపని తనను చేసుకొనమని యేసు పేతురుతో చాలా మర్యాదగా చెప్పాడు.

ఇతరుల విషయంలో మనసుపెట్టుట అనునది మనలను అరణ్యములో ఉంచుతుంది, అసూయ, మత్సరం మరియు మన పరిస్థితులలో ఇతరుల పరిస్థితులలో మానసికంగా పోల్చుకొనుట అనునది అరణ్య మనస్తత్వమైయున్నది.

### అసూయ, మత్సరముల విషయమై జాగ్రత్తగా ఉండుడి

**సాత్వికమైన మనస్సు శరీరమునకు జీవము, మత్సరము ఎముకలకు కుళ్లు.**

**సామెతలు 14:30**

మత్సరము అనునది ఒకవ్యక్తి దుర్మార్గంగా మరియు మూర్ఖంగా ప్రవర్తించుటకు—కొన్నిసార్లు బిందువులా ప్రవర్తించుటకు కారణమవుతుంది. మత్సరము కారణముగా యోసేపు అన్నలు అతనిని బానిసగా అమ్మివేశారు, వారి తండ్రి అతనిని ఎక్కువగా ప్రేమించాడు గనుక వారు అతనిని ద్వేషించినారు.

మీ కుటుంబాలలో ఎవరైనా నీకంటే అభిమానించబడుతున్నారా, ఆ వ్యక్తిని ద్వేషించకు,

దేవుని నమ్ము! ఆయన నిన్ను చేయమని అడిగిన దానిని చేయి—దయకై ఆయనను నమ్ము. నీవు యోసేపువలె ఉంటావు నిజముగా ఆశీర్వదించబడుతావు.

*"వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ అండ్ న్యూ టెస్ట్‌మెంట్ వర్షన్"* మత్సరముగా అనువదించబడిన గ్రీకు పదమును "ఇతరుల సమృద్ధికి సాక్ష్యం ద్వారా వచ్చు అసంతోషము అని వివరించినది. అసూయ అనునది వెబ్‌స్టర్ నిఘంటువు నందు "మత్సరము, కుటిలత లేక ద్వేషము" అని వివరించినది. నీవు పొందినది వేరొకదానికై పోగొట్టుకొంటారను భయముగా నేను దీనిని వివరిస్తాను, అనువదిస్తాను; మత్సరము వలన ఇతరుల విజయమునకు ప్రతీకారం తీర్చుకొనుటగా దీనిని అనువదిస్తాను.

## పోల్చుకొనవద్దు మరియు పోటీపడవద్దు

**తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునో అను వివాదము వారిలో పుట్టగా ఆయన వారితో ఇట్లనెను—అన్యజనములలో రాజులు వారిమీద ప్రభుత్వము చేయుదురు;**

**వారిమీద అధికారము చేయువారు ఉపకారులనబడుదురు. మీరైతే ఆలాగు ఉండరాదు, మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకునివలెను ఉండవలెను.**

**లూకా 22:24-26**

నా జీవిత ప్రారంభంలో, అసూయ, మత్సరము, పోల్చుకొనుట అనువాటిలో నేను పోరాటములతో నిండియున్నాను. ఇది సురక్షితముగా ఉండకపోవుట యొక్క సామాన్య లక్షణము. మనము ప్రత్యేకమైన వ్యక్తిగా మన విలువ మరియు అర్హతను గూర్చిన సురక్షిత ఉద్దేశ్యము కలిగివుండునట్లయితే, మనము సామాన్యముగా ఎవరైతే విజయవంతముగా నుండి బాగుగా ప్రవర్తిస్తారో, వారితో పోటీపడుటను గమనించుకుంటాము.

నేను (దేవుడు ప్రత్యేకమైన వ్యక్తిగతమైన ప్రణాళిక నీ జీవితం పట్ల కలిగి ఉన్నాడనియు) ఒక ప్రత్యేమైన వ్యక్తినని తెలిసికొనుట నిజముగా దేవుడు నాకు దయచేసిన అమూల్యమైన మరియు ప్రశస్తమైన స్వేచ్ఛయైయున్నది. నన్ను నేను (లేక నా పరిచర్యను) ఎవరితో పోల్చుకొనవలసిన అవసరంలేదని నేను నేర్చుకున్నాను.

నేను యేసు శిష్యులను చూచి, వారు నావలెనే ఎన్నో విషయములలో పోరాడి వాటిని జయించినపుడు నాకు నిరీక్షణ ఉన్నదని నేను ఎల్లప్పుడు ప్రోత్సహించబడేదానను తమలో ఎవరు గొప్పవారను విషయమై శిష్యులు వివాదపడినట్లు ఇక్కడ లూకా 22లో చూస్తున్నాము, యేసు వారితో, వారిలో గొప్పవాడు చిన్నవానివలెను లేక పరిచారము చేయుటకు

ఇష్టపడువానివలెను ఉండవలెనని చెప్పుచున్నాడు. దేవుని రాజ్యములోని జీవితము సామాన్యముగా ఈ లోక జాలితనమునకు విరుద్ధంగా ఉంటుందని శిష్యులకు నేర్పించుటలో మన దేవుడు ఎక్కువ సమయం గడిపినాడు.

యేసు వారికి "మొదటి వారు కడపటివారగుదురు, కడపటివారు మొదటి వారగుదురు" (మార్కు 10:31). "ఆశీర్వదించబడిన వారితో సంతోషించుడి" (లూకా 15:6-9). "మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి" (మత్తయి 5:44). లోకము దీనిని వెర్రితనము అనవచ్చును—కానీ యేసు దీనిని నిజమైన శక్తి అని అంటున్నాడు.

## లోకానుసార పోటీని విస్మరించండి

**ఒకరి నొకరము వివాదమునకు రేపకయు, ఒకరియందొకరము అసూయపడకయు వృథాగా అతిశయపడకయు ఉందుము.**

**గలతీయులకు 5:26**

లోకానుసారముగా అందరికంటే ముందుండుట ఉత్తమస్థానము. ప్రముఖులు ఆలోచన మన దారిలో ఎవరిని బాధపెట్టవలసి వచ్చిన అవసరమన్నట్లున్నది. కానీ మనం ఇతరులతో అవసరము నుండి విడిపించబడువరకు నిజమైన సమాధానము రాదు అని బైబిలు చెప్పుచున్నది.

చివరకు "సంతోషకరమైన ఆటలు"గా వాటిలోనూ మనం తరచుగా ప్రజలు కలిసి సమయమును పొందుకుంటూ, విశ్రాంతిగా ఉండుటకు బదులుగా సమన్వయం కోల్పోయి, వారితోను ఒకనినొకడు ద్వేషించుటతోనూ ముగించుట చూస్తున్నాము, సామాన్యంగా, మనుష్యులు ఓడిపోవుటకు ఆటలు ఆడరు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మంచిగా ఆడవలెననుకుంటారు. కానీ ఒక వ్యక్తి తాను గెలవనిదే ఆటలో ఆనందించలేకపోయినట్లయితే, ఖచ్చితంగా అతను సమస్యను కలిగి ఉన్నాడు అతని జీవితాలలోని ఇతర ప్రాంతాలలోనూ సమస్యలకు కారణమైన లోతుగా నాటబడిన సమస్య.

మన పనిలో మనం ఖచ్చితంగా మనం చేయగలిగినంత మట్టుకు చేస్తాము, మనం ఎంచుకున్న పనిలో ముందుగా చేయాలని, బాగుగా చేయాలని కోరుకొనుటలో తప్పులేదు కానీ విశ్వాసులకు పై స్థాయి దేవుని నుండి వస్తుంది కానీ మనుష్యులనుండి కాదని మీకు గుర్తుచేసి ప్రోత్సహించుచున్నాను. నీవు నేను ముందుగా ఉండుటకై లోకానుసారమైన ఆటలు ఆడనవసరం లేదు. మనం ఆయన మార్గంలో పనులు చేసినట్లయితే దేవుడు తన యొక్క మరియు ఇతరుల అభిమానమును మనకిస్తాడు. (కీర్తనలు 3:3,4)

అసూయ, మత్సరము అనునవి నరకయాతనలు. నేను అనేక సంవత్సరాలు నాకంటే బాగుగావున్న వారిని, నాకు లేని తలాంతులు కలిగినవారిని చూసి మత్సరపడుతూ, అసూయపడుతూ గడిపాను పరిచర్యలో ఇతరులతో రహస్యంగా పోటీపడ్డాను. నా పరిచర్య పెద్ద పరిచర్యగా, ఇతరులందరికంటే సమృద్ధి కలిగి, ఎక్కువ మందిని కలిగివుండుట నాకు చాలా ప్రాముఖ్యమైనదైయున్నది. ఒకవేళ ఇతరుల పరిచర్య నాకంటే ఎక్కువగా ఉన్నప్పుడు, అది వారి విషయంలో దేవుని చిత్తం గనుక నేను సంతోషంగా వుండదలిచేదానను, కానీ నా ఆత్మలో ఏదో అలా ఉండనిచ్చేది కాదు.

నాక్రియలలో కాదు గానీ, క్రీస్తునందు నేను ఏమైయున్నాను అను జ్ఞానములో నేను ఎదుగుచుండగా, నేను ఇతరులతో పోటీ పడుటలో గాని మరి ఇతర విషయాలలో నేను విడుదల పొందినట్లు నేను కనుగొన్నాను. నేను ఎంత ఎక్కువగా దేవునియందు నమ్మిక యుంచితే, అంత ఎక్కువగా ఆ ప్రదేశాలలో స్వేచ్ఛను పొందాను. నా పరలోకపు తండ్రి నన్ను ప్రేమించుచున్నాడనియు, ఆయన నాకు ఏది ఉత్తమమో దానిని చేస్తాడనియు నేను నేర్చుకున్నాను.

దేవుడు ఇతరుల కొరకు చేసినదే, నీ కొరకు నా కొరకు చేసియుండకపోవచ్చును, కానీ యేసు పేతురుతో చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకో "నేను ఇతరులకు చేయదలచిన దానిని ఆలోచించవద్దు—నీవు నన్ను వెంబడించు!"

నేను చాలాకాలంగా నమ్ముతున్న, కోరుతున్న ఒకదాని ఒక స్నేహితురాలు దేవుని నుండి బహుమతిగా పొందినది. ప్రస్తుతం నేను ఆమెను నావలె ఆత్మీయత కలిగిన దానివలె ఎంచలేదు, కనుక ఆమె వచ్చి నా ఇంటి తలుపు ముందు నిలువబడి దేవుడు తనకు చేసిన దానిని నాతో పంచుకొనినప్పుడు నేను చాలా మత్సరపడి, అసూయపడినాను. ఆమె ఉన్నప్పుడు, ఆమె కొరకు నేను సంతోషంగా ఉన్నట్లు నటించాను, కానీ నా మనసులో నేను సంతోషంగా లేను.

ఆమె వెళ్ళిన తరువాత, నేను ఎన్నడూ ఆలోచించని ఆలోచనలు నా మనసులో తిరిగినవి! ఆమె ఆశీర్వాదమునకు తగదని నేను తలంచాను. గనుక నేను దేవుని ఆశీర్వాదమునకు ప్రతీకారము తీర్చుకుంటున్నాను. తరువాత ఆమె తన స్నేహితులలో మంచి సమయము గడుపుతుండగా నేను ఉపవాసముండి, ప్రార్థించాను. నేను పరిసయ్యురాలిని, మతానుసారంగా ఉన్నాను. కానీ అది నాకు తెలియదు.

తరుచుగా దేవుడు మనం కోరుకొనని మార్గంలో విషయములు సిద్ధపరుచుతాడు. ఎందుకంటే నిజముగా మనకేది అవసరమో ఆయనకు తెలియును. నేను కొరుకుంటున్నదానికంటే ముందుగా నేను నా చెడు ఉద్దేశ్యముల నుండి విడుదల పొందవలసి యున్నది. కొన్నిసార్లు మనలను మనము ఎదుర్కొనునట్లుగా పరిస్థితులను సిద్ధపరుచుట దేవునికి అవసరమైయున్నది. లేని యెడల, మనం ఎప్పటికీ విడుదల పొందలేము.

సాతాను మన ఆత్మలలో దాగియున్నంత కాలము, వాడు మనపై ఒక నిర్ధిష్ఠమైన నియంత్రణ కలిగివుంటాడు. కానీ ఎప్పుడైతే దేవుడు వానిని బయల్పరుస్తాడో, అప్పుడు మనలను మనం దేవుని చేతిలో పెట్టుకుని ఆయన చేయదలచిన దానికి త్వరగా చేయనిస్తే, మనం మన విడుదలకు తగిన మార్గంలో ఉన్నాము.

నిజానికి దేవుడు నా పరిచర్యను అనేకులకు పరిచారకురాలిగా, కొన్ని లక్షలమందిని టెలివిజన్ మరియు రేడియో, సభలు, పుస్తకాలు, టేప్‌ల ద్వారా కలిగియున్నట్లు ఉద్ధేశించినాడు. కానీ నేను తగిన స్థాయికి "ఎదుగు" వరకు ఆయన దాని సంపూర్ణత్వమును నాకు దయచేయలేదు.

## నూతన మనస్తత్వమును పొందుకొనుడి

**ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.**

**3 యోహాను 2**

ఈ వాక్యభాగమును జాగ్రత్తగా ఆలోచించండి. మనం ఆశించుదానికంటే ఎక్కువగా ఆశీర్వదించాలని దేవుడు కొరుకుంటున్నాడు. కానీ మనం మన సామర్థ్యమునకు తగినట్లుగా ఆశీర్వదింపబడి ఆయనకు నిరంతరము మహిమను ఇవ్వవలెనని ఆయన కోరుకుంటున్నాడు.

అసూయ, మత్సరం, ఒకనితోనొకడు పోల్చుకొనుట అనునది బాల్యచేష్టలు, అది పూర్తిగా శరీరమునకు చెందినది ఆత్మ విషయములతో సంబంధం లేకుండా ఉన్నది. కానీ అరణ్య జీవితమునకు ఇది ప్రాముఖ్య కారణాలలో ఒకటి.

ఈ విషయములో నీ ఆలోచనలను గమనించుకో, నీ మనసులో చెడు ఆలోచనా విధానము ప్రవహించబోతుందని నీవు గ్రహించినపుడు, నీ గురించి నీవు కొద్దిగా మాట్లాడినా "నేను ఇతరులను గూర్చి అసూయపడుట నాకు ఏ విధమైన మంచి చేస్తుంది? ఇది నన్ను ఆశీర్వదించదు. దేవుడు ప్రతి ఒక్కరిని గూర్చి వ్యక్తిగత ప్రణాళిక కలిగివున్నాడు. నా కొరకు ఉత్తమమైనది చేస్తాడని నేను ఆయనను నమ్ముచున్నాను. ఆయన ఇతరులతో ఏమి చేయదలచుకున్నాడో అది నా పనికాదు" అని ఆలోచించుకొని వారిని దేవుడు ఇంకా ఎక్కువగా ఆశీర్వదించాలని శ్రద్ధగా, ఉద్ధేశ్యపూర్వకంగా ప్రార్థించు.

నీ ఆలోచనల విషయంలో దేవునితో నిజాయితీగా ఉండుటకు భయపడవద్దు. నీవు ఎలా ఆలోచిస్తావో ఆయనకు తెలుసు, కనుక ఆయనతో ఈ విషయం నీవింకా బాగా మాట్లాడవచ్చును.

నేను దేవునితో ఇలా చెప్పాను "దేవా, నేను ________________ కొరకు ప్రార్థిస్తున్నాను, ఇంకా ఆశీర్వదించండి. ఆమెకు సమృద్ధి కలుగజేయండి. ఆమెను ప్రతి మార్గంలో ఆశీర్వదించండి, ప్రభువా, నేను దీనిని విశ్వాసంతో ప్రార్థిస్తున్నాను. నేను ఆత్మలో, ఆమెపట్ల అసూయగా అనుకున్నాను, కాని నేను ఎలా అనుకున్నప్పటికినీ దీనిని నీ మార్గంలో చేయదలిచాను."

మనం ఒక విషయాన్ని ఎంత బాగా చేసినప్పటికీ, దానిని మనకంటే బాగుగా, చేసేవాళ్లు ఉంటారని కొందరు చెప్పుట నేను విన్నాను. ఇది నిజమని నేను నమ్ముతున్నాను గనుక ఇది నాపై ప్రభావం చూపినది, ఒకవేళ అది నిజమైతే అందరికంటే ముందుగా ఉండాలని మనం పోరాడుటలో అర్థమేమున్నది? మనం మొదటివారముగా మారగానే, వేరొకరు మనతో పోటీపడతారు, త్వరలో లేక తరువాత, మనకంటే కొంచెం బాగుగా చేసేవాళ్లు ముందుగా కనిపిస్తారు.

ఆటలలో చూసినట్లయితే ఒక్క ఆటగాడు ఏదైనా రికార్డు స్థాపించినట్లయితే, త్వరలోనే మరొక ఆటగాడు దానిని అధిగమిస్తాడు. వినోదాల విషయంలో ఏమిటి? ప్రస్తుతం ఉన్న నటుల గొప్పస్థానంలో కొంతకాలం ఉంటారు తరువాత క్రొత్తవారు వచ్చి వారి స్థానాన్ని తీసుకుంటారు. మనం అందరికి ముందుగా ఉండాలని, దానికొరకు పోరాడుట అనునది ఎంత భయంకరమైన మోసము.

చాలాకాలం క్రితం "షూటింగ్ స్టార్స్" చాలా త్వరగా అందరినీ ఆకర్షిస్తారు, కాని అది కొద్ది సమయముగానే ఉంటుంది. చాలాసార్లు వారు పైకి లేచినంత త్వరగా పడిపోయేవారిగా ఉంటున్నారు. చాలాకాలం అయిన నాకు చెప్పిన ప్రదేశంలో, నన్ను చేయమనినది నా శక్తివంచన లేకుండా చేయుట మంచిదని ఆయన నాతో చెప్పుచున్నాడు. నా కీర్తి విషయంలో తాను శ్రద్ధ తీసుకుంటానని ఆయన నాకు నిశ్చయతనిచ్చినాడు. నా మట్టుకు నేను, ఆయన నన్ను ఏమి చేయమని చెప్పినప్పటికినీ అది నాకు మంచిదే, ఎందుకు? నాకంటే నేను ఏమి చేయగలనో ఆయనకు బాగా తెలుసు.

బహుశా, ఈ ప్రదేశంలో మానసిక కోటగోడలు ఉండివుండవచ్చు, నిన్ను ఎవరైనా అధికమించాలని ఆశించివుండవచ్చును. అలా అయితే, ఒక నూతన మనస్తత్వమును పొందమని నేను నిన్ను హెచ్చరిస్తున్నాను.

ఇతరుల విషయంలో నీ మనసును సంతోషంగా ఉంచుకొని దేవుని నమ్ముము. ఇది కొంత సమయాన్ని, సహనాన్ని తీసుకొనవచ్చును, కానీ నీవు నీలోని కోటగోడలను కూల్చి ఆప్రదేశమును దేవుని వాక్యంతో నింపినపుడు, నీవు అరణ్యము నుండి వాగ్దానభూమిలోనికి అడుగుపెడతావు.

అధ్యాయము

# 25

## *"నేను దీనిని నా మార్గంలో చేస్తాను, లేకపోతే అసలు చేయను."*

### అరణ్య మనస్తత్వము # 10

# *"నేను దీనిని నా మార్గంలో చేస్తాను, లేకపోతే అసలు చేయను."*

అధ్యాయము
25

## అరణ్య మనస్తత్వము # 10

అరణ్యములో ఉన్న సంవత్సరములలో ఇశ్రాయేలీయులు చాలా మూర్ఖత్వమును, తిరుగుబాటును కనపరచాడు, దానివలెనే వారు అక్కడనే మరణించారు. వారు దేవుడు ఏమి చేయమని చెప్పాడో దానిని చేసేవారు కాదు! వారు అయోమయంలో పడినపుడు తమను రక్షించమని దేవునికి మొఱ్ఱపెట్టే వారు. పరిస్థితులు పెరుగువరకు వారు దేవుని సూచనలకు విధేయతతో ప్రతిస్పందించారు తరువాత పదే పదే వారు తిరుగుబాటు చేస్తూ ఉండేవారు.

> *మూర్ఖతయు తిరుగుబాటునుగల ఆ తరమును పోలియుండకయు వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును ఆయన యాకోబు సంతతికి శాసనములను నియమించెను ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రము ననుగ్రహించెను మన పితరులు తమ పుత్రులకు దానిని తెలుపవలెనని వారికాజ్ఞాపించెను.*
>
> కీర్తనలు 78:7,8

నమ్మశక్యముకానంతగా ఇదే తిరుగుబాటు తనం పునరావృతమవుతూ అనేకసార్లు పాతనిబంధనలో పొందుపరచబడినది. అయినప్పటికినీ, మన జ్ఞానులు నడువక పోయినట్లయితే, మనం ఇదే విషయాన్ని చేస్తూ మన జీవితములను గడుపుతాము.

మనలో ఒకరు ఇతరులకంటే మూర్ఖత, తిరుగుబాటుతనం కలిగివుంటామని నమ్ముతాను. తరువాత, మనం మన జీవితాన్ని ఎక్కడ మొదలుపెట్టాము, మన తీరు ఏమిటి అనునది ఆలోచించవలెను, ఎందుకనగా అది కూడా మనలను ప్రభావితం చేస్తుంది.

నేను బలమైన వ్యక్తిత్వములో పుట్టాను మరియు "నా మార్గంలో" ప్రతిదీ చేయాలని ప్రయత్నిస్తూ గడిపాను. కానీ నేను గాయపరచబడి, నియంత్రించబడిన సంవత్సరాలు నా బలమైన వ్యక్తిత్వానికి ఎవరూ నాకు ఏమి చేయాలో చెప్పనవసరం లేని మనస్తత్వమును కలుపుకున్నాను.

దేవుడు నన్ను ఉపయోగించుకొనుటకు ముందు దేవుడు ఈ ఉద్దేశ్యముతో మాట్లాడినాడు.

మనము ఆయన చేతులలో మలచబడునట్లుగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు, మనం మూర్ఖంగా, తిరుగుబాటుతనం కలిగివున్నంతకాలం, ఆయన మనలను ఉపయోగించుకోలేడు.

నేను "మూర్ఖతను" మొండితనంగా నిర్వహిస్తాను. పని చేయుటకు కష్టమైనది, మరియు "తిరుగుబాటుతనము"ను నియంత్రణను అడ్డుకొనుట, తప్పు సరిదిద్దుటను నిరోధించుట, సామాన్యమై నియమాలను ఆచరించుటకు తృణీకరించుట, ఈ రెండు నిర్వచనాలు నేను ఎలా ఉండేదాననో దానిని వివరిస్తున్నాయి.

నేను నా జీవిత ప్రారంభదినాలో గాయపరచబడుట అనునది నేను అధికారమునకు విరుద్ధముగా సమన్వయము కోల్పోవుటకు కారణమైనాయి. కానీ ఈ పుస్తకంలో మొదట నేను చెప్పినట్లుగా నేను తిరుగుబాటులో లేక ఇక ఎందులోనూ చిక్కుబడియుండకుండునట్లు, నేను నా గత జీవితాన్ని సాకుగా ఉపయోగించుకొనరాదు. జయజీవితము అనునది దేవునికి వెంటనే, ఖచ్చితంగా లోబడుటను కోరుకుంటుంది. మనం మన ఇష్టమును వదిలి ఆయన చిత్తమును చేయుటకు ఇష్టపడుట మరియు సామర్థ్యము కలిగి ఉండుటలో ఎదుగుతారు ఈ ప్రదేశంలో మనం అభివృద్ధి సాధించుటకు కొనసాగించుట అవవ్యకమైయున్నది.

"నేను వెళ్ళవలసినంత దూరం వెళ్ళాను" అని ఆలోచించుట సరిపోదు. మనం కొన్ని ద్వారాలు తెరచి దేవునికి దగ్గరగా ఉండుట మాత్రమే కాదు గానీ దేవునికి అన్ని విషయాలలో విధేయత కలిగివుండాలి. మనం సాధ్యమైనంత కాలం కలిగివున్న కొన్ని "నిర్దిష్టమైన" విషయాలు అందరికీ ఉన్నాయి, కానీ పులిపిండి కొంతైనా అది మొత్తాన్ని పులియజేస్తుందని నేను మిమ్మును హెచ్చరిస్తున్నాను. (1 కొరింథీయులకు 5:6)

## దేవుడు బలిని కోరడు కానీ విధేయత కోరుచున్నాడు

**అందుకు సమూయేలు (సౌలు రాజుతో)–తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము.**

**తిరుగుబాటు చేయుట సోదె చెప్పుట యను పాపముతో సమానము; మూర్ఖతను అగపరచుట మాయావిగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము, యెహోవా ఆజ్ఞను నీవు విసర్జించితివి గనుక నీవు రాజుగా ఉండకుండ ఆయన నిన్ను విసర్జించెననగా.**

**1 సమూయేలు 15:22,23**

సౌలు జీవితం పరీక్షగా చూస్తే అతనికి రాజుగా ఉండుటకు ఒక అవకాశం ఇవ్వబడినదని తెలుస్తున్నది. అతను మూర్ఖత మరియు తిరుగుబాటుతనము వలన ఆ స్థానాన్ని ఎక్కువ

కాలం కొనసాగించలేక పోయినాడు మరియు విషయములను గూర్చిన తన స్వంత ఆలోచనను అతను కలిగివున్నాడు.

ఒకసారి తాను సూచింపబడిన దానిని చేయకపోవుటను చూసి సౌలును, సమూయేలు ప్రవక్త సరిదిద్దుతున్నప్పుడు, సౌలు యొక్క సమాధానం “నేను అనుకున్నాను” అని ఉన్నది. తరువాత అతను పరిస్థితులు ఎలా జరగాలని తాను అనుకున్నాడో తన ఆలోచనను చెప్తున్నాడు. 1 సమూయేలు 10:6–8; 13:8–14 లో దేవుడు విధేయతను కోరుకుంటాడు గానీ బలులను కాదని చెప్తున్నాడు.

తరచుగా మనం దేవుడు అడిగిన దానిని చేయాలని అనుకోము, తరువాత మన అవిధేయతకు ప్రతిగా ఏదైనా చేయాలని ప్రయత్నిస్తాము.

ఎంతమంది దేవుని పిల్లలు “జీవితములో రాజుగా తేవలెనని” ఆశించి, తమ మూర్ఖత మరియు తిరుగుబాటుతనం వలన ఓడిపోయారు? (1 రోమా 5:17; ప్రకటన 1:6)

ప్రసంగి యొక్క ఉపోద్ఘాతము ఒక ఆంగ్ల అనువాద బైబిలులో అ విధంగా ఉన్నది “దేవునికి సరియైన గౌరవం మరియు మర్యాద ఇవ్వనపుడు జీవితమంతయు అర్ధరహితమైనదని జీవితాన్ని పరిశోధించి, భోధించుటయే ఈ పుస్తకముయొక్క ఉద్దేశ్యము.”

విధేయత లేకుండా సరియైన గౌరవం మరియు మర్యాద కలిగియుండలేమని మనం అర్థం చేసుకొనవచ్చును. ఈ కాలంలో అనేక మంది బిడ్డల మూర్ఖత, తిరుగుబాటుతనం తమ తల్లిదండ్రుల పట్ల మర్యాదలోపం వలన వచ్చినదైయున్నది. ఇది సామాన్యంగా తల్లిదండ్రుల తప్పు, ఎందుకంటే వారు తమ బిడ్డల యెదుట గౌరవ మర్యాద కలిగిన జీవితాన్ని జీవించలేరు.

చాలామంది పండితులు ప్రసంగి గ్రంధము దేవునిచే ఇతర మనుష్యుల కంటే ఎక్కువ జ్ఞానము ఇవ్వబడిన సాలోమోను రాజుచే వ్రాయబడినదని ఒప్పుకుంటారు, సాలోమోను చాలా జ్ఞానమును కలిగి ఉన్నట్లయితే ఎలా అతను తన జీవితంలో అనేకములైన విషాదకర తప్పులు చేసియున్నాడు? జవాబు చాలా సులభం. ఏదైనా కలిగివుండి దానిని ఉపయోగించకపోవుట సాధ్యమైయున్నది. దేవునివలన యేసు మనకు జ్ఞానముగా చేయబడినాడు, కానీ మనం ఎల్లప్పుడూ జ్ఞానమును ఉపయోగించుకొనుచున్నాము?

సొలోమోను తన స్వంత దారిలో వెళ్ళి తన స్వంత పనులను చేయవలెననుకున్నాడు. ఒకదాని తరువాత ఒకటి చేయుటలో అతను తన జీవితాన్ని గడిపినాడు, డబ్బు కొనగలిగిన ప్రతి దానినీ అతను కలిగివున్నాడు — లోకానుసారమైన ప్రతి మంచి ఆనందం — అయినప్పటికినీ పుస్తకం అంతంలో ఈ విధంగా చెప్పుచున్నాడు.

**ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే: దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలనుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి.**

ప్రసంగి **12:13**

ఈ వాక్యములో నుంచి నేను పొందిన దానిని నా స్వంత మాటలలో చెప్పనివ్వండి.

మానవ సృష్టియంతటి ఉద్దేశ్యము ఇదియే దేవుని గౌరవించి, ఆరాధించి ఆయనకు లోబడుడి, దైవ వ్యక్తిత్వము. విధేయతయందు వేళ్ళూనియున్నది—సమస్త సంతోషమునకు ఇదియే పునాది దేవునికి విధేయులు కాకుండా ఎవరూ నిజముగా సంతోషముగా ఉండలేరు. విధేయత వలన మన జీవితంలో క్రమముగా లేని ప్రతి విషయం క్రమపరచబడుతుంది. మానవ కోటి విధియంతా లోబడుటయే.

నాకు తెలిసినంత మట్టుకు, ఇది ఒక మహత్తరమైన వాక్యభాగము మరియు నీ స్వంతముగా దీనిని చదువవలెనని నేను మిమ్మును ప్రోత్సహించుచున్నాను.

## విధేయత మరియు అవిధేయత: రెండింటికి పర్యవసానములు కలవు

**ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో...**

రోమా **5:19**

విధేయత చూపుటకు, లేక చూపకుండుటకు మనం తీసుకొను నిర్ణయం మనలనే కాక అనేకమందిని ప్రభావితం చేస్తుంది. దీనిని ఆలోచించండి. ఇశ్రాయేలీయులు దేవునికి నిజముగా విధేయత చూపినట్లయితే, వారి జీవితములు ఎంత గొప్పగా ఉండేవి వారు దేవుని మార్గములకు అప్పగించుకొనలేదు. గనుక వారి పిల్లలు మరియు వారిలో అనేకులు అరణ్యములో మరణించినారు. వారి నిర్ణయముల వలన వారి పిల్లలు ప్రభావితులైనారు, అటులనే మనమును.

ఈ మధ్యనే, నా పెద్ద కుమారుడు "అమ్మా" నేను నీతో కొంత చెప్పాలి, నేను ఏడుస్తానేమో, కానీ నామాట విను" అని చెప్పాడు తరువాత "నేను నీ గురించి, నాన్న గురించి మీరు సంవత్సరాలుగా చేస్తున్న పరిచర్య గురించి నేను ఆలోచిస్తున్నాను, మీరు ఎల్లప్పుడూ దేవునికి లోబడాలని నిర్ణయించుకుంటారు. అది ఎప్పుడు మీకు సులభంగా ఎలా ఉంటుంది. ఎవరికి తెలియని విషయాలద్వారా నీవు నాన్న వెళ్ళారని నేను గ్రహించాను. ఈ ఉదయం

మీ విధేయత వలన నేనెంతగా లాభపడ్డానో దేవుడు నాకు తెలియజేశాడు దానికి నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను" అని చెప్పాడు.

అతను చెప్పినది నాకు చాలా ఆనందం కలిగించినది. ఇది నాకు రోమా 5:19 జ్ఞాపకం చేసినది.

దేవునికి లోబడుటకు నీవు చేసికొను నిర్ణయం ఇతరులను ప్రభావితం చేస్తుంది, మరియు లోబడుకుండుటకు తీసికొను నిర్ణయం కూడా ఇతరులను ప్రభావితం చేస్తుంది. నీవు దేవునికి విధేయత చూపకుండా అరణ్యంలో ఉండుటకు కోరుకొనవచ్చును. కానీ నీకు పిల్లలు ఉన్నట్లయితే లేక కలిగినట్లయితే నీ నిర్ణయం వారిని కూడా అరణ్యంలోనే ఉంచుతుంది. వారు ఎదిగినపుడు బయటపడవచ్చును. కానీ వారు నీ అవిధేయతకు వెల చెల్లించవలసి వస్తుందని నిశ్చయముగా చెప్పుచున్నాను.

నీ గతంలో ఎవరైనా లోబడి ఉంటే నీ జీవితం మంచిగా ఉండి ఉంటుంది.

విధేయత చాలాదూరం వ్యాపిస్తుంది, అవి నరకద్వారాలను మూసి పరలోకపు తలుపులను తెరుస్తుంది.

విధేయతపై ఒక పుస్తకమును వ్రాయగలను. కానీ ప్రస్తుతం నేను అవిధేయతా జీవితం చెడు ఆలోచనాఫలమును విషయమును నేను చెప్పవలెననుకుంటున్నాను.

## ప్రతి ఆలోచనను క్రీస్తునకు లోపరచుము

**మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవునియెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముకలవై యున్నవి. మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి.**

**2 కొరింథీయులకు 10:4,5**

మన ఆలోచనలు మనలను తరచుగా సమస్యలలోనికి తెస్తాయి.

యెషయా 55:8లో ప్రభువు, **నా తలంపులు మీ తలంపుల వంటివి కావు, మీ మార్గములు నా మార్గముల వంటివి కావు...** అని చెప్పుచున్నాడు నీవు లేక నేను ఏమి ఆలోచించినప్పటికినీ, దేవుడు తన ఆలోచనలను బైబిలు అను పుస్తకములో వ్రాశాడు. మనం దేవుని వాక్యవెలుగులో మన ఆలోచనలను పరీక్షించుకొనవలసియున్నది. ఆయనవి ఉత్తమమైన ఆలోచనలని ఎరిగి, వాటికి మన ఆలోచనలను అప్పగించుకొనవలసియున్నది.

ఖచ్చితంగా ఇదే విషయం 2 కొరింథీయులకు 10:4,5 చెప్పుచున్నది. నీ మనస్సును పరీక్షించుకో, అని దేవుని ఆలోచనతో (బైబిలు) సమ్మతించినట్లయితే వాటిని పడద్రోసి ఆయన ఆలోచనలను ఆలోచించు.

తమ మనస్సు వ్యర్ధతయందు నివసించు వారు తమకు తామే కాదుగానీ తమ చుట్టు ప్రక్కలున్న వారిపైకీ నాశనమును తెస్తున్నారు.

*మనస్సు ఒక రణరంగం.*

సాతాను చేయుచున్న యుద్ధములో గెలిచినా, ఓడినా అది నీ హృదయభూమిపైననే. ఈ పుస్తకం మీకు సమస్త వితర్కములను, దేవుని గూర్చిన ఆలోచనను అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టుటకు సహాయపడవలెనని నేను హృదయపూర్వకంగా ప్రార్థించుచున్నాను.

# గ్రంథసూచిక


స్ట్రాంగ్, జేమ్స్. *స్ట్రాంగ్స్ న్యూ ఎక్సాస్టివ్ కాన్‌కార్డన్స్ ఆఫ్ ది బైబిల్.* నాష్‌విలే: థామస్ నెల్సన్, 1984.

వైన్, డబ్ల్యు.ఈ.ఉంగర్, మేరిల్; వైట్, విలియం జూనియర్, ఎడిషన్, *వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ వర్డ్స్.* నాష్‌విలే: థామస్ నెల్సన్, 1985.

వైన్, డబ్లు.ఈ. *వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ అండ్ న్యూ టెస్ట్‌మెంట్ వర్డ్స్.* ఓల్డ్ టప్పన్: ఫ్లెమింగ్ హెచ్. రెవెల్ కంపనీ, 1981.

*వెబ్‌స్టర్స్ II న్యూ రివర్‌సైడ్ యూనివర్సిటి డిక్షనరీ.* బోస్టన్: హోవుటన్ మిఫిలిన్ కంపనీ, 1984.

# రచయితను గురించి

**జాయిస్ మేయర్** 1976 నుండి దేవుని వాక్యమును బోధించుచూ 1980 నుండి సంపూర్ణకాల సేవ పరిచర్యలో ఉన్నారు. లైఫ్ క్రిస్టియన్ సెంటర్, సెయింట్ లూయిస్ మిస్సోరి నందు సహకారకాపరిగా ఆవిడ "లైఫ్ ఇన్ ద వర్డ్" అను వారపు సభయందు బోధించి దానిని అభివృద్ధి పరచి, క్రమపరచినారు. 5 సంవత్సరాలు దాటిన తరువాత, ప్రభువు ఆవిడ స్వంత పరిచర్యయైన "లైఫ్ ఇన్ ద వర్డ్ ఇన్క్లూ"ను స్థాపించునట్లు ఆమెను నడిపించుట ద్వారా, దీనిని ఒక ముగింపునకు తెచ్చినాడు.

జాయిస్ యొక్క **"లైఫ్ ఇన్ ద వర్డ్"** రేడియో కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా 250 స్టేషన్‌లలో ప్రసారం చేయబడినది. జాయిస్ యొక్క "లైఫ్ ఇన్ ద వర్డ్ విత్ జాయిస్ మేయర్" అను టెలివిజన్ కార్యక్రమము 1993లో విడుదలై సంయుక్త రాష్ట్రాలలోనూ, ఇతర దేశాలలోనూ ప్రసారం చేయబడినది. ఆమె బోధించిన టేప్‌లను విని, వివిధ రాష్ట్రాలలోని వారు అనందించారు. ఆవిడ స్థానిక సంఘాలలో మాట్లాడమనే **లైఫ్ ఇన్ ద వర్డ్** సభలను జరిపిస్తూ అనేక ప్రయాణాలు చేశారు.

జాయిస్ మరియు **లైఫ్ ఇన్ ద వర్డ్‌లో** అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న ఆమె భర్త డేవ్ 35 సం॥లు వైవాహిక జీవితం గడిపిన దంపతులు మరియు నలుగురు బిడ్డలకు తల్లిదండ్రులు. వారిలో ముగ్గురు బిడ్డలు వివాహము చేసికొనినారు. వారి చిన్న కుమారుడు వారితో పాటుగా ఫెన్టన్, మిస్సోరీలోని సెయింట్ లూయిస్ సబర్బ్‌లో ఉంటున్నారు.

విశ్వాసులను దేవుని వాక్యమందు స్థాపించుటయై తన పిలుపు అని జాయిస్ నమ్ముతున్నారు. ఆమె "యేసు బాధితులను విడిపించుటకు చనిపోయారు, మరియు అనేకమంది క్రైస్తవులకు తమ జీవితాలలో కొద్దిగా లేక అసలు విజయాన్ని కలిగి ఉండుట లేదు" అని చెప్తాను. అనేక సంవత్సరాల క్రితం తనను తాను ఇదే పరిస్థితిలో కనుగొని, దేవుని వాక్యమును అన్వయించుకొనుట ద్వారా విజయములో జీవించుటకు స్వేచ్ఛను కనుగొని, జాయిస్ "బూడిదకు ప్రతిగా పూదండను" యిచ్చుటకు బాధితులను విడిపించుటకు మొదలుపెట్టారు.

జాయిస్, కొన్ని వేలమందికి ఉద్రేకపూరితమైన స్వస్థత మరియు దానికి సంబంధించిన అంశాలపై సభలలో ప్రసంగిస్తూ దేశమంతటా సహాయపడుచున్నారు. క్రీస్తు శరీరమునకు వివిధమేలైన అంశాలపై సహాయపడునట్లు ఆమె 27 పుస్తకాలను రచించారు మరియు 170 వైవిధ్యమైన క్యాసెట్లను విడుదల చేశారు.

# ప్రభువుతో వ్యక్తిగతమైన సంబంధం కొరకైన ప్రార్థన

అన్నిటికంటే ముఖ్యంగా యేసు ప్రభువు నిన్ను రక్షించి, నిన్ను తన ఆత్మతో నింపగోరుచున్నాడు. సమాధానకర్తయగు అధిపతియైన యేసును నీ జీవితములో రక్షకునిగా ప్రభువుగా నుండుటకు నీవు ఇంతవరకు ఆహ్వానించనియెడల, ఇప్పుడైనా ఆలాగు చేయాలని నిన్ను కోరుచున్నాను. ఈ క్రింది ప్రార్థన నీవు యదార్థంగా చేసినట్లయిన నీవు క్రీస్తులో నూతన జీవితం అనుభవిస్తావు.

*ప్రియ తండ్రీ,*

*నీవు లోకమును ఎంతో ప్రేమించావు. ఆయనయందు విశ్వాసముంచు వారందరు నశింపక నిత్యజీవము పొందునట్లు నీ ప్రియకుమారుని అనుగ్రహించావు.*

*మేము కృపద్వారా విశ్వాసమును బట్టి రక్షణ పొందాము అని, అది దేవుని వరమని నీ వాక్యము సెలవిస్తుంది. రక్షణ సంపాదించుకొనుటకు మా స్వంత క్రియలు ఏవియు పనికిరావు.*

*నీ కుమారుడైన యేసు క్రీస్తు లోకరక్షకుడని, నమ్మి నా నోటితో ఒప్పుకొనుచున్నాను. ఆయన సిలువపై చనిపోయి నా పాపములన్ని సిలువపై మోసి వాటి కొరకైన క్రయమును చెల్లించాడు. నీవు యేసును మృతులలో నుండి లేపావని నా హృదయపూర్వకంగా నమ్ముచున్నాను.*

*నా పాపములు క్షమించుమని నేను మనవి చేయుచున్నాను. యేసు నా ప్రభువని ఒప్పుకొనుచున్నాను. నీ వాక్యం చెప్పిన రీతిగా నేను రక్షణ పొందాను. నిత్యత్వంలో నీతోనే ఉంటాను. తండ్రి నీకు స్తోత్రములు, నీకు కృతజ్ఞుడను. యేసు నామమున ఈ ప్రార్థన చేయుచున్నాను. ఆమెన్.*

యోహాను 3:16, ఎఫెసీ 2:8,9, రోమా 10:9,10, 1 కొరింథీ 15:3,4, 1 యోహాను 1:9, 4:14–16, 5:1,12,13.

# Other Books By Joyce Meyer

## Books Available In English

A Celebration of Simplicity

Approval Addiction

Battlefield of the Mind - KIDS

Battlefield of the Mind - TEENS

Battlefield of The Mind - Devotional

Be Anxious for Nothing

Be Healed in Jesus Name

Beauty for Ashes

Do it Afraid

Don't Dread

Eat and Stay Thin

Enjoy where you are on the way…

Expect a move of God Suddenly

Eat the Cookie, Buy the Shoes

Filled with the Holy Spirit

Healing the Brokenhearted

Help Me! I'm Married

Help Me, I'm Afraid

How to Succeed at Being Yourself

I Dare you

If not for the Grace of God

In Pursuit of PEACE

Knowing God Intimately

Life in the Word - Devotional

Life in the Word - Journal
Life in the Word - Quotes
Look Great Feel Great
Managing Your Emotions
Me and My Big Mouth
Never Lose Heart
Nuggets of Life
PEACE
The Penny
Power of Simple Prayer
Prepare to Prosper
Power Thoughts
Reduce Me To Love
Secrets to Exceptional Living
Seven Things That Steal Your Joy
Start Your New Life Today
Teenagers are People Too
Tell them I Love Them
The Confident Woman
The Every Day Life BIBLE
The Joy of Believing Prayer
The Secret to True Happiness
The Confident Woman
When God When
Why God Why
Woman to Woman

## Books Available In Telugu

A Leader in the Making
Battlefield of the Mind
Beauty for Ashes
Reduce Me to Love
Secrets to Exceptional Living
The Battle Belongs to the Lord
The Power of Simple Prayer
The Secret Power of Speaking God's Word
The Word, The Name, The Blood
The Love Revolution
The Confident Woman
New Day New You
Never Give Up
100 Ways to Simplify your Life

To contact the author in the United States, please write:

Joyce Meyer Ministries
P.O. Box 655,
Fenton, Missouri 63026
or call: (636) 349-0303
or log on to: www.joycemeyer.org

To contact the author in India, please write:

Joyce Meyer Ministries
Nanakramguda,
Hyderabad - 500 008
or call: 2300 6777
or log on to: www.jmmindia.org